అర్థంలేని, సంయమనం లేని విద్యావాధానం ఈనాడు దేశంలో అమలులో వున్నది. అక్షరాస్యత - విద్యా అనే దురూహ వేళ్ళూనుకొన్నది. ప్రాచీన సంప్రదాయాలు, విలువలు విద్య ద్వారా వ్యాప్తి చెందకపోవటం నిజంగా విచారకరమైన విషయం. ఈసామాన్య ధోరణి దేశానికి ఎంతో హానికరం. దానికి భిన్నంగా సహజ మానవ ప్రవృత్తిని దైవ చైతన్యాన్ని ప్రతిబింబించే విద్యను వ్యాప్తిచేయలనే ఆదర్శంతోనే సప్తర్షి వేద విశ్వవిద్యాలయం ఆవిర్భవించింది. వ్యవస్థాపకులు, కులప[illegible] డా॥ మారెళ్ళ శ్రీ రామకృష్ణగారు ప్రాచీన వైభవా[illegible] పునరుద్ధరించ నిశ్చయించినారు. దానికి విద్యను మ[illegible] సాధనముగా [illegible] ఎంచుకున్నారు. సప్తర్షి [illegible] విశ్వవిద్యాలయము ప్రాచీన భారతీయ అంశములపై [illegible] ఇవ్వడమేగాక, సూర్యచేతన అనే అంశంపైన సర్టి[illegible]కేట్, డిప్లొమో, బాచిలర్, మాస్టర్స్ డిగ్రీ పరీక్షలను నిర్వహి[illegible]ంది. సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి ఈ విశ్వవిద్యాలయ[illegible] ఈ ప్రపంచానికే మార్గదర్శకము కావాలని ఆకాంక్ష.

ఓం తత్సత్.

సప్తర్షి వేదవిశ్వవిద్యా[illegible]యము
వివరములకు : 50, వేణుగోపా[illegible] నగర్,
గుంటూరు.

# పృథ్వీపై స్వర్గావతరణ



కుల[illegible]తి డా॥ మారెళ్ళ శ్రీ రామ

# పృథ్విపై స్వర్గావతరణ

- కులపతి, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ

అపూర్వ పబ్లికేషన్స్
ఒంగోలు

# పృథ్విపై స్వర్గావతరణ

కులపతి, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ, ఎం.ఎస్.సి., పిహెచ్.డి.

ప్రథమ ముద్రణ:
జనవరి, 2000
(సహస్రాబ్ది కానుక)

ప్రతులు : 2000

ప్రతులకు:
ఆర్.కె. పబ్లికేషన్స్
7-12-3, లాయర్‌పేట, ఒంగోలు.
ఫోన్: 33362

వెల: రు.45.00

డి.టి.పి:

అపూర్వ పబ్లికేషన్స్
ఇందిరాగాంధీ బొమ్మ వద్ద,
శ్రీసాయిబాబా మందిరం రోడ్,
లాయర్‌పేట, ఒంగోలు.

## మన మాష్టారు

పూజ్యగురుదేవులు మన మాష్టర్ శ్రీరామకృష్ణగారు ఆధ్యాత్మిక విద్యను ఒక విశిష్టమైనరీతిలో మానవ జాతికి ప్రసాదించుచున్నారు. వారు కాశీలో ఉంటూ బాల్యం నుంచే అనేక మంది గురువుల ముఖతః తీసుకున్న అనేక యోగసాధనలో పరిపూర్ణతను సాధించిరి. చివరిగా పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య గురుదేవుల నుండి ఆధ్యాత్మికత యొక్క చరమలక్ష్యమును - దాని యొక్క సమగ్రమైన అవగాహనను పొందినవారై గురువులందించిన అనేక సాధనలు పంచకోశ సాధన, కుండలిని జాగరణ మొదలగు విద్యలలో పరిపూర్ణతను సాధించిరి. ఆధ్యాత్మిక విద్య యొక్క యావత్ సిలబస్‌ని సోమ, సూర్య, అనలాత్మక విద్యగా రూపొందించి తదనుగుణంగా అనేక సాధనలకు వినూత్న పద్ధతిలో సాధకులకందిస్తూ అసలు ఈ ఆధ్యాత్మికత యొక్క పరిపూర్ణ లక్ష్యాలను -

1. పృథ్విపై స్వర్గావతరణ
2. వేదవిద్యను ఇంటింటా స్థాపించుట
3. ప్రతి వ్యక్తికి శాంతి, సుఖము, సమృద్ధి

- అనే త్రిపుటిని సమస్త విశ్వంలో వ్యాపింపచేయుటకు విశేష కృషిని చేయుచున్నారు. పై మూడు లక్ష్యాలను సాధించటానికి ఆంధ్రప్రదేశ్ నలుచెరగుల దాదాపు 12 ఆశ్రమాలను స్థాపించిరి.

సూర్యవిద్య, చంద్రవిద్య, అగ్నివిద్య, దత్త సాంప్రదాయమును సాధకులకందించుట,

పిండాండ బ్రహ్మాండ సమన్వయము,

సూర్యకిరణ విజ్ఞానము,

విశ్వ పరిణామక్రమము, దానిలో గురువులు నిర్వహించి భూమిక పరిణామక్రమంలో మానవుని ప్రస్తుత స్థితి (స్థానము),

అమరత్వాన్ని సాధించటానికి నేటి, దేశ, కాల పరిస్థితులకనుగుణమైన సరైన మానసికస్థితిని సాధించే ధ్యాన ప్రక్రియలు,

పరమ గురువులందరి కార్యప్రణాళికను - సమన్వయం చేసి "ఏకైక అఖండ గురుసత్తా" ప్రకటీకరణ,

1998వ సంవత్సరము దేవీనవరాత్రులలో దర్శించిన యోగమాయను జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవిగా లోకానికందించి, ఆ శక్తిని అందరికి అనుగ్రహమాలా మంత్రంగా ప్రసాదించుట,

సర్వసమర్పణ ద్వారా భగవత్ప్రాప్తిని పొందటానికి శరణాగతి మంత్రాన్ని,

మహాకాల చక్రవర్తి యంత్ర ఆవిష్కరణ,

మహాకాళి చక్రవర్తి సామ్రాజ్యస్థాపన,

సమర్థ సద్గురు స్పర్శ ధ్యానము,

నూతన మానవజాతి నిర్మాణానికి కావల్సిన బీజారోపణ చేశారు.

ధుని - సమస్త మానవాళికి, శాంతి, సౌఖ్యము, సమృద్ధి ప్రసాదిస్తూ కామధేనువు, కల్పవృక్షము, పరశువేదివలె అందరికీ అందుబాటులో ఉండేటట్లు లింగాకారంలో స్థాపించబడింది.

యాజ్ఞవల్క్య యజ్ఞమండపంలో - నిరంతరం గాయత్రీమంత్రము మరియు నవగ్రహ శాంతిహోమము జరుగుతూవుంటాయి.

జాతినిర్మాణానికి ఋషి సాంప్రదాయాన్ని, ఋషుల జ్ఞానాన్ని ప్రపంచానికి అందించే వ్యక్తులను తయారు చేసే సంస్కారాలను ప్రోది చేసే గౌతమ సంస్కార మండపం ఇక్కడ స్థాపించబడింది.

"ఋచో అక్షరే పరమే వ్యోమన్" అన్న వేదమంత్రానికి అనుగుణంగా సమస్త పృథ్వికి మార్గదర్శనం చేస్తూ భారతమాతను తిరిగి జగద్గురు పీఠంపై స్థాపించటానికి ఒకే విశ్వం, ఒకే ధర్మం, ఒకే భాష అనే నూతన యుగము యొక్క లక్షణాలను సమస్త విశ్వానికి అందించటానికి కావల్సిన శక్తిని ప్రసాదించే దివ్యకేంద్రంగా శ్రీ గురునిలయం స్థాపించబడింది.

# అవతారిక

పృథ్విపై స్వర్గావతరణ అన్న లక్ష్యసాధనలో మానవజాతి పాల్గొనటానికి అనేక కోట్ల సంవత్సరాల తర్వాత వచ్చే ఒక అమూల్యమైన అవకాశం ప్రస్తుతం మనమున్న ఈ యుగసంధి కాలం. ఈ సమయం ప్రకృతి మనకు ప్రసాదించిన అపురూపమైన వరం. దీనిని సద్వినియోగం చేసుకొని ప్రతి వ్యక్తి తన బాధ్యతను సక్రమంగా నిర్వహించటానికి తప్పనిసరిగా (పాటించవల్సిన) ఆచరించాల్సిన కొన్ని మౌలికమైన నియమాలను ఈ పుస్తకం ద్వారా పూజ్యులు శ్రీ మాస్టర్‌గారు అందించారు.

ఈ లక్ష్య సాధనకు వ్యక్తి తనకు గల బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ "యోగః కర్మసు కౌశలం" అన్నదానిని నిరూపిస్తూ "శ్రీగురుః సర్వకారణ మీశ్వరం" అనగా ప్రకృతి అన్నివేళలా సరైనదే అనే దృఢమైన మానసిక భూమిని కల్గి ఇంద్రియాల్ని, మనస్సును తన అధీనంలో ఉంచుకుని యతులవలె జీవించాలి.

ప్రస్తుత కుంభ యుగంలో సహజీవనము - సామూహికత- పరస్పర సహకారము - మానవాళి నేర్చుకోవల్సిన జీవన విధానము. ఈ విధమైన జీవిత విధానానికి వ్యక్తి తనను తాను మలచుకుంటూ మాస్టర్ గారు అందించిన సాధనను సామూహికంగా అమలు చెయ్యాలి. దీనికై మానవాళికి పరమప్రేమతో అవ్యాజ కరుణతో అన్ని సాధనా విధానాలకు మణిమకుటంగా సమర్థ సద్గురు స్పర్శ ధ్యాన విధానాన్ని ప్రసాదించారు. శరీరాన్ని ఓం కారానికి అనుగుణ్యంగా మార్చుకోవటమే తప్ప అమరత్వానికి, భూమిపై స్వర్గావతరణకు మరొక దారి లేదు. వేద సాంప్రదాయానికి అనుగుణంగా జీవించటానికి ఈ సాధన వ్యక్తికి ఎంతైనా అవసరమనే విషయాన్ని ఈ పుస్తకం ద్వారా మాష్టారు స్పష్టంగా అందించారు. శరీరంలోని మాలిన్యాలు ఉన్నంత వరకు అక్షర పరబ్రహ్మమైన ఆ ఓం కారశక్తిని వ్యక్తి ఉపయోగించుకోలేదు.

ఈ మాలిన్యాలను పోగొట్టుకొని ఓం కారశక్తిని సాధించటానికి తద్వారా అమరత్వ సిద్ధికి సాధకుడు నిశ్శబ్దంలోకి ప్రవేశించాలి. ఈ నిశ్శబ్దంలో ప్రవేశించటానికి ఇవ్వబడిన ప్రధాన సాధనే ఓం కార సాధనా - విధానము.

పూజ్యులు మాస్టర్ శ్రీరామకృష్ణగారి ప్రసంగాలలో ఈ విషయాలనే ప్రతి ఒక్కరికీ అతి సులభంగా అర్థమయ్యే రీతిలో అందించారు.

పాఠకులు దీనిలోని విషయాలను పదే, పదే చదవటం, మననము చేసుకొనటం, ఆచరణలోనికి అనువదించుకోవటం వల్ల పృథ్విపై స్వర్గావతరణను సాకారం చేయవచ్చు.

స్వస్తి


## కృతజ్ఞతాభివందనములు

| | |
|---|---|
| బత్తుల శివప్రసాద్, ఉషారాణి | ఒంగోలు |
| గాయత్రీ అనుగ్రహ వేద విద్యా పీఠము | ఒంగోలు |
| డా॥ రాజ్ కుమార్ | కంభం |
| డి. ధనలక్ష్మీ | గన్నవరం |
| వి. శేషశయనమ్మ, రాజారావుగారు | వేటపాలెం |
| ఆర్. సరోజిని | బాపట్ల |



# శ్రీమహాకాల చక్రవర్తి సామ్రాజ్య పరిపాలనా విధానము

మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ




# వృథ్విపై స్వర్గావతరణ

ఈ భూమిపై మానవుడు సాధించాల్సినది ఏదైనా ఉన్నదా? మానవజాతికి ఒక లక్ష్యం అనేది ఏదైనా ఉన్నదా? ఈ విషయాన్ని తెలుసుకుంటే మానవుడి కర్తవ్యం ఏమిటో తెలుస్తుంది.

<u>**మనలక్ష్యం**</u> భూమి మీద స్వర్గావతరణ, వేద సామ్రాజ్యము యొక్క పునరుద్ధరణ, శాంతి,సుఖము, ఆరోగ్యకరమైనటువంటి జీవితము , ఇవి లక్ష్యాలు. ఈ లక్ష్యాలతో చేయవలసినటువంటి పనులలో, గుర్తుంచుకోవలసిన విషయము ఏమిటి

అంటే మీ కొరకు ఎవడో స్వర్గాన్ని తయారుచేసి ఇస్తే ఆ స్వర్గాన్ని ఉపయోగించుకోవడమే చేతకాక పోతే , మరల దాన్ని నరకాన్ని చేసుకుంటావు . అందుచేత నీ స్వర్గాన్ని నువ్వే స్థాపించుకోవాలి. ఇంకొకడు స్థాపిస్తే నువ్వు ఉపయోగించుకోలేవు. నీకు తెలియదు. అందుచేత భూమి మీద స్వర్గావతరణ అంటే నీ మీద నీకు ఆధిపత్యము రావడము మొదటి కండిషన్. నీ మీద నీకు ఆధిపత్యము వచ్చాక నీ జీవితము ఎలా వుండాలి, సమాజము, కుటుంబము, మిగతా వ్యవస్థలు ఏమి చెబుతున్నారన్నది ఇంపార్టెంట్ కాదు. ఏమిటి ఇంపార్టెంట్ ? నీ జీవితము

**యతీవాం బ్రహ్మ భవతి సారధిః**

కావాలి. మనలో వున్నటువంటి ఆ గురువు, మనలో వున్నటువంటి ఆ దైవీ ప్రేరణ ఏ విధముగా మనలను జీవించమంటున్నదో, ఆ విధముగా జీవించాలి. అది ఒక ట్రిక్. అలా జీవించమనేది అభ్యాసము వలన కాదు , మానసిక స్థితిని ఏర్పరచుకోవటం వలన కాని. నేను బ్రహ్మన్ని , ప్రపంచము అంతా నాదే - సుఖ దు:ఖాలకు నేను అతీతముగా ఉండాలి, అందుచేత నేను చేస్తున్న పనుల యొక్క ఫలితములతో నాకు సంబంధము లేదు అని నువ్వు అనుకొంటే అది తప్పు. దాని వలన మొత్తము భారతదేశము నాశనము అయినది. అది ఒక మానసిక స్థితి, అది ఒక మూడ్. మూడ్ అంటేనే అర్థము కొంత సేపు ఉంటుంది. తరువాత పోతుంది.

**<u>కావలసిన మానసిక స్థితి</u>** అందుచేత ఇక్కడ "సుఖదు:ఖౌ సమౌకృత్వాలాభౌ లాభౌ జయా జయౌ" మూడ్ గురించి మాట్లాడటము లేదు. ఖచ్చితముగా దానిని గుర్తుంచుకోండి. మనం మూడ్‌గురించి మాట్లాడటము లేదు. యోగస్థ: అస్థితిలో ఉండిపోతావు. రెండిటికి చాలా తేడా వుంది. సుఖాన్ని, దుఖా:న్ని సమానముగా చూడగలిగే స్థితిలో నువ్వు స్థిరపడి పోతావు. స్థిరపడి పోవడము వేరు. నిన్ను నువ్వు సముదాయించుకోవడం వేరు. ఏముందిలే వేదాంతము , ఎలాగో ఇది నాకు సంబంధించినది కాదు, ఎన్నాళ్లు వుంటాను నేను, శ్మశాన వైరాగ్యాలు, ప్రసూతి వైరాగ్యాలు అవి చెప్పుకుంటామే అలాగే ఇంకో కొత్త వైరాగ్యం, చేతగాని వైరాగ్యం ఎప్పుడైతే మనకు ఏమి చేతకాదో వైరాగ్యం వస్తుంది. చేత వచ్చినంత వరకు వైరాగ్యాలు రావు. దాని గురించి మాత్రము మనము ఖచ్చితముగా మాట్లాడటము లేదు. వైరాగ్యాల గురించి మాత్రము మనము మాట్లాడటము లేదు. భూమి మీద స్వర్గావతరణ అంటే నువ్వు దేవతగా మారాలి. ఇంకో దారి లేదు. ఇక్కడ దగ్గర దోవలు లేవు. అందుచేత నువ్వు దేవతగా మారాలి. అంటే ఏమి చేయాలి. దేవతగా మారాలి అంటే నీ శరీరములో ఉన్నటువంటి దేవతల యొక్క శక్తుల్ని ప్రోగు చేసుకోవాలి. అభ్యాసము చేస్తే నీ శరీరము యొక్క విభిన్న నరములు, విభిన్న కండరాలు ఎలాగైతే డెవలప్ అవుతాయో , ఎలాగైతే శక్తి ఆవిర్భవిస్తుందో, అదే విధముగా భూమి మీద స్వర్గావతరణ అనేటువంటి లక్ష్యము నీది అయినది అనుకుంటావో వెంటనే నెక్స్ట్ పాయింట్ ఏమి అవుతుంది? నీలో వున్న దైవీ లక్షణములు బైట పడాలి. భగవద్గీతయొక్క 16 వ అధ్యాయము అదేచెబుతుంది. దైవీ సంపత్తి, ఆసుర సంపత్తి. అర్జునునికి అనుమానము వస్తుంది అతనిలో ఆ లక్షణములు ఉన్నాయా అని. భయపడకు. నీలో ఆ దైవీ లక్షణములు వున్నాయి. కాని పిరికితనము కూడా వుంది అన్నాడు కృష్ణుడు . అందుకని భయపడ్డాడు. నాలో దైవీ లక్షణములు లేవు. నేను యుద్ధం చేయనన్నాడు తెలుసుకదా. దాని కోసమే ప్రయత్నము చేశాడు కదా. శివునితో యుద్ధము చేసి పాశుపతాస్త్రమును ఎందుకు సంపాదించుకున్నాడు. మహాభారత యుద్ధానికే కదా. మరి దాని కోసము సంపాదించినది చివరకు ఆ క్షణము వచ్చేసరికల్లా వేదాంతము మొదలుపెట్టాడు. పిరికితనము చేతకాని



తనము. ఎందుచేత ఎదురుగుండా ఉన్నటువంటి పని నిజంగా అసంభవమే అనిపిస్తుంది.

**<u>భూమిని స్వర్గంగా మార్చివేయాలి</u>** ఏమిటి మన పని ఇప్పుడు భూమిని అంటే ఈ పృథ్వి గ్రహాన్ని స్వర్గముగా మార్చి వేయాలి. ఎంత చిన్న కోరికో చూడండి. స్వర్గంగా మార్చి వేసి ఊరుకుంటామా, వైదిక పద్ధతి , వైదిక సంస్కృతి యొక్క పునర్జాగరణ జరగాలి. నాలుగు వైపులా ఉన్నటువంటి ఋషులు, పూర్వ కాలంలోని ఋషులు వీరే వశిష్ట, కశ్యప, అత్రి, విశ్వామిత్ర, గౌతమ, జమదగ్ని , భరద్వాజ మొదలగు ఋషుల యొక్క జాగరణ జరగాలి. ఎక్కడ ఉన్నారు ఆ సప్త ఋషులు? మన ముఖము లోనే రెండు చెవులు, రెండు కళ్లు , రెండు నాశికా రంధ్రాలు, ఒక ముక్కు ఒక నోరు కలిపి ఏడు కన్నాలు ఉన్నవి. ఈ ఏడు కన్నాలను సప్త ఋషులుగా గుర్తించాలి. అందుచేత వైదిక సంస్కృతి యొక్క పునర్జాగరణ అంటే ఋషులు మేలుకొనడమే.

**<u>ఇంద్రియాలలో ఉన్న ఋషులు ఎప్పుడు మేలుకుంటారు</u>** ఋషిమయ జీవితానికి మనకు ఉన్నటువంటి జ్ఞానేంద్రియాలు అన్ని కూడా ఋషులే. జ్ఞానేంద్రియాలలో మార్పు లేదు. కర్మేంద్రియములే కొంప ముంచుతాయి. జ్ఞానము ఏమి చెబుతుంది. సిగరెట్టు తాగకూడదు. జ్ఞానము అది చెబుతుంది. అందులో మాత్రము ఏ విధమైన దోషము లేదు. ఋషి మనకు ఏ విధముగా అయితే మనకు మంచిదో , కాదో , ఏది మంచిదో అది చెబుతాడో జ్ఞానేంద్రియములు మాత్రమే నిష్కల్మషముగా ఏ విధమైనటువంటి తేడాలు లేకుండా ఖచ్చితముగా తేల్చి చెబుతుంటాయి. ఇది మంచిది, ఇది చెడ్డది అని. అందుచేత ఉత్తర దిశలో ఉన్నటువంటి ఏడుగురు ఋషులు, ఖచ్చితముగా మనకు ఏమి చెబుతారు.

కళ్లు ఏది చూడవచ్చు, ఏది చూడకూడదో. మనకు ఉన్నటువంటి ఇతరత్రా ఉన్న విషయాలు ఏది చేయకూడదో దాని మీద ఆసక్తి పెంచుతుంటాయి. దానిమీద ఆసక్తిని ఆపగలిగేటటువంటి ఋషులు కొంత మంది ఉన్నారు. కర్మేంద్రియాలకు సంబంధించినటువంటి వాళ్లు . "త్రాహి త్రాహి రాజ్యప్య రామప్య .........". కాని ఇది

ఎప్పుడు వస్తుంది. రాఘవుడు రావణాసుర వధ చేసిన తరువాత మాత్రమేఇదిజరుగుతుంటుంది. సప్త ఋషులు ఎప్పుడూ ఉంటారు. జ్ఞానేంద్రియములకు సంబంధించిన వాళ్లు. వాళ్ల నాణ్యత ఏమి పోదు. ఉన్నది ఉన్నట్లు ఖచ్చితముగా చెబుతారు. ప్రమాదము ఎక్కడవచ్చినది మానవ జీవితములో? ఈ ఋషులు దెబ్బతిన్నారు. తూర్పు దిశలో ఉన్నటువంటి ఋషులు, పశ్చిమ దిశలో ఉన్నటువంటి ఋషులు, దక్షిణ దిశలో ఉన్నటువంటి ఋషులు దెబ్బతిన్నారు, ఇది సవరించుకోవాలి. అప్పుడు ఏమి అవుతుంది?. వేద సంస్కృతి యొక్క పునర్జాగరణ జరుగుతుంది. వేద సంస్కృతి ఋషుల ద్వారా స్థాపించబడినది కనుక. కాని దానికి ముందు జరగాల్సిన తతంగం ఉంది. ఏమిటీ ఆ తతంగం రావణ వధ జరగాలి. రావణ వధ జరుగుతున్నది అంటే ఈ ఋషులు అందరూ వచ్చి వెళతారు. తూర్పు వైపు నుంచి, ఈ సప్త ఋషులు ఉత్తరము వైపు నుంచి, దక్షిణము నుంచి అగస్త్య, అంబరీషులు ,తూర్పు వైపు నుంచి ఇంద్రుడు ఇటు వైపు వాళ్ళు వాళ్ల శిష్యులతో పాటు వచ్చి వెళతారు. ఎవరి దగ్గరకు? రాముడి దగ్గరకు వచ్చారు. వస్తే ప్రతీహారి వుంటాడు కదా? ఆగండీ అన్నాడు. రాముడి దగ్గరకు వెళ్లి చెప్పాడు. ఇట్లా ఋషులు అందరూ వచ్చారు అని. వాళ్లను ప్రవేశపెట్టుఅన్నాడు. వచ్చాక ఏమన్నారు. నీ అదృష్టము వలన నీవు రావణాసురుని చంపావు, కుంభ కర్ణుని చంపావు అంటూ తెగులుకున్నారు. నువ్వు ఏమీ చేయలేదు. కేవలము నీ అదృష్టము వలన జరిగినది అన్నారు.

<u>**మహత్తర అవకాశము**</u> ఇప్పుడు కూడా జరగబోయేది అదే. ఉత్తర రామాయణములో వాల్మీకి, రాముడి వలన రావణాసుర వధ ఎందుకు జరిగింది అంటే అలా రాసి పెట్టి ఉన్నది కనుక, అలా జరగవలసి వున్నది కనుక అంటాడు. అసంభవాన్ని సంభవాన్ని చేశారు. ఇప్పుడు కూడా మన అదృష్టము అది. ఈ విధమైనటువంటి అవకాశం మనకు రావడం కేవలము అదృష్టమే. అసలు అలాంటి అవకాశం ఉన్నది అని ఎంతమందికి అర్థము అవుతున్నది ఇప్పుడు. చాలా మందికి తెలియదు. ఇది ఎంత అద్భుతమైనటువంటి శాస్త్రమో! అందులో చివరకు వచ్చేశాం. ఇంక లాస్ట్ స్టేజస్. ఏమి ఛాన్స్, అది, మూడు పనులు ఒకేసారి



జరుగుతాయి. భూమి మీద స్వర్గావతరణ జరుగుతున్నది. భూమి మీద వైదిక సంస్కృతి యొక్క పునర్జాగరణ జరిగి తీరుతుంది. భూమి శాంతి, సుఖము, సంపత్తులతో తులతూగుతుంది. మానవజాతి తులతూగి తీరాలి. ఒకవేళ నువ్వు దానికి అడ్డుతగిలావో ప్రకృతి ఏమి చేస్తుంది. ఊడ్చి పారేస్తుంది ఉండటానికి అర్హత ఉండదు.

<u>**ప్రకృతికి అనుకూలంగా ఉంటేనే భవితవ్యత:**</u> ఈ డిశంబరు తరువాత ఈ విధముగా అనుకూలముగా దీనికి తగినట్లు మేము జీవించగలుగుతాము అనే వాడు జీవిస్తాడు, లేనివాడు ఎత్తివేయబడతాడు ఎలా ఎత్తేయబడతాడు? ఏమి చేయాలి. అంటే అమెరికన్ మెడికల్ రివ్యూ ఒకటి వున్నది. ఇప్పుడు ప్రస్తుతము అమెరికా లో 10 కోట్ల మంది (క్రానిక్ డిసీజస్) దీర్ఘ రోగాల వలన బాధపడుతున్నారు. (క్రానిక్ డిసీజస్) దీర్ఘ రోగాలు అంటే తెలుసుగా మీకు, తగ్గడం లేదు, నయము కానటువంటి రోగాలతో బాధపడుతున్నారు. 50 మిలియన్ పిల్లలు ఎలర్జీతో బాధపడుతున్నారు. ప్రకృతి అవకాశం ఇస్తుంది. రోగములతో నిన్ను బంధించి పెడుతుంది. పిచ్చి పిచ్చి వెధవ పనులన్నీ చేస్తుంటే ఆ పనుల యొక్క ఫలితాలు ఎలా ఇస్తుంది. రోగాల రూపంలో ఇస్తుంది. ఇదంతా కాకుండా కొత్త రోగాలు. నూటికి 35 శాతము రోగాలు ఈవాడు ప్రపంచంలో అమెరికాలో ఉన్నాయి. ఇండియాలో నాకు తెలియదు. ఇండియాలో రివ్యూలు జరగవు కదా! జరిగినా కూడా సరిగ్గా చెప్పరు. అందుచేత దానిని నమ్మలేము మనము. 35 శాతము రోగాలు అమెరికాలో ఉన్నటువంటి డాక్టర్ల ద్వారా ప్రసాదించబడినటువంటి వరాలు, అని వాళ్ళు పేర్లు చెపుతున్నారు. అమెరికా నుండి వచ్చిన వాళ్ళు మేము మీకు మందులు ఇవ్వటము వలన మీకు ఈ రోగాలు వచ్చాయి, రోగనివారణ మాకు చేతకాదు. 355 బిలియన్ డాలర్స్ ఖర్చుపెట్టి కాన్సర్‌కు మందు కనిపెట్టాము. ఏమిటి మేము కనిపెట్టినది అంటే మీరు మీ తిండి సవరించు కొంటే కాన్సర్ రాకుండా ఉంటుంది. తప్ప దానికి మేము మందు వేయలేము. అది చెప్పటానికి వాళ్ళు ఎంత ఖర్చు పెట్టారు? 355 బిలియన్ డాలర్లు ఖర్చుపెట్టారు. ఎంత నిజాయితీ వాళ్లది. సిగ్గు ఏమి పడటములా వాళ్ళు.

దానిదేముంది, మేము ఎలాగూ ఇంత ఖర్చుపెట్టాము కదా! ఎలాగూ ఉన్నదే . హాస్యాస్పదము కాదు. ఇది నా సొంతముమేమి కాదు. వాళ్ళు చెప్పారు. నేను ఇక్కడ చెపుతున్నాను. అందుచేత ఆ మెడికల్ ప్రొఫెషన్ ఖచ్చితముగా దెబ్బతిని ఉన్నది. ఇవాళ కాకపోతే రేపు, రేపు కాకపోతే ఎల్లుండి గ్యారంటీగా పడిపోతుంది. పడిపోయి తీరాలి. దీని వలన నూటికి 50 శాతం అంటే వందమందిలో 50 మందికి రోగాలు ఎందుకు వచ్చినవి అంటే మందులు వేసుకోవడము వలన. ఆ మందులు వేసుకోమని చెప్పినవాడు ఎవడు డాక్టర్, వాడికి ఇలా నువ్వు మందులు వాడవచ్చు అని అనుమతి ఇచ్చిన వాళ్ళు ఎవరు? ప్రభుత్వమే కదా వాళ్ళకు డిగ్రీ ఇచ్చినది. అందుచేత ఆ ప్రభుత్వము వాళ్ళ ఏమి చేయాలి. ఆ డిగ్రీలను ఖచ్చితముగా వెనుకకు తీసుకోవాలి. ఇప్పుడు తీసుకోదు. ఇంకో 4 నెలల తరువాత తీసుకుంటుంది.

**గురువుల ఆవేదన అర్థం చేసుకోండి** :- మరి అప్పుడు తెలుస్తుంది అందరికి ఎందుకు ఇది చెపుతున్నాను? ఆరోగ్యం గురించి నేను అంతగా మొత్తుకొని బయలుదేరండి అంటే మీరు లేవలేకపోతే మీ బదులు ఇంకోడు లేస్తాడు. లేవటము గ్యారంటీ. ఈ ప్రపంచంలో మీరు దీనిని 4 నెలల ముందు తెలుసుకొన్నారు కదా ఇలా జరుగుతుంది అని. మరి దానికి ఏమి చేయాలి మీరు? ఒక పెద్ద ఎంపైర్ ను కనుక మీరు నిర్మించేసి లాగేసుకొని ఉంటే రేపు ఆ మందులు, డిగ్రీలు వాపసు తీసుకొనగానే మార్కెట్‌లో ఎవరివి ఉంటాయి. తరువాత మీ అదృష్టం. అంతకంటే నేను చెప్పగలిగేది ఏమి లేదు. మీ అదృష్టాన్ని బట్టి ఉంటుంది. మీరు కష్టపడతారో, కష్టపడరో, పడినా, పడకపోయినా జరిగేది ఇదే. మీరు చేస్తారా, ఎవరు చేస్తారు అనేది ఋషులకు సంబంధించిన విషయము కాదు. ఋషులు ఒక నిర్ణయానికి వచ్చారు. వాళ్ళు చేస్తారు. ఎవరి నెత్తికి ఎక్కుతారో, ఎవరు నెత్తికి ఎక్కించుకొంటారో, వాళ్ళ నెత్తిన ఎక్కుతారు. ఇది ఎప్పుడూ గుర్తుంచుకోండి. ఎప్పుడూ కూడా మీ ఇష్టము వచ్చినది చేయి అంటారు తప్ప ఋషులు నియంతలు కారు. అందుచేత వాళ్ళు కర్ర పట్టుకోవచ్చు, గదా! కర్రపట్టుకొని నడిపిస్తే మనము ఏమి నడుస్తాము. ఇప్పుడు నడుస్తున్నట్లే నడుస్తాము. మీ ఆత్మీయతతో గురువుల యొక్క ఆవేదనను అర్థము చేసుకోండి. అతి తొందరగా అంటే అసలు నాకు ఎంత తొందరగా ఉంటుంది



అంటే నాకు ఇవాళ రాత్రికే మొదలు పెట్టేస్తే చాలా బాగుంటుంది అంటాను. కాని, ఇదంతా నేను చేసుకొనే టైము లేదు కదా. నేను చేయవలసిన పనులు చాలా ఉన్నాయి. ఇది అసలు నా మెయిన్ వర్క్ కాదు . ఇదంతా చెత్తా చెదారం. అసలు నిజంగా ఏముంది ఇందులో? ఇష్టము ఉన్నవాడు చేస్తాడు. ఇష్టము లేనివాడు ఎలాగూ చేయడు. ఎంతమంది చెప్పినా అంతేగా! కాదా!

**యోగ్యత సంపాదించుకోండి** మెయిన్ వర్క్ ఇది కాదు. మెయిన్ వర్క్ ఏమిటో తరువాత అర్థము అవుతుంది మీకు. అపుడు గ్యారెంటీగా మెయిన్ వర్క్ లోకి రాగలిగేటువంటి యోగ్యత మీరు సంపాదించుకొంటే ఖచ్చితముగా నాతోపాటు వస్తారు. ఎందుకు చెపుతున్నాను బహిర్గతముగా, మీరు ఈ తీవ్రతను సంపాదించిన దానిని బట్టి మీరు నాతో రాగలుగుతారా? రాలేరా అన్నది ఆధారపడి ఉంటుంది. ఇది సాధారణ ప్రచార కార్యక్రమము. ఇందులో ఆధ్యాత్మికత ఏమీ లేదు, జరగవలసినది జరుగుతున్నది. ఇది జరగబోతున్నది అని చెపుతున్నాను నేను. ఇందులో ఆధ్యాత్మికత ఏమి ఉన్నది. ఏమీ లేదు. కాని దానినైనా నీవు దర్శించగలిగితే ఋషివి అవుతావు. ఋషులు అంటే సత్యదర్శనులు. ఋషిత్వము యొక్క ఈ స్థాయిని అర్థము చేసుకోండి.

**రావలసిన మూడు మార్పులు** :- మూడు ముఖ్యమైన మార్పులు ఖచ్చితముగా రావాలి మానవజీవితములో. మొట్టమొదటిది (1) భూమి మీద స్వర్గావతరణ. భూమి మీద స్వర్గావతరణ 2000ల నాటికి ఖచ్చితముగా జరిగి తీరుతుంది. ఈ విద్య , కర్మాగారాలు ఉండవు. ఈ విద్యా విధానము ఉండదు. భవంతులు కట్టుకోండి. వాస్తు సరిగ్గా ఉండదు కూల్చివేస్తారు. వినలేదు. రోడ్లు ఎలా మారుతున్నాయి ఇప్పుడు. మీరు ఏదో ఫోజు పెట్టుకొని కట్టుకున్నారు. మాకు వాళ్ళు తెలుసు, వీళ్ళు తెలుసు అని చివరికి ఏమి అయింది. కట్టుకో చివరికి అదే అవుతుంది. ఏ ఇల్లు వాస్తు ప్రకారము కరెక్టుగా లేదో గ్యారెంటీగా వెలివేయబడతాయి అవి . అలాంటి రూల్స్ వస్తాయి. రూల్స్ రాక ముందే నువ్వు రెడీ అయ్యావనుకో అదృష్టవంతుడివి. వచ్చాక నీవు రెడీ అవ్వక ఏమి చేస్తావు? అందుకని ముందు వ్య- ఆత్మ -రాజ్యస్థాపన జరగబోతున్నది. ఒక వేళ ఇలా

జరుగకపోయినప్పటికీ నీవు ఇలా జీవిస్తే సుఖముగా ఉంటావు. అందులో డౌట్ ఏమీలేదు కదా! గవర్నమెంట్ వాళ్ళు రూల్స్ పాస్ చేసి తూర్పుదిశలోనే ద్వారము ఉండాలి. నైరుతిలోనే ఎత్తు ఉండాలి. లేకపోతే మునిసిపల్ డిజైన్‌ను నీకు పాస్ చేయను అని అనేంతవరకు మీరు ఆగారనుకోండి, నాకేం అభ్యంతరము లేదు. కాని ఆ రోజు ఎంతో దూరంలో లేదు. చాలా త్వరగా వస్తుంది. చాలా జాగ్రత్తగా అర్థము చేసుకోండి. ఈ మూడు లక్షణములు మనసులో పెట్టుకొని చేయలేనటువంటి గవర్నమెంట్ నెల, పదిహేను రోజులకంటే ఎక్కువ ఉండదు. పడిపోతుంది. అలా పడిపోతూ ఉంటుంది. ఎంతవరకు పడుతూ ఉంటుంది. ఎన్నుకోబడిన వ్యక్తులుగాని, అక్కడికి వచ్చినటువంటి వ్యక్తులుగాని ఈ రహస్యాన్ని అర్థము చేసుకొని దానికి అనుగుణముగా వాళ్ళ జీవితాన్ని మార్చుకోవాలి. గవర్నమెంట్‌లో ఉన్నటువంటి ప్రబుద్ధులను తొందరగా నిద్రలేపాలి. వాళ్ళని లేపాలి. ఎలా లేపాలి. అది చెప్పవలసిన విధానంలో కాలపురుషుడు వాళ్ళకు చెప్తాడు. ఇందులో డౌట్ ఏమీ లేదుకదా! చాలా అద్భుతముగా చెపుతాడులే.

<u>**కాలపురుషుని హెచ్చరిక**</u> :- కాలపురుషుడు కంసుడికి చెప్పాడు కదా! కాని ఎంత టైమ్ ఇచ్చాడు? శ్రీకృష్ణుడు పుట్టకముందునుంచి. ఇప్పుడూ అంతే టైమ్ ఇస్తున్నారు. 5000 సం॥లు టైము ఇచ్చాడు మానవజాతికి. నాయనా నువ్వు అర్థంచేసుకో, నీ అంతట నువ్వు మారు. నీవు మారవు. వస్తాము మేము. 2000 సం॥రాలనాటికి వస్తాము. వచ్చాక ఏమవుతుందో చూచుకో, ఆ మార్పులయొక్క ఉషోదయ కిరణములు అర్థమూ అవుతూనే ఉన్నాయి. అర్థము అయ్యాక ఏమి చేయాలి. మీరు ఎలా మారాలి? మొట్టమొదట అన్ని కోరికలను ఆపుకో, ఎందుచేతనంటే నీకున్న కోరికలు అన్నీ కూడా తప్పు. ఒక్కటి సవ్యమైనటువంటి కోరిక నీవు కోరలేవు. పండితుడిగా, లాజికల్‌గా నీవు కోరికలు కోరితే అది జగద్గురు యొక్క దృష్టిలో ఖచ్చితంగా పడుతుంది. అర్జునుడే ఖచ్చితంగా ఊహించలేకపోయాడు. అర్జునుడి కంటే జగద్గురువుకు దగ్గరగా జీవించినటువంటి వ్యక్తి లేడు కదా! కర్ణుడి మీద బాణం వేయకు. శాస్త్రము చెబుతోంది. వీరులయొక్క నడవడిక కూడా ఏమి చెబుతుంది. వీరుడు నేలమీద ఉన్నప్పుడు రథంమీద



ఉన్నటువంటి వాడు, వాడిమీద బాణములు వేయకూడదు అని. రథ చక్రము కూరకుపోయినది పాపం! వేసేయ్ బాణం అన్నాడు. అందుచేత మీయొక్క నడవడిక, మీ యొక్కజీవనవిధానములు కరెక్ట్ కాదు. ఇది వినగానే మీకు ఆటవిడుపులాగా అనిపిస్తుంది. ఏమని అనిపిస్తుంది అంటే నేను నా ఇష్టము వచ్చినట్లు జీవించవచ్చు అని. ఇష్టం వచ్చినట్లు జీవిస్తే నీవు రాక్షసుడివి. నీ ఇష్టం వచ్చినట్లు జీవించటానికి వీలులేదు.

<u>**సాధకుని నడవడిక**</u> :- ప్రస్తుతం సమాజము మీకు ఇచ్చేటటువంటి ఆంక్షలు తప్పు. మరేమి చేయాలి? "యతీనాం బ్రహ్మ భవతి సారథిః" ఆ రథసారథి యొక్క సారథ్యంలో మనము జీవిస్తామన్నదానికి నిదర్శనము ఏమిటి అంటే ప్రొద్దున వంటవేస్తే మధ్యాహ్నానికి కోసేసుకోవాలి. మధ్యాహ్నం వంటవేస్తే సాయంత్రమునకు కోసుకోగలిగితే అప్పుడు మాత్రమే నీవు గుండెల మీద చేయి పెట్టుకొని, నిజమే నా నిర్ణయాలు ఏమీ నేను తీసుకొనుటలేదు, నా నిర్ణయాలు అన్ని కూడా ఎవరి నిర్ణయాలు? **యతీనాం బ్రహ్మ భవతి సారథిః**. మరి అంతవరకు ఏమి చేయాలి? మరి నీకు తెలియాలిగా, ఆ జీవితవిధానం రాదుగా, ఏమీ ఫరవాలేదు. "**యోగస్థః కురు కర్మాణి**", యోగస్థితిలో ఉండిపో. మరి యోగస్థితిలో ఉండిపోయాక మీకు స్వలాభాపేక్ష అయిన కోరికలు వచ్చాయి, ఇంద్రియాలకు సుఖంకావలసిన కోరికలు వచ్చాయి, నీవు యోగస్థితిలో లేవు. అంతేగామరి. ఏ కోరిక రావాలి? మీఇంద్రియాలకు సుఖం కలిగించేటటువంటి కోరిక లేకపోతే, వచ్చే ప్రతి కోరిక కూడా యోగస్థితిలో వచ్చిన కోరికే. అది ఒక్కటే మీరు గీత గీసుకోవాలి. ఇంద్రియసుఖానికి సంబంధించిన కోరిక అయితే వర్షం కురుస్తుంది, తడవకూడదు. అది ఇంద్రియసుఖం. మనం అందుచేత వర్షంలో కూర్చుందామా అంటే, పిచ్చి పని అది. పని ఉంటే చేయవలసినది నిజముగా ఇంకా ఆ రోజు అది చేయకపోతే ఆ పని అవ్వదు, మొత్తం వ్యవస్థ దెబ్బతింటుంది అనేటటువంటి పనులు కొన్ని ఉంటాయి. ఆ పనులకు ఏ ఆటంకము వచ్చినా మీరు వెళ్ళి చేయవలసినదే. కామన్ సెన్స్ పనులు కొన్ని ఉంటాయి. రేపు ప్రొద్దున దియ్యం కావాలి. ఇప్పుడు వర్షంలో తడుస్తూపోనక్కరలేదు. వర్షం ఆగాక వెళ్ళవచ్చు. అందుచేత ఆ కామన్

సెన్స్ మాత్రం మీరు ఉపయోగించుకోవలసినదే. ఎవ్వరూ ఏమీ చెప్పలేరు. కాని ఈ రెండు గనుక గుర్తించుకొని, " ఓం" నిరంతరము గూడా మీరు ఎక్కడ ఉండాలి. 21వ ఓంకారము తర్వాత ఉండాలి. 21వ ఓంకారము ఎక్కడ నుండి వస్తుంది సహస్రారము నుంచి. 21వ ఓంకారము అయిపోయిన తర్వాత కూడా " ఓం " అంటే ఆజ్ఞ మధ్య వస్తుంది.

## " ఓంకార " సాధనలో పోయే 14 ప్రతిబంధకాలు

ఆ ఓంకారములో గనుక ఉండిపోతే ఏం జరుగుతుంది. ఆ 14 పోతాయి.

**వ్యాధి,స్త్యాన, సంశయ, ప్రమాద, ఆలస్య, అవిరతి, భ్రాంతిదర్శన ,**

**అలబ్ధ భూమికత్వ, అనవస్థితత్వాని, చిత్త విక్షేప, తే అంతరాయాః**

అందుచేత ఈ 14 రకాలు అయినటువంటి అశాంతికారములు, సుఖమయజీవితము జీవించలేనటువంటి కారణాలు. వాటి అంతట అవే పోతాయి. ఎప్పుడు పోతాయి? ఆ 21వ ఓంకారము తరువాత, మీరు అక్కడ ఉండిపోతే. ఆ స్థితిలో ఉండిపోతే ఏం జరుగుతుంది ఆ స్థితిలో ఉండిపోతే ఉండే వ్యాధులు అన్నీపోతాయి. రోగాలు అన్నీపోతాయి. పోవడమేకాకుండా

**"యతీనాం బ్రహ్మ భవతి సారథి:"**

అనే మంత్రముతో 111వ సంగలో వాళ్ళకు మొట్టమొదటిసారి జుట్టు నెరుస్తుంది అంటాడు. అప్పుడు ముసలితనం ప్రవేశిస్తుంది. అంతకు ముందు వాడిలో ముసలితనంరాదు.

**<u>విజయంతో కూడిన సక్రియత</u>** ఆ సూక్తమును పట్టుకోవాలి మనము. ఒక బిట్‌నే పట్టుకొని మాటలాడుకుంటున్నాము. మెల్లిగా మీరు దిగగలిగితే అందులోనికి ఆ సూక్తాన్ని లాక్కొస్తాను. అందుచేత ముందు దిగగలగాలి మీరు. ఆ మానసిక స్థితి ఏమిటి ముందు అర్థము చేసుకొనండి. ఎక్కడ దెబ్బతింటున్నాము. మీరు గనుక ఆ స్థితిలోనే ఉంటూ నిష్క్రియముగా ఉన్నారు అంటే మీరు ఆ స్థితిలో లేరు. విపరీతమైనటువంటి యాక్టివిటీ, విపరీతమైనటువంటి యాక్టివిటీ విత్ సక్సెస్. నేను చాలా కష్టపడ్డాను. పనిజరుగలేదు. ఏ ఆలోచన వచ్చినా, ఆ ఆలోచన



తక్షణమే పూర్తి అవ్వాలి. ఏ ఆలోచన వచ్చినా , ఏమి కోరుకుంటే అది జరిగి పోతుంది ఆ రామరాజ్యంలో, ఆత్మ రాజ్యంలో, స్వ-ఆత్మరాజ్యంలో జరిగి పోతుంది. ఏది అనుకున్నా జరిగి పోతుంది. ఆ స్థితి రావాలి. ఎవరు ఏది అనుకున్నా జరిగి పోయేటటువంటి స్థితి . అందుచేత మన ఆలోచనలకు దానికి అడ్డంకి వచ్చినది అనుకుంటే అర్థము కరక్టుగా లేదు గ్రిప్ ప్రాక్టీస్ చేయండి. అది ఈజీగా వచ్చేది కాదు. మీ కోరికలన్నీ తీరిపోయేటటువంటి ఒక అద్భుతమైనటువంట శాస్త్రము. మీరు రెండు నిముషములలో అర్థము అయితే చేసుకోగలరు కాని రెండు నిముషములలో సాధించలేరు. ఆ సంస్కారాలు లేవు కాని నిజమూగా రెండు నిముషములలో సాధించలేమా? సాధించవచ్చు " తీవ్ర సంవేగానాం ఆసన్నః" ఆచరణ సాధించవచ్చు కూర్చుండి పోయారు. బాలయోగి కూర్చుండిపోయాడు. ధృవుడు కూర్చుండిపోయాడు. ప్రహ్లాదుడు తల్లి గర్భములోనే నేర్చేసుకున్నాడు. ఇక బయట ఎన్ని కష్టాలు వచ్చినా ఓర్చుకోలేదూ!! అంటే మళ్ళీ మళ్ళీ అర్థము చేసుకోండి. ప్రహ్లాదుడు కష్టాలను ఓర్చుకోలేదు. అసలు కష్టాలు అతనికి కష్టాలుగా అనిపించలా!

**<u>స్వ-రాజ్యం అంటే ఏమిటి</u>** ? మన భారతీయ ఆధ్యాత్మికత ఎక్కడ భ్రష్టు పట్టింది అంటే చేతకాని వాళ్ళు అనుకునేవి ఏవీ జరగవు. వాళ్ళకు ఏమి చేతకాదు. వాళ్ళు అనుకున్నవి ఏవీ జరుగవు. జరగక పోతే ఏమి అంటాడు వాడు . నేను యోగిని, నాకు ఏమి అక్కరలేదు. వాడికి ఏమీ అక్కరలేదు అన్నవాడిని చూచి, వాడి వైరాగ్యమును చూసాక మనము మురిసి పోతాము. భారతదేశములో జరిగినది ఏమిటంటే ఉన్నది పోగొట్టుకున్నారు. చాలాతక్కువ మంది నిజముగా ఆత్మ రాజ్యములోనికి ప్రవేశించగలిగారు. స్వరాజ్యములోనికి ప్రవేశించగలిగారు. ప్రవేశించగలిగిన వ్యక్తులను చాలామంది తప్పుపట్టారు. అరవిందో స్వరాజ్యము కోసము దెబ్బలాడినవాడేగా. తరువాత ఆయనకు అర్థము అయినది. స్వరాజ్యము అంటే ఈ పిచ్చి స్వరాజ్యముకాదు అని, ఆత్మలో ప్రవేశించడము అని అందులో ప్రవేశించినాడు . 49 సంగలు ఏమి సాధనములు చేసాడో ఏప యుద్ధాలు చేసాడో మనకు ఏమి తెలుసు?

**<u>స్వ(ఆత్మ) రాజ్య స్థాపన</u>** కాని ఇప్పటికీ గాంధీ, మిగతావాళ్ళు ఇప్పటికీ చెప్పేదేమిటంటే అరవిందో పిరికి వాడు. మేము అందరం స్వరాజ్యము కోసము పాటుపడుతుంటే పారిపోయాడు అని. పిరికివాడు అయితే బాంబులు వేసి జైలుకు వెళతాడా! వీళ్ళు ఎవరూ జైలుకు, బాంబులు వేసి వెళ్ళలేదు. మీ యాక్టివిటీస్ మీరు చూసుకోండి. పిరికితనముతో చేస్తున్నామా, ఒక సామ్రాజ్య స్థాపనకు మనము కష్టపడుతున్నామా అని. స్వ-ఆత్మ-రాజ్య స్థాపనకు జీవిత విధానం ఎలా ఉండాలి ! మామూలు సామ్రాజ్య సాధనకు మన జీవిత విధానము ఎలా వుండాలి. ఎలా ఆలోచించాలి. ఏ రోజుకు ఆ రోజుకు ప్లాన్ వేస్తుండాలి. వేస్తూ ఏమి చేయాలి? కావలసిన వనరులు సమకూర్చుకోవాలి. కావలసినటువంటి మానవులను ప్రభావితముచేసి ఇది రాబోయేటటువంటి రాజ్యము,రాబోయేటటువంటి రోజులు అని చెప్పాలి . ఈ పిచ్చి పిచ్చి కోరికలు ప్రక్కన పెట్టుకోండి. మి కోరికలకు అనుగుణముగా మీ జీవితము అప్పటినుంచి ఇప్పటివరకు పొందిన పాపాన ఎవ్వరూ పోలా. అందులో ఉన్నది ఇది కొత్తది ఏమీ కాదు. ఏమీ కొత్తది చెప్పడములే.

**<u>గురువుగారి ఏకమూలికా వైద్యం</u>** అంటె ఆ శ్రీరామశర్మ ఆచార్య గురుత్వము మీరు అర్ధము చేసుకోండి. కాని, ఆయన మనిషి వెంట పడతారు తప్ప ఆయన ఆదర్శాల వెంట పడము. మనుషులు అనవసరము. మనుషులు ఎందుకు ఆదర్శాలు ముఖ్యము. మనిషి ఏమి చేసాడు. ఏమి చెప్పాడు. ఆయన పాలిటిక్స్‌ను మారుస్తాను. రాజకీయవేత్త వెత్తిన ఎక్కుతాను, ఎక్కాడు. బిజినెస్ రూల్స్ మార్చివేస్తాను అన్నాడు. మారాయవి. మనము అందులో ఎక్కువ మంది లేము కనుక తెలియదు కాని చాలా మారుతున్నాయి. అందులో ఆరోగ్యము ఏకమూలికా వైద్యము ఆయన ఫేవరేట్ అన్నమాట గురువు గారిది. ఒక మనిషికి ఒక మూలిక అంతే. ఆ మూలిక అట్లా పెట్టుకున్నాడన్నమాట. వాడికి ఏమి వచ్చినా ఆ మూలికే . కాని ఏక మూలికా వైద్యము ఇదే కళ్ళు మూసుకో, అటు పో, అక్కడ అదే మూలిక, ఇంకో మూలిక ఏమీ అక్కరలేదు. నువ్వు మూలమునకు



వెళ్ళిపోతున్నావు. అన్నిటికీ కూడా ఒకే మూలిక. సమర్ధ సద్గురు స్పర్శ మూలిక ఉంటె అన్నీ పోతాయిగా, ఆ 14 . ఆ 14లో లేని రోగము ఏదైనా నీవు కనిపెట్టగలవా, లేవుగా! ఈ విధమైనటువంటి జీవితము వచ్చాక మరి ఆయుర్వేదిక్ ఉత్పత్తి గురించి వేద సామ్రాజ్యములో ఉన్నటువంటి ఆరోగ్యరక్షణ గురించి మనము మాటలాడుతున్నాము. రోగనివారణ గురించి మనము మాటలాడటములేదు. ఆహారము తీసుకొనుట ఎంత ముఖ్యమో . రోగ నివారణకు కావలసిన పదార్ధములు కూడా తీసుకొనుట అంతే ముఖ్యము. అప్పుడు నీవు తీసుకొనేటటువంటి ఆహారమే ఆయుర్వేదమవుతుంది. దానికి తగినటువంటి దానికంటే ముందు మెల్లిమెల్లిగా మన శరీరాలలోనికి సూర్యకిరణాలను ప్రవేశపెట్టాలి. సూర్యకిరణాల యొక్క సముదాయాన్ని ప్రవేశపెట్టాలి. ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్ - ఎలా ప్రవేశపెడతాము?

**<u>శరీరంలోకి సూర్యకిరణాలను ఎలా ప్రవేశపెడతాం</u>**

ఋషి ప్రభాకర్‌జీ ఒక ఫార్ములా పెట్టాడు. పచ్చికూరలు తినండి. ఎందుకు పచ్చికూరలు తినటం. పచ్చికూరలలో సూర్యకిరణాలు మాత్రమే ఉంటాయి. అగ్నితో, నీటితో వాటికి ఏమీ సంపర్కము లేదు. డైరెక్టుగా సూర్యకిరణాలు ఏపదార్ధమును తయారు చేసాయి. అందుచేత ఆ పదార్ధములు అన్నీ కూడా ఏమిటి సూర్యకిరణములు. ఐస్ ఎలాగయితే క్రిస్టలైజేడ్ వేపర్ అనవచ్చో, నీటి యొక్క ఆవిరి ఘనీభవించితే ఐస్ గడ్డగా మారుతుంది. పట్టుకోవచ్చు. కాని, వేపర్‌ను పట్టుకోలేముగా. అలాగే సూర్యకిరణాలను పట్టుకోలేము. కాని, ఘనీభవించిన సూర్యకిరణాలు ఏవి ? పత్రం, పుష్పం, ఫలం, తోయం -- ఇవి అన్ని కూడా సూర్యకిరణాలే. క్లోరిఫిల్ అంటె సూర్యకిరణాలయొక్క , నీటి యొక్క సంయోగంతో తయారు అయిన పదార్ధము. చాలా స్పష్టముగా మనకు తెలుసుగా అది సూర్యకిరణాలతో నిర్మింపబడినది అవి. అందుచేత డైరెక్టు సూర్యకిరణాలను నీవు నీ శరీరములో ప్రవేశపెట్టుకోలేవు కనుక, నీవు ఏమి చేస్తున్నావు. ఆ పచ్చికూరలు అవీ తింటున్నావు అని అన్నాడు. బాగానే ఉంది కాని అలా ఎంతమందికి మనము అందివ్వగలము. అందరూ పచ్చికూరలు తింటే అన్నది పెద్ద ప్రశ్న. అందరూ పచ్చికూరలే తినాలి అనుకుందాము. ఎంతమందికి నువ్వు ఆకు కూరలు సప్లై చేయగలవు. సమస్యలు వస్తాయి. ప్రతి మంచిదానికి ఒక

సమస్య ఉంటుంది. అందరూ వెంటనే ఆకు కూరలు తినటం మొదలుపెట్టారనుకొందాము వంట మానేసి. ఎన్నిరైతు బజార్లుపెడితే వచ్చికూరలు వస్తాయి. మరి ఏమి చేయాలి. మరి, ఆల్టర్‌నేటివ్ ఏమిటి. డైరెక్టుగా సూర్యకిరణాలను మనము ఉపయోగించుకోవచ్చు ఎలా? -- పత్రం, పుష్పం, ఫలం, తోయం -- . మనము ఆకులు, పుష్పాలు పట్టుకున్నాము. వాటిని నాశనము చేస్తాము మనము . సూర్యకిరణాలు పదార్థముగా మారితే ఆ పదార్థమొక రుచికదా! కాకరకాయ క్రిస్టలైజేడ్ సూర్యకిరణాలు. దాని రుచి ఎలా ఉంటుంది. చేదుగా ఉంటుంది. అరటికాయ కూడా క్రిస్టలైజేడ్ సూర్యకిరణాలే. దాని రుచి కూడా ఎలా ఉంది. అరటికాయలాగానే ఉంటుంది. దాని రుచి మనము చెప్పలేము కదా! కాని ఇది, అది కూడా ఆ 7 కిరణాలయొక్క డిఫరెంట్ కాంబినేషన్ . అరటికాయలో వేరే కాంబినేషన్ ఉన్నది. కాకరకాయలో వేరే కాంబినేషన్ ఉన్నది.

**<u>సూర్యకిరణాలతో ఆరోగ్యము</u>** మన శరీరము దేనితో నిర్మింపబడినది సూర్యకిరణాలతోనే . ఆ జెనెటిక్ కోడ్ తోనే నిర్మింపబడినది. ఆ డి.ఎన్.ఎ. కోడ్, ఆ నవగ్రహములతోనే. ఆ నవగ్రహములను తిప్పేవాడు ఎవడు. సూర్యుడే గదా! అందుచేత మొత్తము ఆరోగ్యము భాస్కరాదిచ్చేత్ అనే ఫార్ములాతో 108 రకాలు అయినటువంటి పుష్పాలతో మన శరీరములో ఉన్నటువంటి 108 దళాలకు కావలసినటువంటివి ఇచ్చారు. ఎందుకు 108 దళాలు? డౌన్ వర్డ్ దళానికి ఒక రకమైన ఆరోగ్యం కావాలి. అప్ వర్డ్ దళానికి ఒక రకమైన ఆరోగ్యం కావాలి. అది ఫస్ట్ స్టెప్‌గా ముందు మనము లాంఛ్ చేయాలి. ముందు రెడీ చేసేయాలి అది. రెడీ చేసాక ఏమి చెబుతాము. మీరు ఎవరు అయితే ఈ విధంగా ధ్యానపద్ధతి చేస్తున్నారో వాళ్ళు దానిని వాడుకోండి. మిగతా మందులు గ్యారంటీగా మీకు అక్కరలేదు అని. మరి ధ్యానపద్ధతిలో లేని వాళ్లకు ఇది పని చేస్తుందా, చేయదా. వాళ్ళకీ పనిచేస్తుంది ఎందుకు, వాళ్ళ శరీరాలు కూడా సూర్యకిరణ నిర్మితాలే. కాని, సూర్యకిరణములు వాళ్ళ మీద వాటి ప్రభావము ఏమీ చూపించవు.



అందుచేత ఈ మందులు అంత ఎఫెక్టివ్‌గా ఉండకపోవచ్చు, కాని, మెడిటేటర్స్‌కు మాత్రము మందులు అవసరము లేదు. అందుచేత మనము 108 దళాలు, ఈ మహాకాల చక్రవర్తి ఆంధ్రప్రదేశ్ సామ్రాజ్యంలో ఏది ఏ దళానికి వర్తిస్తుందో పట్టుకోవాలి. ఒక్కొక్క నక్షత్ర పాదము ఒక్కొక్క దళానికి వర్తిస్తుంది. కిందది రాహువు, పైది కేతువు. మధ్యన సప్తగ్రహాలకు చెప్పుకున్నాము గదా! మూలాధారము శని, అందుచేత శనికి సంబంధించిన నక్షత్రముల యొక్క పాదములు అలా పట్టేసుకోవచ్చు, అర్థము అయినది కదా! ఎలా పట్టుకోవాలో!

**<u>చివరి క్షణములో -త్వరపడండి</u>** దానికి కావలసిన పుష్పాలు ఆయుర్వేదంలో చెప్పబడినవి. శని గ్రహానికి ఏముంది. ఈ నక్షత్రమునకు ఏమి వుంది. ఆ కాంబినేషన్, ఆ కాంబినేషన్ డ్రగ్స్ ఒక ఆయుర్వేదిక్ ప్రోడక్ట్స్ బోర్డ్ గా మీరు ఎన్నో డెవలప్ చేయాలి. మరలా ఒక రోజు నేనే కూర్చొని, నేనే చెబితే గాని కూర్చోను అంటే ఎట్లా? టైం ఉండదు. గ్యారంటీగా చెప్పుతున్నాను నా పని ఆల్‌మోస్ట్ పరిసమాప్తి అయినది. గురువులకు బాహ్య జగత్తులో నేను చేయగలిగిన పని పూర్తవుతున్నది. ఇక నేను ఏ పనిని చేద్దామనుకుంటున్నానో ఆ పనికి వెళ్ళిపోతాను. ఈ లోపల మీరు పట్టుకో లేకపోతే , చాలా ఇబ్బంది పడతారు. తరువాత మీకు ఈ గైడెన్స్ ఎక్కడ దొరుకుతుంది? అహంకారముతో చెప్పేది కాదు ఇది, భయముతో చెప్పేది. మిస్ అవుతారేమో. కాని ఈ కష్ట కాలములో కామన్‌సెన్స్ ఉంచండి మీరు రాత్రిల్లా కష్టపడ్డారు. మీరు ఇవ్వాళఒక్కరోజు పనిచేసి, 10 రోజులు మీరు పనిచేయలేదు. ఈ కష్టము ఎందుకూ పనికిరాదు. అందుచేత

> "యుక్తా హార విహారస్య, యుక్త చేష్టస్య కర్మసు
> యుక్త స్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా".

అతి పద్దు. అందుకే ఎక్కువ తినేవాడికి లాభంలేదు. తక్కువ తినేవాడికి లాభము లేదు , ఎక్కువ పడుకునేవాడికి లాభము లేదు. తక్కువ పడుకునేవాడికి లాభము లేదు. ఈ యోగము, "సమత్వం యోగ ఉచ్యతే". జాగ్రత్తగా దానిని బ్యాలన్స్ చేసుకోండి. మరి నువ్వే అది అంతా చేస్తే బయట పని ఎవరు చేస్తారు. ఇది మెకానికల్ వర్క్ కదా! అది

చేయండి. మీరు ఏ స్థాయి వ్యక్తులనైనా ఎన్నుకోండి. నాకేం అభ్యంతరం లేదు. తొందర అలాంటిది. ఇంకో దారి లేదు ఏమి చేస్తాము. కాని చివరకు మాత్రము జరిగేదేమిటి "యధేచ్ఛసి తథాకురు:" మీ ఇష్టం.

**<u>ఆయుర్వేదము యొక్క విశిష్టత</u>** ఆ వేదిక్ ప్రోడక్ట్ ఆయుర్వేదము అనేటువంటిది ఈనాడు ఆయుర్వేదము పరిపూర్ణముగా భ్రష్టుపట్టినది. రోగనివారణ చేస్తామని ప్రతి రోగానికి మందు తయారు చేస్తున్నారు. ఎంత మూర్ఖత్వము. అది వాళ్ళ స్థాయి. ఆయుర్వేదముయొక్కస్థాయి ఏమిటి? ఈ మెడికల్ వాళ్ళ స్థాయిఏమిటి? ఈ మెడిసిన్ వలన ఏమి వస్తుంది. నూటికి 35 మందికి రోగాలు వస్తున్నాయి. ఇండియాలో గ్యారంటీగా అన్ని రోగాలు డాక్టర్స్ వలన వస్తున్నాయి. నేను గ్యారంటీ ఎందుకు ఇవ్వగలను అంటే నాకు కెమిస్ట్రీ తెలుసుగనుక. ధైర్యము చేయండి మీరు. తయారు చేయండి108 ప్రోడక్ట్స్, 108 ప్రోడక్ట్సను విరివిగా ప్రచారము చేయండి. సూర్య కిరణములతోనే చేస్తున్నాము. హాని ఏమి చేస్తుంది. ఉదా : మీరు ఉపయోగించుకోగలిగితే ఎరుపు రంగు ఇవ్వగలిగిన శక్తి మరే రంగు ఇవ్వదు. ఎరుపు రంగులో కూర్చుంటే నీకు చేతకాక పోతే అది ఏమీ చేయదు. అందుచేత ఈ ప్రోడక్ట్స్ వలన డేంజర్ ఏమీ లేదు. ఎక్స్‌పైరీ డేట్స్ ఏమి లేదు ఏమీ ఉన్నది అక్కడ. హాని చేయటానికి. పనిచేస్తే గ్యారంటీగా పనిచేస్తాయి. ఎవరికి పనిచేస్తాయి? "ధ్యానులకు" అందుచేత మొట్టమొదటి ఈ ధ్యానుల సంఖ్య పెంచాలి. ఏ ధ్యానులు ? సమర్థ సద్గురు స్పర్శ ధ్యానులు. వీళ్ళకేనా ? మాస్టర్ సి.వి.వి. అనే వాళ్ళు చేస్తున్నది అదే అని అర్థము అవ్వాలి మీకు. అందుచేత నువు వాళ్ళకు ఇది చేయాలి అని అంటగట్టఖ్ఖర లేదు. చెప్పవలసినది ఏమిటి అంటే బాబూ నువ్వు చేస్తున్నది కూడా అదే ఇంటిగ్రల్ యోగ. ఏమి చెప్పాలి మీరు. అరవిందో యొక్క భక్తులా? మీరు కూడా అదే పట్టుకున్నారు. ఏఒక్కటి తెలిస్తే అన్నీ తెలిస్తాయో అది ఆ స్పర్శ. అందుచేత మీరు ఏమి మారిపోనక్కరలేదు. మీ గురువులను మార్చనక్కరలేదు. వాళ్ళు చెప్పినది అర్థం చేసుకోండి.అర్థం చేసుకుంటే ఈ ప్రోడక్ట్స్ అన్నీ మనకు పని చేస్తాయి. మరి మాటలు ఎందుకు మార్చవలసివచ్చింది. ఒక్కటే అది చెప్పటానికి ముందు మనము ఒకటి చెప్పాలి. ఎటూ ఇందులో కొత్త ఏమీ లేదు. ఓల్డ్ వైన్ ఇన్ న్యూ బాటిల్, ఆ పాత



సారాయియే నాయనా కొత్తదేమీ లేదు. మరలా అదే పోస్తున్నాము. కాని కొత్త పేర్లతో. మార్పు ఎక్కడ నుంచి తెస్తాము. అందుచేత మార్పు అయితే అది వేదము కాదు.

**<u>వేదాలు</u>** :-నిత్య నూతనము, శాశ్వతము, సనాతనము అయినది వేదము, మరి ఎలా సనాతనమైంది నిత్య నూతన మైనది, శాశ్వతమైనదని చెప్పాలి. మారలేదే. వేరువేరుగా ఎందుకు ఉంటుంది వేరుగా ఉంటే అది వేదము కాదు. మీకు అది అర్థము అవ్వాలి ముందు. మనకి అవగాహన రావాలి మరి. మనము దేనిని గురించి మాటలాడుకుంటున్నామో, మనము సమర్థ సద్గురు స్పర్శ గురించి మాటలాడుకుంటున్నాము. నమస్కారమ్స్ మాస్టర్ సి.వి.వి., రామకృష్ణ పరమహంస ఏ తల్లిని పూజించాడో, యజ్ఞముల ద్వారా, యజ్ఞ పరంపర ద్వారా శ్రీరామ శర్మ ఆచార్య, ఆర్య సమాజములో దయానంద సరస్వతి, ఏ లక్ష్యాలను సాధించటానికి ప్రయత్నించారో అదే ఇది అని మనకు చాలా స్పష్టమైనటువంటి అవగాహన ఉండాలి. అందుచేత ఎవరితోనూ మనకి విరోధములు ఏమీ లేవు అసలు వాళ్ళు మనవాళ్ళే. అర్థము కావటములా. అర్థము అయ్యేటట్లు చెప్పండి. సమర్థ సద్గురు స్పర్శ అని అన్నాము తప్పా. దానికి ఇంకో పేరు పెటలేదు. ఎవరు సమర్థుడు అయితే వారు. సామర్థ్యము గురించి మనము ఏమీ చెప్పనవసరములేదు. మీరు శక్తివంతులు అవునా కాదా అని నీవు అడగాలా ఏమిటి? వారి పేరు చెబుతుంది. అందుచేత దీనిని గమనించుకోండి. సమర్థ సద్గురు స్పర్శ అనేటటువంటి దీక్ష వేరుగా ఏమీ ఇవ్వక్కరలేదు. వారు ఏ మంత్రాన్ని చేస్తున్నా, ఏ గురువును పూజచేస్తున్నా ఓ.కే. కాని ఏమి కలుపుతున్నాము మనము. ఒక కొత్త విధానమును కలుపుతున్నాము. మరల అది పాత సారాయియే. ఆ ఓం కారాన్ని మనము కలుపుకుంటున్నాము. ఈ ధ్యాన పద్ధతిలో

**స: పూర్వేషామపి గురు:కాలేన అనవచ్ఛేదాత్**

ఆ గురువు ఎవరు, ఓంకారము ఎవరు, గురువులందరికి గురువు, ఓంకారమును దాటిన గురువు లేదు.

**గురువు ఎవరు** :- ఎవరు గురువు.

గురుర్ బ్రహ్మ, గురుర్విష్ణుః , గురుర్దేవో మహేశ్వరః

ముందు బ్రహ్మ, బ్రహ్మ ఉత్పత్తి ఎప్పుడు అయినది. విష్ణువు. విష్ణువు యొక్క ఉత్పత్తి ఎప్పుడు అవుతుంది. శివుడు లయం చేసిన తరువాత. అందుచేత శివుడు లయం చేయాలి, లయం అయిపోయిన తరువాత మరలా ఒక కొత్త పరిపాలనా వ్యవస్థకు బీజాలు పడాలి. బీజాలు పడిన తరువాత మరల ఒక నూతన సృష్టి జరగాలి. గురుర్బ్రహ్మ, గురుర్విష్ణుః , గురుర్దేవో మహేశ్వరః

సః పూర్వేషామపి గురుః

ఈ ప్రక్రియ క్రమము జరుగుతూనే వుంటుంది. ఏ శక్తి అయితే ఈ మూడింటిని కంట్రోల్ చేస్తున్నదో దత్తాత్రేయ రూపంలో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల శక్తిని దాటివే ఇంకొక కాలము శ్రీకృష్ణుడు అని పిలుస్తుంటాము. దత్తాత్రేయుడు, శ్రీకృష్ణుడు ఒక్కటే అని మనం గమనించుకోవాలి. గమనించుకోవటానికి దత్తాత్రేయుని యొక్క అవతారము అయినటువంటి మార్గశిర పౌర్ణమి నాడు మాసానాం మార్గశీర్షోహం అని చెప్పకున్నాడు కృష్ణుడు. లింక్స్ చాలా విచిత్రంగా వుంటాయి. ఒక లెక్చరర్ పిల్లలకు పాఠములు చెబుతాడు. ఇంపార్టెన్ట్ క్వశ్చన్స్ చెబుతాడు. చదువుకో నాయనా , ఇది పరీక్షలలో గ్యారంటీగా వస్తుంది అని చెబుతాడు. మూరి పోస్తాడు. నెక్స్ డే వాడే ఇన్విజిలేటర్‌గా వస్తాడు. అప్పుడు అడిగితే చెబుతాడా? చెప్పడు. అందుచేత తమాషా క్యారెక్టర్ గురువుది. అందుచేత కృష్ణ తత్వము వేరు దత్తాత్రేయ తత్వము వేరు కాదు. ఒక్కడే. విభిన్న రూపాలలో ఇది మరలా మనము అవగాహన చేసుకోవి ఆ రూపమే "తస్య వాచకః ప్రణవ :" వాడు. ఎవరు అయితే మనము జగద్గురువు శ్రీకృష్ణుడిగా అభివర్ణించుకొంటున్నామో, ఆయనే దత్తాత్రేయాడు. కాని ఆ జగద్గురువు సః పూర్వేషామపి గురుః ఎవడో ఒక్కడే. "తస్య వాచకః ప్రణవః అ,ఉ,మ బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఇక్కడ సాంకేతికముగా అ.ఉ,మ అందుచేత ఆ తస్య వాచకః ప్రణవః అనేటటువంటి ఓం అని 21 సార్లు అనడములో ఏది జరుగుతున్నది?



**ఓంకారంతో కుండలిని జాగరణ** :- మూలాధారము నుంచి మొదలు పెట్టారు మీరు . పైకి ఎక్కారు. 6, ఆ తరువాత 7,8,9,10,11 కదా మరలా 11 నుంచి ఎక్కడికి వెళ్ళారు. 16రా .16 ,17,18,19,20, 21, అందుచేత సావిత్రి సాధన, కుండలిని సాధన రెండూ కలిపావు. అంతేగా కిందనుంచి పైకి వెళ్ళాము. పైనుంచి కిందకు వచ్చాము. కుండలిని సాధన తర్వాత నుంచి పైకి వెళ్ళావు. మరల కుండలిని సాధన. అంటే ఎన్ని సార్లు కుండలిని సాధన జరిగినది. 3 సార్లు కుండలిని సాధన చేసినాక ఒక్కసారి సావిత్రి సాధన ఆజ్ఞనుంచి సహస్రారమునకు వెళ్ళి మరల సహస్రారము నుంచి మరల ఆజ్ఞకు రాలేదు, క్లోజ్ చేయలేదు, సర్క్యూట్ ఓపెన్‌గా వుంచేస్తాం. ఎందుకు ఓపెన్‌గా వుంచేస్తాం. యతీనాం బ్రహ్మ భవతి సారథిః నీ సారధ్యములో నన్ను తీసుకో. 21 సార్లు ఓంకారముతో పాటు ఈ విధమైన పరశురామ సాధన, అంటే 21 సార్లు క్షత్రియులను ఖండించడం. అంటే క్షత్రియ వధ ఏమి చెయ్యాలి ఇక్కడ మీరు చేసేది అదే. కాని ఆ అవతారముల యొక్క ఆ శరీరము లో ఉండేటటువంటి గుణగణముల గురించి తర్వాత తెలుసుకొందాం. అన్నిటికి మించినటువంటి మన వృద్ధి స్వర్ణావతరణ అతిబలి ఋషుల యొక్క వైదిక సామ్రాజ్య పునర్జాగరణ కాని శాంతి, సుఖము, సంపత్తితో జీవించుటకు ఒకే ఒక్క మార్గము ఉన్నది. అది సమర్థ సద్గురు స్పర్శ. ఏదైనా అదే, డబ్బు ఉంటే ప్రపంచములో ఏ వస్తువు అయినా కొనవచ్చుకదా? మీ ఇష్టం మందులు కొనుక్కోవచ్చు బిల్డింగ్‌లు కొనవచ్చు . కార్లు కొనవచ్చు . మనుష్యులను కొనుక్కోవచ్చు. ఓటు కూడా కొనుక్కోవచ్చు. ఒక్క గురువుల యొక్క ఓటే మీరు కొనలేరు. అందుచేత ఆ సమర్థ సద్గురు స్పర్శకు మీరు ఎప్పుడైతే వెళ్ళారో ప్రపంచాన్ని బాధిస్తున్నటువంటి 14 రకముల రోగాలు నయము అవుతాయి. 15 వ రకము లేదు. అందుచేత మీరు పరిపూర్ణమైనటువంటి ఆరోగ్యముతో జీవించడం మొదలు పెడతారు. మొదటి లాభం అది. రెండవది ఏమిటి? మీ జీవితము ఇక మీ చేతులలో ఉండదు. "యతీనాం బ్రహ్మ భవతి సారథిః" ఆ జగద్గురువు యొక్క సారధ్యములో మీరు ఎప్పుడైతే నడవటము మొదలుపెడతారో మీ భవిష్యత్తుకి ఏమీ ధోకా వుండదు. స్వయముగా శ్రీకృష్ణుడే ఎప్పుడైతే మీ రథసారథి

అవుతాడో ఆ రధము ఎక్కాక మళ్ళీ ఈ శరీరానికి బానిస కాకండి. ఏమిటో "యోగస్థ:కురు కర్మాణి". ఇది ఎప్పుడైతే వస్తుందో ఆటోమ్యాటిక్‌గా మీ శరీరములో రామరాజ్య స్థాపన జరిగి పోతుంది.

<u>**ఋషుల ద్వారా వైదిక సంస్కృతి**</u> ఈ ఆత్మారాముడు స్థాపన ఎప్పుడైతే జరుగుతుందో మెల్లి, మెల్లిగా ఋషులు మీలో జాగృతం అవుతారు. ఎవడైతే లేచి వుంటాడో ఋక్కులు అతన్ని వరిస్తాయి. మేలుకున్న వాడి కేగా మాటలు వినిపిస్తాయి. పడుకోని వుంటే ఏం లెక్చర్ కొడితే ఏం లాభం? ఋక్కులు ఎవరి ద్వారా వరిస్తాయి. ఋషులద్వారా. అందుచేత అన్ని దిశల నుంచి గూడా ఋషులు మీలోనికి ప్రవేశిస్తారు. వైదికతకు సంబంధించిన సంస్కృతి మన జీవితంలో ప్రతిబింబించడము జరుగుతుంది. ఏమిటి వైదిక సంస్కృతి ప్రతిబింబించడము అంటే మొట్టమొదట అయోధ్యలో యజ్ఞ, ధూమము లేనటువంటి ఇల్లు లేదు అని చెబుతారు. అందుచేత సూర్యోదయ, సూర్యాస్తమయ కాలాల్లో రెండు ఆహుతులు తరువాత మనల్ని మనముగా సమర్థ సద్గురు స్పర్శకి రెడీ చేసుకోవడము, అంతకన్నా ముందు త్రికాల సంధ్యావందనములో మనము వైదిక సంస్కృతి ఆరోహణ.

<u>**మార వలసినది ఏమిటి?**</u> భూమిపై స్వర్గావతరణ, వేద సంస్కారముల పునర్జాగరణ శాంతి, సుఖము అష్టైశ్వర్యములతో కూడినటువంటి జీవితము ప్రతివ్యక్తికీ ముఖ్యము. ఈ లక్ష్య సాధనలో చాలా ముఖ్యమైన విషయమేమిటంటే నియమాలు పెట్టుకొని, ఒక న్యాయ వ్యవస్థను పెట్టుకొని, మన నెత్తిమీద ఒకడిని అంకుశంలా పెట్టుకొని, వాడు నిన్ను కంట్రోల్ చెయ్యడంలాంటి సమాజం ఏర్పడుతుందా? అసంభవం అది. ఇతరులు నిన్ను మార్గంలో పెట్టాలి అనుకొంటే వాళ్ళు పెట్టలేరు. ఏంచెయ్యగలరు ? నువ్వు మంచి మార్గంలో వున్నట్లు నటింపచేయగలరు. అంచేత బాహ్యమైనటువంటి సూత్రముల ద్వారా బాహ్యమైనటువంటి ఆకాంక్షలద్వారా స్వర్గాన్ని భూమి మీద తీసుకురాలేము. ఒక వ్యక్తి ప్రయత్నముల వల్లరాదు. ఆచరణ యోగ్యమైనటువంటి మనం ఉపయోగించుకోగలిగేటటువంటి సూత్రాలు మనం డెవలప్ చెయ్యగలం మీరు అధ్యయనం చేసి మీరు ఈ విధంగా ఉంటే మీ జీవితాలలో స్వర్గము దిగుతుంది. అంచేత



మారవలసినవాడెవడు. నువ్వు స్వ-ఆత్మ-రాజ్యస్థాపన తో నువ్వు మారాలి. ఏ గవర్నమెంటూ మనుషులను మార్చలేదు. నిజంగా శక్తితో రాజ్యాన్ని స్థాపించుకోవచ్చు, నియమాలను ఏర్పరచుకోవచ్చు, బ్రిటీష్ సామ్రాజ్యం అంతరించదు అటువంటి బ్రిటీష్ సామ్రాజ్యం ఎందుకు నాశనమయిపోయింది. కొంతమంది వ్యక్తులు వాళ్ళల్లో వాళ్ళకి మార్పు కావలసివచ్చింది. అందుకని అనంతమైనటువంటి జ్ఞానానికి వారసులమైన మనము ఆ జ్ఞానాన్ని గురించి మర్చిపోయాం.

**" ఋచో అక్షరే పరమే వ్యోమన్ యస్మిన్ దేవా అధి విశ్వేనిషేదుః**
**యస్తన్నవేదా. ఋచా కరిష్యతి యఇత్తద్విదుః వఇమే సమాసతే "**

ఆ వేదిక్ చాంట్ ఉచ్చారణ ఎప్పుడు ఎప్పుడు ఇక్కడ మాట్లాడుకున్నా అందరూ కలిసి ఉచ్చారణ చెయ్యండి. శబ్దము ఆకాశము యొక్క లక్షణము ఆకాశతత్వము యొక్క లక్షణము వాక్కు అంచేత ఆకాశము ఎక్కడెక్కడ వున్నదో అక్కడక్కడ శబ్దము ఉన్నట్టేగా, ఉప్పు ఎక్కడ వుంటే అక్కడ ఉప్పగా, పంచదార ఎక్కడైతే వుందో అక్కడంతా తియ్యగా ఉంటుంది. ఆకాశ శబ్దము ఎక్కడైతే ఉంటుందో అక్కడంతా శబ్దము ఉంటుంది. అదే శబ్దము శబ్దబ్రహ్మము.

<u>**వేదము ఎక్కడ వుంది**</u> నీకు వాకు మధ్య ఆకాశం వుంది. వాకు, నీకు మధ్యన ఆకాశం ఉంది. అందుకే రాముడు కానీ, కృష్ణుడు కానీ నోరు తెరిస్తే ఆ భావసంపద వున్నటువంటి వాళ్ళకి వాళ్ల వాళ్ళనోళ్ళలోనే సమస్త విశ్వాలు కనిపిస్తాయి. నీలో కూడా సమస్త విశ్వాలుంటాయి. మన నోటిలో కూడా సమస్త విశ్వాలుంటాయి. సైన్సు ఏం చెప్తుంది. మన శరీరం అంతా కూడా పరమాణువులు సముదాయము. యాటమ్స్, ఒక యాటము, ఒక యాటమ్ ఇలా కలిసి ఉంటాయి. శూన్యప్రదేశము గురించి మీకు అవగాహన రావటంలా. నేను చెప్పిన చాలా సార్లు చెప్పాను. ఒక యాటమ్ యొక్క న్యూక్లియస్ చుట్టూ ఎలక్ట్రాన్ కొంత దూరంలో వుంటుంది. ఆ మధ్య అంతా శూన్య ప్రదేశము. అంచేత పరమాణువుంతా ఏమిటి ఖాళీ ప్రదేశం ఉంది. ఎక్కడ ఖాళీ ప్రదేశం ఉన్నదో అక్కడ శబ్దం ఉన్నది. అందుచేత శూన్యము ఆకాశము యొక్క గుణము. అంచేత ఎక్కడ ఎక్కడ ఖాళీ ప్రదేశము ఉన్నదో అక్కడ అక్కడ వేదాలు ఉన్నాయి. వేదమంత్రాలలో ఒక విచిత్రమైన లక్షణం ఉంది.

మిగతావాటిలో లేదు. మీకు ఆ శబ్దము యొక్క అర్ధము తెలియకపోయినా పలుకుతుంది. మైం పడుతుంది మీకు . ప్రయత్నం చేస్తున్నాం కదా ఇప్పుడు. అందుచేత అక్కడ ఏంరాసి ఉంది. " తీవ్రసంవేగానాం ఆసన్నః " తీవ్రమైనటువంటి సంవేగము - ఆసన్నః మీ దగ్గరే వుంటుంది. ఏమిటి ఉంది. వేదము యొక్క శక్తి భగవంతుడి యొక్క సృజనాత్మక శక్తి మీ శరీరం లోపలే ఉన్నది. దేహో దేవాలయప్రోక్తః అందుకని ముందు మీరు భగవంతుడిని బయటవెదకటం మానేయండి. అది ఎవరు ఎవరు నేర్చుకొన్నారో వారు సహజంగానే ఆ భగవంతుడి యొక్క సామ్రాజ్యపు పౌరుడై ఉంటాడు తప్ప ఈ ఎలక్షన్స్ గవర్నమెంట్ ల పౌరుడు కాదు. రేపు ఈ మహాభారత సామ్రాజ్యము కొరకు ప్రయత్నము చేసినటువంటి వ్యక్తి పుట్టినరోజు మిమ్మలన్ని మీరు సమర్పించుకోండి. మహాభారత యుద్ధం జరుగుతోంది. అర్జునుడు ఏమంటాడు నేను యుద్ధం చేయను అన్ని కావల్సినన్ని శాస్త్రప్రమాణాలు చూపిస్తాడు. ఈ కారణాల వల్ల యుద్ధం చెయ్యను. నెత్తురు కూడు తింటానికి ఇష్టపడను అంటాడు, కానీ మామూలు పండితుడా ,మామూలు నియమాలు ఉన్నటువంటి వాడా . ఇంద్రుడి అర్ధసింహాసనాన్ని అధిష్ఠించినటువంటి వ్యక్తి చెప్పిన వాక్కులవి.

***పాండిత్యము వాక్కులు వద్దు*** అందుచేత ఆ వాక్కులేవో మామూలు మనం చెప్పుకునేటటువంటి వాక్కులేంకాదు. అద్భుతమైన పాండిత్యం వుంది. తపస్సు ఉంది. తపస్సు వుండటమే కాకుండా కారణజన్ముడివి నా మీదే మహాభారత యుద్ధం ఆధారపడి వుంది అని కూడా తెలుసతనికి . అర్జునుడు బయటకు వచ్చేస్తే మహాభారత యుద్ధమే లేదు అంతేకదా. అటువంటి వ్యక్తి మహాభారతం టైం ఎప్పుడయితే అప్పుడే వచ్చిందో అప్పుడు పనికాదు. పనికాల్సిన పనేంలేదు. మనం కూడా గాభరాపడాల్సిన పనేంలేదు. మౌనంలోనే కదా ఉన్నాము. ఏమి అవుతుంది నిమిత్తమాత్రంగా ఉండి మనం ఈ పనులన్నీ చేసుకొంటుండాలి. కానీ చెయ్యాలి. యుద్ధం చెయ్యాలి. బాణాలు వెయ్యాలి. ఏమీ చెయ్యకుండా యుద్ధం జరిగిపోతుందే, అందుచేత

"ఋచో అక్షరే పరమే వ్యోమన్ యస్మిన్ దేవా అధి విశ్వేనిషేదుః
యస్తన్న వేద కింఋచా కరిష్యతి య ఇత్తద్విదుస్త ఇమే సమాసతే".



సింపుల్ ట్రూత్ మొత్తం జ్ఞానం ప్రపంచంలో వున్న మొత్తం జ్ఞానము ఇప్పుడు తెలిసినది, రేపు భవిష్యత్తులో కూడా తెలుసుకోబోయేది కూడా ఇందులో వుంది.164 వ సూక్తం మొదటి మండలంలో 39 వ మంత్రం ఇది . మనం ఆ కొటేషన్ ఎక్కడ నుంచి ఇస్తున్నామో కూడా చెప్పగలగాలి. ఏంచెప్తుంది అది అక్కడ, ఈ అంతరిక్షంలో ఈ శూన్యప్రదేశంలో సమస్త శక్తులున్నాయి. అవి నీకు తెలియకపోతే నన్నేం చెయ్యమంటావు నాయనా, "యస్తన్న వేదా కింఋచా కరిష్యతి" ఏం చెయ్యమంటావంటుందది. ఋషుల యొక్క ఆ అద్భుతమైనటువంటి జ్ఞానానికి కారణం ఈ ఋక్కు అటువంటి జ్ఞానం ఏ గవర్నమెంట్ వస్తే మారుతుంది, ఎంతమంది వస్తే మారుతుంది. స్వ-ఆత్మ-రాజ్యస్థాపనలో మిమ్మల్ని మీరు మార్చుకోవాలి నియమాలద్వారా మార్చేది కాదు. నియమాల ద్వారా మీ శరీరాలను కూర్చోపెట్టగలం కాని ? మనస్సుని ఎలా మారుస్తాం ఎప్పుడూ మార్చలేడు ప్రపంచంలో.

<u>**చెప్పవలసినది చెప్పాను నీ ఇష్టం**</u> శ్రీకృష్ణుడు కూడా అర్జునుడ్ని మార్చలేడు. ఏమంటాడు. చివరికి చెప్పవలసినదంతా చెప్పాను నాయనా. ఎవడైతే భక్తితో అర్ధంచేసుకుంటాడో అనంతమైనటువంటి శూన్యములో-ఎక్కడుంది ఆ అనంతమైనటువంటి శూన్యము, ఎక్కడుందని మళ్ళా అడుగుతావేంటి. ఈ పృథ్వీ గ్రహం ఎక్కడుంది ?దానిమీద ఉన్నాం. పృథ్విగ్రహం చుట్టూరా ఏం ఉంది? శూన్యం ఉంది. ఈ ఖాళీ ప్రదేశంలో వున్నావు. నువ్వు మళ్ళా ఎక్కడుంది ఖాళీ ప్రదేశమంటే " కింఋచా కరిష్యతి" నన్నేం చెయ్యమంటావు, నేను చెప్పాను. అంతా ఇక్కడే వుందని, నువ్వు వినవు. అందుచేత ఈ స్వ-ఆత్మ-రాజ్యస్థాపన ధ్యానవిధానములో కళ్ళు మూసుకు కూర్చోండి వుత్తినే కళ్ళు మూసుకొని కూర్చుంటే నటన అవుతుంది. ఏం చెయ్యబోతున్నాం మనం. ఓం సమస్త శక్తులు ఆ మౌనంలో వున్నాయి. **మౌన వ్యాఖ్య ప్రకటిత పరబ్రహ్మతత్వం** మౌనం యొక్క వ్యాఖ్యే ఈ పుస్తకాలన్నీ వేదాలన్నీ కూడా. ఆ సైలెన్స్ గురించి మాట్లాడుతాం. ఆ మౌనం గురించి అందుకే బ్లావెట్స్కీ ఏం రాసింది " ద వాయిస్ ఆఫ్ సైలెన్స్" కానీ మీరు సైలెన్స్ అవటంలా, ఆగటంలే ఆలోచనలు వస్తాయి. మీరు కళ్ళు మూసుకొని కూర్చున్నారు. కష్టం.

అసంభవం కాదు. సైకిల్ బ్యాలెన్స్‌లాగా కళ్ళు మూసుకు కూర్చున్నారు, తరంగాలు వస్తున్నాయి. పట్టించుకోకండి దాన్ని. ఆ టెక్నిక్ అర్థం చేసుకోండి. ఏమీ ఆలోచించవద్దు. ఎప్పుడు? 24 గం॥లు కాదు మీరు కూర్చున్నారు మెడిటేషన్ చెయ్యటానికి ఏంటి మెడిటేషన్ - సద్గురు స్పర్శ. ఆ స్పర్శ శూన్యము. ఈ శూన్యమే నా చేతులు ఎక్కడ తిరుగుతున్నాయో మీ శరీరాలలో ఎక్కడైతే మీ నాసికా రంధ్రాలలో, మీ నోట్లో, మీ చెవుల్లో, మీ కడుపులో, మీ పరమాణువులలో ఉన్నది. ఎక్కువగా శూన్యమే. ఎంత శూన్యం మన శరీరంలో ఉన్నది ? 6 అడుగులు ఉన్నటువంటి శరీరములోని ఏ శూన్య ప్రదేశాన్నైనా తీసేసి పదార్థాన్ని నొక్కేస్తే ఒక అగ్గిపుల్ల మీద మందు ఉంటుందే, అంతకంటే ఎక్కువ లేదు అని సైంటిస్టులు చెప్పున్నారు.పద్ధాముగా ఉండేది కొంచెమే మిగతాదంతా శూన్యమే. ఆ శూన్యములోనికి మీరు ప్రవేశించగలగాలి ఆ శూన్యముతో మీరు కలవాలి "**యోగఃచిత్త వృత్తి నిరోధః**" చిత్త వృత్తులను ఆ పదిహేను నిముషాలపాటు ఆపుకోవటం ప్రాక్టీస్ చెయ్యండి మీరు. అంచేత ఓం ఇంక ఆ శూన్యంలోంచి అంతా ఉత్పత్తి అవుతోంది. ఈ నక్షత్రములు, ఈ అఖండ కోటి బ్రహ్మాండాలు నువ్వు నేను ఉత్పత్తి చేశామా? మన ద్వారా ఉత్పత్తి అవలేదే ఇవి. పరమాణువును నువ్వు తయారు చేసావా? నువ్వు తయారుచేయలేదు. ప్రపంచంలో ఇది సంతులితం చేసినటువంటి ఒక వ్యవస్థ. ఒక సంతులితమైన అటువంటి పృథ్వి గ్రహాన్ని ఎంత సర్వనాశనం చేయగలమో, అంత సర్వనాశనమూ చేసేసాము. ఇంతకంటే గొప్ప సర్వనాశనం ఏమీ చెయ్యలేము . అది మనం చేసిన ఘనకార్యం. అమెరికా రీసెర్చి అసోసియేషన్ వాళ్ళు పబ్లిష్ చేసింది ఏమిటంటే ఈనాడు అమెరికాలో వున్నటువంటి 381 పర్సన్స్ ఇల్‌నెస్‌కి కారణం డాక్టర్లు మందులు రాయటము వల్లనే 350 మిలియన్ డాలర్స్ ఇప్పటికి ఖర్చుపెట్టి ఏమి కనిపెట్టారు వాళ్ళు ? క్యాన్సరు కి మందు.

<u>**ఆహారములో మార్పులు ద్వారా క్యాన్సర్ రాకుండా చేసుకోవచ్చు**</u> :- క్యాన్సర్ ఆహారము నియమప్రకారము లేకపోవటం వలన వస్తున్నది. అద్భుతమైనటువంటి రీసెర్చి అది. దాన్నే గీతలో "యుక్తాహార విహారస్య......" అన్నాడు. యుక్తమైనటువంటి ఆహారము అంటే ఏంటి? ఆయుర్వేదం దీని గురించి చెప్తుంది. ఆయుర్వేదం గురించి మనకు తెలియదు.



<u>**ఆయుర్వేదము -ఆరోగ్యము**</u> ఆయుర్వేదము అనేది రోగనివారణ ప్రక్రియకాదు. ఆయుర్వేదం ద్వారా రోగాలని నయం చేయం. మనం ఆయుర్వేదం ద్వారా ఆరోగ్యం రక్షించుకొంటాం అంటే అసలు రోగాలు రావు. రామరాజ్యం యొక్క ఆత్మరాజ్యం యొక్క లక్షణం ఏమిటంటే రోగి ఎవడూ ఉండడు. తండ్రి కంటే ముందు పిల్లవాడు చనిపోడు. భర్తకంటే ముందు ఏ స్త్రీ చనిపోదు." **హేయం దుఃఖ మనాగతం**", రాబోయేటటువంటి మీ ప్రారబ్ధ కర్మలో వచ్చేటటువంటి దుఃఖము రాదు. నేను వెధవ పన్లు చేశాను, ఇదంతా నేను చేసాను కదా మరి ప్రారబ్ధం వల్ల వస్తుందా? ఆ రాజ్యములో ఆత్మరాజ్యానికి వశీభూతుడైనటువంటి వ్యక్తి దాటిపోతాడు. సంస్కారాలను దాటిపోతాడు. ప్రారబ్ధకర్మ "హేయందుఃఖ మనాగతం" రానటువంటి దుఃఖము రాదు కానీ దానికి మీరేం చెయ్యాలి? మౌనం. మీరు సమర్పణ చేసుకోగలగాలి. మీ జీవిత విధానాన్ని మీరు కోరికలకు" **యతీవాం బ్రహ్మ భవతి సారథిః......**" అది ఆ మంత్రాలని చెప్పున్నారు కదా. మంత్రాలు ఉచ్ఛారణ ఋషులు ఎలా కూర్చారో అర్థం చేసుకోండి. మన శరీరంలో 6 చక్రాలకి సంస్కృతంలో వున్నటువంటి 50 అక్షరాలు పెట్టారు. స్పందనలు ఆ సంస్కృతంతో "యతీవాం బ్రహ్మ భవతి సారథిః" అనే మంత్రం ఎప్పుడైతే మీరు అంటారో, మొట్టమొదటి సారి మీ జుట్టు 111వ సం॥లో నెరుస్తుంది. అది 158 వ సూక్తము అన్నీ ఇప్పుడు చెప్పటానికి టైంలేదు. 15 వ తారీఖు లోపల ముందు ఇది ప్రపంచానికి వెళ్ళిపోవాలి. అందుకు తొందరపెడుతున్నా. మీకు ఇంపార్టెన్స్ అర్థం కావటంలా. మహేష్ యోగి కంటే వెయ్యి అడుగులు ముందున్నాం మనం. ఇంకా ఎలక్షన్ రూల్స్ పాస్ అవటం లేదు. మహాకాల చక్రవర్తి సామ్రాజ్యాన్ని స్థాపన చేశాం 25 వ తారీఖునే.

<u>**అదృష్టాన్ని వదులుకోకు**</u> :- ఒక్క ఎమ్.ఎల్.ఎ. సంజీవరెడ్డి గెలిచాడు గుర్తుందా మీకు జనతాపార్టీ అనుకుంటా. ఒక్కడే ఆంధ్రప్రదేశ్ నుంచి గెలిచింది. ఒక్కడే ఏమయిపోయాడు ప్రెసిడెంట్ అయిపోయాడు. ఒక్కడే గెలిచాడు. ఏమో నువ్వు ఒక్కడి వల్ల నువ్వు అదృష్టవంతుడివి అవటంవల్ల ఎక్కువమంది వస్తే మన అదృష్టం. ఎక్కువ మంది ఇంకా ఇక్కడికి ఈవైపుకి రావటంలేదు. నేనం

చెయ్యగలిగేది మీ కర్మం కాకపోతే "**కింబుచా కరిష్యసి**" ఆ వేద మంత్రాలు చెప్తున్నాయ్ "**యతీవాం బ్రహ్మ భవతి సారథిః**" అందేత ఈ మంత్రాన్ని మీరు ఎప్పుడెప్పుడు ఉచ్ఛారణ చేస్తారో అప్పుడప్పుడు మీ జీవితాల యొక్క రథసారథి ఆ జగద్గురువే అవుతాడు. ఎలా అవుతాడు ? ఆ మంత్రాన్ని 150 వ సూక్తాన్ని రాయించమన్నాను ముందు నోటికి వస్తే తరువాత దాంట్లో చాలా స్పష్టంగా రాస్తాడు. "**యతీవాం బ్రహ్మ భవతి సారథిః**" 6 మంత్రాలు వున్నాయి. దాంట్లో ఇది చివరి మంత్రం యొక్క చివరి బిట్. ఏం రాస్తాడు. దానికంటే ముందు 111 సం॥లో వాడు ముసలితనంలోకి ప్రవేశిస్తాడు. అక్కడేంటి వాడికి ముందు ముసలితనము రాదు. రోగాలు రావు. గుర్తుంచుకోండి.

**<u>సూర్యుడికి చెప్పిన వేద విద్య</u>** భారతదేశము యొక్క వేద సంప్రదాయము గొప్పతనము ఏంటి అంటే రోగిష్టి వాళ్ళు అసలు ఉండరు. అందుచేత నాకు నవ్వు వస్తుంది. ఎయిడ్స్‌కి మందు ఆయుర్వేదంలో ఉంది. ఫలానా దానికి మందు ఆయుర్వేదంలో వుంది అని చెప్పేటటువంటి పండితుల మూర్ఖత్వాన్ని చూస్తే .అసలు ఎయిడ్స్ వస్తే కదా నువ్వు మందు ఇచ్చేది. రావాలి కదా రాదు. వేద సంప్రదాయంలో జీవించేటటువంటి వ్యక్తులకు రోగంరాదు. ఆయుర్వేదంలో చెప్పబడింది స్వాస్థ్య పరిరక్షణ. ఆ విధానాన్ని ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్ యొక్క విధానాన్ని ఎవడైతే అర్థం చేసుకొన్నాడో "**ప్రోక్తవాన్ అహం అవ్యయమ్**" అని చెప్పారు. ఇది శాశ్వతమైనటువంటి సనాతనమైనటువంటి జ్ఞానాన్ని సూర్యుడికి నేను మొట్టమొదట అందించాను. "**ఋచో అక్షరే పరమే వ్యోమన్** ....." సూర్యుడికి ముందే ఈ జ్ఞానం ఏర్పడుతుంది. అంచేత ఈ మొత్తము వేదవిద్య ఎక్కడ వుంది. సూర్యుడిలో ఉంది. కానీ ఆ సూర్యుడు ఎక్కడ ఉన్నాడు. మీ అంతరాత్మలో ఉన్నాడు. సూర్యుని యొక్క ఆల్టర్‌నేట్ మన అందరి శరీరాలలో గూడా ఆ సవితాశక్తి హృదయ చక్రంలో ప్రవేశిస్తుంటుంది. ఇది మీరు గుర్తుంచుకోవాలి. ఇదంతా కూడా మీరు చెయ్యటానికి ఏమీలేదు. ప్రొద్దున, సాయంత్రం

**ఓం యతీవాం బ్రహ్మ భవతి సారథిః**

బ్రహ్మ సారథ్యంలోకి వెళ్లండి. పిచ్చివాళ్ళలాగా నా ఉద్యోగం ఏమవుతుంది, నా పిల్లలేమవుతారు అసలు ఉన్నదే బ్రహ్మ యొక్క సారథ్యం. ఈ యుగాలు అంతా కూడా



ఎవడు నడిపిస్తున్నాడు: రేపు ఏమవుతుందో వాళ్ళకు తెలియదు. ఛాలెంజ్ చేసి తెలిసినటువంటి గురువులు ఏమి చెబుతున్నారు. ఒకవేళ ఇప్పుడు వచ్చినటువంటి ఇండియన్ గవర్నమెంట్ ఆ మూడు ఆదర్శంగా తీసుకోకపోతే ఎన్నుకోబడ్డ ప్రతివాడు కూడా జైల్లో కూర్చుంటాడు ఆ జన్మాంతము కూడా. అంచేత మీవాళ్ళెవరైనా ఎలక్షన్లలో నుంచుంటే చెప్పమని చెప్తున్నాడు. డైరక్టుగా జైలుకు వెళ్ళే నరకానికి వెళ్ళే టికెట్టు నాయనా ఇది ఏ ఎం.ఎల్.ఎ కి కాదు దానికి కాదు అని తెలివి ఉంటే లేదా సెలక్ట్ అయ్యాక మేము దీనికోసం నిలబడ్డాం చెప్పాను కదా వాడు ఒక్కడు సెలక్ట్ అయ్యాడు కరెక్ట్ ప్రిన్సిపుల్స్ వాడికేం అవదు మిగతా వాళ్ళకి అవుతుంది అందుకు తొందర. చెప్పేది అందుకు నేను.

**<u>యోగి యొక్క మానసిక స్థితి</u>** మీరు నిద్రపోతుంటే "**కింబుచా కరిష్యసి**". కానీ నేను మాత్రం ఖచ్చితంగా జైలుకెళ్ళను నాకర్మమైంది కదా "**యతీవాం బ్రహ్మభవతి సారథిః**" అతని సారథ్యంలో జీవిస్తాను, ఏది చెప్పమంటే అది చేస్తాను అనాలి మీరు అతని సారథ్యంలో జీవిస్తారు. ధ్యానంలో కూర్చున్నారు. ఏ సమర్థ సద్గురు స్పర్శ పొందారు ఆ స్థితిలోనే వుంటూ "**యోగస్థః కురు కర్మాణి**" ఆ యోగ స్థితిలో వుంటూ చెయ్యాలి. మరి నేను చేసిన పని యోగ స్థితిలో వుండి చేశానా లేదా? నీకోసము నువ్వు భయపడుతూ వెంపర్లాడుతే ఏమవుతుందో అని? ఎలా యోగస్థితిలో అర్జునుడు ఎక్కడ నేను యుద్ధం చెయ్యగలనా అని భయపడ్డాడు. ఏమీ అవదు. చెప్పాను కదా, మీ అందరు వెళ్ళిపోయినా ఆయన ఒక్కడే యుద్ధం చేశాడు యుద్ధం చేస్తాడు. గ్యారెంటీగా గెలుస్తాడు. మరెందుకు ఇప్పుడు చేయటం లేదంటే సామర్థ్యమున్నటువంటి వ్యక్తి సర్వనాశనము కాకుండా వుండేంత వరకు ఫ్రీడమ్ ఇస్తాడు. ఎంతవరకు ఫ్రీడమ్ ఇచ్చేది? సర్వనాశనం కావులే ఫరవాలేదులే ఇప్పుడైనా బయటకు వస్తాడులే అన్నంతవరకు. ఇంక ఆ స్థితి దాటిపోయిందని మనకే అర్థవుతుందిగా ఎప్పుడైతే దాటిపోయిందో ఇంక ఫ్రీడమ్ ఇవ్వడు వాడు పగ్గాలు తన చేతిలోకి తీసేసుకుంటాడు. ఇంక పగ్గాలు గురువుల చేతిలోకి వెళ్ళాక మీరు ఆపేదేముంది. వాళ్ళు చాలా స్పష్టంగా చెప్తున్నారు. పగ్గాలే మాచేతిలో వుంటాయి. మీకిదే తెలుస్తుంది. ఎలక్షన్స్ గురించి ఇంతా మీరు పిచ్చివాళ్ళలాగా

ఆలోచిస్తున్నారు.అసలు అటువంటి ఒక అద్భుతమైన సంఘటన జరగబోతుంది. ఎప్పుడు అయినా జరగవచ్చు పదేళ్ళ తర్వాత జరగవచ్చు అంతకంటే ఎక్కువ దానికి పట్టవచ్చు.

**భూమి ధృవాలు మార్చుకున్నా గురువు అనుగ్రహము ఉంటే ఏమీ జరుగదు** అంటే ఏమిటో తెలుసా? ఉత్తర ధృవము దక్షిణ ధృవంగా మారుతుంది, దక్షిణ ధృవం ఉత్తర ధృవంగా మారుతుంది. మారితే ఏమీ జరగకపోవచ్చు, కొంపలంటుకోకపోవచ్చు. కానీ ఈ జరిగేముందు భూమి యొక్క గురుత్వాకర్షణ శక్తిలో వుంటే - భూమి యొక్క గురుత్వాకర్షణలో వాడు లేడనుకో వాడు ఆకాశంలో ఉన్నాడనుకో ఏమవుతుంది. ఏమవదు కదా! దానికి గురువు యొక్క అనుగ్రహము ఏంటి యోగిక్ ఫ్లయింగ్ మీరు ఆసనం మీద నుండి పైకి లేవటం నేర్చుకోండి. అంతసేపు మీరు ఆకాశంలో వున్నారనుకోండి కదలనివ్వండి భూమి *ఎంత కదిలితే ఏమవుతుంది? ఎంత భూకంపం వస్తే ఏమవుతుంది?* ఏమవదు. దాని ఇంపార్టెన్స్ తెలిసి దాన్ని నేర్చుకోను అంటే నేను ఏం చేసేది? చాలా పనులున్నాయండి. మా అమ్మాయి పెళ్ళుందండి రేపు నెత్తిమీద కొస్తే తెలుస్తుంది ఏమి చేయగలము "కిం కరిష్యసి" ఏం చెయ్యమంటారు! తమాషా యేంటి అంటే ఒక మనిషి ఎవరో ప్లేన్ కనిపెట్టితే ఆ విధానాన్ని ఉపయోగించుకున్నారు. ఏం చెయ్యగలము పుస్తకాల మీద? మిమ్మల్ని గురువులు మీమాంసలో ఏమీపెట్టలేదు కదా! ఇది చెయ్యచ్చా అది చెయ్యచ్చా అని ? ఇది చెయ్యి అంటున్నారు వాళ్ళు. ఏం చెయ్యాలి మొట్టమొదట మనం ? ఆ స్వ-ఆత్మ- రాజ్యస్థాపన గురుస్పర్శలోకి మీరు వెళ్ళాలి. ఇది లేకుండా ఇంకేం చెయ్యలేరు మీరు. దానినే ట్రాన్సెడెంటల్ మెడిటేషన్ అన్నారు. నోరు మూసుకు కూర్చో - అక్కడికే వెళతావు. ఆ ఆకాశంలోకే ఇంకెక్కడికి వెళతావు? అక్కడికే వెళ్ళు **ఋచో అక్షరే పరమే వ్యోమన్** చాలా బాగా అర్థం చేసుకోండి. ఆ వాక్ శబ్దములో వుంది ఆ గొప్పతనము. వేదమంత్రాలలో ఉంది ఆ గొప్పతనం. అంచేత " **ఋచే అక్షరే పరమే వ్యోమన్** ......" అందులో వుంది గొప్పతనమంతా. దేవతలందరూ కూడా ఎక్కడ ఉన్నారు? అంతరిక్షంలోనే ఉన్నారు ,నీ శరీరంలోనే. నీ శరీరమే అంతరిక్షం. నువ్వు పిచ్చివాడివి. పృథ్విలో ఉన్నానని



అనుకొంటావు. పృథ్వి ఎక్కడ ఉంది? అంతరిక్షంలోనేగా. "**పరమే వ్యోమన్**" నీ శరీరమే. దాన్ని గుర్తుంచుకో. నీకది అర్థం కాలేదు. **యస్తన్నవేదా!** ఏం చెయ్యమంటావు నన్ను? . ***కిం ఋచా కరిష్యసి*** చెప్పాను. ఇంతే నాయనా నీ కర్థం కాలేదు. ఎక్కడికో పోవాలి. హిమాలయాలకు పోవాలి ఎవడో మొట్టికాయలు మొట్టాలి. లేకపోతే వాడేదో మంత్రదీక్ష ఇవ్వాలి. మీ మూర్ఖత్వము ఇది.

**గురువు యొక్క శరీరమే ఓం కారము** :- పతంజలి యోగ సూత్రములో అద్భుతమైన మంత్రము ఏం చెప్తోంది? గురువులందరికీ గురువు ఓం. గురువు కాదు. ఓం ఆ గురువు యొక్క పేరు. రామకృష్ణ, అంటే ఎవడు? నా పేరు నా జ్ఞానం రామకృష్ణ కాదు. ఓం ఏమిటి - గురువుకాదు. ఆ గురువు యొక్క పేరు అందుకని పక్కన వ్రాసివుంది. " **తస్య వాచకః ప్రణవః** " అతని వాచకం అది. పి.హెచ్.డి. అనేది డిగ్రీ. అతని జ్ఞానం. చూడగానే ఏమవుతుంది మీకు ఇంత జ్ఞానంవున్నది అని తెలుస్తుంది. అలాగనే ఓం అనేమాట "**పః పూర్వేషామపి గురుః**" ఎంచేత సమస్త అంతరిక్షంలో వున్న అటువంటి జ్ఞానము ఆ మహాకాల చక్రవర్తిత్వములో విభిన్న రూపములు సంతరించుకుంటుంది. సత్య యుగములో ఒకలాగా సంతరించుకుంటుంది. త్రేతా యుగంలో ఒకలాగా సంతరించుకుంటుంది, కలియుగంలో ఇంకోలాగా సంతరించుకుంటుంది. కలియుగం కదా మనకదంతాఎందుకు ఏ యుగమో ఏదో. గురువులేం చెప్తున్నారు 2000 కి సత్యయుగం వస్తుందని. వాళ్ళని మనం ప్రశ్నించవద్దు. "**కాలేన అనవచ్ఛేదాత్ - పః పూర్వేషామపి *గురుః*"** వాళ్ళకి సంబంధంలే. కలియుగే చతుర్థ చరణే......, నీ ఇప్పుంచతుర్థ చరణంలో వుండు. శ్రీకృష్ణుడే స్వయంగా ఉండి అర్జునుడికి 18 అధ్యాయాలు చెప్పినతర్వాత కూడా ఏమన్నాడు, "**యథేచ్ఛసి తథా కురు..**" వాడు ఇంతకీ యుద్ధం చెయ్యకపోతే ఏంచేసి ఉండేవాడు?

**చివరి నిమిషంలోనైనా ఫోజు కొట్టండి** :- కృష్ణుడి అన్నగారే స్వయంగా యుద్ధం చెయ్యలేదు. ఏంచేసాడు. ఫోజు కొట్టి వెళ్ళిపోయాడు. ఉద్ధవుడూ ఫోజు కొట్టి వెళ్ళిపోయాడు. వాళ్ళు కృష్ణుడికే అతి దగ్గిరవాళ్ళు బంధువులు కూడా. శ్రీకృష్ణుడు ఎవరో తెలీదా బలరాముడికి శ్రీకృష్ణుడెవడో తెలీదా ఉద్ధవుడికీ.

శ్రీకృష్ణుడెవడో తెలీదు. అంచేత మేం చెయ్యం మాష్టారు - ఏమి అవుతుంది? ఏమీ అవదు. ఇలా మాత్రం చెప్పుకుంటారు. అప్పుడో గ్రూప్ ఉంది చివర క్షణములో పారిపోయారు. ఎప్పుడు చేయాలో అప్పుడు ఏదో కారణం చెప్పి పారిపోయారు అని. కాని అప్పుడు మనం మనకి దమ్ము వుంటే ఏం అవాలి. " **కరిష్యే వచనం తవ** " నీవు ఏమి చెపితే అది నాకింక అనవసరం, ఈ 4 నెలలు మీరు ఆ దమ్ముమీద నించోగలిగితే. 4 నెలలుగా రకరకాల సెలవులు పెట్టవచ్చు. రకరకాల పనులు చేసుకోవచ్చు. కానీ రండి మీరిప్పుడు. ఇక్కడ 108 భాగాలు చెయ్యాలని నేను చెప్పేసినవని మీరు ఏం చేస్తారు? అది ఎలా చెయ్యాలో నాకు తెలీదు. ఆ క్షణంలో తెలుస్తుంది. అంచేత ఎక్కడో మీరు కూర్చుంటే నేవేంచెయ్యగలను? ఇక్కడ వుండి నిద్రపోతే ఏం చెయ్యగలను నిద్రపోకూడదు. ఇది ఈ బ్యాక్‌గ్రౌండ్‌లో మీకు మాకు అద్భుతమైన పాజిటివ్ ఎఫెక్ట్. సరే ఇదేమి జరగలేదు అనుకో. గ్యాన్ అనుకో. ఇదంతా హంబక్ అనుకో. కలియుగంలోని చతుర్ధ చరణంలోనే వున్నాం నాయనా ఇంకా 3 చరణాలు వున్నాయి. అయినా కూడా ఇది మీకు లాభం ఎందుకంటే ఆ 14 రకాలైన దుఃఖాలు మీకు ఖచ్చితంగా పోతాయి. అందుకోసమైన మీరు ఇది చేసుకోవచ్చు అంటే ఆ గురువులు ఆ వాతావరణం కల్పించటానికి ప్రయత్నం చేస్తారు. మీరు ఉపయోగించుకోకపోతే వేరే వాళ్ళకెళుతుంది. అది వేరే విషయం అనుకో. అప్పుడు అది ఇంకొకళ్ళకి వెళ్ళుతుంది. అది మొదటి బుద్ధత్వం దీక్ష దాన్ని తర్వాత తండ్రికిచ్చాడు. ఇచ్చాక అన్న వచ్చాడు. ఆనందుడు నేను నీ దగ్గర దీక్ష తీసుకొంటా. కాని దీక్ష తీసుకొన్న తర్వాత నీవు నాకు గురువైపోతావు. అప్పుడు నీవు చెప్పినట్లు నేను వినాలి. కాని నేను చెప్పినట్లు నీవు వినవుగా. షరతులు పెడుతున్నాను. ఈ షరతుకి నీవు ఒప్పుకుంటే దీక్ష తీసుకుంటానన్నాడు. ఆనందుడు మొదటి షరతు - నీతోనే నన్నుంచుకోవాలి. సరే నువ్వు ఏం మాట్లాడినా నాకు తెలియాలి. ఏంటక్కడ? ఆనందుడి యొక్కబాధ బుద్ధుడి నోట్లోంచి వచ్చిన ప్రతి వాక్కు కూడా నేను వినాలి. నీవు నా ప్రక్కనే నిద్రపోవాలి. ఒక వేళ బైఛాన్స్ నేను నువ్వు చెప్పిన ఒక్కమాట వినకపోతే నువ్వు మళ్ళీ ఆ మాట నాకు చెప్పాలి. బుద్ధుడు ప్రామిస్ చేసాడు. దీక్ష తీసుకున్నాడు ఆనందుడు. అతడు లేకుండా మాట్లాడేవాడు కాదు



బుద్ధుడు సింబాలిజం చాలా రకాలుగా ఉంటుంది. ఆనందుడు లేనప్పుడు మాట్లాడేవాడు కాదు అని కూడా అనుకోవచ్చు. ఒక ఊళ్ళో క్యాంపు చేస్తూవుంటే ఒక నాస్తికుడు వచ్చాడు. దేవుడు ఉన్నాడు కదా సార్, అవునయ్యా ఉన్నాడు. సాయంకాలం ఇంకోడు వచ్చాడు. అసలు దేవుడున్నా, లేకపోయినా మనకేంటి సార్ అన్నాడు. అవునన్నాడు. అప్పుడు ఆనందుడికి సమస్య వచ్చింది. ఏది కరెక్టని బుద్ధుడినే అడిగాడు. ఏది కరెక్ట్ అని వాడు అడిగాడు. వాడికి చెప్పినది మనం చేసే చాలా పెద్ద తప్పు అది. నీ జీవితంలో "**యతీనాం బ్రహ్మ భవతి సారథిః**" మీ జీవితంలో ఆ జగద్గురువు మీకేం చేస్తాడు అన్నది మిగతా వాళ్ళకి సంబంధం ఉండదు. ఏమి పిచ్చి పని చేస్తాము. అతని బాధ్యత అది. ఎవరైతే నన్ను శరణుజొచ్చుతారో, " **అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే**.............." అని అద్భుతమైనటువంటి కాలాతీత ప్రతిజ్ఞ అది. మరి మనం నమ్మకపోతే? నేను మనుష్యుడిని ఇవాళ ఒకటి చెప్తాను, రేపొకటి చెప్తాను, అయినా, నమ్ముతారు ఎంచేత. వాళ్ళు పిచ్చివాళ్ళు కదా అందుచేత . అందుచేత బుద్ధుడు కూడా చెప్తానన్నాడు. బుద్ధుడు కూడా చాలా విషమ పరిస్థితులలో శరీరం వదిలివేయాల్సి వచ్చింది. హిమాలయాల్లో ఇప్పటికీ ఈనాటికీ బుద్ధపౌర్ణమికి మీటింగ్ జరుగుతుంది. ఆ మీటింగులలో **కాలేన అనవచ్ఛేదాత్.** టైం బౌండ్ కాదు అది. ఆ మీటింగ్ జరుగుతూనే ఉన్నది. ఇప్పటికీ కూడా అది చైత్రమాసములో జరుగుతుంటుంది. మన రామనవమి తర్వాత వచ్చే పూర్ణిమ. కాని అక్కడికి వెళ్ళడానికి కండీషన్ ఏంటంటే సూక్ష్మశరీరంతోనే అక్కడికి వెళ్ళగలుగుతారు. ఈయన బుద్ధుడు చెప్పింది వింటున్నాడే తప్ప ఈ మీమాంసతోనే ఉన్నాడు. బుద్ధుడు చెప్పింది శూన్య స్థితి. బుద్ధుడు కూడా శూన్యం దాంట్లోకి వెళ్ళలేదు. కానీ బుద్ధుడి యొక్క ఆ పిలిక ఏదో ఉంటోందే. ఆ పిలిక అది ఉందక్కడ. బుద్ధుని అతని తాలుకూ వాళ్ళంతా వెళ్ళిపోయారు. అతని శిష్యులంతా బుద్ధునితోనే జీవిస్తూ అతని తోనే నిద్రిస్తూ అతను చెప్పే ప్రతి మాట వింటూ బుద్ధుని ద్వారా నీవు చెప్పిన ప్రతి మాట నేను వినేటట్టు చెయ్యి అని ప్రతిజ్ఞ తీసుకున్న వ్యక్తి అప్పుడు విపరీతంగా బాధపడతాడు. "**తీవ్ర సంవేగానామ్**" అప్పుడు తక్షణమే వెళ్ళిపోతారు. ఈ కథ ఎందుకు చెప్పానో అర్ధమయి వుంటుంది. మీకు

అంచేత గురువుల దగ్గరే కూర్చున్నాను. సంవేగము అంటే ఆ వేగం ఆ గురుసత్తా ఏ వేగంలో పని చేయమంటోందో ఆ వేగం లో మీరు పనిచేయకపోతే ఒక్క అడుగు ప్రక్కకు పడితే అందుకోవటము చాలా కష్టము. ఇంక అంతేనా అని ఏమీ బాధపడనక్కర్లేదు. "**తత్రస్థితోయత్నః**"పోనీ రండి దారికి. ఏమీ అనరు వాళ్ళు. నీవు "**తీవ్రసంవేగానాం**" కాకపోతే ఎప్పుడో అప్పుడు అక్కడికి వెళ్ళిపోతాం కాని ఇక్కడ జరిగింది ఏమిటంటే ఎప్పటికప్పుడు జరిగే మార్పులు "**యతీనాం బ్రహ్మ భవతి సారథిః**" "**యోగస్థ కురు కర్మాణి**" ఇది ఫండమెంటల్ బేసిస్. మనం నేర్చు కున్న తర్వాత ఇమ్మీడియట్‌గా ప్రజలకి అందచెయ్యాలి దానికి ఇది బేసిస్.

## <u>అన్ని రంగాలోని సమస్యలకు పరిష్కారం సహస్ర సాధకుల సమూహాము</u>

అక్కడికి వెళ్ళండి మీరు అక్కడ వాణిజ్యశాఖ. ఏ వాణిజ్యశాఖ? మహాకాల చక్రవర్తి వేదపరిషత్ అతని యొక్క వాణిజ్యశాఖ .ఏ వ్యక్తిగా సార్వభౌమత్వము వుందో ఆ వ్యక్తి అధికారంలోకి వస్తే ఏమౌతుంది. మీ మీద పడుతుంది. అందుచేత అవే ప్రణాళికలు దిగుతాయి. ఎక్కడా కూడా ఒక అంగుళం కూడా డీవియేట్ కావటం లేదు. చూడండి. ఎంత అద్భుతాలు ఈ వెలలో జరుగుతాయో. ఈ వేదిక్ పరిశ్రమ సూర్యకిరణ విజ్ఞానంతో పదార్థాలు తయారు చేసాము మనము. అవి అక్కడకు వెళ్ళిపోవాలి. విడిపోయిన ఏం చెయ్యాలి. సింపుల్ మిగతా ఇండస్ట్రీస్ అంతా ఏంచేస్తున్నాయో అలాగే చేయాలి. చెప్పాలి. ఈ విషయాలు హోలీ స్టిక్ ట్రీట్‌మెంట్ అంటాము. యిందాక చెప్పాను కదా అల్లోపతి మందుల వల్ల రోగాలు లేకుండా వుండడమే తప్ప రోగాలు నయము అవటము లేదు. క్రానిక్ డిసీజెస్ నో మెడిసెన్స్. క్రానిక్ డిసీజెస్ అంటే తెలుసు కదా నెలలు తరబడి వుండే రోగాలు. అల్లోపతిలో మందు లేదు. వైద్యం చేసుకొంటే డాక్టర్సు డిసీజెస్ మీకు వస్తాయి. పాపం వాడు వ్రాసిన పుస్తకాలు ఎత్తుకువచ్చి పాంప్లెట్ విరజిమ్ముతుంటే అక్కడ అదే చోట **సహస్ర శీర్షా పురుషః** హాల్స్ కట్టేస్తున్నారు. 1000 మంది కూర్చుని సమర్థ సద్గురు స్పర్శ ధ్యానము చేసేటటువంటి గ్రూప్ తయారు చేస్తున్నారు. అదే మోడల్‌లో ఇక్కడ 1000 మంది పట్టరుగా. 1000 మంది పట్టేటట్లు చేస్తే అదే అన్నమాట. అవుతున్నయ్యి అక్కడ అలాంటి చోట కూర్చుని కొన్ని అధర్వణవేద మంత్రాలున్నాయి. అక్కడ వ్యాధులు



వచ్చిన వాళ్ళు వస్తున్నారు. ఆ మంత్రాలు ఉచ్చారణ చేస్తున్నారు. రోగ నివారణ అయిపోతున్నది.. ఎప్పుడు? తక్షణమే. వెబ్‌సైట్‌లో చూపిస్తున్నారది. మనమెందుకు చెయ్యలేమది. సంస్కృతము ఉచ్చారణ చెయ్యలేనటువంటి వాళ్ళు ఆత్మ అంటే ఏమిటో తెలియనటువంటి వాళ్ళు నయముకానటువంటి రోగాలు క్రానిక్ డిసీజెస్ నయము చేస్తున్నారు. మీకు కావాలంటే వెబ్‌సైట్ ఓపెన్ చేసిచూసుకొండి. వాడి ఇష్టమైనట్టు పెడితే ఒప్పుకోరు కదా.ఈ రోగాలను నయంచేసేఉత్తినే నయం చేసే రేపీ సంస్థలన్ని నడవటానికి మనకి ఫండ్స్ ఎక్కడ నుంచి వస్తాయి. ఫోర్స్ చేయండి. దానికి ఎలా ఛార్జ్ చేస్తావు. మీకు నయం అయినది ఎంత ఇస్తారు. గ్యారంటీ ఇచ్చి నయము చేస్తాము అని చెప్పండి. ఎంత ఇవ్వడానికి రెడీ అవుతారు వాళ్ళు. ఛాలెంజ్ చేయండి. ఛాలెంజ్ చెయ్యాలంటే

"**సహస్ర శీర్షా పురుషః సహస్రాక్ష సహస్రపాత్ స భూమిం విశ్వతో వృత్వా**", 1000 మంది లేరు. 10 మందితో మొదలెడివాము. ఒక్కడితో చేద్దాం. కాని ఇదంతా చేస్తూ ఆ సూర్యకిరణ విజ్ఞానంలో కావలసిన ఉత్పత్తి చాలా స్పష్టంగా చెయ్యాలి. ఏంటి చాలా స్పష్టంగా చెయ్యాలి. మనకి వున్నటువంటి 108 దళాలు వున్నాయి. 108 పుష్పాలతో చెప్పబడింది. ఆయుర్వేదంలో ఇది ఎప్పుడు తయారుచేద్దాం. ఇప్పుడు తయారుచేద్దాం. మీరు కూర్చుంటే. నాకు టైం దొరకటంలా లేకపోతే చెప్పేవాళ్ళే. ఇన్నాళ్ళు చెప్తున్నాను నేను ఇవి చెయ్యాలని, చెప్పగలను. అందుచేత ఆ బిల్డింగ్‌లో దేని కొరకు అయితే ఈ ఆయుర్వేదిక యాస్పెక్ట్ ముందు- మీరు, అక్కడ త్రికాల సంధ్యావందనం చెయ్యాలి. దాని తర్వాత ప్రొద్దున, సాయంత్రము అగ్నిహోత్రం చెయ్యాలి. సమర్థ సద్గురు ధ్యానం చెయ్యాలి. అది లేకుండా మాత్రం ఏమీ జరుగదు. వేదిక్ స్టాండర్డ్లు వచ్చేసాయి మాష్టారు బజార్లో అంటే దానికి ఎఫెక్ట్ వుటుంది. అది మావేశారు. దానికి ఉత్పత్తి తగ్గటం ప్రారంభించింది అంటే అనుభవం ఉన్నవాళ్ళకు తెలుసుంటుంది. అంచేతన మీ చేతిలో లేదది. మా చేతిలో ఉందది. మీరు ఈ ధ్యానం చెయ్యకుండా మీ కుటుంబ సభ్యులు ఈ ధ్యానం చెయ్యకుండా ఈ వేదిక్ ఇండస్ట్రీ సక్సెస్ కాదు. కాని సక్సెస్ అయినటువంటి 6,000 ఉదాహరణలు బౌండెడ్ వాల్యూమ్స్ లో ఎక్కడ ఎక్కడ ఇది జరిగినదో ఇంప్రూవ్ అయ్యిందో వాళ్ళ ఎబిలిటీస్

ఎలా అయితే వాళ్ళ ఫైనాన్స్ ఎలా డెవలప్ అయిందో చెప్తున్నారు. దానిని రేపట్నుంచి నేను సెంటర్ చేయాలి అంటే అక్కడ ముందు ఒక్క 10 మంది వెళ్ళండి. ప్రొద్దున్న, సాయంత్రం సమర్థ సద్గురు స్పర్శ ధ్యానం చేయండి మేము ఇళ్ళలో చేస్తాం మాష్టారు, కుదరదు, కనీసం 1000 మంది సహస్రశీర్షా కూర్చుని మెడిటేషన్ చేసినప్పుడే ఈ మెడిటేషన్స్‌తో తక్షణమే రోగాలు నయమవుతాయి.ఏంటి - ఎప్పుడు అధర్వణ వేదంలో చెప్పబడినటువంటి మంత్రాలను ఆ వ్యక్తి ఉచ్ఛరిస్తే సాధకుడు ఉచ్ఛారణ చేసినటువంటి మంత్రముకు తేడా తెలుస్తుంది. రేపట్నుంచి స్టార్ట్ చేసేదేమిటంటే వేదిక్ ఇండస్ట్రీ. ఆయుర్వేదిక్ ప్రొడక్ట్ ఈ సూర్యకిరణ విజ్ఞానము. అందులో కూడా మనం చేసుకునేదేమిటంటే 108 దళాలతో వున్నటువంటి 108 పుష్పాలతో ఎవరు తయారుచెయ్యాలి? మెడిటేటర్స్ తయారుచేయాలి. మిగతా వాళ్ళతో జరిగేదేది అంతా తమాషా అది ఎదురుగుండానే వున్నది.

**అనుగ్రహ వేద పీఠాలుగా విశ్వవిద్యాలయాలు** రెండోది సప్త ఋషి వేదవిశ్వవిద్యాలయము. మొత్తము మన అనుగ్రహ పీఠాలను వేదా విద్యాలయాలుగా మార్చేయండి. వాళ్ళకి వచ్చే ఆదివారం సర్టిఫికేట్ కోర్స్ పరీక్ష పెట్టేయండి. ఇమ్మీడియట్లీ. ఎంచేత 19 ఏళ్ల బట్టీ ఈ విషయాలు చెప్తున్నాను నేను. వేలమంది ఆంధ్రా అంతటా కూడా ఈ విషయాలు తెలిసిన వాళ్ళు వున్నారు. నా కోరిక ఏంటి రేపు కనుక మహాకాలసామ్రాజ్య చక్రవర్తి సార్వభౌమత్వము వచ్చి తీరితే అదే మొట్టమొదటి విశ్వవిద్యాలయము అవుతుంది. ఈ సప్తర్షి వేద విశ్వవిద్యాలయమే మొట్టమొదటిది. మీ అదృష్టం, అక్కడ ఈ బ్రాంచెస్, ఈ ఎగ్జామినర్స్ అందరు కూడా గబుక్కున గవర్నమెంట్‌ద్వారాఏదైనా శాంక్షన్ అయితే అంతవరకు మామూలుగా వున్న కాలేజ ఏమవుతుంది. గవర్నమెంట్ రికగ్నైజ్డ్ కాలేజ అయిపోతుంది. కాని టైం లోపల అవ్వాలి. చేస్తాను. ఏమి చెయ్యలేరు. చెప్పలేదు అని మాత్రం అనకండి. తరువాత వచ్చి తీసుకోండి. ఎలా చెయ్యాలి, ఏం చెయ్యాలి, నన్ను అడక్కండి. ఏం చెప్తున్నానో అర్థం చేసుకుంటే ఏం చెయ్యాలనుకొంటున్నాను నేను? వచ్చే ఆదివారం వాటికి సప్తర్షి వేద విశ్వవిద్యాలయము 108 అనుగ్రహ వేద పీఠాల స్థాపన జరిగిపోవాలి. అంతకంటే ఎక్కువ వున్నాయి అనుగ్రహ



పీఠాలువిశ్వవిధ్యాలయానికి అనుబంధంగా తయారు చేస్తాము. ఈ పాటికి అర్థమయివుంటుంది. మీకు ఎక్కడ ఏదీ పిచ్చిగా చేయబడలేదు. ఎందుచేత ?నేను నిర్ణయించుకొని ఏదీ చెయ్యలేదు. "**యతీనాం బ్రహ్మ భవతి సారథిః**" ఇప్పటికి అర్థమైతే ఆ ఆర్గనైజేషన్ నేను చాలా సార్లు చెప్పాను కదా. ఇది నాకు చాలా సెకండరీ రోల్. ఇది చాలా తుచ్ఛమైనటువంటిది నాదృష్టిలో. కేవలము ఇది ఎందుకు తీసుకోవల్సి వచ్చిందంటే ఎవరైతే దీని కోసము పుట్టారో నాకు తెలుసు వాళ్ళు. వాళ్ళ మటుకు ఈ పని చెయ్యటంలా. కాని చెప్పాం కదా వుంటే ఎందరు తిరగడం లేదు. నేను చెయ్యనంటే శ్రీకృష్ణుడు అయినా ఏంచేసి వుండేవాడు. స్వయముగా ఇంకో ఐదుగుర్ని పెట్టాడుట. ఆల్టర్‌నేటివ్‌గా వాళ్ళలో ఎవర్నో తెచ్చుకొనుండేవాడు.ఎ ఆల్టర్‌నేటివ్ ద్వారా జరుగుతుందో నాకు తెలీదు. ఇంకెవరి ద్వారా జరుగుతుంది. అందుచేత సప్తర్షి వేద విశ్వవిద్యాలయములో మనం నేర్చుకోవలసిన గుణాలేమిటి. "**దెవతో దేవాలయోత్ప్రోక్త**" దీనికి బీజాలు పడ్డాయి. 1500 కోట్ల కంటే ఎక్కువ మంత్రము జరిగినది. గాబరాపడ్డారు మీరు. చాలామంది గాభరాపడ్డారు. ఎక్కుడవుతుంది మాష్టారూ అని ఆ సంఖ్య దాటింది. నాకు తెలిసింది నిన్న ఎవరో చెప్పారు 25 లక్షలు దాటింది మాష్టారూ 25వ తారీఖు పంపిద్దాము అనుకొన్నాము. పూర్ణాహుతి అయిపోయింది కదాని పూర్ణాహుతి అయితే ఏమయిందయ్యా దాని ముందే కదా చెయ్యాలి. "**అక్షరే పరమే వ్యోమన్**" కోట్ల కోట్ల అనుగ్రహమంత్రము, శరణాగతి మంత్రం వున్న సంస్థ ఇది. ఈ మంత్రం వున్న సంస్థ ప్రపంచంలో ఇది ఒక్కటే. అది మాత్రం చెప్పగలను నేను. అదృష్టం అలా వస్తూ వుంటుంది.

**ధర్మాన్ని మీరు రక్షించకపోయినా అది మిమ్మల్ని రక్షిస్తుంది** మీరు చేస్తారా, మీరు చేస్తే చాలా అదృష్టవంతులు. అలా ఎందుకవుతారు అంటే మిగతా వాళ్ల కాంటాక్ట్స్ వేరు. కాని ఏమవుతుందో నాకు తెలియదు. నాతో కాంటక్ట్స్ మీరు ఉంచుకుంటే మీరు పరిగెత్తాలి. నాకు పరిగెత్తటానికి టైంలేదు. ఎందుకు పనికిరాని చెత్త ఎలక్షన్స్ - గత 50 ఏళ్ళుగా భారతదేశాన్ని అమ్మేసినటువంటి వ్యక్తుల్ని భారతదేశపు యొక్కమంత్రులు గా ఎన్నుకుంటున్నాము. మన ధర్మాన్ని ధర్మో రక్షతి రక్షితః అని చెప్పే మహామూర్ఖులు

50 ఏళ్ళ ఇట్టే రాజ్యం చేసిన వాళ్ళు ఆ ధర్మాని వదిలివేసినప్పటికీ వాళ్ళని ఆ ధర్మం వదిలి పెట్టదు. ఇవాళ ప్రకృతి యొక్క శాసనాన్ని వీళ్ళ బొంద వీళ్ళేమి చేయగలరు గ్యారెంటీగా ఏమీ చేయలేరు. అంచేత ఎవరైనా ఎమ్.ఎల్.ఎ.గా నుంచుంటే చెప్పండి ఎమ్.ఎల్.ఎ. అవటంలో తప్పేంలేదు. ఆదర్శంగా నిలబడమని చెప్పండి. అనవసరంగా మాటలు మాట్లాడక, పార్టీలోంచి తీసేస్తాడు అని అనవసరపు మాటలు మాట్లాడక. **ధర్మో రక్షతి రక్షితః** అని చెప్పినటువంటి దేశంలో, ఇటువంటి మూర్ఖత్వం ఎప్పుడు పోతుంది? మీకు సత్యమేవ జయతే దేశాన్ని మించినటువంటి సత్యము ఎక్కడైనా ఉందా? మన సప్తర్షి వేద విశ్వవిద్యాలయము ధర్మం గురించి చెప్పే వేదాలపై మీకు 1వ ఎగ్జామినేషన్ వచ్చే ఆదివారం. దీనికి గాను ఇక్కడ నేర్పేది పురుష సూక్తము, శ్రీ సూక్తము, మంత్రపుష్పము. మీకు చాలాబాగా రావాలి. సప్తర్షి విశ్వవిద్యాలయము దాని తరువాత వాణీ విద్యాలయము. ఒకటి మనం తయారు చేసుకొందాము. ఇవాళ మనం 108 సెంటర్స్ ఐడెంటిఫై చేద్దాం. ఆ 108 సెంటర్స్‌కి పేర్లున్నాయి. ఖచ్చితమైన పేర్లు ఉజ్జయిన్యాం - మహాకాళ: ఓంకారం -- అమరేశ్వరం. ఈ విధంగా మనమందరము అభివృద్ధి చెందుదాం.

<u>**అనసూయత్వం**</u> భూమి మీద స్వర్గావతరణ - వేద సంస్కృతి పునర్జాగరణ - శాంతి, సుఖం, సమృద్ధి ప్రతి ఒక్కడికి అవి రాబోయేటటువంటి రోజులు. కాని ఎవడో వస్తే ఇచ్చేది కాదు. అది మీరు అర్థం చేసుకోవాలి. స్వ ఆత్మరాజ్యస్థాపన అన్నమాట ఎందుకు వాడుతున్నానంటే ఇంకొకరికి ఇచ్చినది నీకు పని చేయదు. నీ అంతట నీవు ఆ స్థాయికి ఎదగాలి. టి.వి. ఉంది, వి.సి.ఆర్. ఎలా ఆన్ చేసుకోవాలో తెలియదు. పెద్ద ఉదాహరణ నాదే. ఇంకొకరు ఎవరో వచ్చి సెట్ చేస్తే తప్ప వి.సి.ఆర్. పనిచేయదు, ఏది పనిచేయదు. ఉన్నాయి ఏం లాభం? కావలసినది ఏంటి. మీ స్వ-చేతనత్వం ఈ శరీరం మీద తమ హక్కును వినియోగించాలి. ఆత్మరాజ్యంలేదు, కోరికల రాజ్యం ఉన్నది ఇప్పుడు. కోరికల రాజ్యం కూడా ఒక విశిష్టమైనటువంటి రూపంలో ఉండదు ఎంచేత? మన శరీరము యొక్క ముఖ్యమైనటువంటి రూపము ఏంటంటే....... అసూయ.. ఇంకోడికుంటే తప్ప మనకి కావలనిపించదు. అదీ, పక్కింటి వాడి పిల్లవాడు ఏదైనా డిగ్రీ సంపాదించుకొంటే



మన పిల్లవాడు కూడా ఆ డిగ్రీని సంపాదించుకోవాలి. వాడికి చదువురాకపోతే గొడవలేదు. అంటే ఎక్కడున్నాం. అసూయలో ఉన్నాము . ఈ ఆత్మ రాజ్యంలో లేము. అసూయ యొక్క రాజ్యంలో ఉన్నాం... **"అనసూయావే"** ....... అసూయారహితస్థితి ఉంటే తప్ప రాజవిద్య రాదు. అందుకే ఇక్కడ కూడా ఏంచెబుతాడు. అసూయ ఉన్నటువంటి వాడికి ఈ ఆత్మ రాజ్యస్థాపన జరగదు. అంచేత గురువు, దత్తాత్రేయుడి యొక్కస్వరూపమే. గురురూపం వాడేంటి, అత్రి......

**" త్రైగుణ్యవిషయావేదా నిస్త్రైగుణ్యోభవార్జున".**

అత్రి, అనసూయ యొక్క పుత్రుడు ఎవడు? నువ్వే, నీ యొక్క ఆత్మే. ఆస్థితికి ఎదగాలి ముందు మనం. ఎదుటి వాడికి ఉంది గనుక నాకు కావాలి అనేది ఇప్పుడున్నటువంటి పరిస్థితి. నా పిల్లవాడు ఎందుకు ఇంజనీర్ అవ్వాలి? పక్క కుర్రవాడు ఇంజనీర్ అయ్యాడు కనుక. మనవాడికి ఇంజనీర్ టాలెంట్ ఉందా, లేదా. నేను చాలా ఉదాహరణలు ఇస్తాను. నాతో పాటు ఇంటర్మీడియట్ పాసయ్యాడు నా స్నేహితుడొకతను. బి.ఎస్సి. లో జాయిన్ అయ్యాం ఇద్దరం. అతను ఫస్ట్ ఇయర్‌లోనే ఉన్నాడింకా. సరే వాళ్ల తాత ఒకసారి వచ్చారు కలకత్తా నుంచి, కాశీలో ఉన్నప్పుడు. వస్తే, నాతో ఎప్పుడూ చెబుతూనే ఉండేవాడు, వాళ్ళ నాన్న పెద్ద డాక్టర్ అక్కడ. కాశీలో చాలా పెద్ద డాక్టర్ ఇప్పటికీ ఆయన పేరు ఉండేవుండివుంటుంది ఆ ఊర్లో. అంచేత తన కొడుకు కూడా డాక్టర్ అవ్వాలని అతని తండ్రి కోరిక. వీడు గొడవ చేసేవాడు వాకేమీ అర్థంకావటంలేదని. అతనికి ఆర్టిస్ట్ అవ్వాలని ఉండేది. వాళ్ళ తాతగారొస్తే ఏదో సాధించాం. వాడిని ఫైన్ ఆర్ట్స్‌లో చేర్పించాడు. ఇప్పుడు వాడు రోజుకి 5 వేలు సంపాదిస్తాడు. ఇప్పుడు అంటే 5 సం॥ల కిందటి సంగతి చెబుతున్నాను. కాలి గాయానికి మందు వేసుకున్నా, పైకేమీ కనిపించటంలేదు, ఏదో పని చేస్తున్నా, కానీ మనస్సెక్కడుంటుంది? ఈ బాధ, ఈ నొప్పిమీదుంటుంది. చూసేవాళ్ళకి వాళ్ళకి ఏమీ తెలీదు. బాధపడుతున్నావని, నాకా కురుపుందని, ఎక్కడ సలుపుతోందని, ఏమైనా తెలుస్తుందా? అలాగే మీరే పనైనా చేస్తూండండి. దృష్టి ఎక్కడుండాలి, ఆ చేతనత్వం మీద దృష్టి ఉండాలి. ఏ పనైనా చేసుకోండి దానికేముంది. ప్రాక్టీస్ ప్రొద్దున్నా, సాయంత్రం చేస్కోండి. తర్వాత మీరేపని చేస్తున్నాకూడా చేతనత్వం అక్కడుంటుంది, పనిచేస్తుంటారు. అది అలవాటు చేసుకోవాలి.

" యోగం కర్మసు కౌశలం".

మీరు చేసేటటువంటి పని ఎక్స్‌పర్ట్ లాగా చెయ్యకపోతే ........... అందుకే ఏమంటున్నాను, ప్రయత్నించండి మీరు. ఇన్ని సంస్థలు పెట్టేది మనం చేసేది అది నిరూపించటానికే, ఆ స్థితిలో ఉన్నటువంటి వ్యక్తి ఒక్కడు చాలు ఇంత బండిని లాగటానికి. అందరూ ఆ స్థితిలో ఉంటే - భూమే స్వర్గం అయిపోతుంది. అందరూ ఆ స్థితిలో ఉండక్కర్లే. కొంతమంది ఉంటేచాలు. మీరు ఆ కొంతమంది అవ్వండి. ఎంచేత? ఈ విషయాలు మీరు వింటున్నారు. బయటవాళ్ళకి అసలేం తెలును? యోగస్థితి అంటే. భగవద్గీత చదివేస్తారు. ఏం అర్థమవుతుంది. మీరు వింటున్నారు. మీరెంతమంది ఉన్నారు. గుప్పెడుమందే. ఓ......... ఎక్కడో ఎంతోమంది ఉన్నారు. కాని, మీరు చాలు ప్రపంచాన్ని పూర్తిగా మార్చివేయటానికి. మీస్థితిలో ఏమిటి అవసరం?

## సాధకునికి ఉండవలసిన యోగస్థితి

రంగన్నబాబుగారున్నారు ఏం చదువుకొన్నాడు? ఆయన గురించి ఎక్జాంపుల్స్ ఇస్తున్నాం మనం. అంచేత నాకీ పని చేత కాదు నేను ఇలాంటి వాడిని.......... నువ్వు ఎలాంటి వాడివైతే ఏముంది. ఆ స్థితిలో ఉంటే నువ్వు భగవంతుడివే. ఆ స్థితిలో లేకపోతే శ్రీకృష్ణుడు కూడా దద్దమ్మే. ఆ స్థితిలో ఉన్నప్పుడు అనసూయలైనటువంటి స్థితి రావాలి. అదే మీరిప్పుడు గుర్తుంచుకోవలసినది ఏంటంటే ప్రక్కవాడి మీద ప్రేమ నటించటం కాదు. ఈ వెలి మీద ప్రేమ ఉంటుందా మీకు, చాలాసార్లు నేను ఉదాహరణనిచ్చాను. నా అనుభవంలో కూడా హోటల్లోకి వెళుతున్నప్పుడు ఒక్కసారి సర్వర్ చేతి మీద మీ కళ్ళు పడితే భలే ఆనందంగా ఉంటాయి వేళ్ళు. చూసారో లేదో, కొంతమందికి బొబ్బలెక్కిపోయి, రసికారుతూ, వాడు సర్వ్ చేస్తాడు. తినండి మీరు. కాని ఆతని చేతి రసికారుతోంది, అప్పుడు తింటారా, తినరా? మీకు వాంతులు వస్తాయప్పుడు. ఎందుకు? అది వాడి చెయ్యి. అంతేగా తేడా. అంచేత ఈ ద్వేషాలు, ఈ కోపాలు, ఈ అహంకారాలు ఎందుకొస్తున్నాయి అంటే -- నేను -- వాడు వేరు కాని ఆ చేతనత్వంలో కనక నువ్వుంటే ఆ వేర్పాటుండదు, నీకే తెలుస్తుంది నువ్వు వేరుకాదని. నువ్వు బలవంతంగా చెయ్యక్కర్లే, వాంతులు ఆపేసుకొని,



ముక్కుమూసుకొని, కుక్కుకోవక్కర్లే హోటల్లోకి . భగవద్గీత చదువుతున్నాను కనుక సర్వర్ యొక్క కుళ్ళిపోయినటువంటి చేయి ఏమి చేయ్యటంలేదు, ఎందుకు ? ఆ నటనే అక్కరలేదు . అది నీ చేతి వేళ్ళు అని అనుభూతి నీ కొచ్చినప్పుడు, వస్తుంది ఆ అనుభూతి, ఇచ్ఛితంగా వస్తుంది ఈ సాధన వల్ల. ఇదే తప్ప ఇంకో దారిలేదు. " త్రైగుణ్యా విద్యా మాం సోమపా", ఆ త్రిగుణాలు, దానివల్ల ఏమవుతుంది. ఈ సాధనలు చేసుకుంటూ ఉంటే, ఏవిధమైనటువంటి సాధనలా--- యోగః చిత్తవృత్తి నిరోధః కి అనుకూలమైనటువంటి సాధనలు. త్రికాల సంధ్యావందనం అన్ని మిమ్మల్ని ఆ యోగస్థితికి తీసికెళతాయి. అవి చేస్తున్నటువంటి వాళ్లని భూసురులు అంటారు. తెలుసు కదా. భూమి మీద దేవతలు అని అర్థం. ఈ త్రికాల సంధ్యావందనం చేసేటటువంటి హక్కుప్రతి ఒక్కడికీ ఉంది. ఆ త్రికాల సంధ్యావందనం చేసేటటువంటి వ్యక్తులు మాత్రమే భూసురులు. ఆ అద్భుతమైనటువంటి సాధన ఆ అద్భుతమైనటువంటి అవకాశం లభించినా ఉపయోగించుకోలేకపోతే మీ ఖర్మ . అందువల్ల త్రికాల సంధ్యావందనం చేసేటటువంటి వ్యక్తికి వచ్చేటటువంటి ఫలితాలు అందరికీ రావు. వాళ్ళు ఎవరైనా కావచ్చు.

# స్వర్గావతరణ - వేదాలు

## మీ ఓటు ఎవరికి? మృత్యువుకా? అమృతత్వానికా?

భువిపై స్వర్గావతరణ కొరకు వేద సంస్కృతి పునర్జాగరణ, శాంతి, సుఖము సమృద్ధి ప్రతి ఒక్కరికి, అదీ మన లక్ష్యము. మనము గత 5వేల సంవత్సరములుగా ప్రయత్నం చేస్తున్నది గుర్తుంచుకోండి. భూమి మీద స్వర్గావతరణము జరగటానికి, భూమి మీద స్వర్గావతరణము అనేది అంతముఖ్యం కాదు. భూమి మీద స్వర్గావతరణము జరగాలి అంటే అర్థం మనము దేవతలుగా మారాలి. దేవతలు ఎక్కడ ఉంటే అది స్వర్గం. మనము దేవతలుగా మారాలి అంటే అర్థం ఏమిటి అంటే మృత్యువుయొక్క విషవలయము నుండి తప్పించుకోవాలి. అమృతత్త్వము మనకు రావాలి. చావు మనకు ఉండకూడదు. సి.వి.వి. దగ్గర నుంచి బ్లావెట్స్కీ దగ్గర నుంచి ప్రతి

గురువుకూడా ఈ విద్యనే మనకు అందించడానికి ప్రయత్నంచేస్తే మనము అది (అమృతత్త్వము) తప్ప అన్ని అడుగుతాము, మనము గురువుని. అది ఇంత పనికిరాదు. కనీసం ఈ ఆవరణ ( ఆశ్రమము) లోకి వచ్చేటటువంటి వ్యక్తులు అందరు తీవ్రమైనటువంటి సంవేగము కలిగి ఉండాలి. తీవ్ర సంవేగానాం ఆసన్నః మనకు మృత్యు భతివుండకూడదు. నచికేతుడు కఠోపనిషత్తులో యముడ్ని అడిగింది. ఇవ వరాలు. పంచాగ్ని విద్య అది. అంతా కూడ దీని చుట్టూరా తిరుగుతూవేవుంటుంది. మనము

1. పతంజలి యోగ సూత్రాలు చదువుకుంటున్నాము. అక్కడ ఇది సమర్థ సద్గురు స్పర్శా ధ్యానమే.
2. సౌందర్యలహరి చదువుకుంటున్నాము. అక్కడ ఇది సమర్థ సద్గురు స్పర్శాధ్యానమే
3. భగవద్గీత చదువుకుంటున్నాము. అక్కడ ఇది సమర్థ సద్గురు స్పర్శాధ్యానమే.

అంతా అదే తప్ప ఇంకేమిపద్దు అనేవాళ్ళకు తప్ప ఆ జ్ఞానము రాదు. అలాంటి వ్యక్తులయొక్క సమూహాన్ని తయారుచేసి దానిని మహాకాలుడు ముందుకు తీసుకువెళ్ళాలి, అనేది మనసంకల్పము. ఏమిటి?

అమృతత్త్వాన్ని పొందినటువంటి వ్యక్తులు, మృత్యువుని అధిగమించిన వ్యక్తులుగా మీరు మారాలి. అది తరువాత చేస్తాము అన్నారు అనుకోండి. మీరు దాన్ని బట్టి మీ ఓటు ఎవరికో అర్థం అవుతుంది కదా. మృత్యువుకో, అమృతత్త్వానికో . అది మీ ఇష్టం. ఇక్కడ మాత్రం అమృతత్త్వానికి ఓటు వేసిన వాళ్ళకే స్థానం ఉంటుంది. ఎట్టి పరిస్థితులలోను మిగతా వాళ్ళకి స్థానం ఉండదు. ఇవాళ ఒక అద్భుతమైనటువంటి రోజు 9 -9 -99, నవావరణ పూజ. ఆ మహాకాల చక్రవర్తి అశ్వయంత్రం, నవగ్రహాలు చాలా అద్భుతమైనటువంటి రోజు. అందుచేత శ్రావణపౌర్ణమి నాడు పట్టాభిషిక్తుడైనటువంటి ఆ మహాకాల చక్రవర్తి తనవారైనటువంటి వ్యక్తులను ధైర్యంగా చాటి చెప్పమంటున్నాడు.మేము మహాకాల చక్రవర్తి సామ్రాజ్యంలోని పౌరులమని చెప్పకోవటానికి మీకు బాధ ఏమిటి? ఏం? కమ్యూనిష్టులు చెప్పకోవడంలే మేము కమ్యూనిష్టులమని, మేము నక్సలైట్లమని మరి మీరు ఎందుకు చెప్పకోలేరు? అంత అద్భుతమైనటువంటి సాధనని, అంత అద్భుతమైనటువంటి జీవితవిధానము అని అమృతత్త్వ ప్రాప్తి అంతకంటే తక్కువా?



## అమృతత్త్వము రావాలంటే ఏమి చేయాలి?

అమృతత్త్వ ప్రాప్తికి మీరు ఏమి చేయాలి? తమాషా ఏంటంటే అమృతత్త్వ ప్రాప్తికి మీరు ఏమీ చేయనక్కర్లేదు. అమృతత్త్వ ప్రాప్తి ఎప్పుడు వస్తుంది అంటే ఏంచెయ్యకుండా ఉంటేనే. అంచేత రమణ మహర్షి దగ్గర నుంచి , సి.వి.వి. దగ్గర నుంచి ఏ గురువు చెప్పినా చెప్పేది ఏమిటంటే మీరు ఏమి చేయకుండా ఉండటం, ఏలాగో నేర్చుకోండని. నేర్చుకుందాము మనం. 5000 సం॥రాల బట్టి ధ్యానయోగవిధానం తెలియనటువంటి భారతీయుడు ఉండడు. ఏదో ఒక ధ్యానం చేస్తూనే ఉంటాడు. కాని, ధ్యానం చేయాల్సినటువంటి సక్రమైనటువంటి పద్ధతి దేని ద్వారా అయితే, వాడు ఆ సమర్థ సద్గురు స్పర్శ పొంది డైరక్టుగా అమృతత్త్వము పొందగలడో, ఆ టెక్నిక్ మర్చిపోయాడు. మనం క్లాసుల్లో కూర్చుంటాం, లెక్చరర్స్ చెప్పినటువంటి పాఠాలు వినం, సినిమాలు చూస్తూ ఉంటాము. కాని సినిమాల్లో పరిపూర్ణమైన ఏకాగ్రత వస్తుంది. ఇదే తేడా గుర్తించుకోండి. సినిమాని మీరు చూస్తున్నప్పుడు ఏ మానసికస్థితిలో ఉంటారో " ఓం "-- అంతా ఆ మౌనంలో మీరు లయం అయిపోతారు.ఆ మౌనంలో లయం అయిపోతే ఏమవుతుంది ?

**"ఋచో అక్షరే పరమే వ్యోమన్, యస్మిన్ దేవా అధివిశ్వేనిషేదుః యస్తన్నవేదా కింఋచా కరిష్యసి య ఇత్తద్వి దుస్త ఇమే సమాసతే"**

కళ్ళు మూసుకొని ఆ 21వ ఓంకారము, ఓం అని వదిలేస్తారో ఆ వదిలేసేటప్పుడు ఉండే పరమే వ్యోమన్ ఆకాశం, అన్ని చోట్లా ఒక్కటే. ఆకాశం ఎక్కడుంది?. ప్రతి అణువు మధ్య ఆకాశం ఉంది. కొంచెం సైన్స్ అవగాహన ఉన్నవాళ్ళకి చాలా సులభంగా అర్థమవుతుంది. అవగాహన లేనివాళ్ళకు చెప్పింది మీరు కాస్త జాగ్రత్తగా వింటే ఇప్పుడే అర్థమవుతుంది. మన శరీరమంతా కూడా కణాల నిర్మాణము. ప్రతిదీ కూడా కణాలే. ఒక కణము, మరియొక కణము అలా కణాలన్ని కలిపి ప్రక్కప్రక్కన పెడితే శరీరం తయారవుతుంది. రకరకాలైనటువంటి కణాలున్నాయి. కొన్ని చర్మానికి సంబంధించినవి, కొన్ని నెత్తుటికి సంబంధించినవి, కొన్ని జుట్టుకు సంబంధించినవి, ఇవన్నీ ఏమిటి ?రకరకాలైనటువంటి కణాలు. సైన్స్ భాషలో ఈ కణాలను "ఆటమ్స్" అంటారు.

**విశ్వరూప సందర్శనము** అటమ్‌ను పరమాణువు అంటాం. సైంటిస్టులు మైక్రోస్కోప్‌తో చూసి ఏమి చెప్తున్నారు. అంటే ప్రతి కణంలో ఖాళీ జాగా ఎక్కువ ఉంటుంది, పదార్థము తక్కువ ఉంటుందని. ఒక బిందువు ఉంటుంది దాన్ని కేంద్రకం అంటారు. దాని చుట్టూ ఎలక్ట్రాన్స్ తిరుగుతూ ఉంటాయి. సూర్యుని చుట్టూ గ్రహాలు ఎలా తిరుగుతాయో, అలాగే కేంద్రకము చుట్టు ఎలక్ట్రాన్స్ తిరుగుతాయి. సూర్యుడుకి గ్రహాలకి మధ్య ఎంత దూరం ఉందో తెలుసా? మీకు ఐడియా ఉందా? మనకి, సూర్యుడికి మధ్య సుమారు 8 కోట్లమైళ్ళ దూరం ఉంది. ఈ మధ్య అంతా ఖాళీ ప్రదేశం. ఆ మధ్య ఇంకో రెండు గ్రహాలు ఉన్నాయి. సూర్యుడికి . పృథ్వికి మధ్య పృథ్వి తర్వాత ఇంకో నాలుగు గ్రహాలున్నాయి. మొత్తం 7 గ్రహాలు తిరుగుతూ ఉంటాయి. కాని ఉన్నవి ఏడు గ్రహాలు మాత్రమే. అవి ఎంత క్షేత్రంలో ఉన్నాయి? కోట్లానుకోట్ల మైళ్ళ దూరంలో ఒక వృత్తం గీసుకోగలిగితే అందులో తిరుగుతున్న ఎన్ని గ్రహాలు కేవలం 7 గ్రహాలు కోట్లానుకోట్ల మైళ్ళ పరిధిలో. అలానే మన శరీరంలో ఉన్న కణాల మధ్య కూడా చాలా ఖాళీ ప్రదేశము ఉంటుంది. అంచేత మన శరీరంలో ఒక కణం ప్రక్కన ఒక కణం ఉందంటే మధ్యన చాలా ఎక్కువ ఖాళీ ప్రదేశం ఉంది. అదే "**ఋచో అక్షరే పరమే వ్యోమన్** " అంతా ఖాళీ ప్రదేశం. మీరు ఆ చేతనత్వంలో ఉండాలి. ఎరుకతో ఉండాలి. మీ యొక్క వ్యక్తిత్వం అడ్డురాకూడదు. అడ్డురాకపోతే " **ఋచో అక్షరే పరమే వ్యోమన్**" ఆ పరమే వ్యోమన్ మీకు దర్శనమిస్తుంది. యశోదకి కృష్ణుడి నోట్లో, కౌసల్యకి రాముడి నోట్లో, ఆ విశ్వరూప దర్శనమే జరిగింది. ఖాళీ ప్రదేశమేగా నోట్లో ఏమి ఉంది ఖాళీయే. ఖాళీ ఉంటే " **పరమే వ్యోమన్** " ఎక్కడెక్కడ ఖాళీఉన్నదో అక్కడక్కడ "**యస్మిన్ దేవా అధి విశ్వేనిషేదుః**" అన్ని దేవ శక్తులు కూడా ఆ ఖాళీ ప్రదేశములోనే ఉన్నాయి. ఆ శూన్యంలోఉన్నవి **యస్తన్నవేదా కిం ఋచా కరిష్యతి** ఇది మీకు అర్థం కాకపోతే నన్ను ఏమి చేయమంటారు.

**ఆత్మ జ్ఞానం వస్తే పరిపూర్ణుడవవుతావు** అన్ని కోరికలు సఫలమౌతాయి. నీవు పరిపూర్ణుడివి కాదు, మాష్టారున్నీ ఏమి చేయమంటారు? **కిం ఋచా కరిష్యతి** ప్రశ్న ఏమిటి అంటే మీకు ఉన్నటువంటి దుఃఖము కూడా



మీకు ఈ క్షణం నుంచి ఉండదు. **హేయం దుఃఖమనాగతం** లైటు వచ్చాక చీకటి ఉండదు. ఎలా ఉంటుంది చీకటి? నేను ధ్యానం చేస్తున్నాను కదా నాకు కష్టాలు పోతాయా! అసలు ప్రశ్నే లేదు పోతాయి కాదు, పోయాయి. "**హేయమ్**" రానటువంటి దుఃఖాన్ని నీవు ఊహించుకుంటున్నావే ఒక అద్భుతమైనటువంటి కథ చెపుతుంటాను. గుర్తు పెట్టుకుంటూండండి.

ఎడ్గర్. కె.పి. కథ ఆధ్యాత్మికత జగత్తులో అక్షరాలా ప్రతిసారి కరెక్ట్ అవుతోంది. "

ఎడ్గర్ యాలెన్ పో ఒక డిటెక్టివ్ నవలా రైటర్. ఇది వరకు ఇంగ్లీషు పత్రికలోనే డైలీ సీరియల్ రాసేవాడు. ఇది వరకు వచ్చేవి. ఈ మధ్యలేవు. ఒకసారి సీరియల్ రాస్తూ పరిస్థితి ఎలా తీసుకొచ్చాడు అంటే ఆ హీరో గారు డిటెక్టివ్ . ఆ విలన్ యొక్క మాఫియా డాన్ డెన్‌లోకి ఇరుక్కుపోయాడు. ఇది ఎక్కడ ఉంటుంది. సముద్రం మధ్యలో, ఒక ద్వీపము. ఆ ద్వీపములో ఒంటి స్తంభాల మేడ, చుట్టునైపులా డాన్ యొక్క రక్షకభటులు మిషన్‌గన్స్ పట్టుకొని కాపలా కాస్తున్నారు. పైన ఒకరు, క్రింద ఒకరు. ఈ మిలటరీ వాళ్ళు పైన ఏరోప్లేన్‌తోటి సర్కిల్స్ కొడుతున్నారట. హీరో ఒక్కడే ఉన్నాడట. గదిలో ఎలా పెట్టారు వాళ్ళే? చేతులు,కాళ్ళు కట్టిపెట్టారు. నోటిలో గుడ్డలు కుక్కిపెట్టారు. అది సీన్. " **ఋచో అక్షరే పరమేవ్యోమన్**" మరుసటి రోజు చాలా మందికి నిత్యజీవితంలో కంటే కథల మీద ఆసక్తి ఎక్కువకదా! వాళ్ళు ఫోన్ల మీద ఫోన్లు చేస్తున్నారు. ఎలా సార్ వాడు బయటపడతాడా? పడడా? బయటపడాలి లేకపోతే, మా ఆవిడకి హార్ట్ ఎటాక్ వచ్చేస్తుంది అని . బయటపడాలని చాలా జాగ్రత్తగా ఈ నవల ఫాలో అవుతున్నాము. చెప్పండి మీరు." **ఎడ్గర్. కె.పి.**" హీరో చావకూడదు అని రకరకాల ఫోన్లుతో ఎడిటర్‌కి పిచ్చెక్కింది. ఫోను పక్కన పెట్టేసాడు. పక్కన పెడితే ఊరుకుంటారా ఏమిటి. ఇక్కడ అయితే పలకలేదని ఫోను పెట్టేస్తాము. ఇంగ్లండ్‌లో కదా కారు వేసుకుని వచ్చేసారు. ఏమి చేస్తాడు? జుట్టు పీక్కుని చెప్పాడు. నాకు తెలియదయ్యా. వాడు ఏమవుతాడో! కంపోజ్ చేయడానికి మెటీరియల్ ప్రొద్దున్నే వస్తుంది అప్పుడు మీరు చదువుకొందురుగాని అని చెప్పారు. ఎంతసేపు కాపలా కాస్తారు. వచ్చిన వాళ్ళు నిద్రపోయారు. సరే మరుసటి రోజు ప్రింట్ అయిపోతుంది. అందరూ లాక్కుని చదవటం మొదలుపెట్టారు. ఎలాగో హీరో

బయటపడ్డాడు. ఏమని రాశాడో తెలుసా? మొదటి లైను హీరో శత్రువులనుంచి బయటపడిన తర్వాత అంతే అలాగే జరుగుతుంది మీ జీవితంలో కూడా. ఎలాగ ఈ కష్టాలు పోతాయి. నాకు ఎలాగ ఈ బాధలు పోతాయి. మా బాధలు మీకు తెలియదు మాస్టారూ, ఆ హీరో బాధల కంటే మీ బాధలు ఏమీ ఎక్కువ కాదు. మీ కాళ్ళు,చేతులు ఆడుతున్నాయి. ఆ రైటరు కేవలం ఒక లైనులో పెట్టేసాడు మొత్తం. ఎక్కడున్నాడో ఆ రైటర్" పరమే వ్యోమన్ ఋచో అక్షరే.

__వేద స్వరూపులు మీరే__ :- అదే భారతదేశం కనిపెట్టినటువంటి అద్భుతమైన రహస్యం.భారతీయ సంస్కృతి యొక్క రహస్యం అదే. మీ చేతనత్వం ఆ పరమశూన్యంలో సకలదేవతలయొక్క నివాసములో ఉన్నది. ఆ సకలదేవతా స్వరూపులు ఎవరు? నువ్వే. వేద స్వరూపుడివి ఎవ్వరు? నువ్వే. గురువుగారుమాత్రమే కాదు. వేదమూర్తి తపోనిష్ఠ నువ్వుకూడా వేదమూర్తి తపోనిష్ఠుడివే , అలా గుర్తించగలిగితే గుర్తించడానికి నీవు ఏమి చేయాలి? యోగస్థ కురు కర్మాణి ఇంక ఏమీ చేయక్కర్లేదు. నీవు అక్కడుండి చేయి. ఆటోమాటిక్‌గా అన్నీ లైన్లో పడిపోతాయి. ఆ లైన్లో పడటాన్ని మీరు ఇంటి దగ్గర కూర్చుని చేస్తే రాదు, అది చెప్పేది. విద్య నేర్చుకోవాలంటే ఎక్కడికి వెళ్ళాలి? విద్యాలయానికి. . మీరు మీ పిల్లల్ని ఇంట్లోపెట్టి చదివించవచ్చు కదా! ఎందుకు స్కూల్లో జాయిన్ చేస్తారు? మీ మూర్ఖత్వానికి ఏమనుకోవాలి? ఎలా తెలుస్తుంది మీకు అది. అనంతమైన ఆ శక్తి అనంతమైన ఆ సంపద, ఖచ్చితంగా వస్తుంది. ఆ టెక్నిక్‌తో ఆ విద్యలో డౌట్ ఏమీ లేదు. ఆ విద్యవచ్చినవాళ్ళు ఉన్నారు. కాని ఆ విద్యవచ్చినటువంటి వాళ్ళ దగ్గిర నిరంతరం కూర్చొని నేర్చుకోవాలి. మరి ఆ విద్య ఉన్నవాళ్ళు ఎవరులేరు. మరి మనము ఏమి చేయాలి? ఆ విద్య మీద తపన ఉన్నవాళ్ళు ఒకచోట కలిస్తే అప్పుడు ఆ ఋషులు ఏకీకృతమౌతారు. నువ్వు నీ ఇంట్లోకూర్చుని చేసుకొని, నేను మా ఇంట్లో కూర్చుని చేసుకొని, ఋషి రాలేదు అంటే రాదు. ఋషులకు అంత టైమ్ లేదు. అందుచేత భూమిమీద స్వర్గావతరణ జరగటానికి చాలా సింపుల్ టెక్నిక్. మృత్యువుని దాటిపోవటానికి చాలా సింపుల్ టెక్నిక్. మీ యొక్క బాధలన్నీ పోవటానికి చాలా సింపుల్ టెక్నిక్ ఏమిటంటే.



ఓం పూర్వేషామపి గురుః.......అన్నది. అందేత ఆ ఈశ్వరతత్త్వం ఎక్కడ ఉంది? ఆ 21వ ఓంకారములో. చాలా మంది ఒకేసారి అనేస్తేపోలా, ఎంత బద్ధకమో, 21 సార్లు ఓంకారం అంటే అమృతత్త్వం వస్తుందని చాలా బాధగా ఉంది. ఒక్కసారి ఓంకారం అంటే చాలదా మాస్టారు. ఎందుకు ఆ బద్ధకం అసలు? బద్ధకం యొక్క పరాకాష్ఠ ఈ నాలుగు నెలలయినా వదులేసుకోండి. ఇవాళ జరిగినటువంటి సంఘటన రాబోయేటటువంటి కాలంలో చిరస్మరణీయంగా మిగిలిపోతుంది ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఏంచేస్తారు?

__మహాకాల చక్రవర్తి సామ్రాజ్య పౌరసత్వంలో మృత్యువుండదు__ మీరు ప్రపంచానికి డైరక్టుగా చాటి చెప్పండి. మేము మహాకాల చక్రవర్తుని పౌరులం అని. మా యొక్క లక్ష్యం ఏమిటి. మేనిఫెస్టో ఉంటుంది కదా అందరికీ, మనయొక్క మేనిఫెస్టో ఏమిటి, మేము చావము. ఇది బయటి వాళ్ళకు చెప్పకండి. చాలా ప్రమాదాలు వస్తాయి. వుయ్ విల్ కాంకర్ డెత్. మృత్యువిని గెలిచినటువంటి జాతి ఏదైనా ఉంది అంటే భారతీయుడే. చాలా మంది ఉన్నారు, మృత్యువుని గెలిచినటువంటి వారు ఒకళ్ళా ఇద్దరా! కాని ఆ విద్య నేర్చుకోవాలని కోరిక ఉండదు. తమాషా అదే. రిటైరయ్యాక చూస్తాములే మాస్టారూ అంటారు చాలా మంది. ఏమి చేస్తావప్పుడు? అంతా అయిపోయాక నీవు కూర్చోవడానికి కూడా ఓపిక ఉండదు. నేర్పవలసినది 5వ యేట అక్షరాభ్యాసములో చెప్పేవారు. పూర్వకాలంలో 5వ యేట స్టార్ట్ చేయించితే మెల్లిమెల్లిగా 20 ఏళ్ళ వయసు వచ్చేసరికి నిష్ణాతుడయ్యేవాడు.

__దేవతా శక్తులు వశమయ్యే విద్య__ అందేత ఏమి చెయ్యాలి మీరు. ఇక్కడ ప్రొద్దునా, సాయంకాలం మీరు "ఋచో అక్షరే పరమే వ్యోమన్ ( ధ్యానములో ఉండే మౌనస్థితి) ఎవడికి అర్థం అవుతుందో ఆ సంపూర్ణ జ్ఞానం ఆ దేవతాశక్తులు వాడికి వశమవుతాయి. ఏదనుకొంటే అది జరుగుతుంది. మేము ఏదమకుంటే అది జరుగుతుందా మాస్టారూ ? గ్యారంటీగా జరుగుతుంది. తప్పేమిలేదు. మీరు ఎలా ఉపయోగించుకుంటారు, అన్నది మీది కాని ఈ 4 నెలలు మాత్రమే మీకు ఈ వీలు ఇవ్వబడింది. చాలా జాగ్రత్తగా చెప్తున్న మాటలు విని ఈ 4

నెలల్లో అంతటా కూడా దాన్ని విస్తరింప చేయవలసిన పరిస్థితులు ఉన్నాయి. 4 నెలల తర్వాత ఏమవుతుంది? ఇంత ఈజీగా దీని గురించి మీకు చెప్పబడదు. మా నాన్నగారు చెప్తూండేవారు. బ్రూక్‌బాండ్ టీ వాడు మొట్టమొదటి ఇండియాకు టీ తీసుకొచ్చినపుడు బ్యాంకులముందు ఆఫీసులముందు ఫ్రీగా ఎంతమంది ఉంటే అన్ని కప్పులు కలిపి ఇచ్చేవాడు. మేము త్రాగమని ఫోజు కొట్టేవారు. ఇప్పుడు నిద్రలేవగానే టీ అడుగుతారు. ఇక్కడకూడా జరిగిపోయేది అదే.

**<u>చిన్న ట్రిక్‌తో స్వర్గావతరణ</u>**:- 3నెలల 25 రోజులు ఈ తక్కువ వ్యవధిలో మీరు ఎంత తీవ్రంగా దాన్ని చేసుకోగలిగితే అంత తొందరగా ఈ స్థాయికి చేరుకోగలుగుతారు. దాని తర్వాత మీకు ఇంత సులభంగా ఇవ్వబడదు. కానీ టెక్నిక్ చాలా సింపుల్. ఏమీ కష్టపడాల్సిన పనిలేదు. కళ్ళు మూసుకొని 21సార్లు ఓంకారము అనుకోండి. ఇది భూమి మీద స్వర్గావతరణానికి బేసిస్. ఇది చేస్తే చాలు. స్వర్గావతరణ ఖచ్చితంగా భూమి మీద జరుగుతుంది. మీరేమనుకొంటున్నారు. భూమి మీద స్వర్గావతరణ. ఎక్కడ నుంచి దిగుతుంది అని ? మీరు దేవతలుగా మారిపోతారు. మీరు అమరులై పోతారు. మాకు అక్కర్లేదు మాస్టారూ, అయితే చెయ్యకండి. మీకు అమరత్వం కావాలి అనుకొంటే మీరు ప్రొద్దున, సాయంత్రం ఈ ధ్యానం తప్పకుండా చేయ్యాల్సిందే. కాని ఇక్కడితో ఆగదు బండి. తర్వాత ఏమి చెప్పకున్నాము. భూమి పైన స్వర్గావతరణ తర్వాత వేద సంస్కృతి పునర్జాగరణ ఎప్పుడైతే మీరు ఆ మౌనంలోకి వెళ్ళగలుగుతారో, మొట్టమొదటసారి మీకు జీవితం అంటే ఏమిటో తెలుస్తుంది. ఇప్పుడు మనం బ్రతికిలేము. మీరు అనుకుంటున్నారేమో బ్రతికి ఉన్నామని జీవచ్ఛవాలు. అంతకంటే ఏం విలువ లేదు. ఎయిమ్‌లెస్, పర్పస్‌లెస్, వాల్యూలెస్ ఎన్ని లెస్సులు చేసుకోగల్గితే అన్ని లెస్‌లు చేసుకోండి. మన జీవితానికి ఏమీ లక్ష్యం లేదు. ఎయిమ్ లెస్, పర్పస్ లెస్, ఏ ఉద్దేశమే అయినా ఉందా మనం జీవించడానికి? మనం ఎక్కడికి వెళ్తునామో తెలుసా. ప్రతిసారీ సంకల్పము చేస్తున్నప్పుడు" **మహావిష్ణోరాజ్ఞయా**" ఆ మహావిష్ణువు ఎవరో నిజంగా మనంత అమాయకులు ఎవరు ఉండరేమో . ఏవరో ఋషి వ్రాసాడు. ఏమని వ్రాసాడు? ఎవడు మహావిష్ణువు నీవు తలత్తవట్టే చదివేస్తున్నావ్.



## <u>సంకల్పం చెప్పటం ద్వారా కాలం యొక్క గతి అర్థమవుతుంది</u>

మీకు ఆ మహావిష్ణువు అంటే అర్థం తెలుసా? ఆ మహావిష్ణువు చెప్పువ్వాడు కనుక ఈ కార్యక్రమము చేస్తువ్వాము అంటే పోలా! ఒక్కసారి మీరు ఆలోచించి ఉంటే ఇది అర్థమయిపోయేదే. మన జీవితాలలో ఉండే లక్ష్యహీనత ప్రకృతిలో ప్రతిక్షణం కూడా ఒకదానితో ఒకటి లింకు అయి ఉంటాయి. ఇవాళ సెప్టెంబరు 9-99 వచ్చింది. అంటే దాని ముందు రోజు 8 అయి ఉంటుంది. దాని తర్వాత రోజు 10 అయి ఉంటుంది. దీన్ని ఆపగల్గుతారా! కాల ప్రవాహం ఆగదు. కానీ మన జీవితాలలో కాలము ఆగిపోతుంది. ఆలోచించుకోండి. మీకు బాధలు ఎందుకు వచ్చినవి. అంటే మీరు ట్రాంసెన్స్ పోగొట్టుకువ్వారు. మీరేమో అఖండ ప్రవాహంలో లేరు. కాలాతీతస్థితికి వెళ్లాలనే మాట అయితే అంటున్నారు, కాని ఆ కాలాతీత స్థితికి వెళ్ళాలంటే కాల ప్రవాహంలోంచే వెళ్ళాలి మీరు. నీవు ఉన్నా లేకపోయినా కాలము ఆగదు. అది దాని ప్రకారము కొట్టుకుంటూ పోతుంది.కానీ మనం ఏమి చేస్తున్నాము భోజనం చేస్తువ్వాము. కొంతమంది పాపం అది చెయ్యలేరు. కడుపు మండుతుంది. అంటే గ్యాస్ట్రిక్‌ట్రబుల్. తిండి తినలేరు. తివ్వాక ఏమిచేస్తారు. ఏదో చదువులు చదువుతారు. ఏమిటీ మీరు చదివేచదువులు అడుక్కుతినే చదువులు ఏమి అడుక్కుంటారు. ఉద్యోగాలు అడుక్కొంటారు. ఇక్కడ కాకపోతే అమెరికాలో అడుక్కుంటారు. అమెరికాలో కాకపోతే జర్మనీలో అడుక్కుంటారు. వాడెవడూ ఉద్యోగం ఇవ్వకపోతే చచ్చాడే. మావాడికి ఇంకా ఉద్యోగం రాలేదు, మావాడికి ఇంకా ఉద్యోగం రాలేదు. మావాడికి ఇంకా మంచిగా అడుక్కోవడం రాలేదు. ఇంకా అడుక్కొనేవాడవ్వాలి. అంతేగా ఉద్యోగస్తుడుఅవ్వాలంటే ఏంటేటి. ఇంకొకడెవడో ఉద్యోగం ఇస్తే నువ్వు చెయ్యాలి.

**<u>పేడ పురుగు వలె జీవిస్తారా</u>**:- ఈ మహాకాల చక్రవర్తి కాలంలో నువ్వే చక్రవర్తివి. ఎలా సంభవం? క్రీస్తు ఉవ్వాడు. అతను రాజు కాదు. మహాజ్ఞాని కాదు. కాని ఈ చక్రవర్తులందరూ ఏ రోజుతో లెక్కపెట్టుకుంటువ్వారు. ఈ మౌనాన్ని అర్థం చేసుకువ్వారు. అఖండకాల ప్రవాహంలో ఉండగలిగాడు. అది

తెల్సినాకూడా దాంట్లోకి వెళ్లామనిపించడంలేదు. తర్వాత ఎప్పుడో వెళ్దామూ అనే మూర్ఖత్వం . అమరత్వం వస్తుందంటే నీవు బయటికి ఎలా వెళ్ళగలుగుతున్నావు. అంటే నీ మానసికస్థితి ఎలా ఉంటుందో అర్థం అవుతుందా. అమరత్వం వద్దు మాకు సుఖాలేమి వద్దు. అనంత సుఖములు వద్దు అని అనడమే అది. ఇది ఎప్పుడైతే మీరు వద్దు అనుకున్నారో ఎప్పుడైతే దానికి కావలసిన ప్రయత్నం చెయ్యడానికి సుముఖతలేదో దాని అర్థం ఏమిటి ? మిమ్మల్ని మీరు సచ్చచెప్పుకోకండి. ఖచ్ఛితంగా మనం మహామూర్ఖంగా ప్రవర్తిస్తున్నాము. 100 రూపాయలు 10 రూపాయల ప్రక్కనప్రక్కన ఉంటే 10 రూ॥లు తీసుకొనేవాడు మూర్ఖుడు కదా! అనంతమైనటువంటి సాధన అనంతమైనటువంటి సంపద, అనంతమైనటువంటి జ్ఞానవిజ్ఞానం అంతా కూడా మీకు ఈ సాధనలో ఉన్నది, అని చెప్పినా కూడా ఆ సాధన చెయ్యడానికి మీకు మనస్సు లొంగకపోతే దాన్నే మన ఉపనిషత్తులలో పేడపురుగు ఉదాహరణగా ఇస్తారు. ఆ పురుగు ఏమి చేస్తుంది అంటే బయటపడడాన్ని ఇష్టపడదు. వినటం మనకు నచ్చదు. కానీ కొంచెం మనం ఏ విధమైనటువంటి ఆవేశాలు లేకుండా శాంత మనస్సుతో ఆలోచించుకుంటే పురుగుయొక్క జీవితానికీ మన యొక్క జీవితానికి తేడా ఏమిటి. ఒక ప్రక్క ఒక అద్భుతమైనటువంటి లక్ష్యము, ఒక అద్భుతమైన ధ్యానమార్గము మీకు చెప్పబడుతోంది. ఇవ్వబడుతోంది. ఇవ్వబడటమేకాకుండా గ్యారంటీ ఇది లాభం వస్తుందని వెనకతల గ్యారెంటీ ఎవరు. 10 రూపాయల నోటు ఉంది. ఇండియాలో ఎక్కడికి వెళ్ళినా 10 నోటు విలువ 10 రూపాయలే. పాకిస్తాన్‌కి వెళితే కాయితం ముక్క ఎందుకూ పనికిరాదు. ఎందువల్లా అది మన కరెన్సీ. ఆ కాయితం ముక్కమీద ఎవరి సంతకం ఉంది, గవర్నర్ సంతకం ఉంటుంది. గవర్నర్ సంతకం ఉంది కనక అది కాగితం ముక్క మీద ఎంత అంకె ఉంటే అంతా విలువైనది. ఇక్కడ కళ్ళు మూసుకున్నాము. ఓం..................అదేగా మనం అంటుంది.మరి ఓం అంటే అవన్నీ వస్తాయని గ్యారెంటీ ఎవడిస్తున్నాడు. " సః పూర్వేషామపి గురుః" ఒక ఋషి గ్యారెంటీ ఇచ్చినా ఎవరా ఋషి స్వయంగా ఆ సూర్యుడి యొక్క శక్తి మూర్తీభవించిన వాడు. సూర్యుడు సాక్షి సంతకాలు కావాలి పారిపోతాడేమో అనుకుంటే ఎక్కడున్నాడు. ప్రతిరోజూ వస్తాడు. పాపం నేనయ్యా గ్యారంటీ మీకు



నేనున్నాను మీప్రక్కన. కానీ ఎప్పుడు మీరు రివర్స్ చేస్తే, ఆ స్థాయిలోకి వెళ్తే మీరు మాట్లాడితే ఇంకో గ్యారంటీ ఎవడిస్తువ్వాడు.

**"సర్వ ధర్మాన్‌పరిత్యజ్య మామేకం శరణం వ్రజ**
**అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచ:**

(గీత 18 అ॥ 66 శ్లో॥)

. నీవు ఏమిగాబరా పడవద్దు. నీవు ఎన్ని పాపాలన్నా చేసి ఉండవచ్చు, ఇది ఎవడైతే పట్టుకుంటాడో" **అనన్యాశ్చింతయంతోమాం** ........" గ్యారంటీ అది అక్కడ, అంత కంటే అంత పెద్ద గ్యారంటీ ఎవడిస్తాడు. మిగతా వాళ్ళది గ్యారంటీ ఏముంది. స్వయంగా ఆ చేతనత్వము మనలో ఉన్నటువంటి ఆ చేతనత్వము.

**మన్మనాభవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు.........**

(గీత 18 వ అ॥ 65వశ్లో॥)

ఇది సత్యము. కృష్ణుడు మాటలవి. అయినా నాకు వద్దంటే అంటే అర్థం ఏమిటి? మీకు కష్టాలుండాలనేగా మీరు హీరోలు కావచ్చు, దానికేముంది హీరో అయితే కష్టపడి పైకి వస్తాడు. హీరోలు కావద్దని నేను అడుగుతున్నాను. అలాంటి హీరోలు వద్దు మీరు కష్టపడవద్దు. ఆపేసేయండి." **హేయం దుఃఖ మనాగతం** ఎందుకు నాకు కష్టాలున్నాయి అంటారు. కష్టాలు ఉన్నాయి అంటే మీరు అక్కడ లేరు. మరేం చేయాలి. " తీవ్ర సంవేగానాం ఆసన్న:" మీకు నిజమైనటువంటి ఆ భక్తి ఉండిపోయి ఓం అనండి ఇప్పుడే వెళ్ళిపోతారు. ఈ క్షణంలోనే. కుదరడం లేదు మాస్టారు, పోనీలే "తత్ర స్థితే యత్నః అభ్యాసః" ప్రొద్దున, సాయంత్రం ప్రాక్టీస్ చెయ్యి. అది చెయ్యలేను. ఎందుకూ పనికిరాని చదువులకి గంటలు గంటలు వేలకి వేలు, లక్షలకు లక్షలు తగలెడుతుంటే అద్భుతమైనటువంటి ఈ ధ్యానమునకు టైం లేదా?ధ్యానము చేస్తే జీవితంగా మారిపోతుంది, పోతాయి మీ కష్టాలు. ఆ ఋషిమయ జీవితానికి మీరు వెళ్లిపోగలుగుతారు. ప్రొద్దున్నా సాయంత్రం 20 ని॥లకంటే ఎక్కువ వద్దని చెబుతున్నా . అంటే రోజుకి ఉదయం 20 ని॥లు సాయంత్రం 20 ని॥లు మేము ఇవ్వలేము. కాని మీకు ఏం కావాలి చూడుకోండి. మీ మానసిక స్థితి ఎంత నీచంగా ఉంటుందో, ఏమీ ప్రయత్నం చేయము మనము. కాని అంతా వచ్చేయాలి. ఎలా వస్తుంది, రాదు. అది

అర్థం చేసుకోండి. ఈ 3 నెలల 20 రోజులలో మీరు ఏమి సాధింపుతారో మీ ఇష్టం. ఎలా సాధిస్తారో మీ ఇష్టం. 2000 సం॥ సూర్యోదయం అవుతున్న నాటికి ఇప్పుడు ,ఇక్కడ వింటున్న కొద్ది మంది కాదు. సంపూర్ణ ప్రపంచం దీనికి అనుగుణ్యంగా మారిపోతుంది. మారిపోకపోతే విసిరి పారేస్తానన్నాడు. ఆ మహాకాల చక్రవర్తి.

**భూమి యొక్క భవితవ్యం ఏమిటి?** ఈ భూమికొక భవితవ్యత ఉంది. ఈ భూమికొక లక్ష్యం ఉంది. ఒక లక్ష్యం ప్రకారము ఒక ప్రణాళికా ప్రకారము కోట్లానుకోట్ల సం॥ నుంచి అది సూర్యుడు చుట్టూ తిరుగుతోంది. ఆ భవితవ్యత ఏమి చెబుతుంది? 2000 సం॥ వచ్చేసరికే భూమి మీద స్వర్గావతరణ వచ్చి తీరాలి. వేద సంస్కృతి యొక్క పునర్జాగరణ జరగాలి. ప్రతి వ్యక్తికి ముందు శాంతి, తరువాత సుఖం, తరువాత సమృద్ధితో జీవించాలి. రామరాజ్యం యొక్క వర్ణన మీరు వింటే ఇలాగే ఉండేదక్కడ. ఇప్పుడు మనం దేని గురించి అయితే చర్చించుకుంటున్నామో, ఇలాంటి జీవితమే అక్కడ ఉండేది. రాముడు మర్చిపోయాడుట. ఏమిటి మర్చిపోయాడు? అవతారం చాలించాలని, ప్రజలు మర్చిపోయారు. కొన్ని వేల సం॥లు గడిచిపోయాక యముడు గారే పాపం వచ్చి గుర్తుచేశాడు. రాబోయే రోజులలో, ఇలాంటి భారతీయులు కూడా ఉండేవారట, వాళ్ళకు ధ్యానం గురించి 5 వేల సం॥ చెప్పాల్సి వచ్చింది ఋషులకి . అయినా వాళ్ళకి అర్థం కాలేదు అని ఆశ్చర్యపోతారట. ఈ మతాలన్నీ పోతాయి, ఏ మతమైతే అర్థరహితమైనదో. హిందూ మతము కూడా, ఏమి తెల్సు మీకు హిందూ మతం గురించి, ఒక్కదేవతనైనా చూశారా! హిందువులం, హిందువులం అంటారు నిజంగా దేవత వస్తే పారిపోతామేమో మీరు పారిపోతారేమో తెలియదు గాని నేను గ్యారంటీగా పారిపోతాను. 4చేతులు త్రిశూలం పట్టుకొని నాలుక వ్రేలాడతీసుకొని భద్రకాళిలా వచ్చిందనుకోండి. మీరు నిల్చుంటారా? మీరు మహా భక్తులు కన్పించకపోవచ్చు మీకు ఆ మానసికస్థితి చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి అని చెబుతున్నాను.



## 5 వేల సం॥రాల నిరీక్షణ ఫలించే సమయం వచ్చింది

2వేల సం॥ల నాటికి నేను చెప్పే మాటలు 5 వేల సం॥లనుండి 2 వేల సం॥ల గురించి అందరూ ఎదురు చూస్తున్నారు.అందరూ కూడా మానవేతర ప్రాణులు . ఈ నాలుగు నెలలు ఎవరైతే దారి వెంబడే ఉంటాడో వాడికి అద్భుతమైనటువంటి బూస్ట్ ఉంది. ఈ దారప్పుడు తర్వాత అయినా మీరు రావల్సిందే, మీరు రాకపోతే విసిరి పారేస్తానన్నాడు ఆ మహాకాలుడు. పృథ్వీ గ్రహం మీద మీకు మనుగడ ఉండదు. చాలా స్పష్టంగా అనేకమంది మహాత్ములు చెప్పారు. తిప్పితిప్పి మీరు చర్చించుకోండి. మీరు ఆ విధమైనటువంటి సంకుచితమైనటువంటి జీవితమే జీవిస్తారో ఆ ఆత్మరాజ్యము యొక్క అనంతమైనటువంటి జీవితమే జీవిస్తారో డెసిషన్ ఇప్పటికి కూడా మీదే? అర్జునుడికి కూడా ఆ మహాభారత యుద్ధంలో ఇది చెయ్యి అని చెప్పలేదు. ఫోర్సు చేస్తాడు అంతే ఇది చాలా మంచిది అని వినకపోతే నో ప్రాబ్లెమ్. ఎవడికి ప్రోబ్లమ్ మీకు. ఆ మహాకాల చక్రవర్తికి కాదు. హి హాస డిసైడెడ్. వాళ్ళు డిసైడ్ చేసుకున్న తర్వాత ఆగదు. ఈ 5 వేల సం॥లు మానవజాతికి ఒక ఛాన్సు ఇచ్చారు. బాగుపడతావేమో చూసుకో. ఇది మంచి మార్గము. వింటంలే వినకపోతే అలానే మీ ఉద్దేశ్యం కంటిన్యూ చేస్తాడా ఏమిట్, విశ్వ ప్రణాళిక ఒకటి ఉంది ఈ ప్రపంచానికీ. మీ ఉద్యోగాలు, కూతుళ్ళ పెళ్ళిళ్ళు, మన తిండి ఇదే కాదు.

**పంచాంగాన్ని ఎలా ఉపయోగించుకోవాలి** ఈ ప్రపంచానికి ఉద్దేశం చాలా విశాలమైనటువంటి పరిమాణ క్రమం ఉంది."విష్ణో రాజ్ఞేయు............" అక్కడనుంచి కంటిన్యూయిస్‌గా వస్తుంది. కానీ మీకు ఇది చాలా ముఖ్యం. వాడికది ముఖ్యంకాదు. అంచేత తెలివైనవాడు ఏమి చెయ్యాలి? ప్రాకృతికమైనటువంటి నియమాలకు అనుగుణ్యంగా జీవించటము మొదలుపెట్టాలి. ఆ ప్రాకృతిక నియమాలకు అనుగుణ్యంగా జీవించటమే వేద సంస్కృతి పునర్జాగరణ. వేద సంస్కృతి అంటే తేడా ఏమీ లేదు. ఏమి చెప్పుకుంటున్నాము అక్కడ శుభతిథౌ అంటే అర్థం ఏమిటో తెలుసా! శుభ తీసేసి అక్కడ ఆ రోజు ఉన్నటువంటి తిథి పెట్టుకోవాలి. వాడు అన్ని తిథులు వ్రాయలేడు కదా అందుకని మీరు కూడా శుభతిథౌ అని చదివేస్తారు. ఆ వేళ ఏ తిథి అని చదవాలి ఈ నాళ తిథి (అమావాస్య), వారం

(గురువారం), నక్షత్రం యోగము(సిద్ధి)కరణము(నాగ) ఇంతకీ ఈ 5 ఏమి ఉపయోగించుకున్నాము అని చెప్పేస్తాము. శుభతిథౌ అని చెప్పాము. అందువల్ల ఇది బోర్ అవుతుంది. ఉపయోగించుకోగలిగితే ఖచ్చితంగా గుర్తుంటుంది. ఇది ఎవడయితే ఉపయోగించుకొంటాడో అది వేద ధర్మము. మహాకాల చక్రభ్రమణంలో తిథులు దేనివల్ల ఏర్పడతాయి? సూర్యుడు, చంద్రుడు యొక్క కోణము వల్ల. వారము దేనివల్ల ఏర్పడుతుంది. సూర్యుని నుంచి వచ్చు ఒక విశేషమైన కిరణమును వారము అంటాము. గ్రహము అనకండి. ఆ గ్రహము కూడా ఆ కిరణముతో తయారుచేయబడింది. కనుక ఆ పేరు పెట్టాము, గురుగ్రహము అనకండి. మనకు ఏమీ అర్థంకాలేదు అన్నమాట జ్యోతిష్యశాస్త్రము. నక్షత్రం ఏమి చేస్తుంది, ఎక్కడో సుదూరతీరాలలో ఎక్కడో ఉన్నటువంటి ఆ పరమే వ్యోమన్ లో మనకు కావలసినటువంటి ధర్మమయ కిరణాలు ఉన్నాయి. మరి దానికి ఏమి పేరు పెట్టాలో తెలియదు. నువ్వు నువ్వుగా ఉండటానికి కారణం ఈ నక్షత్రాలే. హరికేశ కిరణం అంటాము దాన్ని, సూర్యుడి యొక్క యోగము, కరణము పేరే చెప్పుంది కదా సిద్ధ యోగము బాగానే ఉంది, నాద యోగము బాగానే ఉంది, నాగ కరణము బాగానే ఉంది. కాని ఇదంతా కూడా మన నిత్యజీవితంలో ఉపయోగించుకోగలిగితే, తిథి, వార, నక్షత్ర, కరణాలు మనం చేసేటటువంటి పని "మహావిష్ణోరాజ్ఞాయ........" అవుతాయి. అది అర్థం చేసుకోగలగాలి. ఈ 3నెలల 20 రోజాలలో ఇదంతా నేర్చుకోవాలి. మీ ఇళ్ళ దగ్గర ఉంటే నేర్చుకోలేరు. ఇక్కడికి వచ్చి ఉండి పొమ్మని చెప్పేదందుకే. దానివల్ల వచ్చే ఆనందమయ జీవితం మనకి అఖ్ఖర్లేదు. అమృతత్వ జీవితం మనకి అఖ్ఖర్లేదు.

**<u>సామర్థ్యవంతునికే విజయం</u>** :- ఇది కలకాలం ఉండదు. ఉన్నది ఇలాగే మారుతుంది. మారినప్పుడు మేము కూడా రామకృష్ణ దగ్గర విన్నాము. అని చెప్పుకోగలిగే యోగ్యతే ఉంటుంది తప్ప మీరు అందులో పాలు పంచుకోలేరు. చాలా స్పీడ్‌గా ఉంటుంది. మీకు తెలియడంలేదు. ఎంత స్పీడుగా మారుతోందో. మీకు తెలియదు. కనుక నేను 3 నెలల తర్వాత వచ్చేస్తాను అంటారు. మీకు చాలా సార్లు చెప్పాను. నన్నూ గెంటేస్తరేమో అని, నన్ను ఉండనివ్వక పోవచ్చు దానికేముంది.



కెపాసిటీ కదా గురువులకి కావల్సింది. అంటే ఏమిటి సామర్థ్యము. సామర్థ్యవంతుడు వస్తే సామర్థ్యం లేనివాడు తప్పుకుంటాడు అంతే. అంచేత నేను ఏమి కోరుకుంటాను అంటే మీరు ఇలానే ఉండాలి. మీరు ఇలానే ఉంటే నా గురుత్వం ఇలానే ఉంటుంది. అంచేత నాకోరిక మాత్రం ఖచ్చితంగా తీరుస్తున్నారు. కానీ గురువుల యొక్క కోరిక చెప్పాలి కదా! నా సీట్ పోతుందని భయపడితే ఎట్లా? నాకంటే సమర్థులు వస్తున్నారని ధైర్యం ఉంది. నేను చెప్పినా రారని 20 ఏళ్ల అనుభవంతో చెపుతున్నాను. కానీ గురువుల మీద నాకు మీకంటే ఎక్కువ నమ్మకం ఉంది. ఏమిటి నమ్మకం 2 వేల నాటికి ఎలాగో నాకు తెలియదు. మీ వల్ల జరుగుతుందా, ఇతరులవల్ల జరుగుతుందా అని. కానీ జరగవల్సింది ఏమిటో చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. దానికి తగినట్టు మిమ్మల్ని మీరు మార్చుకోండి. ఏం చెయ్యాలి మీరు ప్రతిరోజూ, పొద్దున్న, సాయంత్రము, ఓం అనండి అన్ని సుఖాలకు మూలం. మీ జీవితంలో తీరని కోరికలు అంటూ ఏమీ ఉండవు. అది అర్థం చేసుకోండి అది చాలు మీకు. కల్పవృక్షము, కామధేనువు, పరశువేది ఏదైనా పేరు పెట్టేసుకోండి. ఏమిటది? కళ్ళు మూసుకుని మీరు మౌనంగా కూర్చోగలిగితే పొద్దున్న సాయంత్రం క్రమక్రమంగా, క్రమక్రమంగా మీ జీవితము శాంతిమయ, ఆనందమయమైనటువంటి పడవ మీద ప్రయాణించుట మొదలుపెడుతోంది. ఇది 1వ పాయింట్. 2వ పాయింట్ ఏది నేర్చుకోవాలి?

**<u>భూసురులు- భారతీయ సంస్కృతి</u>** :- వేదపరమైనటువంటి జీవిత విధానం నేర్చుకోవాలి. వేదపరమైన జీవితవిధానానికి ఒకే ఒక విధానం ఉంది భారతీయ సంస్కృతిలో. తిథి, త్రికాల సంధ్యావందనం. వేద పరమైనటువంటి సంధ్యావందనం చేసేవాళ్ళను భారతదేశంలో భూసురులు అని పిలిచేవారు. భూసురులు అంటే భూమి మీద నడిచే దేవతలు అని అర్థం. అదే భూమి మీద స్వర్గావతరణ అంటే. త్రికాల సంధ్యావందనం చేస్తూ అదేమిటో తెల్సినవాడు ఇప్పుడు ఇందాక చెప్పాను కదా శుభయోగే , శుభకరణే, శుభతిథౌ వాటిని ఉపయోగించుకుంటాడు. ప్రాణాయామంలో ముక్కు పట్టుకో అంటే సినిమాలో చేశాడు అది కరక్ట్ అనిపించాడు వాడు. పురోహితుడి ముక్కు పట్టుకున్నాడట వాడు. ప్రాణాయామము తెలియనటువంటి వాడు యజ్ఞం ఏమి చేస్తాడు, అని శ్రీరామ శర్మ

ఆచార్య మొత్తుకున్నాడు. మేము చేసి చూపిస్తాము సార్ అని మనం అంటున్నాము. మరి ఆయనది కరెక్టో, మనది కరెక్టో . ప్రాణాయామం అంటే ఏమిటోతెలియదు. ఇప్పటికీ కూడా నా శ్వాస నాకు తెలియదు. ఈ మధ్యనే నా శ్వాస ఎంత నీచపరమైనదో నాకు అర్థం అయినది. మీ అందరితో చెప్పాను. ఇప్పటికీ కరెక్టు చేసుకోలేకపోతున్నాను. దాన్ని వాడు ఏదో చెప్పాడు పతంజలి యోగ సూత్రాల్లో

ప్రచ్ఛర్దన విధారణాభ్యాం వా ప్రాణస్య

అన్నాడు . ప్రాణాయమాయంలో అది ఒక టెక్నిక్‌ట మొదటసారి ట అనే పదం వాడాల్సి వస్తోంది. ఎందుకంటే అందులో నాకు అనుభం లేదు. కనుక ఇదంతా ఎందుకు చెబుతున్నానో అర్థం అయింది కదా? మన జీవితం వేద పరమైన జీవితంగా మారాలి అంటే త్రికాల సంధ్యా వందనం చేయాలంటున్నాము. సూర్యోదయ సూర్యాస్తమయ సంధ్యావందనం, మరి మధ్యాహ్న సంధ్యావందనం సంధ్య ఎలా అవుతుందని? దేనికి సంధ్య అది? సంధ్యా అంటే అర్థం అయ్యింది కదా మీకు సంధ్య అంటే జంక్షన్ (రెండు కాలముల సంధి) ఇక్కడ కూడా ఓం --- అవేది సంధ్య. ఓం అనేది దేనికి సంధ్య? ఓం అనేటటువంటి అక్షరం, ఉచ్ఛారణ చేశారు మీరు, ఓం అనే అక్షరాన్ని లయం చేశారుమీరు . ఉచ్ఛారణ : శబ్దము, శబ్దము : నిశ్శబ్దము ఆ సంధి. ఆ సంధిలో ఎక్స్‌పర్ట్స్ మన భారతీయులు. ఈ త్రికాల సంధ్యా వందనము చేసే వ్యక్తి ఏది అంటే అది జరుగుతుంది. ఖచ్చితంగా జరుగుతుంది.

**గురువుని పరీక్షిస్తున్న శిష్యుడు** పూర్వకాలములో చిన్న పిల్లలకు కూడా, ఆటలాడే చిన్న పిల్లలకు కూడాఉండేది ఆ శక్తి. శమీకుడు తపస్సు చేసుకుంటున్నాడు. పరీక్షిత్తు వచ్చాడు. టెస్ట్ చేశాడు. కలి ప్రభావము గురువుని టెస్ట్ చేయడము. ఒక సమర్థవంతుని నీవు ఎలా టెస్ట్ చేయగలవు ? బలే బలే రూల్స్ పెడుతున్నారు. గవర్నమెంటు వారు కుడా ఖచ్చితంగా వాడ్ని ఖండించే దమ్ము ఎవడికీ లేదు. చదువురాని పేరెంట్స్ చదువుకున్నటువంటి టీచర్స్ కి మార్కులు వేస్తారుట. స్టూడెంట్స్ టీచర్స్ కు మార్కులు వేస్తారుట. ఎవ్వరికి నోరు విప్పి చెప్పే దమ్ము లేదు. ఏమిటీ నాన్‌సెన్స్? వాడుప్రైమ్ మినిష్టర్ అయితేనేం?చీఫ్‌మినిష్టర్ అయితేనేం? స్టూడెంట్, టీచర్‌కి మార్కులు వేయడ మేమిటి, ఎందుకు మీరు అర్థం చేసుకోరు.



అది తప్పు అని, మీరు ఎందుకు చెప్పరు? ఎంచేత - అది మీకు చాలా ఇష్టం. మీ పిల్లవాడికి చదువురావడం ఇష్టం లేదు, మార్కులు వేయించుకోగలిగితే చాలు. మీ పిల్లవాడికి చదువురావాలి అంటే ఖచ్చితంగా టీచర్స్ వైపే మాట్లాడుతారు. మీ పిల్లలకి డిగ్రీ కావాలి. సిగ్గులేకుండా అందరు ఎంట్రన్స్ టెస్ట్ వ్రాస్తారు. సిగ్గు ఉండాలి వ్రాసే వాళ్ళకి . ఎందుకు వ్రాయాలి నేను మీ యూనివర్సిటీ పరీక్ష . నిర్వహించేది నువ్వు. దాంట్లో నాకు డిగ్రీ ఇచ్చావు. డిగ్రీ ఇచ్చాక ఆ డిగ్రీకి విలువ లేకుండా నువ్వు మరలా ఎంట్రన్స్ టెస్ట్ పెట్టేది ఏమిటి? అని ఒక్కడు మాట్లాడడు. ఒక్క లెక్చరర్ మాట్లాడడు. ఒక్క టీచర్ మాట్లాడడు. అక్కడ నేను మాట్లాడను, అందుకే ఇక్కడ మాట్లాడుతున్నాను. ఎంత తప్పుగా మనం చేస్తున్నామో? అది అంత కరక్టు అంటారు పైగా ఎందుకు ఎంట్రన్స్‌టెస్టు పెట్టాలి ? ఎందుకు మీరు లొంగి పోతున్నారు. మీకు తెలుసు మీరు చదివి వ్రాయలేదు.అది నిజంగా మీకు మార్కులు వచ్చి ఉంటే మీరు యుద్ధం చేసి ఉండేవారు. నేను కష్టపడి చదివాను. మీరు మరలా ఎందుకు టెస్ట్ పెడ్తున్నారు అని అడిగితే మీకు ఆ మార్కులు రావు. అంత విషవలయము నుంచి దాటి వేయడానికి సంధ్యావందనం తప్ప ఇంకో మార్గము లేదు.

**తీసుకున్న నిర్ణయాలు ఆచరణలో పెట్టండి** తప్పు చేస్తాము తప్పు చెయ్యని వాడు ఎవడు? నిర్ణయాలు అయితే తీసుకొంటాము కాని . నిర్ణయాలు ఆచరణలో పెట్టటం చాలా కష్టము. నేను 7వ క్లాస్ చదివేటప్పుడు కాశీలో మా తాత గారి దగ్గరకు ఒక మహాత్ముడు వచ్చాడు. అప్పుడు ఒక నిర్ణయం తీసుకొన్నాను, చాలా ఇంప్రెస్ అయిపోయి. అంటే టైం టేబుల్ ప్రకారము పనిచేయుటమూ ఇప్పటివరకూ చేతకాలేదు. చేత కాకపోతే ఏం, ప్రయత్నిస్తున్నాను కదా! "తత్ర స్థితేయత్నో అభ్యాసః ఈ సంధ్యావందనం కూడా నేర్చుకోండి అందరూ. ఎవడికి ఆ అర్హత ఉంది నేర్చుకునే వాళ్ళందరికీ ఉంది. పిచ్చి పిచ్చి భ్రమలన్నీ మీరు మర్చిపోండి.

**సంకేతాలనే మర్చిపోయిన స్థితి** ఇక్కడ కూడా దీక్ష తీసుకొని మానేసేటటువంటి హేమాహేమీలు ఉన్నారు, వాళ్ళు వస్తే మాత్రం నేను ఊరుకోను. ఏమిటి ఈ రూలు పెడ్తున్నారు. ఒకవేళ చెయ్యలేకపోతే రిటర్న్ ఇట్. క్రొత్త పద్ధతి

అన్నమాట దీక్ష ఇచ్చాక, రిటర్న్ దీక్ష , చెయ్యలేకపోతే మానేసెయ్యండి. సిగ్గు పడవద్దు. కానీ అనవసరంగా దాన్ని మెళ్ళో పెట్టుకొని వ్రేలాడేసుకోకండి. చాలా సర్వనాశనము చేసాము ఆ సింబాలిజంని. యజ్ఞోపవీతాన్ని , పిలకని, శిఖని. సర్వనాశనము చేసేటటువంటి ప్రబుద్ధులము మనమే. ఎంత అద్భుతమైనటువంటి వరాలు? చేతనత్వంలో అద్భుతమైనటువంటి మార్పు తెచ్చేటటువంటి సంకేతాలు అవి. చివరికి అది ఏమిటో కూడా తెలియనటువంటి స్థితిలో ఉన్నాము. సంధ్యావందనం ఎందుకు చేస్తున్నాము? చేసేవాడికి అసలు పాపం అంటదు. పాపం.అంటే ఏమిటి? పరిణామ క్రమంలో వెనక్కిరావడం. వేదమంత్రాలు తప్పుచెప్పవు. అది మాత్రం గ్యారంటీగా మనస్సులో పెట్టేసుకోండి. పతంజలి యోగసూత్రాలు చదువుకున్నప్పుడు చెప్పుకుందాము మనము. పరమ ప్రమాణం ఏమిటి? వేదాలే. ఒక రాయి పైకి విసిరాము, క్రింద పడదా మరి! ఏది ప్రమాణం? నా ఉద్దేశ్యం ప్రకారం పడకపోవచ్చు సార్ అని ఒకడు అన్నాడనుకోండి వాడి నెత్తిమీద పడేటట్టు రాయి వేస్తే ఏమౌతుంది. అంచేత నీ ఉద్దేశాలతోటి అక్కడ పనిలేదు. వేదము ఇది నీవు చేసితే "యదహ్నా.........." (ఉదయం పాపము ఉదయమేపోతుంది. రాత్రిపాపము రాత్రే పోతుంది) చెపితే గ్యారంటీగా పోతుంది. మరి ఎందుకు పోవడంలేదు? యజ్ఞోపవీతధారులకి కొన్ని నియమాలు ఉన్నవి. ఆ నియమాలు ముందు తెల్సుకోవాలి. మరి అదంతా ఎందుకు చెప్పలేదు? ముందు ఇది నేర్చుకోండి. ఎ,బి,సి,డి లు నేర్చుకొన్నాక అక్షరాలు నేర్పుతాం. అక్షరాలు నేర్చుకొన్న తర్వాత కూడబలుక్కోవడం నేర్పుతాము. ఆ తర్వాత సెంటెన్స్ ఫార్మేషన్ నేర్పుతాం. ఇవన్నీ ఒక్కరోజులో వచ్చెయ్యవు. కానీ నిత్య సంధ్యావందనం మిస్ కాకండి. ఇక్కడ కూడా మీకు ఒక కన్సెషన్ ఉంది. ఏమిటా కన్సెషన్ - త్రికాల సంధ్యావందనం అని అన్నాము తప్ప మధ్యాహ్న సంధ్యావందనం మీరు చెయ్యలేరు. పరిస్థితి అలా ఉంది. ఓ.కె. ఉన్నది ముందు చేయండి. చెయ్యగల్గేది చేసాక చెయ్యలేని దానికి అర్థం మేము చెయ్యలేక మానివేసాము అని చాలా గొప్పగా చెప్పుతాడు వాడు. ఏమిటి నీవు చెయ్యలేనిది. మానేస్తే నాశనం అయ్యేది ఎవడు. భారతజాతి నిర్వీర్యమైపోయింది ఎవరివల్ల ? అసలు మన మనస్సులో ఏమీ కదలనట్లే ఆ ప్రాకృతికమైనటువంటి జీవితాలకి నేను లొంగి జీవిస్తాను అనేటటువంటి శక్తి కూడా ఈ మౌనం వల్లే వస్తుంది. తమాషా ఏమిటి మళ్ళా ఎక్కడికి వస్తాము.



సద్గురు స్పర్శ ప్రాద్యున్న, సాయంత్రం ఓం....... అనుకొంటే అంతా ఆటోమేటిక్‌గా జరుగుతుంది వెయ్యిమంది కలసి ఇది చెయ్యగల్గితే, ఒక రోగం ఉంది. అలోపతిలో మందులేదు ఆరోగానికి. నాకు చాలా ఆశ్చర్యం వేస్తుంది పెద్దవాళ్ళ దగ్గర ఏదో ఒకదానికి మందు ఉన్నట్టు దీనికి మందులేదు. అందులో వానికి మొహమాటం ఏమీ లేదు, ఛాలెంజ్ చెయ్యగలను. ఎందుచేత చెయ్యలేదు వాళ్ళు. నేను నయం చేయలేను. అది వేరే విషయం. కానీ అమెరికాలో 40,50 రోగాలకు మందులులేవు. తమాషాకి మాటల్లో మాట వచ్చింది కనుక, అమెరికాలో నూటికి అంటే వంద రోగ గ్రస్తులుంటే, అందులో 35 మందికి రోగాలు ఎందువల్ల వచ్చాయో తెల్సా ? ఆ డాక్టర్ల వల్ల వచ్చాయి. దాన్ని డాక్టర్ ఇన్డ్యూస్‌డ్ డిసీజ్ అని అయ్యర్ టిక్ అని ఒక పేరు పెట్టాడు గ్రీకు భాషలో. చాలా మందికి రోగాలు ఎందుకు వస్తున్నాయి. డాక్టరు మందిచ్చారు కనుక.

<u>**వేద మంత్రాల ద్వారా వ్యాధి నివారణ**</u> :- ఇదే పరిస్థితి అక్కడ. కానీ, ఓం............ అనేటటువంటి సాధన చేసుకొని ఆ మౌనంలో ఉన్నటువంటి వెయ్యిమంది కూర్చుంటే "సహస్ర శీర్షా పురుషః" అని వాస్తుకు అనుకూలంగా ఉండే కట్టడాలు అమెరికాలో కడుతున్నారు. వెబ్ సైట్ తీస్తే ప్రింటు అవుతాయి. ఎప్పుడన్నా ఫోటోలు తీసి మీకు చూపిస్తా. కానీ చూపించడాన్కి ఏముంది. వాళ్ళు గొప్ప వాళ్ళు అనుకోవడమే తప్ప ఏమీ చెయ్యాలి మనం. ముందు మనం వెయ్యిమంది కూర్చోగల్గాలి. ఒకేచోట కూర్చుని 15 ని॥లు పాటు మౌనంలో కూర్చుంటారు. ఓం......... ఏ ఆలోచన వద్దు. మౌనంగా నేను కూర్చోమని చెప్పినప్పుడు, నేను ఆకాశంలోకి తేలిపోతున్నాను, నాకు రాముడు కనిపిస్తున్నాడు, నాకు కృష్ణుడు కన్పిస్తున్నాడు ఏమీ చూడవద్దు. రాముడు కనిపిస్తే గెటౌట్ అనండి. నాకు టైం లేదు నేను మెడిటేషన్ చేసుకొంటున్నాను ఎవడు కన్పించినా రాముడే కాదు. ఒక భద్రకాళి కన్పిస్తే మాత్రము తప్ప. తెలియదు ఆమె ఏమి చేస్తుందో. ఎవర్నీ చూడవద్దు. మీకు ఏమీ కన్పించకూడదు. అలా మౌనం, శాంతం, ఆ శాంతస్థితిలో వెయ్యిమంది కూర్చుంటే అక్కడ ఈ అధర్వణ వేదాన్ని తీసుకొని కొంతమంది పండితులు కూర్చుంటున్నారు. దానికి సంబంధించిన మంత్రం ఒకటి చదువుతారు,

తక్షణమే ఆ రోగం నివారించబడుతుంది. ప్రశ్న ఏంటంటే ఎందుకు పాపులరైజ్ అవ్వడం లేదు. అక్కడపాపులరైజ్ అవుతుంది కానీ వెయ్యిమంది కూర్చుని చెయ్యాలి కానీ ఇక్కడే, ఈ భారతదేశంలోనే సాధించలేకపోతే మరి అమెరికాలో ఎలా సాధించగల్గుతారు. కానీ ఇది సంభవమే. వేద మంత్రాలలో ఆ శక్తి ఉంది. మరి వెయ్యిమంది సినిమా హాలులో కన్పిస్తారు సినిమా చూడడానికి. ఇది గ్యారెంటీ. ప్రొద్దున్న . సాయంత్రం ఖాళీ ఉండదు హాలులో. మీరూ కూర్చోగలరు. ఇంత అద్భుతమైనటువంటి ప్రయోగం మనం చెయ్యవచ్చు, వెయ్యిమంది మనం ఒకచోట కూర్చుని ఈ అద్భుతమైనటువంటి విధానాన్ని భూమి మీద స్వర్గాన్ని తీసుకురాగలిగే విధానాన్ని చూడవచ్చు, వెయ్యిమంది లేకపోతే ఉన్న వాళ్ళతోట్టి చేద్దాం. గుంటూరులో ఉన్నవాళ్ళు ఇక్కడ ఉన్న వాళ్లు ఎందుకు చెయ్యలేరు. ఇక్కడ నుంచి ఎందుకు మీరు వెళ్ళలేరు. ఏమిటి మిమ్మల్ని ఆపుతుంది. ఖచ్చితంగా నేను చెప్పేది ఏమిటి మీ ప్రారబ్ధం, మీ ఖర్మ. ఇంత అద్భుతమైనటువంటి అవకాశం వచ్చినా మీరు చేసుకోలేక పోతే రేపు చాలా చాలా అవకాశాలు వచ్చినా జరిగేది ఇదే.

<u>సహస్ర శీర్షాతో సాధన</u> ఇప్పుడు నేను వేద పండితుల్ని కొంతమందిని అడిగాను మన మహేష్ యోగి వాళ్ళు వచ్చి ఉంటే మనం ఈ విధంగా యజ్ఞం చేసి ఉండే వాళ్ళంకాదు. ఎలా చేసి ఉండేవాళ్ళం. ఖచ్చితంగా వాళ్ళు చెప్పినట్లు చేసే వాళ్లము. అప్పుడు ఎవరిచెప్పినట్లు చేసేవాళ్ళం. ఎవడు వస్తే నాకేం. ఆ వేద సంస్కృతి పునర్జాగరణ జరిగితే బాగుండును. ధ్యాన పద్ధతి అందరికీ అర్థం అయితే బాగుండేది అనే దానికి వేసేసాను డోర్స్. వాళ్ళు పారిపోయారు నిజమే. మరి నేను వదిలానా! ఏమీ వదల్లేదు. గురువులు ఆ దారి చూపించారు. మీకు కూడా అదే దారి చెప్పుచున్నాను. వదలకండి. "సహస్ర శీర్షా పురుషః" లేదు. ఇక్కడ ఖచ్చితంగా మనం 200 మందిమి కూర్చోగలం గదా ఎందుకు ప్రొద్దున్న, సాయంత్రం కూర్చోలేకపోతున్నాం. శంకర విలాస్ దగ్గర మీటింగు వేసుకోవాలి అంటే 200 మంది గ్యారంటీగా వస్తారు నాకు తెల్సు అది. పిచ్చి పిచ్చి కబుర్లు చెప్పుకోవడానికివీలుంటుంది. ఎందుకు మీరు సాధించలేరు,చేయలేరు ప్రశ్నించడమే నేను చేసేది. కానీ మీరు చేసినా చెయ్యకపోయినా ఈ కార్యక్రమాలు జరుగుతూనే



ఉంటాయి. ఇంకా స్పీడు అందుకునే వాళ్ళు ఉన్నారు. వెనక్కి పడిపోయేవాళ్ళు ఉన్నారు. బలరాముడు, ఉద్ధవుడులాంటి వాళ్ళే మహా భారతంలో పాలుపంచుకోలేదు. 5 వేల సం॥ల తర్వాత ఈనాడు ఏందుకూ పనికిరాని ఒక వ్యక్తి వాళ్ళని ఎత్తి చూపిస్తున్నాడు. బలరాముడి ముందు నేను ఎంత, ఉద్ధవుడు ముందు నేను ఎంత, కానీ ఎత్తి చూపిస్తున్నావా లేదా 5 వేల సం॥లు అయిపోయాయి. ఇప్పటికీ ఆ మచ్చపోలేదు. మరి మీరు మచ్చపెట్టించుకుంటారో, లేక అవగాహన చేసుకొని చేస్తారో మీ ఇష్టం. ఏమి చెప్పాను నేను త్రికాలసంధ్యావందనం చేసుకొనే వ్యక్తులుగా మారిపోతే నేను చాలా చాలా ఆనందిస్తాను. కానీ త్రికాల సంధ్యావందనంలో మధ్యాహ్నం సంధ్య చెయ్యటం లేదు. ఓ.కె. అంటున్నాను కదా. 200 మంది మెడిటేటర్స్‌ని పెట్టుకోగలిగితే ఇంకా ఫాస్ట్‌గా అయ్యేటటువంటి టెక్నిక్ మన దగ్గర ఉంది. అదేమిటి అంటే మహాకాల చక్రవర్తి యంత్రము. ఆ మహాకాల చక్రవర్తి యంత్రము విదేశాలలో లేదు. " యతీనాం బ్రహ్మ భవతి సారథిః" ఆ మహాకాల చక్రవర్తి యంత్రాన్ని ఉపయోగించుకొని ఇక్కడకు వచ్చిన వాళ్ళకు రోగాలు తక్షణమే నయం అయిపోవాలి. అవుతాయి. రిజల్ట్స్ వస్తాయి కానీ ప్రతిదీ కూడా ప్రూఫ్‌ కావాలి. వ్యక్తులు కలవాలి, కలిసి ఉన్న వాళ్ళలో అవగాహన ఉండాలి. మనం ఏం చేస్తున్నాము. ఇదంతా అర్థం అయింది కదా! దేని గురించి చెపుతున్నాను నేను. వైదికమైన దినచర్య ప్రకృతికి అనుకూలంగా ఉండే దినచర్య. ఇంకొక్క విషయం జాగ్రత్తగా అర్థం చేసుకోండి. స్కానింగ్ అని అదొక న్యూక్లియర్ మేగ్నటిక్ రేస్. బ్రెయిన్‌ని ఫోటోలు తీశారు. జీవితంలో చాలా సక్సెస్‌ఫుల్ అనుకున్నటువంటి వ్యక్తుల్లో కూడా పెద్దపెద్ద రంధ్రాలు కనిపిస్తాయి. ఎప్పుడన్నా వీలుంటే రికార్డు చేస్తాను చూద్దురుగాని మీరు. మన బ్రెయిన్ కప్పబడి ఉంది. కనుక మనకేమి భయం లేదు కానీ మనకు లోపల అన్నీ రంధ్రాలే. ఎంచేత రంధ్రాలు, మన బ్రెయిన్‌లో చాలా భాగం ఉపయోగించుకోవటంలేదు కనుక. ఐన్‌స్టీన్ లాంటి వాడు 7% ఉపయోగించుకొన్నాడుట. మనకి ఇంకా పెద్దపెద్ద రంధ్రాలు ఉంటాయి. దాన్ని కూడా ఈ ధ్యాన పద్ధతి సవరిస్తుంది. పరిపూర్ణమైనటువంటి ఈ ధ్యాన విధానము మనకు లభిస్తుంది. మోడరన్ సైంటిస్టులు కనిపెట్టినటువంటి అద్భుతమైన విద్య ఏమిట ? అంటే మీరు ధ్యానము

చెయ్యకపోతే మీ బ్రెయిన్‌లో రంధ్రాల్లు పడిపోతాయి జాగ్రత్త. మరి మీ బ్రెయిన్‌లో రంధ్రాలు ఏర్పరచుకొంటారో, ఇది చేస్తారో మీ ఇష్టం.రీసెర్చ్, టెక్నాలజీలో తీసినటువంటి ఫోటోలు ఇవి. కానీ, ఇదంతా కూడా త్రికాల సంధ్యావందనం చేసేటటువంటి వ్యక్తికి అంటవు. అది అలవాటు చేసుకోవాలి మీరు. మీరు ఎలా చేసుకోవాలి అరగంట పడుతుంది. అలవాటులేక పోతే. అలవాటయితే ఇంకా తక్కువ టైం పడుతుంది. ఈ ప్రోసెస్‌లు అన్నీ తక్కువే. మూడోది మీ జీవితాలలో లేనిది అర్థం చేసుకోండి.

**1) భూమి పైన స్వర్గావతరణ: కళ్ళు మూసుకొని కూర్చోవాలి.**

**2) వేద ధర్మ పునర్జాగరణ** : దానికి ఏమి చెయ్యాలి. దానికి కళ్ళు మూసుకొని కూర్చోవాలి. త్రికాల సంధ్యావందనంలో పవర్‌వస్తుంది. ఇది అంతా ఉన్నా మొట్టమొదట మీ జీవితాలకి శాంతినిస్తుంది. ఎంత పవర్ ఉన్నా కూడా మన జీవితాలలో శాంతి లేదు. లోపం ఎక్కడుందో అర్థమైంది కదా. ఆ లోపాన్ని సవరించుకొని భూమిపై స్వర్గావతరణకై సర్వప్రయత్నాలు కలిసి, మెలిసి చేయాలి.

## అమరత్వం రావలంటే ముందు కర్మయోగులుగా మారండి :

భూమి మీద స్వర్గావతరణ అంటే మనమే అమరులుగా మారటము. భూమిపై స్వర్గావతరణ అని ఎప్పుడైతే మనము అంటున్నామో ఇమ్మీడియట్ గా మీ మనసులో రావాల్సినటువంటి భావాలేంటి? మీరు దేవతలుగా మారాలి. అమరులుగా మారాలి. ఆ మారటానికి ఒకే ఒక టెక్నిక్ ఏంటంటే " **యోగస్థ: కురు కర్మాణి, యతీనాం బ్రహ్మ భవతి సారథి:**" అది ఎప్పుడైతే మీరు చేయగలుగుతారో **హేయం దుఃఖ మనాగతం**. ఇంక మీ జీవితాలలో దు:ఖము రాదు. ఇది వేద వాణి. ఋషి వాణి ఇది. మీరు ఏదైనా చేసుకోండి ఇది తప్ప ఇంకో దారి లేనే లేదు. ఆ దారి చాలా సింపులే. ఏం చెప్తున్నాను? ఈ సంస్కార శాలలో కాని యజ్ఞ శాలలో, కాని దేవాలయాలలో కానీ, మీరు వచ్చి కుర్చోండి. ఇక్కడ పుంటు చుట్టూ చదువుకుంటూ తిరగండి. ప్రదక్షిణ చేయండి లోపల.- **హేయం దు:ఖ మనాగతమ్.**



## ఈశ్వర ప్రణిధానమే క్రియా యోగం

ఇలా ఈ శ్లోకాలు చదువుకుంటూ వెళ్ళటం మీరు ఒక ప్రదక్షిణ. మళ్ళా చదువుకుంటూ ఉండటం రెండో ప్రదక్షిణ, మళ్ళా మూడో ప్రదక్షిణ. ఇక్కడ పూర్తి చేయగానే యజ్ఞశాల చుట్టు. యజ్ఞశాల లోపల, బయట పతంజలి యో.సూ, భగవద్గీత శ్లోకాలు వ్రాయబడి ఉన్నాయి లోపల ఒక రౌండ్, బయట ఒక రౌండ్ ఖచ్చితంగా చదువుతూ ఒక దీక్షలాగా తిరగండి. చూడండి ఏమవుతుందో. దేవాలయంలో పురుషసూక్తము, శ్రీ సూక్తము, మంత్రపుష్పము, ఎక్కడా రాసి లేవు. కానీ మీరు పుస్తకాలు చేత్తో పట్టుకుని ప్రదక్షిణ చేసుకుంటు ఉండొచ్చు చుట్టూరా తిరగండి. అలా చెప్పింది. మీరు చేస్తే తప్ప ఫలితాలు రావు. ఎంత గొప్పదైనటువంటి విద్య అని చెప్పినా అమరత్వం ఎలా వస్తుంది మీకు ? రావాలి అంటే ఆ మానసిక స్థితిలో ఉండి వేద మంత్రాలను చదువుతూ అలాగే మీరు రౌండ్ అండ్ రౌండ్,రౌండ్ అండ్ రౌండ్ తిరుగుతూ వుండటమే మీ పని. మోకాళ్ళ నెప్పులు, కీళ్ళ నెప్పులు వున్న వాళ్ళకి ఈ వాతావరణంలో ఈ విధంగా చేయడం గ్యారంటీ క్యూర్, చేసి చూసుకోండి కావాలంటే, ఏందుచేతనంటే ఆ మంత్ర తరంగాలు అలాంటివి. ముఖ్యంగా యజ్ఞశాల చుట్టు చేస్తే మంచిది. అందుచేత ఆ విధమైనటువంటి అవగాహన రావాలి. మిగతాచోట్ల ప్రదక్షిణాలు మిగతా దేవాలయాలలో ప్రదక్షిణాలలో ఆ వాతావరణం శూన్యం. ఇంకా అక్కడ ఇంటి వాతావరణం కంటే పరమ చెత్త వాతావరణం ఉంటుంది. ఇక్కడ అలా కాదు కదా? మంత్రోచ్ఛరణతో ప్రదక్షిణ చేసి రోగ నివారణ చేసుకోండి ముందు ఓ 20 కోట్ల మంత్ర జపం ఉంది. అది సూర్యగ్రహణం నాడు పరిపూర్ణమైనటువంటి పూర్ణాహుతి. అది పూర్ణాహుతి అయిపోగానే" సమర్థ సద్గురు స్పర్శ "సాధన అందినది. అందుచేత ఇంత కంటే అద్భుతమైనటువంటి వాతావరణం మీకు రాదు. ఈ వాతావరణం ఏమౌతుంది మెల్ల మెల్లగా ప్రాభి చెందుతుంది. ఆ ప్రాభి చెందటంలో నా పాత్ర చాలా ఉంది. ఇలాగ అలా చదువుకుంటూ ఉండండి, మీకు లాభమవటమే కాకుండా ఇక్కడకు వచ్చేవాళ్ళకు చాలా లాభాలు వస్తాయి. అనేకమైనటువంటి మానసిక వ్యాధులు చాలా సులభంగా నయమవుతాయి. మానసిక వ్యాధులు చాలా తేలిక, భౌతికమైనటువంటి వ్యాధులు

కష్టం. మనసు మారితే చాలు గదా. భౌతికమైంది అంటే ఒక అంగం లోపం ఉన్నదనుకోండి, ఆ అంగాన్ని మనం గ్రో చేయ్యలేం. అది జరగచ్చు, అసంభవం ఏమీ కాదు. ఆధ్యాత్మిక శక్తితో. కాని దానికి మీ సహకారం కావలసినంతగా రావటంలేదు. ఇక్కడ వచ్చి వుండి పోతున్న వాళ్ళు, ఇక్కడికి వచ్చిన వాళ్ళు ఇక్కడ మౌనంగా వుండండి. మళ్ళీమళ్ళీ అందరికి చెప్పండి. ఇక్కడకు వచ్చిన వాళ్ళకి మీరు మౌనంగా ఉండమని చెప్పండి. ఇక్కడ కాదు డిస్కషన్ చెయ్యాల్సింది మీరు చెప్పాల్సిందక్కడ (బయట). తెలీదు కదా చాలామందికి. ఇక్కడి వచ్చాక మాత్రము ఎవరి లోకము వారిది. చదువుకుంటూ ఉండండి. ఖాళీగా ఉండకండి. మనస్సు ఖాళీగా ఉంచకండి. వేదమంత్రాలని చదువుకుంటూ ఉండండి. ఈ విధంగా మీరు చేస్తూ చదివారు, అలసిపోయారు. ఒక స్తంభానికి ఆనుకుని కుర్చుండి పోండి.కుర్చుండి పోయి ఆ మౌనంలో అలా వుండిపోండి.

<u>**లైక్ ఎట్రాక్ట్స్ లైక్ అనే ధ్యానంలో జరిగే ప్రక్రియ**</u> ఏదో ఒక మంత్రం సహజంగానే మన నోటికి వస్తూ ఉంటుంది.ఒక్కోక్కసారి ఒక్కొక్క మంత్రం అదీ ఆ మౌనంగానే వున్నట్టు వాళ్ళకి ఈ అనుభవం ఉంటుంది. ఏదో ఒక మంత్రం నోటికి వస్తుంది. రానివ్వండి అది ఈ మంత్రాలలోనే ఏదో ఒకటి అన్నమాట, వైబ్రేషన్ అనుకూలంగా వుంది, అనుకోండి దాన్ని "**తదా ద్రష్టుః స్వరూపే అవస్థానం** " యేదో ఒకటి, ఇదేంటి మనము అమరులుగా మారేటటువంటి విద్య. మనము దేవతలుగా మారేటటువంటి విద్య. అందుచేత మీరు ఎక్కడ వుంటారో అక్కడే స్వర్గం. వేరే స్వర్గాన్ని మీరు చింపరు. మీరే స్వర్గలోకవాసులు. ఇంకో తమాషా ఏం జరుగుతుంది ఈ మానసిక స్పర్శ మనకి కొంచెం ఉన్నా ప్రకృతిలో" లైక్ ఎట్రాక్ట్స్ లైక్" ఇనుమంతా ఒక చోట చేరి ఇనువ ఖనిజముగా తయారవుతుంది. ; అక్కడే కదా త్రవ్వుతాం. అక్కడ త్రవ్వితే మనకి ఏం వస్తుంది, ఐరన్ వస్తుంది. ఇంకో చోట బంగారం అంతా ఒక చోట చేరుతుంది. అంటే ప్రకృతి యొక్క అతి సహజ నియమము ఏంటి అంటే" లైక్ ఎట్రాక్ట్స్ లైక్ "సమాన ధర్మములు కలిగినటువంటి వ్యక్తులు ఒక చోట చేరుతారు . ట్రైన్‌లో వెళ్ళి నేను మీకు చాలా సార్లు ఉదాహరణ ఇస్తాను కదా పేకాడుకునే వాళ్ళు ఒక చోట



చేరుతారు. ఒక బ్రీఫ్ కేస్ పెట్టేసుకుంటారు వాళ్ళు తొడలమీద,నలుగురు కూర్చుని. ఒక పక్క వాళ్ళు ఏదైన అవని టప టప టప చతుర్ముఖ పారాయణం అయిపోతూ ఉంటుంది. "లైక్ ఎట్రాక్ట్స్ లైక్" అందుచేత ఇక్కడ మీరు స:పూర్వేషా మపి **గురుః కాలేవ అనవచ్ఛేదాత్" తత్ర నిరతిశయం సార్వజ్ఞ బీజం"** మనకి వచ్చినటువంటి అతి స్వల్పమైన భావనతో అతి స్వల్పమైనటువంటి శక్తితో ఉచ్చారణ చేస్తూ ఉంటాం. కాని అది ఏం చేస్తుంది? ఇంకా ఆకర్షిస్తుంది. ఆ యోగులు ఇక్కడకు రావక్కర్లా. ఎందుచేత వాళ్ళు సర్వత్రా వున్నటువంటి వాళ్ళు. ఇక్కడే కదా మనం రాసుకున్నాం. కిం కరిష్యతి లైక్ ఎట్రాక్ట్ లైక్ ఇక్కడే వుంది. మీకు ఏది కావాలంటే అదే. ఈ టీవి చూడాలి, ఈ టీవిఆన్ చేసుకోండి. జెమిని టీవి చూడాలి. జెమిని టీవి ఆన్ చేసుకోండి. మహర్షి ఛానల్ ఆన్ చేసుకోండి. మహర్షి ఛానల్ వస్తుంది ఇవన్నీ ఎక్కడ ఉన్నాయి? ఇక్కడే ఎదురుగుండా వున్నాయంతా. ఇప్పుడు మనకి కనిపించడం లేదు కాని ఏ విధమైనటువంటి మానసిక స్థితిలో మనం దాన్ని పిలుస్తామో ఇవి ఎప్పుడైతే మనం చదువుకుంటామో కోటాను కోట్ల సాధకులు , యోగులు, సిద్ధ పురుషులు ఇవే వాక్యాలనుఉచ్చరించారు, కామా, ఫుల్‌స్టాప్‌తో సహా ఇవే సూత్రాలు. అందుచేత మీకు తెలిసినా, తెలియక పోయినా అలా ఒక రౌండ్ కొట్టేసరికల్లా సహజంగానే వాళ్ళ దృష్టి మీమీద పడుతుంది. సహజం అది మనకి తెలిసినా తెలియక పోయినా లైక్ఎట్రాక్ట్ లైక్ అలా మీరు అలా చేసుకుంటూ పోతూ వుంటే మున్ముందు ఏమవుతుందో మనం చెప్పలేం.

<u>**ఆఖరి నిమిషంలో నిద్ర వదలండి**</u> ఈ 3నెలల 14 రోజులు ఒక్కొక్క రోజు తగ్గుకుంటూ పోతుంది, ఆఖరి నెలలోనికి వచ్చింది. ఖచ్చితముగా రేపు రోజులలోకి వస్తుంది. కాని మీరు ఆ నిద్ర లేచి ఆ మత్తువదులుకొని ఎలాగో, అలాగ ఇక్కడ తిరగండి. రాత్రి పగలు తిరగండి. ఏమీ ఫరవాలే, కాని డిస్టర్బ్‌చేయకండి పక్కవాళ్ళని. మీరు చదువుకుంటూ వుంటూరు ఇక్కడ. 50,60, మంది దాకా చదువుకుంటూ తిరగొచ్చు, బ్యాచ్ ఆఫ్టర్ బ్యాచ్ తిరగండి. ఇక్కడకు కొచ్చి పడుకుంటే ఎట్లా మీరు? ఇక్కడ కొచ్చి నిద్ర పోతే ఎట్లా మీరు? ఆనిద్రేదో అక్కడ పోవచ్చుగా. ఇక్కడ నిద్ర వద్దు. ముఖ్యంగా ఈ రోజులలో భువి పైన స్వర్గావతరణం దీనివలనే

వస్తోంది, సులభంగా. అది చేసుకుంటే చాలు మీరు. ఇక్కడ మాట్లాడకండి కేవలము కొంత మందికిమాట్లాడే అవసరం ఉంటుంది. ఎందుకు ఒప్పుకుంటున్నాము అంటే తప్పదు కనుక. కన్‌స్ట్రక్షన్స్ జరుగుతున్నాయి. దీనికి కావాల్సిన నియమాలు చూసుకోవాలి. ఇక వాళ్ళే ఒకళ్ళో ఇద్దరో తప్ప మిగతా వాళ్ళు అసలు మాట్లాడకండి. ఇక్కడికి వచ్చాక పరిపూర్ణమైనటువంటి మౌనం. మీకు తెలీదు ఎంతటి అద్భుతమైన వాతావరణం ఇక్కడ నిర్మించబడుతోందో మీరు చూడలేరు. చూడగలిగి ఉంటే అసలు ఉత్సాహంతో గంతులు వేసేవాళ్ళేమో, నృత్య గణపతివై అయిపోదురేమో మీరు. భలే తమాషా అయినటువంటి మార్పులొస్తున్నాయ్ వాతావరణంలో. ఇది లక్ష్యము భువిపైన స్వర్గావతరణము. ఈ స్వర్గావతరణము కొరకు అందరు అన్నీ చేయనక్కర్లా. మళ్ళీ చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి అందరు అన్నీ విద్యలు నేర్చుకోలేరు.

**మౌన వ్యాఖ్య చదవండి** :- యజ్ఞవిద్య నేర్చుకుంటాం అన్న వాళ్ళు అక్కడ క్రిందకు వెళ్ళిపోండి. అక్కడ తిరుగుతూ ఉండండి. అక్కడ ఉండి ఆలోచించుకోండి. అక్కడ పుస్తకాలు చదువుకోండి. సంస్కారములు నేర్చుకోవాలి. యోగవిద్యలు నేర్చుకోవాలి. ఇక్కడ తిరగండి. లేదూ జగజ్జనని మహాయోగీశ్వరీ దేవి యొక్క అనుగ్రహాన్ని మేం పొందాలి, ఆ ఏకైక అఖండ గురుసత్తా యొక్క అవగాహన నాకు రావాలి అంటే దేవాలయానికి లిమిట్ అయిపోండి. కాని ఎక్కడా మాత్రం మీరు మాట్లాడవద్దు. సాధ్యమయినంతవరకు మౌనంగానే చేసుకోండి. ఆ మౌనంయొక్క శక్తి "మౌన వ్యాఖ్య ప్రకటిత పరబ్రహ్మ తత్వం" ఆ పరబ్రహ్మ తత్వం ఉంటే అది మౌన వ్యాఖ్య. వ్యాఖ్యఅంటే మీకు తెలుసు గదా ఎక్స్‌ప్లనేషన్. మీకు అర్థం కాలేదనుకోండి ఏమైనా దాని మీద ఏం చదువుతాం మనం? వ్యాఖ్య చదువుతాం. పరబ్రహ్మతత్వం, మీకు తెలియాలి అంటే ఏ వ్యాఖ్య చదువుకోవాలి. మౌనం అనే వ్యాఖ్య చదువుకోవాలి. మౌనవ్యాఖ్య ప్రకటిత పరబ్రహ్మతత్వం, అందుకే ఆ మౌనం ఖచ్చితంగా మిమ్మల్ని అమరులను చేసేస్తుంది. అది మీయొక్క ఫేట్, మీ దౌర్భాగ్యం ఏమిటంటే మీరు అమరులు . ఆ మాటను అర్థం చేసుకోండి, అమరుల అర్థం కూడా దౌర్భాగ్యం. చావు లేకపోతే చాలా చికాకులొస్తాయి. కాని ఏం చేస్తాం



మన దురదృష్టం అది. మనకు చావు లేదు. మీరిక్కడకు రాకముందే ఇదంతా ఆలోచించుకోవాల్సింది. ఇంక మీరు ఏం చేయగలరు. ఇప్పుడు మనం చేయగలిగింది ఏం లేదు.ఇంక మీరు అందరు ఏం అయి పోవాలి. దేవతలు అయిపోవాలి. అయిపోతారు ఈ క్షణం నుంచే. కండిషన్ ఏంటీ? అక్కడ ఉండిపోండి. మీరు చ్యుతులు కాకండి ఆ స్థితి నుంచి. ఓం---- ఆ మౌనంలో చేతులు ఎలా అయినా పట్టుకోండి. ప్రశ్న ఏంటి మౌనంలో వుండటము. ఇది ఎలా వుందో అనవసరం. కాని నా సలహా సాధ్యమయినన్ని సార్లు మీరు పద్మాసనం వేసుకు కుర్చోవటానికి ట్రై చేయండి. నేనే ఉండలేను. సాధ్యమయినన్ని సార్లు వచ్చేస్తూ ఉండండి. కుర్చోండి. పద్మాసనం వేసుకోండి. ధ్యానంలోకి వెళ్ళిపోండి. పిల్లలు వస్తారు కూర్చుంటారు. లెక్చరవగానే వెళ్ళిపోతారు. వస్తూ ఉండండి. కూర్చుంటుండండి. నా స్తంభం అనుకొండి ఒక స్తంభాన్ని .అక్కడే కూర్చోండి. ఇంకొళ్ళెవరైనా కూర్చున్నారనుకోండి. ఉద్దేయ్యండి వాళ్ళని కాని దెబ్బలాడుకోకుండా. అదే మొదట మన లక్ష్యము. ఇది ఈ క్షణమునుంచే ఈ మూడు నెలలు మీరు చేసుకోగలిగితే ముఖ్యంగా ఇక్కడున్నటు వంటి వాళ్ళు ప్రతిరోజు చేసుకోవచ్చు. ఎవరో ఇంకో వూళ్ళ నుంచి ఎక్కడెక్కడ నుంచో వచ్చి వాళ్ళు చేసుకోవాల్సిన పరిస్థితి ఇక్కడున్నటు వంటి వాళ్ళకు లేదు. కుటుంబ సభ్యులకది అర్థం అయ్యేటట్లు చెప్పండి.

**బాధ్యతలు ఎక్కువ స్వీకరించటం నేర్చుకోండి** కాని ఇక్కడ మీకో ప్రశ్న వస్తోంది. మాష్టారూ మాకిది చేద్దామనుకున్నప్పుడే మాకు ఇంకో చోటుకు వెళ్ళిపోవలసిన పరిస్థితి వస్తోంది. ఇదంతా చేస్తున్నప్పుడే నాకు బయోకెమిస్ట్రీలో హెడ్ షిప్ తీసుకోవలసి వచ్చింది. మీకు అది ఎంత చికాకుకరమైన పోస్టో మీకు అర్థం కాదు. అది అందులో దిగుతున్న వాళ్ళకు తెలుస్తుంది. ఎందుచేత నంటే ఆ సబ్జెక్టు నాది కాదు. అందుచేత దాని అర్థం ఏమిటన్న మాట నువ్వు ఖచ్చితంగా కరక్టు దారిలో ఉన్నావు. అంటే ఏమిటన్న మాట ఇంకో చోటకు వెళ్ళవలసి రావడం కరక్టు దారిలో ఉన్నావు అని చెప్తుంది. దాని అర్థం ఏమిటి అంటే నీలో చేతనత్వము జాగృతమైనది. ఆ జాగృతమైన చేతనత్వము ఇంకో చోట ఆరోపించబడుతున్నది నీ

ద్వారా. అది నువు చూసుకోవాలి. నీ ద్వారా ఎవడికి వెళ్తుందో ఎవడికి తెలుసు. అక్కడ కరక్టుగా ఒక్క వివేకానందునికి చెప్పినామనుకో యాక్సిడెంటల్‌గా చాలు కదా జీవితం ధన్యమైపోతుంది అంచేత వేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ ఆవేదన మేం ఈ టైంలో ఉండలేకపోతున్నాం. ఉన్నవాళ్ళు ఏం చేస్తున్నారట ? ఇన్నాళ్ళు ఉండి ఏం చేసారుట. నెగిటివ్ యాంగిల్‌లో చెప్పటంలా నేను. అది అర్థం చేసుకోండి మీరు . ఇక నెగిటివ్ యాంగిల్ మర్చిపోండి. మీరందరు అమరులే. అందులో డౌట్ ఏం లేదు.

## వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోండి

కాని అమరత్వంలో సీటొచ్చింది ఇప్పుడు చదువుకుంటారా, మార్చి, సెప్టెంబర్, మార్చి, సెప్టెంబర్ చదువుకుంటారా అన్నది మీ ఇష్టం. కాని సీటొచ్చేసింది, సీటొచ్చాక చదివి పాసవుతారా,పాసవరా లేకపోతే ఈసారి పరీక్షకు వెళ్ళనండి అనే పిల్లల్ని ఏం చేస్తారు ప్లెక్రాఫ్ చేస్తారు. ఎందుకంటే నెక్స్ట్ టైం రాస్తాను - రాసుకో. కాని సీటుంటుంది. నీకు చదివేటటువటి అర్హత ఉంది. ఆ దేవత్వము, ఆ అమరత్వాన్ని పొందేటటువంటి గ్యారంటీ ఉంది. ఓం —- ఆ గ్యారంటీతో పాటు రెండవది మనం ఏం నేర్చుకోవాలి అంటే వేద సంస్కృతి పునర్జాగరణ. ఇది చాల ముఖ్యం దేవతత్వం వేరు దేవతత్వం అంటే ఏంటి అమరులు. ఇంద్రుడున్నాడు మిగతాదేవతలు ఉన్నారు. వాళ్ళందరూ అమరులే కాని వాళ్ళకి వేదవిద్య లేదు. వేదవిద్య ద్వారా వాళ్ళు కంట్రోల్ చేయబడుతున్నారు. ఆ తేడా అర్థం చేసుకోండి. దేవతలని కూడ కంట్రోల్ చేసేటువంటి శక్తి వేదవిద్యకి ఉంది.

## వేదవిద్య ద్వారా నియంత్రించబడుతున్న దేవతలు

దేవతలంటే ఎవరు? ప్రకృతిలో ఉన్నటువంటి శక్తులు, మీలోపల ఉన్నటువంటి శక్తులు. మానవ శరీరధారి అయిన ప్రతిఒక్కరిలోను సకల దేవతా స్వరూపము ఉన్నది. సకల దేవతా స్వరూపము ఉంది కనక ఆ దేవతలనన్నింటిని ఉపయోగించుకునే విద్యకూడ వాడికి తెలిసి ఉండవలసినదే. అందుచేత ఏం చెయ్యాలి? ఆ వేదసంస్కృతి పునర్జాగరణ జరగాలి. ఎక్కడ జరగాలి? మన శరీరంలో జరగాలి. మన శరీరంలో ఆ వేదము యొక్క ప్రతిధ్వని వినిపించాలి. మన శరీరంలో



ఆ వేదముల యొక్క ప్రతిధ్వనే మన పండుగలు. మన పండుగలు మొత్తం కూడ మన వేదాల యొక్క ప్రతిధ్వనే. అందుకని దాన్ని సామూహికంగా చేసుకొమ్మని చెప్పండి. ఒక్క వినాయకచవితి సామూహికంగా చేసుకునేటటు వంటి లక్షణం ఏర్పరచుకోవటం వల్ల మనకు స్వతంత్ర్యం వచ్చింది.

## సామూహిక పండుగల ద్వారా స్వాతంత్ర్యం, దేవత్వం

బాలగంగాధర్ తిలక్ మొట్టమొదటి సారి మహారాష్ట్రలో ఈ గణపతి నవరాత్రుళ్ళు అనేది మొదలు చేసారు.దాని వల్ల స్వతంత్ర్యం వచ్చింది. మరి మిగతా పండుగలు మనం చేసుకుంటే దేవత్వం వస్తుంది సామూహికంగా. కానీ ఏం జరుగుతోందో చాలాసార్లు చెప్పాను నేను . ప్రతిది కూడ కామన్ మ్యాన్, బిజినెస్ మ్యాన్ వాళ్ళు ముందు పెట్టేసుకుంటారు. అందుచేత ఏం జరుగుతోంది ఇప్పుడుగణపతి ఉత్సవాలు బిజినెస్ కింద మారింది. ఇప్పుడు నృత్యగణపతి లాగే టెలిఫోన్ గణపతి రేపు కంప్యూటర్ గణపతి వస్తాడేమో . ఆ ఓట్లేసే గణపతి, అంటే ఎందుచేత అది అంతా బిజినెస్ యాంగిల్లో మారిపోయింది. బయోకెమిస్ట్రీ జీవన విధానములో గణపతి ఎక్కడున్నాడు మన శరీరంలో. ఆ కథల యొక్క డైరక్టు ప్రాకృతికమైనట్టి మన శరీర విన్యాసము మనం మర్చిపోయాం. అది ఒక్కళ్ళతో రాదు. విద్యాలయములాగే ఇది కూడ దేవాలయములో పండుగలు కూడ సామూహికంగా చేసుకోవాలి. ఆ సామూహికంగా చేసుకొనేటప్పుడు ఈ విద్యను నేర్చుకోవాలి. సామూహికంగా పూజ చేసుకున్నాం, పూజ ఏం చేసుకున్నాం?, పూజలు మనకేం అర్థం గాలా ఇంకా, ఆ పూజలని మనం చేసుకుంటే ఆ పూజలోంచి ఆ కాలక్రమంలోంచి ఆ తిథి,వార, నక్షత్రాల్లోంచి ఆ వేదవిజ్ఞానం ప్రస్ఫుటమవుతుంది.

## వేద విజ్ఞానం మొత్తం తొమ్మిది పదాలలో ఉంది

అంచేత ఆ వేద విజ్ఞానాన్ని మనం నేర్చుకోటానికి మనం చేయవలసినదేంటి అంటే ఓం ..... అనే దాన్ని వివేచన చేసుకుంటాం . **"ఓం అగ్ని మీళే పురోహితం ......... రత్నధాతమం"** అంటే మొత్తం వేదాలలో వున్నటువంటి వేల వేల ఋక్కుల యొక్క అంతరార్థం ఇంతే. ఈ తొమ్మిది పదాలే. దానికి సంబంధించినటువంటి మంత్రాలు యజ్ఞశాలలో రాసి ఉన్నాయి. దాన్ని బాగా నలగ్గొట్టుకోండి. దాని చుట్టూ

మంత్రాలు చదువుతూ, తిరగండి. 1వ సారి, 2వ సారి, 9 సార్లు తిరగండి. ఎంత అద్భుతమైనటువంటి ఫలితాలు వస్తాయో ఆ వేదమంత్రాలలో మీరు తిరిగి చూడండి. ఎప్పుడు చెయ్యాలి మాష్టారూ ? మీకు ఎప్పుడు చెయ్యాలనిపిస్తే అప్పుడు చెయ్యండి. ఎలా చెయ్యాలి మాష్టారు కుడికాలు ముందెయ్యాలా, ఎడం కాలా? ఈ పిచ్చి పిచ్చి ప్రశ్నలు వెయ్యకండి. చదవండి ఇవే అడుగుతారు. అది చదవరు అంచేత వేద విజ్ఞానానికి నాంది ఏంటి అంటే "-- **ఓం అగ్ని మీళ్ళే పురోహితం ......** రత్నధాతదం". అంటే మొత్తము వేదాలు. ఈ తొమ్మిది పదాలలో నిబిడీకృతమై ఉన్నాయి. ఇంకా కరెక్టుగా చెప్పాలంటె ఓంకారంలోనే నిబిడీకృతమై ఉన్నాయి. కాని ఉన్నాయంటే ఎట్లా? బీజం చూసాక బీజాన్ని మెల్లి మెల్లిగా అంకురింపజేసుకోండి. ఇదేం చెప్పాను నేను. ఇప్పుడు రెండో పాయింట్ మనము అమరులమవుటమే కాకుండా మన శరీరములో ఉన్నటువంటి దేవతల యొక్క శక్తిని ఉపయోగించుకోవటానికి కావలసినటువంటి మంత్రమయ, శబ్దమయ, స్వరమయ, ఋక్కుల యొక్క ఉచ్ఛారణ వేదములు.

**వేదముల యొక్క వేద విజ్ఞానము యొక్క పునర్జాగరణ - ఆయుర్వేదము** వేద విజ్ఞానము యొక్క పునర్జాగరణానికి ఆధారముగా ఆయుర్వేదములో చెప్పబడినటువంటిది " **ఆరోగ్యం, భాస్కరాదిచ్ఛేత్**" ఆ సూర్యకిరణాలతో ఆ సూర్యకిరణాల యొక్క ప్రస్ఫురింపబడినటువంటి పుష్పాలతో తయారుచేసేటటువంటి విశేషమైనటువంటి స్వాస్థ్యపరిరక్షణ విధానాన్ని మనం డెవలప్ చేయవలసిఉన్నది. ఇవాళ రేపట్లో డెవలప్ అయిపోతుందది. చాల నీట్‌గానే జరుగుతున్నాయి దానికి కావలసినటువంటి వస్తు. అందుచేత దానికి పేరం పెట్టారంటే వాళ్ళు **విశ్వామిత్ర వేదిక్ ఫ్లోరల్ రెమిడీస్** అని పేరు పెట్టారు. ఇవాళ స్టార్ట్ చేసినట్లున్నారు వాళ్ళు. ఇవాళ తీసుకువస్తారేమో 1వ ప్రొడక్ట్. ఏంటా ప్రొడక్ట్‌లో ఉన్నటు వంటి గొప్పదనం. మొట్టమొదటిది కోకోనట్. కోకోనట్ అంటే తెలుసు గదా మీకు, కొబ్బరికాయ. దాన్ని ఎవరి సృష్టి అని చెప్పకుంటాం మనం, విశ్వామిత్ర సృష్టి అని చెప్తున్నాం కనక తెలీకుండా మొదట అదే తయారయింది. ఆశ్చర్యం. ఇవాళ ఇప్పుడు దాని ప్రాముఖ్యత అర్థం అయింది.



**విశ్వామిత్ర వేదిక్ ఫ్లోరల్ రెమిడీస్ వారి మొట్టమొదటి ప్రొడక్ట్స్**

:- మొట్టమొదట వాళ్ళు తయారు చేసిన ఫ్రగ్రెంట్ అంటే కొబ్బరి పూవుతో తయారు చేసారు. ఎన్నోపూలు రెడీగా ఉన్నాయి గదా. ఎన్నో మనం చేసాం గదా. అదేదీ కరెక్టుగా రూపురేఖలు రాలేదు. కాని ఇవాళ వాళ్ళు దాన్ని తయారుచేసుకొచ్చి అక్కడ పెట్టారు. వాళ్లు ఇప్పుడు వెళ్ళారు దాన్ని తీసుకురావటానికి. కాని అర్థం చేసుకోవలసిన విషయం ఏమిటి అంటే బీజరూపంలో కొబ్బరిలో ఉన్నటువంటి ఎసెన్స్ కొబ్బరి ఏంటి కామధేనువు అని ఆయుర్వేదం చెపుతుంటుంది. కొబ్బరిలో, కొబ్బరిచెట్టులో పనికిరానిది ఏమీ లేదని ప్రతిదీ పనికి వస్తుంది. ఏదో ఒక దానికి మన నిత్యజీవితంలో దానియొక్క పుష్పాన్ని సూర్యకిరణానికి 4 గంటల సేపు ఎక్స్‌పోజ్ చేసారు. చేసినటువంటి ఎసెన్స్‌ని విశేషమైనటువంటి భౌతికశాస్త్రం ప్రయోగం ద్వారా మన ప్రొఫెసర్ గారే దాన్ని చేశాడు. పి.వి.జి.కె.గారే చేసిన దాన్ని తీసుకువచ్చి చూపించారు. నాకు ఎంత ఆశ్చర్యంవేసిందో. అది పెట్టగానే రంగుమారిపోయిందక్కడ. అందుకేచెప్తాంగదా ఆ పరిపూర్ణత రానంత వరకూ జరుగదు. అందుచేత మనం ప్రయత్నిస్తుండాలే తప్ప జరగలేదని ఆవేదన పడకూడదు. అంతే జరగలేదు. అంటే అర్థం ఏమిటి మనం ప్రయత్నించినా ఇంకా ఎక్కడో ఏదో ఇంకా మనం సవరించుకోవలసినది ఉంది అని. అందుచేత ఆ వేదిక్ ఫ్లోరల్ రెమిడీస్ దీనితో పాటు సూర్యకిరణాలతో పాటు చేసుకొంటున్న వ్యక్తులకి వేదవిజ్ఞానం ఇంకా చాలా సులభంగా పండబడుతుంది. విచిత్రం అది. ఎప్పుడూ గూడా రాబోయే యుగానికి కావలసినటువంటి ఆహారపదార్థాలు ముందే ఏర్పడతాయి.

**సూర్యకిరణాలను చేతివేళ్ళద్వారా ఉపయోగించుకోవటమే అమరత్వానికి సంకేతం** మొట్టమొదటి సూర్యకిరణ విజ్ఞానం నేర్చుకోవడానికి కావలసిన వాతావరణం రావటానికి ఎస్.ఎస్.వై ఆవిర్భవించింది. ఏమిటి ఎస్.ఎస్.వైలో సూర్యకిరణానికి సంబంధం ? డైరెక్టు సూర్యకిరణాలతో సంబంధంవున్న ఆహారాన్నే తింటారు. ఇంకో ఆహారం పడదు. అంతేగాక ఉడక బెట్టటానికి వీల్లేదు, దేంతోనూ కలపటానికి వీల్లేదు. ఏమీచేయుటకు వీల్లేదు. పచ్చి

కూరలు తింటం అంటే పచ్చి కూరలని కాదు అక్కడ అర్థం. డైరెక్టుగా సూర్యకిరణవిజ్ఞానం సూర్యకిరణాలనే మన శరీరంలోనికి తీసుకుంటున్నాము. ప్రతి శాకము కూడా ప్రతి ఆహార పదార్థం కూడా ఘనీభవించిన సూర్యకిరణాలే అన్నది మీరు మరచిపోకండి. ఆ సూర్యకిరణాలే వేద విజ్ఞానం అందుచేత ఆవేద విజ్ఞానాన్ని అర్థం చేసుకునే వ్యక్తులు పచ్చి కూరలైనా తినాలి. లేకపోతే సూర్యకిరణాలతో తయారుచేసినటువంటి మందులను పొద్దునా, సాయంత్రం వేసుకుంటునన్నా ఉండాలి ఇంకో దారి లేదు. దానికి తగినటువంటి పరిస్థితులు . ప్రకృతి చాలా తమాషాగా ఏర్పరచుకుంటూ వెళ్ళిపోతుంది. అందుచేత అమరత్వంతో పాటు మనం చేసుకోవలసింది ఏంటి వేదవిజ్ఞానం. వేదవిజ్ఞానం అంటే ఏంటి, సూర్యకిరణ విజ్ఞానం. సూర్యకిరణ విజ్ఞానం అనగా నేమి? మన శరీరమే. మన శరీరమే మూర్తీభవించినటువంటి సూర్యకిరణాలు.

<u>గ్రహాలు - యోగాలు</u> అక్కడ వాళ్ళు ఏం చేస్తున్నారో, ఏం తిప్పటంలా వాళ్ళ చేతులు చాలా మ్యాజిక్కులు జరిగిపోతున్నాయక్కడ గ్రహాలు, యోగాలు ఆ వచ్చినటు వంటి వాడిలో వున్నటు వంటి అనేక దౌర్భాగ్యాలు కేవలం ఈ ముద్రతో మారిపోతాయి అట్లా అని తెలిసిన వాడు చేస్తే చెప్పాను గదా బ్లేడు చిన్న పిల్లవాని చేతిలో వుంటే ఒకలాగ వుంటుంది, బ్రైన్ సర్జన్ యొక్క చేతిలో వుంటే ఒకలాగ వుంటుంది. అందుచేత ఇంతేనా మాష్టారూ అనకండి నాకు తెలీదు నేర్చుకుందాం అందరం కలిసి ఒకదారి ఒక స్పష్టమైనటు వంటి అవగాహన ఏర్పడింది గదా. అందుచేత వాస్తు తర్వాత జ్యోతిష్య శాస్త్రము. జ్యోతిష్య శాస్త్రంలో మనం ఏం నేర్చుకోవాలి, తిథి,వార,నక్షత్ర,యోగ,కరణాలవేటటువంటి ఈ పంచాంగములు ఉపయోగించుకోవటం నేర్చుకోండి . మనం ఉపయోగించుకోపటంలా కంఠతా పడుతున్నాం. అంతే అందుకని విసుగనిపిస్తున్నది. అది ఉపయోగపడుంటే విసుగనిపించదు. ఉపయోగపట్టంలేదు కనుక ఈ గొడపంతా .15 వేలు పెట్టి టి.వి. ఎందుకు కొంటున్నాం. ఉపయోగపడుతుంది కనుక ఉపయోగపడని వస్తువు 5 రూపాయలిచ్చి కొనండి



చూస్తా నేను ఎవరైనా కొంటాడేమో. అందుచేత ఈ పంచాగము తిథి, వార, నక్షత్రాలు, యోగము, కరణము, ఉపయోగించుకొనేటటువంటి యజ్ఞవిద్య, పురుషసూక్తములో చెప్పబడినటువంటి విద్య నేర్చుకోవాలి. మీరు దీన్ని ఉపయోగించుకొనటం నేర్చుకోవాలి. మెల్లి మెల్లిగా నేర్చుకుందాం. ఇప్పుడు ఒకట్లు, రెండు, మూడు లెక్కపెట్టి ఏమి నేర్చుకుంటాం. తరువాతది ఇప్పటికీ నాకు చాలా కన్ఫ్యూజన్, ఏంటి ఎక్కాలు ఇప్పటికీ నాకు కరెక్టుగా రావు నేను మళ్ళీ వెళ్ళలో కాలేస్తూ వుంటా. కాని ఆ ఎక్కాలు నేర్చుకొనేటప్పుడు చాలా బాధపడ్డా. అదొక్కటే నా జీవితంలో నేను బాగా కష్టపడి నేర్చుకున్నాను అని గుర్తున్నది. మిగతాది దేనికి నేను కష్టపడలా. ఎందుకు ఎక్కాలు కష్టం. ఉపయోగం లేదు దానికి, నేర్చుకుంటున్నప్పుడు. నేర్చుకున్నాక ? జ్యోతిష్య విద్యలో కూడ అలాగే వుంటుంది. వాస్తు విద్యలో కూడ అలాగే వుంటుంది. అందుచేత నేర్చుకున్నటువంటి విషయాలను ముందు తక్షణమే ప్రయోగించుకోండి, ఉపయోగించుకోండి ఇవి ఎవరు చెప్పారు, వాళ్ళ మాటలే సత్య స్వరూపమైనటువంటి ఋషులు మనకందించినటువంటి అద్భుతమైనటువంటి విజ్ఞానం. అందుచేత కళ్ళు మూసుకొని దానిని ఆచరించెయ్యటమే. మామూలు వ్యక్తులు చెప్పిన దాన్నే మనం కాస్త లాజికల్‌గా వుంటే ఒప్పేసుకుంటాం కదా. మరి ఋషులు చెప్పిన దానికి మళ్ళా మీకు ఎందుకు అనుమానం. ఈ సాధ్యమైన దాంట్లో అసలు మీరు దెబ్బ తినేస్తున్నారు. సాధ్యమైనంత అంటే ఏమిటి అంటే మీరు ప్రయత్నించినా జరగకపోతే అని, కాని ప్రయత్నించవద్దని కాదు. కాని మనం అర్థం ఎలా చేసుకుంటున్నాం. యధాశక్తి అంటే? యధాశక్తి వినాయకుని విగ్రహం చేసుకొని చేయండి. ఏమి చేతకాకపోతే మట్టితో తయారు చేసుకోండి. అందుచేత దేంతో తయారు చేసుకుంటాం మనం మట్టితో తయారు చేసుకొంటాం . ఎప్పుడు మట్టితో తయారు చేసుకోవాలి? ఏమి చేతకాకపోతే మీకు మట్టితో చేస్తే మీరు దేంతో తయారు చేసుకోగలిగితే దాంతో తయారు చేసుకోవాలి. యధాశక్తి అంటంలో అర్థం ఏంటి? అంటే మీరు పరిపూర్ణంగా ప్రయత్నించి బాబోయ్ ఇంక నేను చేయలేను అది యధాశక్తి. జేబులోంచి తీస్తాం. పర్సులోంచి డబ్బు వెతుకుతాడు వాడు అక్కడ, పోని ముందే చిల్లర పెట్టుకొని వెళ్ళచ్చుగా. అసలు

ఆ మానసిక జాడ్యం ఎలా ఉంటుందో? అక్కడ పర్సు తీస్తాడు 100 రూపాయలు, 10 రూపాయలు, పావలా, ఐదు పైసలు, ఐదు పైసలు అసలు ఉందా, ఇప్పుడు లేదా? ఏమో నాకీ మధ్య చూసినట్లు గుర్తులేదు. అందుచేత ఈ ఐదు పైసలు తీసి వాడు వేస్తాడు. అక్కడ ఏం కోరుకుంటాడు ఇటు ఏడు తరాల వాళ్ళు, అటు ఏడు తరాలు సుఖ, శాంతి, సమృద్ధి ఇంతా చదువుతాడు ఐదు పైసలకి. భలే అమాయకుడు దేముడు సరే అందుచేత ఈ వేదవిజ్ఞానం అవగాహన చేసుకోండి.అవగాహన చేసుకున్నా తర్వాత ప్రతి ఆదివారం మనం చేసేటటువంటి క్లాసులు 15 నిమిషాలపాటు జరిగినా మీకు చాల విషయాలు ఆ 15 నిముషాలలో చెప్పి వేయబడుతున్నాయ్. ఈ మూడు నెలల్లో ఆ క్లాసు అటెండ్ అయినవాడికి మొత్తం వేదం అర్థం అయిపోతుంది. అన్నీ అయిపోతాయి అ చెప్పున్నటువంటివి గూడా. అందుచేత ఏ క్లాసూ మిస్ కాకండి మరి. మిస్ అయ్యే పరిస్థితి వస్తే అటెండ్ అయిన వాళ్ళ దగ్గర తీసుకోండి. తీసుకుని నోట్సు ప్రిపేర్ చేసుకోండి. నీట్‌గా రాసుకోండి. నీట్‌గా రాసుకున్న తర్వాత రేపు అది మీకు టీచర్స్‌గావచ్చినప్పుడు ఉపయోగపడవచ్చు ఖచ్చితంగా ఉపయోగ పడవచ్చు ఏంటీ. టీచర్స్ లేకుండా ఎవరు ఎంతమందికని చెప్పగలం? నేను చెప్పేశాక మీరు అది ఎన్ని వేలమందికి చెప్పవలసివస్తుందో , మీ ద్వారా ఎంతమందికి వెళ్తుందో మీకే అవగాహన లేదు. చాలా విచిత్రంగా ఉంటుంది.

**సరస్వతీ అనుగ్రహము** :- నాకు బాగా గుర్తు సరస్వతి మంత్రం చాలా విచిత్రమైనటువంటి పరిస్థితులలో నేను తీసుకోవలసి వచ్చింది. పెళ్ళికి వెళ్ళా ఓ సారి "అంబితమే, నదీతమే, దేవీతమే, సరస్వతి" అని సరస్వతి సూక్తంలో ఒక మంత్రం ఉంది. రీసెర్చ్ చేస్తున్నా నేను. యూనివర్సిటీ ఏరియా ఒక 1500 ఎకరాల ఏరియా అది. కాంపౌండు గంగానది ఒడ్డున ఒక వైపంతా అడవి లాంటి ప్రదేశం. అది దాటి వెళ్ళాలి వూరికి. మా స్నేహితుడి యొక్కచెల్లెలు పెళ్ళో ఏదో అక్కడికి వెళ్ళాలి. వచ్చేస్తాం నాలుగుగంటలకి బయలుదేరి అని నేను మా ఫ్రెండ్ లాలూ ఇంకో ముగ్గురం చెప్పాం. యాబై యూభైవల్ నాలుగుగంటలకి ఎక్కడికి బయలు దేరుతాం? 8 అయిపోయింది. రాత్రికి వస్తాం అని చెప్పాం. పొద్దున 4 గంటలకో ఎప్పుడో పెళ్ళి, అందుచేత అసలు బస్సు సర్వీసు అది 7గంటలకి. యూనివర్సిటీకి అది



సాధారణంగా ఉండదు. బయటకు వచ్చి లంకని ఒక ఏరియా ఉంది. అది దాటాక నీ దగ్గరకి వచ్చాక రౌండ్ ఎబౌట్ లో బస్సు మీద వెళ్ళచ్చు. అప్పుడేం ఉంది రీసర్చి చేశాం అందుచేత గోడ దాటేసి వెళ్ళి పోదాం 10 ,15 అడుగులే కదా అడవి దాటేసి వెళ్ళిపోదాం అని గంగాఒడ్డు నుంచి వెళితే అడవి కూడ పెద్దగా రాదుకదా. కాని బుర్ర పనిచేయలా నదిలో నీళ్ళు త్రాగాటానికి జంతువులు ఆ టైంకి వస్తాయని. అనుభవరాహిత్యం అంటే అంతేకదా . అందుచేత ఏం చేశాం . గంగానది ఒడ్డు వైపునుంచి దాన్ని దాటి దిగి అటు వేపు నుంచి మేం 5 మందిమి బయలు దేరి వెళుతున్నాం. బయలు దేరి వెళుతుంటే మన శ్రీశైలం వెళ్ళిన కొంత మందికి ఎదురైన అనుభవం నాకెదురైంది. మర్చిపోయా దారి తప్పా. దారి తెలియలేదు. సరే ఆ చీకట్లో ఎవడికి దారి తెలుస్తుంది ఎవర్నని వెతుకుతాం? సరే కాసేపు ఏదో భయంతోను ఆదుర్దాతోను అరిచాను. ఎవడో లిఫ్టి ఇచ్చాడనుకొని ఇంకా , ఇంకా దారి తప్పా.

**మీకొచ్చే కష్టాలే అనుగ్రహమేమో గమనించండి**:- దారి తప్పి ఒక చోటికి వెళితే ఎక్కడో చిన్నగా, చిన్నగా మినుక్కు మంటూ ఓ ఆశ్రమం కనిపించింది. ఆశ్రమం అని అప్పుడు తెలీదు. వెళ్ళా అక్కడికి. వెళ్తే గంజాయి మత్తులో ఒకతను ఉన్నాడు. భలే భయం వేసింది నాకప్పుడు. ఒక్కసారి ఈ లోపల చనిపోయినటువంటి ఒక వ్యక్తిని మోసుకొచ్చారు. నోట్లోంచి నురగవస్తోంది. శవమే. వచ్చి స్వామీ మీరే బతికించాలి. పాము కరిచేసిందని అడిగారు. నేను బ్రతికించేదేముంది. అక్కడ ఏం రాసుందక్కడ. " అంబితమే, నదీతమే, దేవీతమే, సరస్వతి" అని రాసుంది గదా. చెప్పుకోండావిడకి అన్నాడు. నా కింట్రెస్ట్ గదా ఇలాంటివి. అందుచేత కాస్త దగ్గరకు వెళ్లా. రా అన్నాడు. భయం. మత్తులో ఉన్నాడు. " వారుణీ మద విహ్వలా" అని ఆ మత్తు వాళ్లని చూస్తే నాకు ఇప్పటికీ భయమే. ఏ జన్మలో ఏం అనుభవముందో నాకు తెలీదు గానీ, రా అన్నాడు. ఏం చేస్తాడు. రా అని. ఏం చెయ్యడులే వెళ్ళు అన్నారు వాళ్ళు. సరే వెళితే ఆ మంత్రం చూసావా ? అన్నాడు.చూసాను. చేస్తావా? అన్నాడు. చేయను నాకు ఓపిక లేదు బాబూ ఈ మంత్రాలు అవీ . ఎందుచేత? తాంత్రికుడేమోనని డౌట్ నాకు. కాదులేవయ్యా ఈ మంత్రం నీ దగ్గర వుంచుకోలే నేను చెప్తున్నాను. నీకు ఎప్పుడో అవసరం వస్తుంది

అన్నాడు. నిజంగా అవసరం వచ్చింది రీసెర్చిలో ఆ మంత్రం నాకు, ఆ తరువాత ఆ లోపల ఆ పెళ్ళి అదీ గదా. ఆ పల్లెటూరి వాళ్ళేగా, ఆ చుట్టుపక్కల వాళ్ళేగా, వాడేదో లేచి కూర్చోన్నాడు. అంతా అయిపోయింది.( ఆ చనిపోయిన వ్యక్తి బ్రతికాడు ) ఇదంతా గందరగోళంగా జరిగే సరికి పగలు 3,4 అయింది. అంటే ఎంత నేను దారి తప్పానో మీరు ఊహించుకోండి. సరే అక్కడ మరి వెలుతురు వస్తోంది. ఇలా పెళ్ళికి వచ్చాం అంటే తెలుసు లేవయ్యా వాళ్ళు మా వాళ్ళే నని తీసుకొని వెళ్ళిపోయారు. కాని దారి తప్పటంలో ఏం జరిగింది?ఓ అద్భుతమైనటువంటి మంత్రము ఇవ్వబడింది. అది దేనికి ఇవ్వబడిందో గూడా తెలియదు కదా. జరిగిన సంఘటనలు ఎలా వున్నాయో అలాగే మీకు జీవితాలలో కూడా ఈ క్లాసులు ఇవీ మీకు తెలీదు. మీకు ఏం అవుతుందో, ఏం జరగబోతోందో కాని ఎప్పుడో జరుగుతుందది. చెప్పాను గదా ఆ మంత్రాలని నేను చాలాసార్లు ఉపయోగించుకోవాల్సివచ్చింది. పాము కాటుకి.దానికి. కాని అప్పుడు నాకు తెలీదుగా నేను ఉపయోగించుకుంటాను అన్నది. ఎలాంటి విచిత్రమైనటువంటి పరిస్థితులో దారి తప్పాను. సిగ్గుపడాల్సిన అవసరం ఏంలేదు నాకు. చాల భయం నాకు సరే ఏంచేస్తాం. కాని గురువుల యొక్క మార్గదర్శనం అలా వుంటుంది. అందుచేత ఈ సంధికాలంలో ఎవరైనా సరే కొడుకుకు బాగాలేదనో, ఇది బాగాలేదనో, అది బాగాలేదనో రకరకాలైనటువంటి కారణాలతో మీరిక్కడికి వచ్చినా, ఏ కారణమైనా కూడా ఖచ్చితంగా ఇది మీకు జీవితంలో టర్నింగ్ పాయింట్. దేనికి టర్నింగ్ పాయింట్?

## వేద విజ్ఞానానికి. ఋషుల దృష్టిలో తపన అవేదే అధికారం

ఒకానొకప్పుడు, ఋషులు వేదవిజ్ఞానాన్ని అతి జాగ్రత్తగా దానికి తగిన అధికారికి మాత్రమే ఇచ్చేవారు. అంటే మాకు ఆ అధికారం వుందా మాస్తారూ? ఎందుకు వింటున్నాం మాతస్తారూ? టి.వి. చూసుకుంటూ కూర్చోవచ్చుగా. అధికారం వుంది మీకు. ఏం లేదూ అంటే మీకు దాని వెనకాల పడి దాన్ని సాధించేటటువంటి తపనలేదు. ఇప్పటికీ లేదు. ఈ రోజుకి కూడా మీకు



చెప్తున్నటువంటి మాటలు నాకు నేను చెప్పకుంటున్నాను. నీరసంగా ఉంటుంది, బాధగా ఉంటుంది, అదేదో ప్రోగ్రాము చూడాలనిపిస్తుంది, ఇది ఒద్దనిపిస్తుంది. ఒద్దు చేద్దాం అనిపిస్తుంది. ఇవాళ సాయంత్రం అంతా క్లాసు తీసుకోవద్దనుకొన్నా నిజంగా నేను. కాని, అ్రైటిముకి ఏమయింది? అయన ఆ కొకొనట్ (ఆయుర్వేదిక్ మెడిసిన్) తీసుకువొచ్చాడు. 2 చుక్కలు వేసుకొన్నాను నోట్లో. కాని బాగానే పనిచేస్తోందని పిస్తోంది. ఆ కోకోనట్, ఏది ఎలా పని చేసినా కోకోనట్టా అదీ కాదు, మందా అని కాదు, అసలు ముందు మీకు సాధించాలి అనేటటువంటి తీవ్రమైనటువంటి సంవేగం ఉన్నదా? "తీవ్రసంవేగానాం ఆసన్నః" అంచేత ఆ అమరత్వంతో పాటు మీరు నేర్చుకోవలసినటువంటిది ఈ వేద విజ్ఞానం. వేద విజ్ఞానానికి చరమ ఫలితం - శాంతి :- ఈ వేద విజ్ఞానానికి కావలసినటువంటి బ్యాక్‌గ్రౌండ్ మీకు చెప్పాను నేను. మూడోది దీని యొక్క ఫలితము. ఇది చేయిస్తున్నటువంటి దాని వల్ల వచ్చేటటువంటి ఫలితము ఏంటంటే మొట్టమొదట మీకు శాంతి, ఓం శాంతి శాంతి శాంతి. ఉపనిషత్తుల్లో ఉండేది శాంతి మంత్రాలే. శాంతి ఉంటే ఇంకేమక్కర్లేదు ఎవరికి. గురుదేవులు ఒక కథ చెబుతూ ఉండేవారు. ఒక జిదవాడి యొక్కపూరిగుడిసె ఉండేది. డబ్బున్నవాడికి ఒక అద్భుతమైనటువంటి రాజప్రసాదం ఉండేది. సహజంగా వాడికి నిద్రపట్టదు గదా. అందుచేత వాడు పచార్లు చేస్తూఉంటే వాడికి ఒళ్ళుమండిపోయేది కిందకి చూస్తే. కిందనా పూరిగుడిసెలో ఉండేవాడు గుర్రుపెట్టి నిద్రపోయేవాడు.ఆ గుర్రువాడికి వినిపించేది. నిద్రరానివాడికి ఆ ఒళ్ళుమంట తెలుస్తుంది. మీకు తెలియదది. సరే ఒళ్ళు మండుతోంది. మరి వాణ్ణి ఏం చేయాలిప్పుడు ఏం చేయగలరు. సరే వాడి సెక్రటరీని అడిగాడు ఇదయ్యా బాబూ నువ్వు బయటకి చెప్పకు అందరికిని, నా ఒళ్ళు మండిపోతుంది, ప్రతిరోజూ వాడలా గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు. వాణ్ణైనా అక్కడనుండి తీసెయ్, లేకపోతే, వాడికి నిద్రపట్టని పని ఏదైనా చెప్పు అన్నాడు. ఒక పని చేయండి ఇవాళ రాత్రి 10 గం॥లకు వాణ్ణి నిద్రలేపి రమ్మనండి. 100 రూపాయల నోటు ఇచ్చేయండి అన్నాడు. అమ్మో 100 రూపాయలు ఎందుకు ఇస్తాను అన్నాడు. మీరే ఇవ్వండి చెబుతాను. ఏమవుతుందో చూడండి అన్నాడు.

సరే వాళ్ళి లేపారు. లేపి 100 రూపాయల నోటు ఇచ్చారువాడికి. ఎక్కడ పెట్టుకుంటాడు పూరిగుడిసెలో వాడు? సరే ఆ లోపల ఎక్కడో గూడు ఉంటుంది గదా, ఆ గూట్లో పెట్టుకున్నాడు. ఇంక వాడికి నిద్రపట్టి చస్తేగా, అందుచేత ఆ తీవ్రసంవేగము - భావం అర్థం అయిందా ఏం చెవుతున్నానో. మనకి ఇది దానంతవరకూ అశాంతిగా ఉండి ఈ విద్య ఎప్పుడైతే మనం నేర్చుకొంటామో శాంతి వస్తుంది.ఎందుకు శాంతి వస్తుంది?

## నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ అని ఎప్పుడనాలి?

చెప్పుకున్నాంగదా నేచర్ ఈస్ ఆల్వేస్ రైట్. ఎప్పుడు అంతా చేసాక నేచర్ ఈస్ ఆల్వేస్ రైట్ అని నువ్వు పడుకున్నాననుకో, అప్పుడు ఒప్పుకుంటాము నేను. నువ్వు లేచి తినకూడదు. నేచర్ ఈస్ ఆల్వేస్ రైట్. నోట్లో అది పెడితే తింటానూ అని పడుకుంటే ఓ.కే. అప్పుడు పడుకో నువ్వు పనిచేయకుండా. లేకపోతే ఏం చేయాలి. చేయగలిగినంత పని చేస్తూ నేచర్ ఈస ఆల్వేస్ రైట్ అనేటటువంటి ఓం....... ఆ మానసికస్థితి నిరంతరము మనం ఉంచుకోగలగాలి. ఆ మానసికస్థితిలోనే ఉండిపోతూ

**" ఓం..... శ్రీమాతా శ్రీ మహారాజ్ఞి శ్రీమత్ సింహాసనేశ్వరీ,**
**చిదగ్ని కుండ సంభూతా దేవ కార్య సముద్యతా**
**శ్రీశివా శివశక్త్యైక్య రూపిణీ లలితాంబికా ఓం..... "**

మనవాళ్ళందరూ కూడా ఇంట్లో ఎక్కడో ఒకచోట పెట్టుకొని ప్రతిరోజు ఆరతి ఇవ్వండి. ఆంధ్రప్రదేశ్ యొక్కట్రైమ్ జోన్స్ అర్థం చేసుకోండి. 12 ట్రైమ్ జోన్స్ దీని వివరణ అర్థంచేసుకొని దానికి ఆరతి ఇచ్చేటప్పుడల్లా ఎలాగో ఉంటుంది. ఆరతి దేంతో ఇస్తాం మనం. ద్వాదశ జ్యోతిర్లింగ మంత్రాలతో. -" **సౌరాష్ట్రే సోమనాథంచ శ్రీశైలే మల్లికార్జునం.......**", అలా 12 ఉన్నాయి గదా. ఆ జ్యోతిర్లింగాల స్తోత్రముతో దీనికి ఆరతి ఇస్తాము. గౌతమ సంస్కారమంటపములో కూడా పెద్దదుంది కదా పెట్టేయండి ఇక్కడ. దానికి కూడా పొద్దున, సాయంత్రం మన క్లాసు అయి పోగానే, ఆరతి ఇద్దాము. 12 ట్రైమ్ జోన్స్. దానికేదన్నా ఏర్పాటుచేయండి. రేపొద్దున్నుంచి స్టార్ట్ చేద్దాం. మీ ఇళ్లలో కూడా ఉండాలి ఇది. ఇది రేపు రాబోయేటటువంటి పొలిటిక్స్. అందుచేత అది అర్థంచేసుకొని దానికి తగినటువంటి బ్యాక్‌గ్రౌండ్, అందులో ఇక్కడ ఒన్ వరల్డ్,



ఒన్ రెలిజియన్, ఒన్ లాంగ్వేజ్ కూడా ఉంది. అందులో అయితే **వూయ్ డిక్లేర్ ద వేదిక్ ఏజ్** అని దానికి సంబంధించినటువంటిది కూడా పెట్టండి.

<u>**మృత్యోర్మా అమృతంగమయ**</u> భూమి మీద స్వర్గావతరణ అంటే ఎక్కడో ఉన్నటువంటి స్వర్గాన్ని భూమి మీదకు దింపడం కాదు. స్వర్గములోఉండేటటువంటి వ్యక్తులుగా మారి పోవాలి. అంటే మృత్యువును దాటాలి. " **మృత్యోర్మా అమృతంగమయ**" అందుచేత దేవత్వము అంటే అర్థం మీరు మృత్యువును దాటాలి. మృత్యువును దాటి ఉన్నటువంటివారు అమరులు. అమరులు నివసించేటటువంటి స్థలమును స్వర్గము అంటారు. అందుచేత ఎక్కడో ఉన్నటువంటి స్వర్గం కిందకు దిగదు. అమరులు ఎక్కడ ఉంటే అక్కడ స్వర్గం అవుతుంది. అందుచేత ఆ మృత్యువును అధిగమించినటువంటి శక్తి దాని కొరకు సమర్థ సద్గురు స్పర్శ అనేటటువంటి ధ్యాన విధానాన్ని మనం రూపొందించుకున్నాము. ఇది కొత్తది కాదు. **మహేష్ యోగి చెప్పేటటువంటి ట్రాన్స్‌డెంటల్ మెడిటేషన్, సి.వి.వి.- ఉయ్ నమస్కారమ్స్ టు యూవర్ లోటస్ ఫీట్**- అని మీరు నోరు మూసుకూర్చునేది, -" **అనవ్వా** ............" **అనేటటువంటి** జగద్గురువు యొక్క వాక్కు

**రమణమహార్షి "నేను ఎవరిని "** ప్రశ్న వేసుకోని ఊరికినే కూర్చో, ఇది అంతా ఆ మౌనం యొక్క విభిన్న దారులు. కాని మనం చేసేటటువంటి దానిలో వాటిని కలపడమే కాకుండా యోగ సూత్రాలలోని నాలుగు సూత్రాలను కూడ మనం కలుపుకుంటున్నాం. సూత్రములు అంటే ఫార్ములాస్. ఆఫార్ములాస్ వల్ల పరిపూర్ణమైనటువంటి యోగం వస్తుంది. దేనియొక్క యోగం? జీవాత్మ, పరమాత్మతో కలసి పోయేటటువంటి యోగం . అంటే జీవాత్మ , మృత్యురహిత స్థితికి వెళ్ళేటటువంటి విద్య ." **కఠోపనిషత్**"లో చెప్పేటటువంటి నచికేత విద్య, సావిత్రి ద్వారా అరవిందో అందించినటువంటి మృత్యువును అధిగమించేటటువంటి విద్య , సీక్రెట్ డాక్ట్రిన్ ద్వారా బ్లావెట్స్కీ చెప్పిన మూడు సార్లు ఓంకారము ద్వారా చచ్చి బ్రతికినటువంటి వ్యక్తిని నేను. నేను మీకు చాలా పెద్ద ప్రూఫ్, ఇవన్నీ ఒకటే. ఓంకారము ద్వారా మృత్యువును అధిగమించిన మృత్యు

రహితమైనటువంటి మనుష్యులే అమరులు. ఇది మీరు అర్థం చేసుకోవాలి. సాధనా సమరవీరులకు మహాకాలుని ఆహ్వానము :- మీరు ఈ 3 నెలల 13 రోజులలో ఆ అమృతత్వాన్ని మీలోకి దింపుకోవాలి. ఇది మీకు, మహాకాలుడికి మధ్య వున్నటువంటి ఛాలెంజ్‌ను దాన్ని మీరు యాక్సెప్ట్ చేసి స్వీకరించి దాన్ని చేసి చూపిస్తారా లేదా ? కార్యక్రమములో ఎప్పుడూ అది జరగాల్సివుంది? ఖచ్చితంగా ఇప్పుడే. ఇప్పుడు కాకపోతే 24 కోట్ల సంవత్సరాల తరువాత మీ ఇష్టం. ఈ 3 నెలల 13 రోజులలో చేస్తారో, 24 కోట్ల సం॥రాలలో మెల్లి మెల్లిగా, మెల్లి మెల్లిగా పరిణామక్రమంలో జరగవలసినది చేస్తారో మీ ఇష్టం. ఏం జరుగుతుంది. అది మనం అర్థం చేసుకోవలసినది. ఇప్పుడు ఉన్నటువంటి ఈ 3 నెలల పీరియడ్‌లో చాలెంజ్ యాక్సెప్ట్ చేసేటటువంటి సాధన సమరం యొక్క వీరులకు ఆహ్వానము. ఏమి చేయాలి మీరు? భూమి మీద స్వర్గావతరణ చేయాలి ఓ సత్య సాయి కోరుకున్న . ఓ షిర్డి సాయి కోరుకున్నా , ఓ క్రీస్తు కోరుకున్నా , ఓ మహమ్మద్ కోరుకున్నా, యోగిపుంగవులలో ఎవరెవరు అయితే ఆధ్యాత్మిక జగత్తులో జీవించి అమరులైపోయారో, వారియొక్క కోరిక ఏమిటి అంటే ప్రతి వ్యక్తికి కూడా ఆ స్థితికి ఎదగాలి అని . ఎలా ఎదుగుతాం.

## క్లేశ, కర్మ ,విపాకా, ఆశయంవాలు సాధనలో పతంజలి చెప్పిన అడ్డంకులు

" ఓం క్లేశ కర్మ విపాకాశయై ......." ఉన్నాయి మనకు అడ్డంకులుగా, అమృతత్వాన్ని ఎందుకు పొందలేకపోతున్నాము అంటే పతంజలి చెప్పేటటువంటి సూత్రము ఏమిటి అంటే ముందు క్లేశాలు. " క్లేశః పంచ తయ్యః క్లిష్టాక్లిష్టః ", సరే అది తరువాత చదువుకుందాము. ఆ కర్మలు మళ్ళీ మూడు రకాలు. తమోగుణ కర్మట , రజోగుణ కర్మట , సత్వగుణ కర్మట. ఈ కర్మలవల్ల ఏమి అవుతుంది? ఇంకా ఇరుక్కుంటాము. కర్మ చేయటం తప్పటంలేదు. క్లేశాల వల్ల అక్లేశాల వల్ల మార్గం చేసుకోవటానికి ఆ చిక్కుముడిని విప్పటానికి ప్రయత్నించి ఇంకొంచెము ఇరుక్కుంటాము మనం. " కర్మః" కర్మ చేయగానే ఫలితము రాదు. " విపాకము" కొన్ని పనులు తక్షణమే రిజల్ట్స్ ఇస్తాయి. కొన్ని పనులు సం॥రము తరువాత రిజల్ట్స్ ఇస్తాయి. కాలేజిలో స్టూడెంట్



జాయిన్ అవుతాడు. రెగ్యులర్‌గా వుండడు. దాని రిజల్ట్స్ ఎప్పుడు వస్తుంది? వాడికి మార్చిలో వస్తుంది. అంతవరకు ఏమీ రాదు వాడికి. నిప్పులో చెయ్యి పెట్టాము. తక్షణమే వస్తుంది. అందుచేత విపాకము అనేది ఆ పనియొక్క లక్షణాన్ని బట్టి రకరకములుగా మారుతుంది.

. ఈ **ఈశ్వరుని లక్షణాలు** :- క్లేశ,కర్మ ,విపాక ఇవికాక ఆశయై ఏ పుట్టుకలోనే మనము కొన్ని తెచ్చుకుని వుంటాము. ఒక దేశకాల పరిస్థితులలో పుట్టడం ద్వారా మీకు కొన్ని దొరుకుతాయి. కొన్ని అభ్యంతరాలు వస్తాయి. క్లేశ, కర్మ, విపాక, ఆశయైః అపరామృష్టః వీటికి దేనికి కూడా లొంగనివాడు స్పృశింపబడనివాడు. అన్ టచ్‌బుల్ బై ఆల్ దీజ్, " పురుష విశేష ఈశ్వరః" ఈశ్వరత్వము.అమృతత్వ ప్రాప్తికి మనము కొలిచేటటువంటి ఆ విశేషమైనటువంటి పురుషత్వానికి లక్షణము. ఇవి క్లేశ, కర్మ, విపాక, ఆశయై.అపరామృష్టః దేనికి స్పందించని, దేనిని స్పృశించనిది ఒక్క వ్యక్తి చేతనత్వములో ఉన్నది. ఆ చేతనత్వానికి ఏమీ లేదు. నీ క్లేశాలు కాని, నీ కర్మలు కాని ఈ విపాకాలు కాని, ఆశయై. అంటే బీజరూపములో వున్నటువంటివి ఇంకా పరిణితి చెందనటువంటి, కర్మఫలములు, కర్మబీజములు. "అపరామృష్టః" దీనికి ఏమీవాడు స్పృశించబడడు. ఏమీ అవడువాడు పురుషవిశేషః ఆ చేతనత్వము యొక్క ఒక్క కణం మనలో ఉన్నది. ఆ కణమే ఈశ్వరుడు "తత్రనిరతిశయం సార్వజ్ఞ బీజం". కాని ఆ కణములో నిరతిశయం అయినటువంటి సర్వజ్ఞత్వం ఉన్నది. సర్వవ్యాపకత్వం ఉన్నది. సర్వశాస్త్రాలు ఉన్నాయి. సర్వమంత్రాలు ఉన్నాయి. అన్నీ ఉన్నాయి అక్కడ."తత్రనిరతిశయం సార్వజ్ఞ బీజం".మరి వాడెవడు ఈ బిందువే ఈశ్వరుడే "సః పూర్వేషామపి గురుః కాలేనానవచ్ఛేదాత్" బ్రహ్మావిష్ణుమహేశ్వరులకు కూడా చేతనత్వము ఇచ్చి వాళ్ళని స్పందింపచేసి బ్రహ్మయొక్క సృజనాత్మకతకు, విష్ణువు యొక్క పరిపాలనా దీక్షతకు శివుడి యొక్క సంహార క్రమానికి కారణం ఆ ఈశ్వరుడే. అందుచేత " సః పూర్వేషామపి గురుః" పరంపరలోని గురువులందరికీ కూడా గురువు మానవజాతివున్నాలేకపోయినా ఋషులు వున్నా లేకపోయినా కూడా వాడి గురుత్వానికి ఏమి తేడా రాలేదు.

**<u>సాంఖ్యయోగంలో చెప్పిందేమిటి</u>** :- " స: పూర్వేషామపి గురుః కాలేనానవచ్ఛేదాత్" అలాంటి ఆ పురుషవిశేష ఈశ్వరః". ఎలా మనం పట్టుకొంటాము? "తస్యవాచకఃప్రణవః" ఇవి నాలుగు సూత్రాలు.ఇంకా ప్రకృతిలో ఏ గురువైన ఏ దేవతా శక్తి అయినా ఏ జాతి మత కుల లింగములో ఎలాంటి అద్భుతమైనటువంటి శక్తులు ఆవిర్భవించినా ఈ నాలుగు సూత్రములలోనే ఉంటాయి. దానిని మనం పట్టుకుని చివరిసారిగా అంటే ధ్యానం మొదలు పెట్టే ముందు ఈ నాలుగు సూత్రాలు చదువుతున్నాము కదా. చదివినప్పుడు ఈ ఆలోచన తరంగాలు మీలోకి రావాలి. క్లేశ, కర్మ, విపాకాశయైః అపరామృష్టః". దేనికి కూడా స్పృశించబడనటువంటిది మరి అలాంటిది ఏదైనా మనకి పరిచయం ఉన్నదా! ఎలాంటిది " నైనంఛిన్దన్తి శస్త్రాణి....." శస్త్రములు ఎవరినైతో పొడవలేదో " నైనం దహతి పావకః" అగ్ని ఎవరినైతే కాల్చలేదో "న చైనం క్లేదయన్త్యాపో" నీరు దేనినైత తడపలేదో "న శోషయతి మారుతః" గాలి దేనినైత ఎండబెట్టలేదో అలాంటిది మనకు అసలు ఎక్కడైనా పరిచయం ఉన్నదా? మీ కళ్ళముందే వున్నది. మీకు, నాకు మధ్య ఉన్నది అదే ఆకాశం. పొడవండి కత్తితో ఎన్ని సార్లు పొడుస్తారో దాన్ని. నైనంఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః మంట మండించండి మీ ఇష్టం ఎన్ని టన్నుల కర్రలతో మండిస్తారో ఎంత పెట్రోలు పోస్తారో, ఎన్ని గ్యాలన్ పోస్తారో పోసుకోండి ఏమి అవుతుంది. ఆకాశాన్ని 'నైనం దహతి పావకః' నచైనం క్లేదయన్త్యాపో"నీళ్ళుపోయండి నీళ్ళమీద నీళ్ళు పోయండి ఏమవుతుందో. ఎన్నిబక్కెట్లు నీరు పోస్తారో మీరు. ఆకాశములో ఏమి అవుతుంది? అది తడుస్తుందా ఏమైన. "న శోషయతి మారుతః" గాలి అందులో వుంటుంది కాని గాలి దాన్ని ఏమీ కదపలేదు ఎండబెట్టలేదు. ఈశ్వరునికి లొంగటమే సహజమైన ప్రకృతి నియమం :- ఈ ఆకాశములో ఆ ఈశ్వరీయ శక్తి ఉన్నదని మనవేదాలు చెప్పుచున్నాయి. దీనికి ఏంటి

**"ఋచో అక్షరే పరమేవ్యోమన్ యస్మిన్ దేవా అధి విశ్వే నిషేదుః**

**యస్తన్న వేదా కింఋచా కరిష్యతి య ఇత్తద్విదుస్తఇమే సమాసతే".**

అందుచేత ఈ ఆకాశము, ఈ ఆకాశములో సమస్తశక్తులు నిబిడీకృతమైనాయి.. మీఎదురుగుండానే ఉన్నాయి. ఆత్మకు ఏఏ లక్షణములు గురించి చెప్పుకుంటారో ఆ



ఆ లక్షణములు అన్ని కూడ ఈ ఆకాశమునకు వర్తిస్తాయి. మీ కళ్ళ ముందే ఉన్నది అది. మీకళ్ళముందు ఉన్నటువంటిది మీలోనేవుంది. మీకు బయట ఉన్నది " సర్వ మా వృత్య తిష్ఠతి" ఆకాశము లేని చోట ఎక్కడ? మీరున్న లేకపోయిన గ్రహములున్న లేకపోయిన గ్యారంటీగా ఉంటుంది ఆకాశము **ఋచో అక్షరే పరమే వ్యోమన్ యస్మిన్ దేవా అధి విశ్వే నిషేదుః యస్తన్న వేదా కింఋచా కరిష్యతి య ఇత్తద్విదుస్త ఇమే సమాసతే"** ఋగ్వేదములో 164వ సూక్తములోని మొదటి మండలములో 39వ ఋక్కు ఇది. ఈ మంత్రములో వున్నటువంటి గొప్పతనము ఏంటి అంటే ఎన్ని సార్లు దానిని ఉచ్చారణ చేస్తే దాని అర్థము అంత తొందరగా బోధపడుతుంది మీకు "మాట మాత్రేణ సిద్ధ్యంతి" మీకు అర్థము అయిన అవకపోయిన ఫరవాలేదు. కాని అర్థము చేసుకోకపోతే నన్ను ఏమి చేయమంటావు అని చెప్పుచున్నది. ఈ మంత్రము మళ్ళీ మూడవలైను "కిం ఋచా కరిష్యతి యస్తన్నవేదా" మీకు ఎదురుగుండా వున్నటువంటి ఆకాశములోనే ఆ సమస్త శక్తులు వుంటే "తత్రనిరతిశయం" మొత్తము చెప్పాలి మంత్రము ఎప్పుడు బిట్ గా చెప్పకూడదు. "తత్రనిరతిశయం సార్వజ్ఞబీజం" అందుచేత ఆ సర్వ సర్వ సర్వ అనే పదం దేనికయిన మీరు పెట్టండి అది ఆకాశంలోనుంచి వచ్చేస్తుంది. అన్నీ ఆకాశంలోనుంచి వస్తాయి. అందుచేత మనము ఏం చేస్తాము? 21 సార్లు ఓం కారం చేసుకున్న తర్వాత ఎప్పుడైతే మనము ఓం.......పరమే వ్యోమన్" లో ఆకాశమును గమనించాలి మీరు. ఆకాశంనుంచి అన్నీ రావాలి. కాని ఈ ఆకాశంలో వున్నటువంటి గొప్పతనం "అపరామృష్టః పురుష విశేష ఈశ్వరః" నీవు వాడికి లొంగిపోతే ఆ అనంతమైనటువంటి శక్తి తనకు అనుగుణ్యంగా నిన్ను ముంచివేస్తుంది. అది చాలా సహజమైనటువంటి ప్రకృతి నియమము. ప్రకృతి నియమంలో ఇండక్షు ఎఫెక్టు అని ఒక ఎఫెక్టు వున్నది. సైన్సులో అయస్కాంతము దగ్గరకు ఒక ఇనుప ముక్క వెళ్ళింది అనుకోండి. ఆ అయస్కాంతము వున్నంతవరకు ఆ ఇనుప ముక్క కూడ అయస్కాంతము లాగా ప్రవర్తిస్తుంది. ఆ అయస్కాంతము ప్రక్కకి తీసేస్తే మళ్ళీ ఇనుప ముక్క ఇనుపముక్కలాగే అయిపోతుంది. కాని ఇనుప ముక్క నిరంతరము అయస్కాంతము దగ్గర వున్నది అనుకోండి. **"అవచ్ఛిన్నంతయంతో**

**మామ్ యేజనా:పర్యుపాసతే తేషామ్ నిత్యాభి యుక్తానాం యోగక్షేమం వహామ్యహామ్"** ఆ అయస్కాంతము దగ్గర ఉండిపోతే నిరంతరము ఆ "పరమేవ్యోమన్"ఉన్నటువంటి సమస్త శక్తులు మీలోకి డిసెండ్ అవుతాయి. అందుచేత ఓం అని మౌనంగా కూర్చోకండి. ఆ డిసెండ్ ఆ అవతరణని మీరు గమనించుకోండి. భారతదేశం యొక్క దౌర్భాగ్యం అదే, ఖాళీగా కూర్చుని ధ్యానం చేసుకుంటున్నాం అని భ్రమలో పడ్డారు. నీవు ఏమి చేయటంలా అక్కడ స్విచ్ ముట్టుకుంటే ఏమి లాభం. ఎక్కడ నొక్కాలో ఏ డైరక్షన్ లో నొక్కాలో ఆ డైరక్షన్‌లో నొక్కాలి. ఏ డైరక్షన్‌లో నొక్కమంటున్నాము. 21 సార్లు ఓం కారము ఆ ఓం కారమునకు 4 లక్షణములు ఉన్నాయి. ఆ ఓం కారానికి

> **క్లేశకర్మవిపాకాశయైః రపరామృష్ట: పురుషవిశేష ఈశ్వర:**
> **తత్రనిరతి శయం సార్వజ్ఞ బీజం**
> **స: పూర్వేషామపిగురు:కాలేనానవచ్ఛేదాత్**
> **తస్యవాచక: ప్రణవ:**

అలాంటి ఓంకారోపాసన. ఇది మీకు స్పందించాలి మనసులో.

**<u>సంధ్యా సమయంలో భగవంతుని లక్షణములు దించుకోండి</u>** మౌనంగా కూర్చుంటే ఎట్లా ? అక్కడ జపం చేయకండి. దీనిని జపం చేయమని చెప్పటంలేదు. అక్కడ ఏమీ చేయరు. మీరు రిసీవింగ్ యాక్టివిటీ గ్రహించుట ఆ మానసిక స్థితి ఆ మానసికస్థితిలో ఏమున్నది? సర్వత్రా అంతా ఉంది అంటున్నాడు వాడు. అక్కడ పతంజలి ఏమి చెపుతాడు. **"తత్రనిరతిశయం సర్వజ్ఞబీజం"** అంటే ఋగ్వేదములో ఋషులు ఏమి చెపుతున్నారు. సమస్త దేవతా శక్తులు అక్కడే ఉన్నవి. **"అధి విశ్వేనిషేదు:"** అన్నిదేవతలు కూడ ఇక్కడే ఉన్నారు. ఆ శూన్యములో నీవు ఉపయోగించుకోకపోతే **"కిందుచా కరిష్యతి"** నన్ను ఏమి చేయమంటావు. కాని అది ఎప్పుడు చేయాలి మీరు ఖచ్చితంగా సూర్యోదయ, సూర్యాసమయములోనే ఆ ట్రిక్ ఫలిస్తుంది. ఇష్టము వచ్చినప్పుడు చేస్తాను అంటే కుదరదు. సైన్సులో మీ ఇష్టమా వచ్చినప్పుడు, చేస్తాను అంటే ఎలాగు కుదురుతుంది. సూర్యగ్రహణము పట్టినపుడు సూర్యుడు యొక్క లక్షణములను తెలుసుకోవాలి అని



అనుకున్నటువంటి సైంటిస్టు ఆ రోజు ఆ టైంకి కరెక్టుగా ఉండాలి అపరేటర్స్ తీసుకుని. నాకు టైం దొరకటం లేదు. నాకు వాళ్ళు ఒప్పుకోవటంలేదు. వీళ్ళు ఒప్పుకోవటంలేదు. ఒప్పుకోకపోతే జరగదు ఎక్స్‌పెర్‌మెంట్ ఫ్లాప్ అవుతుంది. అందుచేత ఈ ఆధ్యాత్మిక జగత్తు యొక్క రెండోనియమము ఏంటి అంటే ఒకటి ఏంటి అనుకున్నాము మనము భౌతిక జగత్తులో ఈ పృథ్వినే స్వర్గముగా మార్చాలి. స్వర్గంగా మార్చటానికి మీరు ఏమి చేయాలి. ఇప్పుడు చెప్పినంటువంటి ధ్యానం ప్రొద్దున, సాయంత్రం చేస్తూ ఉంటే అదే మిమ్ములను మృత్యువుదాటిస్తుంది. **"నమృత్యుంతరతి"**, **"నమృత్యుంతరతి"**, **"నమృత్యుంతరతి"**, మూడు సార్లు రిపీట్ చేస్తాడు. వేదములలో ఉపనిషత్తులలో ఖచ్చితంగా మీరు మృత్యువును దాటగలరు. మరి మృత్యువుని దాటటం అన్నది లాస్ట్ మరి ముందు ఏమి జరుగుతున్నది, ఇది అంతా చేస్తే **" హేయం దుఃఖ మనాగతం "** ఆశయైః బీజరూపంలో వుండి ఫలించని అటువంటి దుఃఖాలు ఉన్నాయి. దానినే ఆశయైః అంటాము. ఇంకొకటి ఏమి ఉన్నది. విపాకః ఫలిస్తూ ఉన్నాయి. బాధపడుతున్నాము. సరే దానికి అనుగుణంగా మనం చేసేటటువంటి పిచ్చి పనులు క్లేశాలు ఉన్నాయి. క్లేశ, కర్మ, విపాక, ఆశయై మరి ఇది అంతా పోయాకేగదా! ప్రారబ్దము పోయాకేగదా , నాకు ఈ ఫలితము వచ్చేది. నీవు ఆ మౌనంలో గనక ఉండగలిగితే ఆ క్షణంలో **" హేయం దుఃఖం మనాగతం "**రాబోయే దుఃఖాలు అన్నీ కూడా ఆగిపోతాయి. మరి ఎందుకు వస్తున్నాయి? నీవు ఆస్థితిలో ఉండటంలా క్రిందకి దిగుతున్నావు. మరి ఏమి చేయాలి. అక్కడ రెండు సూత్రాలు చెప్పాడు. అక్కడ మళ్ళీ పతంజలి **" తీవ్రసంవేగానాం ఆసన్నః"** నీవు అక్కడే ఉండిపో. నీవు క్రిందకి దిగితే కదా నిన్ను పట్టుకునేది.

**<u>వాలి, సుగ్రీవుడిని ఎప్పుడు పట్టుకుంటాడు</u>** వాలి, సుగ్రీవుడిని ఎప్పుడు పట్టుకుంటాడు? ఋష్యమూక పర్వతం దిగితే గదా పట్టుకునేది. ఋష్యమూక పర్వతం దిగకపోతే పట్టుకునేది లేనేలేదు. అందుచేత ఓం- **"యోగస్థః కురు కర్మాణి"** మంత్రములు చెప్పినప్పుడు దయచేసి నాకంటే ఎక్కువ గొంతుచేసి చెప్పండి. లాజిక్‌లు నాకు వద్దు. అందుచేత **"యోగస్థః కురు కర్మాణి"** యోగస్థః అంటే ఇక్కడ ఉండటం. కూటస్థములో ఉండటం అదే లాహిరి మహాశయ కూడా

చెప్పాడు. అందుచేత సమర్థసద్గురువు సత్తా ఎవరు చెప్పినా అదే. అందుచేత మీరు ఎప్పుడైతే ఆ స్థితిలో **"యోగస్థః కురు కర్మాణి"** మంత్రములు ఎప్పుడైనా కూడా పూర్తిగా చెప్పాలి." ఆ యోగస్థితిలో మీరు ఎప్పుడైతే ఉంటారో " **హేయం దుఃఖ మనాగతం** " రావు దుఃఖాలు . ఇంకా 14 రకాలైనటువంటి బాధ్యాలు ఉన్నవి. మనకి అక్కడ రాసి ఉన్నటువంటి వ్యాధి, స్త్యాన చూచిచదవండి. రాస్కున్నారా? అసలు, అయితే చూచి చదవండి. అందుచేత ఈ 14 పోతాయి దీనివల్ల. ఆ ధ్యానస్థితిలో మీరు వుండగలిగితే ఆ సమర్థసద్గురువు స్పర్శ ఉండగలిగితే ఉన్నవి పోతాయి. రాబోయే రోగాలు రావు. అమృతత్వము వస్తుంది. మేము ఆ టైంకి చేయలేము అన్నారనుకోండి ఏమి అనుకోవాలి వారిని మనము. ఏమిచేయాలి వాళ్ళని వాళ్ళ జోలికి మనము వెళ్ళవద్దు. కాని అది కరెక్ట్ అని నమ్మినవాళ్ళు చెయగలుగుతునామా! చేయలేకపోతే ఈక్షణం నుంచి చేద్దాము లేకపోతే ఇంకెందుకు ఈ కబుర్లు అన్నీ చెప్పటం. కోరికలు ఎన్నో అవి తీర్చే విధానం చెప్తున్నా - అయినా మేము చెయము. చేయకపోతే ఏమిరాదు, ఎవరికీ రాదు. ఈ ఊరికి ఆ ఊరు ఎంత దూరమో ఆ ఊరికి ఈ ఊరు అంత దూరము. అందుచేత అది మీరు చేయవలసినదే. కష్టం ఏముంది ఇందులో ఎందుకు పనికి రాని ఉద్యోగమునకు కష్టపడతారు. ఇంకా ఈక్షణం నుంచి మీకు ఏ దుఃఖములు ఉండవు. ఉన్నటువంటి దుఃఖాలు అన్నీకూడ పోతాయి.

**<u>మృత్యువు స్నేహ ఇకనైనా వదలండి</u>** ఇంకొకటి ఏంటి అమరత్వము సిద్ధిస్తుంది. మృతువు మీ జోలికి రాదు. ఇన్ని వేల జన్మల బట్టి పాపం మృత్యువుతో సాహచర్యం వలన దాన్ని వదులు కోవటం మనకు ఇష్టం లేదేమో అన్పిస్తుంది. పాపం ఎన్ని జన్మల బట్టి వస్తుందో మనతో బాటు అది. పుట్టిన దగ్గర నుంచి దాని యొక్క ఆరా దాని యొక్క నీడ మీ నెత్తి మీద ఉన్నదేగా. అందుచేత పాపం మనము వదులుకోలేమోమో అని మనము కృతజ్ఞతతో స్నేహితుడిని మోసము చేయకూడదు. కూడా వున్న వాళ్ళని మోసము చేయకూడదు. కాని మోసం చేయండి మృత్యువుని వదుకోండి. దానిని మీరు వదులుకోవాలి అంటే మాత్రం ప్రొద్దున, సాయంత్రం రాగి పాత్రలో ఆ రెండు ఆహుతులు వేయవలసిందే



ప్రొద్దున - **సూర్యాయస్వాహా ఇదం సూర్యాయ ఇదం నమమ"**
రెండవ ఆహుతి - **ప్రజాపతయే స్వాహా ఇదం ప్రజా పతయే ఇదం నమమ"**
సాయంత్రం **" ఓం అగ్నయే స్వాహా ఇదం అగ్నయే ఇదం నమమ"**
**ఓం ప్రజాపతయే స్వాహా ఇదం ప్రజాపతయే ఇదం నమమ"**

ఇది ఎప్పుడైతే చేస్తామో ముందు భూమి మీద స్వర్గావతరణకి కావలసినటువంటి వ్యక్తులు యొక్క ఆవిర్భావము జరుగుతుంది. ఎవరు? ఆ వ్యక్తులు అమరులు. ఎంత మంది అమరులు వుంటే అంత స్వర్గస్థాపన జరుగుతుంది. ఈ అమరత్వానికి కండిషన్ చెప్పివున్నాము కదా కాని అమరత్వము ఒక్కటే సరిపోదు. 2వది కూడా వున్నది.

**<u>దేవతల మీద ఆధిపత్యం సాధించండి</u>** ఈ అమరులకి కంట్రోలు లేదు. దేవతా శక్తులని కంట్రోలు చేసేటటువంటి ఒక విధానము కావాలి. లేకపోతే దేవతా శక్తులు వాటి పని చేసుకుంటుపోతాయి. వాయువు వాడి పని చేసుకుంటువుంటాడు. సూర్యుడు వాడి పని చేసుకుంటువుంటాడు. అగ్ని దాని పని చేసుకుంటువుంటుంది. నీళ్ళు వాటి పని చేసుకుంటునేవున్నాయి. ఏశక్తి వల్ల నీటికి తడిపే గుణం వచ్చిందో ఏ శక్తి వల్ల వాయువుకి వీచే గుణం వచ్చిందో, ఏశక్తి వల్ల అంటే అగ్నికి కాల్చే గుణం వచ్చిందో ఆ శక్తి వేదములు , ప్రాకృతిక నియమాలు ప్రకృతిలో వున్నటువంటి నియమములు.

**<u>మూడు సంధ్యలు మరవకండి</u>** రెండవ కార్యక్రమము ఏంటి మనది? భారతీయ వేద సంస్కృతి పునర్జాగరణ. మళ్ళీ ఆ వేద సంస్కృతి బయటికి రావాటానికి మొట్టమొదటి స్టెప్ ఏంటి అంటే త్రికాల సంధ్యా వందనము. త్రికాల సంధ్యా వందనవము దానికి తగినటువంటి యజ్ఞములు జరగకపోతే వేదముల యొక్క సముద్ధరణ జరుగదు. అందుచేత మనకి చేతనైనంత మనము చేస్తున్నాము. రెండు విషయములు ఇంకా మీరు గుర్తుంచుకోండి. సంధ్యా వందనమునకు మనము ఇంకా పరిపూర్ణమైనటువంటి రూపురేఖలు ఇవ్వలేదు. ఇవ్వాలి దానికి. నేను మీకు ప్రామిస్ చెశాను గాని చేతకావటంలేదు అది ఇంకా చేయ్యాలి. ఏమి ప్రామిస్ చేశాను? గణపతి దాని తరువాత ధ్యానము మీతో కలిపి చేస్తా నన్న కుదరటం లేదు.

కాని త్రికాల సంధ్యా వందనము ఏదో విధముగా చేయటం మొదలెట్టండి. మ్యాజిక్‌లు ఎలా జరుగుతాయో దానిని మినిమం కండీషన్స్ ఏమి చెప్పకున్నాము. త్రికాల సంధ్యా వందనానికి, గాయిత్రి మంత్ర జపము చాలా ముఖ్యము. కనుక మినిమం మనము పది సార్లు గాయిత్రి మంత్ర జపము ముందు చేస్తాము. అందుచేత సాధారణముగా నాకు చేతవచ్చినట్లే పది సార్లు గాయిత్రి మంత్ర జపము చేసుకోవటము అలవాటు చేసుకున్నాను నేను మొదటి నుంచి. ఆది. మొదలు అయినప్పటినుంచి త్రికాల సంధ్యా వందనము ఎప్పడైతే బిగిన్ అయినదో. శ్రావణ పౌర్ణమికి ఎప్పుడో దీక్ష ఇచ్చాం కదా అప్పటినుంచి ఇవాళే మిస్ అయ్యాను. అనేక కారణాలు చాలా చికాకు ల వల్ల, కాలేజికి వెళ్ళాను. మా హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ రామకృష్ణా గాయిత్రిమంత్రము వింటావా అన్నాడు. కాలేజిలో అది ఏంటి అన్నాను. బొంబే నుంచి తీసుకువచ్చాను పెట్టు విందాం అన్నాడు. ఎలాగా ఆమ్యాజిక్‌లు జరుగుతాయో మీరు కరక్ట్‌గా వుంటే అది నేనుచెప్పేది. ఉన్నామా లేదా అని దీనిని బట్టి తెలుస్తుంది. మనము మానివేసినా అది మానసీయదు. నిన్ను గురువు ఇంకా చావగొట్టి చెవులు మూస్తాడు అని 35 నిమిషములునీవు అక్యాసెట్ వినిపించినాడు. తరువాత అయనకి చెప్పాను. ఇదయ్యా జరిగినది. నీవునిజముగా హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంటు అనిపించుకున్నావు. కాని ఎలాజరుగుతాయో చూడండి ఆ ఆశ్చర్యాలు అందరికి నా ఒక్కడికే కాదు. లేకపోతే ఈ ఆర్తి ఎందుకు వుంటుంది. కాని ఇంతజరిగినా కూడ ఆత్రికాలసంధ్యా వందనము యొక్క ఎఫెక్ట్ మనకు అర్ధముకావటంలేదు. కావలసినటువంటి పద్ధతిలో దానిని లైన్‌లో పెట్టుకోలేదు. ఎలా చేసినా అది కరక్ట్. ఆ ట్రింకి కావలసింది ఏంటి అంటే నీళ్ళద్వారా అర్ఘ్యప్రధానాలు గాయత్రిమంత్రజపము.

<u>**సంధ్యావందనానికి వెన్నుపూస:**</u> త్రికాల సంధ్యావందనానికి గాయత్రిమంత్రజపము, అర్ఘ్యము ముఖ్యము మిగతావి అంతా కూడ ఎంత కరక్ట్‌గా చేసుకుంటే మీకు అంత మంచిది అందులో వున్న మంత్రములన్నీ . అందుచేత దానిని స్ట్రీమ్ లైను చేద్దామా తొందరగా. ఎంత తొందరగా మీరు సహకరించకలిగితే మీకు అవగాహన అయితే అందులో వున్న ప్రతి మంత్రానికి కూడా ఏమిచెప్పాను మీకు ఋషి, దేవతా చందస్సు అవి తెలియాలి. వినియోగ



మంత్రాలు అని పేరు దీనికి. అంటే ఆమంత్రానికి ముందు విని యోగమంత్రము వుండాలి దానికి. అది వెతకమని చెప్పాను. తరువాతత్రికాల సంధ్యావందనంతో పాటు వేదముల యొక్క పునర్ జాగరణకు చాలా అవసరము అయింది ఏంటి అంటే మీ శరీరము. మీ శరీరము ఋగ్వేదము. వేదములను గురించి ఎక్కడికో పోయి మీరు వెతుక్కోవద్దు. ఓం నుంచి వేదములు అన్ని పుట్టుకొస్తాయి. ఓం నుంచి పుట్టుకొచ్చినటువంటి ఆ వేదములు అన్నీ కూడా ఇంకొక మంత్రముగా మారుతాయి.

**" అగ్ని మీళే పురోహితమ్ యజ్ఞస్య దేవ మృత్విజమ్ హోతారమ్ రత్న ధాతమమ్".** అంటే వేద విజ్ఞానం ఏమి చెబుతుంది. మీకు ప్రకృతి యొక్క నియమాలు తెలిస్తే అన్ని రత్నములు నీకే వస్తాయి. భౌతిక జగత్తులో ఉన్న అటువంటి రత్నములు ఆధ్యాత్మికతలో ఉన్న టువంటి రత్నములు ఎక్కడ ఎక్కడ ఉన్నవో అవి అన్ని కూడా " హోతారమ్ రత్న ధాతమమ్" ఇంక అక్కడ నుంచి ఋగ్వేదములోని 192 సూక్తములు 10 మండలములు డెవలప్ అయిపోతాయి. ఎక్కడనుంచి డెవలప్ అవుతాయి? మళ్ళీ ఆ మౌనంలోనుంచే ఓం --- ఆ శూన్యములో కూర్చుంటున్నారే ఆ పరమేవ్యోమన్ లో నుంచి వస్తాయి. మొత్తము ఋగ్వేదము ఆ పరమేవ్యోమన్‌లో నుంచి వచ్చిందే. మీ శరీరము కూడా తల్లి యొక్క గర్భములో ఖాళీ ప్రదేశములోనేగా ఇదంతా గ్రోత్ అయ్యేది. ఆ గ్రో ఆ పరమేవ్యోమన్ లో గ్రో అయినటువంటి ఈ శరీరము ఋగ్వేద స్వరూపమే అని మనము గుర్తుంచుకోవాలి. ఋగ్వేదములోని 192 సూక్తములు శిరస్సు నుండి కాలి వరకు వ్యాపించి ఉన్నాయి. అందుచే **వేదమూర్తి తపోనిష్ఠ, శ్రీరామ శర్మ ఆచార్య** గారి శిష్యులమైనటువంటి మనము ఆయన ఒక్కడే వేదమూర్తి కాదు. నువ్వు కూడా అన్నది గుర్తించాలి. ఆయన దర్శించ గలిగాడు దానిని మనము ఇంకా దర్శించటానికి ప్రయత్నము చేస్తూ కరక్ట్ లైన్‌లో ఉన్నాము. " **ఓం తస్య వాచకః ప్రణవః**" ఆ ప్రణవము నుంచి" **అగ్ని మీళే పురోహితమ్ యజ్ఞస్య దేవ మృత్విజమ్ హోతారమ్ రత్న ధాతమమ్**" అనేటటువంటి సూక్తము ఎలా వచ్చిందో ఆ వెనకాతల చెప్పబడి వుంది. దానిని చాలా జాగ్రత్తగా స్టడీ చెయ్యండి. అది అర్థము అయిపోతే శరీరము యొక్క

నిర్మాణము అర్థము అయిపోతుంది. దీనినే మనము అకల్ట్ అనాటమీలో చాలా జాగ్రత్తగా చదువుకోవాలి. ఎత్రీ సండే జరిగే క్లాసులలో దీనినే నేను చెబుతుంటాను. మిగతా ఆరు రోజులు మీరు చదవండి. ఏమిటి మనము నేర్చుకోవలసినది? ఋగ్వేదము యొక్క మొత్తము శరీర నిర్మాణానికి కావలసినటువంటి సంబంధం, ఈ సంబంధం చెప్పటంలో శ్రీ చక్రము, శ్రీచక్రము నుంచి మనము డెవలప్ చేసుకున్నటువంటి మహా కాల చక్రవర్తి యంత్రము చాలా బాగా పనిచేస్తుంది. ఎలా పని చేస్తుంది ?

ఓం నుంచి హ్రీం, శ్రీం, క్లీం మూడు బీజాక్షరాలకు వెనకాలనున్నటువంటి శక్తిధారలు సౌందర్యలహరిలో చెప్పినటువంటి మూడు మంత్రాలు ఒకటే.--

**శివశక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుమ్**
**నచేదేవం దేవో నఖలు కుశలః స్పన్దితుమపి**
**అతస్త్వామారాధ్యాం హరిహర విరించాదిభిరపి**
**ప్రణంతుంస్తోతుంవా కథ మకృత పుణ్యః ప్రభవతి.**

ఇది క్లీం అనేటటువంటి శక్తి బీజము యొక్క వివరణ. క్లీం అనేది శక్తి బీజం అని మన కందరికి తెలుసుగదా మహాకాళి బీజము కృష్ణుడి యొక్క బీజ మంత్రము. కాని ఈ క్లీం అనేటటువంటి మంత్రం పదార్థము దాని అంతట పని చేయదు. దానికి వెనకాతల ఏమి ఉండాలి. శివుడు ఉండాలి. శాంత స్థితి ఉండాలి. **"శివ శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుమ్ నచే దేవం దేవో నఖలు కుశలః స్పన్దితుమపి...........".** మొట్ట మొదటి ఈ క్లీం బీజ సాధనలో శ్రీం బీజ సాధన హ్రీం బీజసాధన ఏ ఉద్దేశ్యంతో ఇప్పుడు నేను చెబుతున్నాను. ఋగ్వేదము యొక్క బహిర్గమనము. మన శరీరము బహిర్గమనము. ఎలాగా మన శరీరము ఉత్పత్తి అయినదో తెలుసుకోవడానికి ఈ శ్లోకాలు బేసిస్.

<u>**సౌందర్యలహరికి బేసిస్**</u> సౌందర్యలహరి ఏంటి అక్కడ బేసిస్ చెబుతున్నాడు. ఏది అయినా గూడా నీవు స్పందించగలిగావు, అంటే నీవు చేయగలిగావు అంటే దానికి కారణము ఆ మౌనము. **పరమేవ్యోమన్** అది వుంది కనుక ఆ **పరమే వ్యోమన్** లో నీవు ఎక్కడ తప్పు చేస్తున్నావు అంటే ఎక్కడ వేదములు



భ్రష్టుపట్టినాయి అంటే వేదములు ఉచ్చారణ చేయకూడదు అనేటటువంటి దాని వలన, ఈ మౌనంలో ఉండి నీవు స్పందించడం లేదు. **" యతీనాం బ్రహ్మ భవతి సారథిః "** అతని యొక్క సారథ్యం మనం ఒప్పుకోవడంలేదు. పిచ్చివాళ్ళ సారథ్యం ఒప్పుకొంటున్నాము. అనేక సార్లు ఎవరి శక్తి వలన అయితే సత్యసాయిలాంటి వాళ్ళు కూడా ఇంతమందిని తన కాళ్ళ మీద పడవేసుకోగలుగుతున్నారో ఆ శక్తి మీలోనూ ఉంది. అది ఎక్కడి నుంచి పట్టుకోగలము. ఓం నుంచి వేదములు అన్నీ పుట్టుకొస్తాయి. అది ఎక్కడనుంచి పట్టుకోగలము, ఓం,, నీవు మాట్లాడకుండా, ఏమీ చేయకుండా ఉంటే అదే **పరమేవ్యోమన్**. నీవు గందరగోళం పడుతున్నావు, ఆశ్రమానికి కనుక వస్తే నీవు వస్తే పరమేవ్యోమన్ లోనే ఉండు, మాట్లాడకు. ఖచ్చితంగా ఆ రూల్ పాటించండి. మీరు సాధన ఇక్కడ చేయండి. లెక్చర్లు ఎందుకు అందుకే ప్రొద్దున, సాయంత్రం అరగంటే మాట్లాడతాను అన్నది.

<u>**శ్రీ శక్తి పాద ధూళి**</u> అందుచేత

**తనీయాంసం పాంసుం తవచరణ పంకేరుహ భవం**
**విరించి సంచిన్వనే విరచయతి లోకానవికలమ్**
**వహత్యేనం శౌరిః కథమపి సహస్రేణ శిరసాం**
**హరః సంక్షుద్యైనం భజతి భస్మో ద్ధూళన విధిమ్ ॥**

ముందు శ్లోకంలో ఏం చెప్పుకున్నాం. క్లీం అనేటటువంటి బీజమంత్రములో విరించి విష్ణువు, శివుడు కూడా ఆశాంత స్థితి యొక్క ఆ గురుపాదుకుల యొక్క **"సః పూర్వేషా మపిగురుః కాలేనానవచ్ఛేదాత్"** ఆ గురుపాదుకుల ఆ ధూళి కణముతో విరించి, బ్రహ్మ స్పందించినారు. వాళ్ళని గూడా పట్టుకోలా, ధూళికణమును సంపాదించుకున్నాడు బ్రహ్మ. (సంచిన్ వన్). అంటే అర్థం అయిందిగా ధూళికణమును పట్టుకుని తీసుకునివచ్చాడు. తీసుకునివచ్చాక ఏం చేశాడు? విరచయతి లో కా నవికలమ్" సృష్టించాడు. **అవకుండా 24 గంటలు 365 రోజులు నాన్ స్టాప్‌గా వర్క్ చేస్తున్నా పూర్తికావడంలా, అందుకే నేను ఏమి చెబుతున్నాను మీరు అక్కడ ఉండి ఆ క్షణమే పనులు జరగక పోతే మీరు ఇంకా ఆ కణాన్ని పట్టుకోలేరు. ఒక్క కణాన్ని పట్టుకుని బ్రహ్మ అంతా**

పని చేయగలిగితే మనము ఆయన్నే పట్టుకుంటున్నాముగా డైరెక్టుగా. అందుకని దేవతలు గూడా మానవ శరీరము కావాలి అని కోరుకునేది, వాళ్ళు ఇక్కడకు వస్తే తప్ప అవి పట్టుకోలేరు. కాని ఏం చేయగలుగుతున్నాం, క్లేశ, కర్మ, విపాక, **ఆశయైః రపరామృష్టః పురుష విశేషః ఈశ్వరః** పాపము ఆ ఈశ్వరుడు కూడా మనకి కనిపించటము లేదు. ఒక్కక్షణముతో విరించి చేయగలిగితే మనము ఎందుకు చేయలేకపోతున్నాము. అక్కడ లింక్ దొరకడం లేదు. మనుష్యుల మీద ఆధారపడుతున్నాము. ఇవ్వాళే నాకు ఒక ఫోన్ వచ్చింది. మాష్టారు మీరు చెప్పినటువంటి ఒక ప్రాజెక్ట్ కి ఒక 77 లక్షలు అవుతుంది. ఎలా? ఏం అర్థం అయ్యింది నేను చెప్పినది మీకు ఆ మౌన స్థితి వుంటే ఎలా అనే ప్రశ్న రాదు. మరి ఏం చేయాలి వున్న దానితో స్టార్ట్ చేయాలి. జేబులో నయా పైసా ఉండదు, ఎలా చేసారు! ఆయన అప్పుచేసి మొదలెట్టి నీవు ఆ మానసిక స్థితిలో వుండగలిగితే, చేయగలిగితే అలా అలా పూర్తి అవుతుంది. ఇక్కడే చూసారు కదా మనము 12 ఇటుకలతో మొట్టమొదట కుర్చున్నట్టు గుర్తు. ఆ స్థితిలోనే వుండి పని చేయండి. **"యోగస్థః కురు కర్మాణి"** చెదర కాకండి, అక్కడ నుంచి మరల. **"---రథం స్థాపయ మేచ్యుత"**. అచ్యుతా స్థితి లేనటువంటివాడు ఎప్పుడు ఆ స్థితిలోనే వుండగలిగేవాడు. అందుచేత **" --విరించి పంచివ్వన్ విరచయతి లోకానవికలన్ వహాత్యేనం శౌరిః కథమపి సహాక్షేణ శిరసాం---"** అందుచేత విష్ణువు ఏం చేస్తున్నాడు, అక్కడ వాడిని పట్టుకున్నాడు పరిపాలన చేస్తున్నాడు. శివుడు ఏమి చేస్తున్నాడు? **" హరః సంక్షుభ్యైనం భజతిభసితోద్ధూళనవిధిమ్"**. శివుడు ఏమి చేయగలుగుతున్నాడు, మొత్తము లయము చేయగలుగుతున్నాడు, అందుచేత లయకారకమైనటువంటి శక్తి, సృజనాత్మక మైనటువంటి శక్తి పరిపాలనా శక్తి, ఈ శక్తులు అన్ని కూడా దేనివలన వస్తాయి, ఓం --

**ఓం శ్రీ మాతా శ్రీ మహారాజ్ఞీ శ్రీమత్సింహాసనేశ్వరీ**
**చిదగ్ని కుండ సంభూత దేవ కార్య సముద్యతా.**
**శ్రీ శివా శివశక్త్యైక్య రూపిణీ లలితాంబికా ఓం**
**ఓం శాంతి శాంతి శాంతిః**



## భూమి మీద స్వర్గం రావాలంటే మీచేతనత్వం నిశ్శబ్దంలోకి ప్రవేశించాలి

భూమి మీద స్వర్గావతరణ అనగా మనం అమరులుగా మారటము ప్రధానలక్ష్యము. మీరు స్వర్గములోకి వెళ్ళి ఉండరు, మీరు ఎక్కడ ఉంటే అక్కడ స్వర్గముంటుంది. ఇది చాలా జ్ఞప్తికి ఉంచుకొనవలసిన విషయము. స్వర్గంగా ఎలా మారుతుంది? మీరు మౌనంగా ఉంటే నిశ్శబ్దము. కాని ఎలాంటి నిశ్శబ్దము, చేతకాని నిశ్శబ్దము కాదు, చేతనయిన నిశ్శబ్దము, "ఓం" ఆ మౌనములో సక్రియత. ఐస్ తయారయేది గమనించినట్లయితే ఆ నీటి కణాలు వాటంతటవే కరెక్టుగా ఐస్ యొక్క రూపు రేఖలను దాలుస్తాయి. బల్లబరిస్తే ప్రతి ఐస్ క్యూబ్ ఒకేలాగుంటుంది. అంటే అర్థము ఏమిటి. ఆ ఆకృతి "పరమేవ్యోమన్" ఆకాశంలో ఉంది. దానికి అనుగుణ్యమైనటువంటి పరిస్థితులు కల్పించినపుడు అది రూపు దాలుస్తుంది. ఫ్రిజ్ లోనుంచి చల్లని నీళ్ళ బాటిల్ తీస్తాము. గ్లాస్ మీద ఏమి తయారవుతుందో చూస్తారు కదా! నీళ్ళు. ఆ నీళ్ళు ఎక్కడ వున్నాయి ఆకాశంలో వున్నాయి. మనకంటికి కనిపించటంలేదు. దానికి అనుగుణ్యమైనటువంటి స్థిరత్వము, చల్లదనము "పరమేవ్యోమన్"లో ఉన్నటువంటి వాటిబిందువులు ఆ గ్లాస్ మీదకు ఆకర్షితమైతున్నాయి. ఇక్కడే ఉన్నాయి. కాని ఎక్కడికి వస్తున్నాయి. గ్లాస్ మీదకు వస్తున్నాయి. అలాగే మీరు "ఓం" మౌనం అయిపోయినప్పుడు ఆ "పరమేవ్యోమన్" లో వున్నటువంటి అనంతమైనశక్తి మీ దగ్గరకు రావాలి, వస్తుంది కూడ. అది ప్రకృతి నియమము అది మీరు రావద్దు అన్నా వూరుకోదు, కాని దానికి మీ మానసిక సహకారం కావాలి.

## వాస్తు,జ్యోతిష్యానికి ప్రాముఖ్యత నిచ్చిన అవధూతలు

మీకు తెలియాలి అది **"యస్తన్నవేదా కిం ఋచా కరిష్యతి"** ఇది మీకు తెలియకపోతే అది అడుగుతుంది మిమ్మల్ని ప్రశ్న, అనంతమైన శక్తి వుంది, ఆరోగ్యముంది, సంపదలున్నాయి. సర్వజ్ఞత్వముంది, సర్వసమర్థతవుంది. ప్రతి ఒక్కక్కరికి, అది ఒక్క ఋషులకే కాదు, మానవ శరీరంలో ఎవరు ఉన్నాకూడా వాడికి ఈ శక్తి వుంది. కాని శక్తి ఉపయోగించుకొనేటటువంటి భక్తులకి, శక్తిని ఉపయోగించుకొనే

గురువులయొక్క జీవిత చరిత్రలు చూడండి ఎలా వుందో! ఆ జీవిత చరిత్రలో. వెంకయ్య స్వామి వాస్తుకి ఎంత ప్రాముఖ్యత ఇచ్చేవాడో మీకు ఆయన కథలలో తెలుస్తుంది. "అవధూతలు ఇలా" అనేటటువంటి పుస్తకం చదివితే తెలుస్తుంది మీకు. జ్యోతిష్యానికి ఎంత ప్రాముఖ్యత ఇచ్చాడో తెలుస్తుంది. గురువులందరూ కూడా ఆ విద్యకు ప్రాముఖ్యత ఇచ్చారు. ఆ విద్యను మీరు ఈ మూడునెలలలో నేర్చుకోవాలి.

<u>ప్రజ్ఞానఘనస్థితి</u> : మీ తీవ్రత అలా వుండాలి. కర్ఫ్యూ ఒకసారి వచ్చింది బెనారస్ లో. ఒకరోజు, రెండురోజులు అయింది. ఇన్‌డిఫెనెట్ కర్ఫ్యూ, ప్రక్కనే లైబ్రరీకి వెళ్ళాను. ఇంటి ప్రక్కనే గోడదూకి వెళ్తే లైబ్రరీ. కర్ఫ్యూ కదా లైబ్రరీలో ఇరుక్కుపోయాను. అందుచేత భోజనాలు మా ఇంట్లోనే, మరి లైబ్రేరియన్ ఏమి చేయగలడు? వేగజైన్లు, పుస్తకాలు అవీ ఇవ్వగలడు. కర్ఫ్యూవుంటే మీరు లైబ్రరీకి ఎలా వెళ్ళారని అడగకండి. గోడదూకి వెళ్ళేను. అక్కడ ఆస్ట్రాలజి నేను నేర్చుకున్నాను ఖచ్చితంగా ఐదు రోజులలో. అది నేను అయిదు రోజులలో నేర్చుకుంది మీరు అయిదు వారాలలో ఎందుకు నేర్చుకోలేరు చెప్పేవాడిని నేను ఉండగా? ప్రశ్న ఏమిటి అంటే ఆ తీవ్రత పరమేవ్యోమన్ నుంచి రావాలి. అలా మీరు ఘనీభవించాలి," ప్రజ్ఞాన ఘన" ఈ పేరేమిటంటే ప్రజ్ఞానము ఘనీభవించాడుట. ఉన్న ప్రజ్ఞపోవటముకాదు. ఇప్పుడు అధ్యాత్మికత అంటే మనుష్యులకు ఎందుకు భయమేస్తున్నట్లు, వాళ్ళు చాలకాని దద్దమ్మల్లా తయారవుతారేమోనని జీవితానికి ఎందుకూ పనికిరాకుండా పోతారేమోనని, అలాగే తయారైనారుగా అందరూ. ఈ కాషాయాంబరధారులను చూస్తే మీకేమనిపిస్తుంది? వాళ్ళ కాషాయ బట్టల మీద గౌరవమయితే ఇప్పటికీ ఉంది. కాని వాళ్ళ మీద గురుత్వము కలగదు. గురుత్వ మనేది జ్ఞానం వల్ల వస్తుంది. జ్ఞానం లేక పోతే వాడు కేవలం కాషాయ బట్టలు వేసుకొని కృష్ణా. కృష్ణా అంటే గురుత్వము రాదు, దేని వల్ల వస్తుంది. అది ప్రజ్ఞానఘన .అంటే చెప్పిన ఉదాహరణ అర్థం చేసుకోండి. ఫ్రిజ్‌లోంచి ఐస్ వాటర్ తీసుకొని మీచేతిలో పట్టుకుంటే చుట్టూరా ఉన్న నీటి కణాలు ఆ గ్లాస్ మీద బిందువులుగా ఏర్పడతాయి. అలాగేమీరు "ఓం" అనే సరికి జ్ఞానము మీదగ్గరకు



పరిగెట్టుకు రావాలి. "తత్రనిరతిశయం సార్వజ్ఞబీజం" గ్యారంటీ అంటున్నాడు పాతంజలి మహర్షి. మీకు కూడ చాలా మందికి అనుభవముంటుంది. మాట్లాడుకుంటారు మీరు గురువుగారి గురించి దాని గురించి. మీకు తెలీకుండానే కొత్త కొత్త ఎగ్జాంపుల్స్ వస్తాయి. అరే వాటి గురించి ఎప్పుడు ఆలోచించలేదే అనుకుంటారు. అదే "సార్వజ్ఞ బీజం". మీరు డిస్కస్ చేసుకోవాలి. సబ్జెక్ట్ మథించాలి, ఆలోచించాలి. "స్వాధ్యాయాన్ మాత్రమధా" తపస్సు, స్వాధ్యాయము ఆ పాయింట్ మీరు చాలా జాగ్రత్తగా పట్టుకోండి. మీరు అందుకే రేపటి నుంచి నేను కూడా మీతో ధ్యానానికి కూర్చుందామనుకుంటున్నాను కొంచెం హెల్త్ సహకరిస్తే. సహకరించకపోయినా కూర్చుందామనుకుంటున్నాను. అందుచేత మీ సంధ్యా వందనము అయిపోగానే లోపలికి తొంగి చూస్తే వస్తాను .

<u>ప్రజ్ఞానఘనులుగా మారే ప్రయత్నం</u>: మన ప్రయత్నమేమిటి ప్రజ్ఞానఘనులమవ్వాలి . "ఋచో అక్షరే పరమేవ్యోమన్". ఋషులందరు చెప్పేదేమిటంటే ఈ జ్ఞానమును నిశ్శబ్దములోనించే పొందుచున్నాము అని . "మంత్రబ్రాహ్మణయోః వేద నామధేయమ్" మంత్రము అంటే శబ్దము , బ్రాహ్మణము అంటే మౌనము, శబ్దములోంచి నిశ్శబ్దము, నిశ్శబ్దము లోంచి మౌనము దీని మీద మహర్షి కామెంట్రీ జాగ్రత్తగా గమనించండి క్లాస్ అయిన తరువాత "ఓం" లోంచి

"అగ్ని మీళే పురోహితమ్ యజ్ఞస్య
దేవమృత్విజం హోతారమ్ రత్న ధాతమమ్".

ఎలాగ ఆ మౌనంలోంచి వచ్చిందో ఇంక అక్కడి నుంచి తొమ్మిది ఋక్కులతో అగ్ని సూక్తం మొదలవుతుంది ఋగ్వేదంలో . కాని ఆ ఋగ్వేదం ఏమిటి నీ శరీరం, నీ శరీరమే ఋగ్వేదం.

<u>గురువు ఉచ్చారణ మాత్రమే నేర్పగలడు. తీవ్రత మీది</u> :

ఋగ్వేదంలోని ప్రతి అక్షరము ఏదో ఒక కణాన్ని స్పృశిస్తుంది. దాన్ని పట్టుకోండి. దాన్ని పట్టుకోవటానికి ఆ వేద మంత్రాలు మీరు చదవక్కర్లేదు. చదివితే ఏ అంటే

ఇది, బి అంటే ఇది, సి అంటే ఇది అని చెప్పేస్తే మీరు అక్షరాలు కూడబలికటం నేర్చుకోవాలి. మనమే చేసుకోవాలి. ఏ గురువు మీకు దాన్ని నేర్పలేడు. ఉచ్ఛారణా విధానం నేర్పుతాడు. క్యాట్ అని, ర్యాట్ అని దాన్ని పట్టుకొని మీరేం చేయాలి ఇంక మీ ఇష్టం ఎంత స్వాధ్యాయము వసరించగలిగితే అంత ఎఫెక్ట్ ఇస్తుంది. టెక్నిక్ ఏమిటి అంటే ఇక్కడ రాసి ఉన్నవి చదువుకుంటూ ఉండటమే. రిపీటెడ్‌గా దాన్ని చెప్పుకుంటూ ఉంటే వస్తుంది. మాక్లాస్‌లో డిస్కషన్ వస్తే కెమిస్ట్రీ ప్రాక్టికల్స్ వాళ్ళకి అర్థం కాకపోయినా ముందు బట్టీ కొట్టించేస్తాము. బట్టీపడతారు, తరువాత క్లాస్‌కి వచ్చేస్తారు. ముందు మీరు బట్టీ కొట్టాలి. ఇక్కడ రాసిందేకాదు( ఇక్కడ వ్రాసింది - సంస్కార మండపములో, యజ్ఞశాలలో, పతంజలి యోగసూత్రాలు భగవద్గీత శ్లోకాలు బ్యానర్లు వ్రాసి చుట్టూకట్టారు.వాటిని బట్టీ కొట్టమన్నారు.) ఇవన్నీ ఎక్కడనుంచి పుట్టుకొస్తున్నాయి "ఓం" నుంచి. ఆ మౌనమూ- డైనమిక్ సైలెన్స్- మౌనము కాదది- నీళ్ళు ఫ్రిజ్‌లోంచి బయటకు తీసారు, గ్లాసు చుట్టూ టకటక బిందువులు ఎంత త్వరగా వస్తాయి. అంత త్వరగా జ్ఞానము మీకు ప్రతిబింబిస్తుంది. **"తీవ్రసంవేగానామాసన్నః"** మీరు నిరంతరము ఆ మానసిక స్థితిని తెచ్చుకోవాలి. ఆ మానసిక స్థితి తెచ్చుకోవాటానికి మీరు ఇక్కడ మౌనంగా ఉండండి. ఇప్పుడు మౌనంగా ఉంటే ఆ సంధ్యాసమయంలో సహజంగా మౌనంగా ఉండగలరు. అప్పుడు ఉండగలమా మాష్టారూ? ఉండలేవు. నీవు ప్రయత్నించేసరికి ఘడియ దాటిపోతుంది. ఇంకనుంచి ఇక్కడ యజ్ఞశాలలో, దేవాలయంలో మాట్లడకండి. మాట్లాడకండి ఆ సీరియస్‌నెస్ రావటంలేదు. మళ్ళీ నేను అడిగేంతవరకు కాకుండా ఆ నోట్ బుక్ మీరు వ్రాసిన నోట్స్ నాకు చూపిస్తుండండి, మళ్ళీ ఆదివారం వరకు, నేను అడిగేంత వరకు కాకుండా రాసింది, చూపిస్తే నేను చెపుతా .అమ్మో రాసింది చూపితే చెపుతారేమోనని భయం మీకు వద్దు నేర్చుకోండి . ఈ మూడు నెలల తరువాత మీకు చాలా సార్లు చెప్పాను, చాలా చాలా దూరమయి పోవలసివస్తుంది కారణం పని వత్తిడి వల్ల దూరమయిపోవాలనిగాదు. ఈ పని వత్తిడి వల్ల ఈటైం లోపల నేను చెప్పదలచుకున్నదే చెప్తాను .



<u>**మూడు రోజాలలోనే రిసెర్చ్**</u>: మీ శరీరములో టైం జోన్స్ ఉన్నాయి. మేషరాశి నుంచి మీనరాశి వరకు .ఆంధ్రప్రదేశ్ టైం జోన్ ఉంది. మహారాష్ట్రా టైం జోన్ ఉంది. ఎక్కడ నుంచి ఉంటుంది? ఆ ద్వాదశరాశులే ఆఖరికి మీలో ఉండే ఆ డి.ఎన్.ఏ లో కూడా ఆ ద్వాదశరాశులే ఉంటాయి.

**"అణోరణీయాన్ మహతో మహీయాన్"** అందుచేత చాలా తొందరగా నేర్చుకోండి బట్టీకొట్టండి దాన్ని. అందుకోసం 15 నిమిషాలే చెప్పింది లాస్టు సండే (ఈటైమ్ జోన్స్ వివరాలకు సంబంధించిన చార్టు మొదటి పేజిలో ఇవ్వబడింది. పాఠకులు దాన్ని గమనించాలి. ) తరువాత నేను వచ్చేసరికి మీకు ఖచ్చితంగా వచ్చి ఉండాలి. ఎక్స్‌పర్‌మెంట్ చేద్దాము టెస్టు పెడదాం. స్లిప్ టెస్టు క్లాసు మొదలెట్టేముందు నేను చెప్పినదాంట్లో ప్రశ్నలు వేస్తాను. ఎక్స్ట్రా ఏమి అడగను ఇక్కడ ఎంత నేర్చుకున్నారో మాత్రం అర్థం అవుతుంది. చాలా ఫాస్ట్‌గా నేర్చుకోవాలి. పుస్తకాలు ఉన్నాయి. క్లాస్‌లాగా చదువుకోండి ఎంతమంది ఉన్నారని? వంద మంది ఉన్నా ఒకే పుస్తకముతో చదువుకోవచ్చు. ఒకళ్ళు చదువుతుంటే మిగతా వాళ్ళు వినవచ్చు అది. అక్కడ మౌనం బ్రేక్ అవదని చెప్పున్నా కదా. అది ఇక్కడ చేసుకోవచ్చు, దేవాలయంలో మాత్రం చేసుకోకండి. స్వాధాయమునకు , సంస్కారశాల బెస్ట్. ఏ టైమ్ మీ ఇష్టం అర్ధరాత్రి పన్నెండు కి చేసుకోండి ఎవరొద్దన్నారు? కాని చేసుకోండి. అందుచేత **"తత్రనిరతిశయం సార్వజ్ఞ బీజం"**. ఆ సార్వజ్ఞబీజం చాలా తొందరగా నేర్చుకోవచ్చు . నా జీవితంలోనే ఆ సంఘటనలు ఒక్కొక్క సబ్జక్టు రెండు, మూడు రోజాలలో నేర్చుకొని రిసెర్చ్ చేసిన రోజులు ఉన్నాయి. ఎకానామిక్స్‌లో ఎంఫిల్ చేస్తున్న స్టూడెంట్ ఒకతను వచ్చాడు నేను రిసెర్చ్ చేస్తున్నప్పుడు. కొన్ని పరిస్థితుల వల్ల మూడురోజులలో వెళ్ళి పోవాలి అతను. ఉద్యోగం వచ్చింది థిసిస్ పూర్తి చేయాలి గైడు వదలడు. ఎలా పూర్తి చేస్తాడు మూడురోజులలో చేయాలి. అర్జెంట్ బట్టీ పనిచేయలేదు వాడు. ఎప్పుడూ వున్న కథ అదే కదా! రామకృష్ణా మూడురోజులలో సబ్‌మిట్ చేయ్యాలి,ఎలా? ఎకనామిక్స్ నాకేమి వచ్చు, ఎంఫిల్ అంటే ఎం.ఏ తర్వాత రెండున్నర సంవత్సరాల్లో చెయ్యాలి.కాని రెండున్నర రోజాలలో అయిపోయింది. సబ్‌మిట్ చేశాడు. వెళ్ళిపోయాడు, చేయొచ్చు **"తత్ర నిరతి**

శయం సర్వజ్ఞ బీజం" ఖచ్చితంగా నేర్చుకోవచ్చు. అక్కడ నా గొప్పతనం, మీ గొప్పతనం, వాడి గొప్పతనం కాదక్కడ, శక్తి గొప్పతనం. స్విచ్ వేస్తే వెలుతురు వచ్చిందే అరె అని ఆశ్చర్యపోతే ఎట్లా, రాకపోతే ఆశ్చర్యపోవాలి. అలా చాలా మ్యాజిక్‌లు జరుగుతాయి. గురుదేవులు ఎప్పుడు చెవుతుంటారు కదా, నన్ను నడుస్తున్న ఎన్‌సైక్లోపీడియా అనేవారని. ఆయన కథలు చదివి ఊరుకోవడం కాదు, నేర్చుకోండి, నేర్చుతూ పోతాను. మెల్లమెల్లగా చేసుకుంటూ పోతాను.

## సద్గురు స్పర్శలో జ్ఞానగంగ అవతరణ గమనించండి

మీరు ధ్యానాన్ని కొనసాగిస్తుంటే మీకు ఆ జ్ఞానమొస్తుంది. నాకంటే తొందరగా వస్తుంది. నాకన్నా ఎక్కువ నేను, మీ దగ్గర స్థిమితంగా ఉంటుంది. అజ్ఞానం ప్లస్ అన్నిటికంటే గొప్పదేమిటంటే మీరు 2000 కు ముందు నేర్చుకుంటారు. నేను అనవసరంగా 1950 లోనే నేర్చుకున్నా. అందుచేత మీరు ఎక్కువ అదృష్టవంతులు, కరక్టు సమయమునకు నేర్చుకోవలసిది నేర్చుకుంటున్నారు. "ఓం" ఆ జ్ఞానఅవతరణ, ఆ జ్ఞాన గంగ యొక్క అవతరణ ఫీలింగ్ మీకుండాలి, ఇది చేస్తున్నప్పుడు. రిపీటెడ్‌గా అది గుర్తుంచుకోండి. ధ్యానము చేస్తున్నప్పుడు ఉత్తినే కూర్చోకండి. ఏ జపం చేయవద్దు. మీరు జపం చేస్తే ఈ ధ్యానం యొక్క పేరు వృథా, సమర్థ సద్గురుస్పర్శ ఆయన ఇవ్వాలి. మీరు జపం చేస్తూ కూర్చుంటే ఆయన ముట్టుకున్నా మీకు తెలియదు. మీరు పూర్తిగా ఏ విధమైన జ్ఞానేంద్రియ, కర్మేంద్రియాల స్పందన లేకుండా ఉండిపోండి. 10 ని॥లు, 15 ని॥లు ప్రయత్నం అది. కాని అలా ఉండిపోతే జ్ఞానగంగ వస్తుంది, బయటనుంచి జ్ఞానం రాదు. లోపల నుంచే వచ్చే జ్ఞానమే అంతా. ఇప్పుడు సైన్స్ అంతా ఎక్కడ నుంచి వస్తుంది. పుస్తకాలలో ఉందా? ఒక్కొక్క సైంటిస్ట్ తనలో తాను దానిని గుర్తించాడు. పుస్తకాలలో రాశాడు, బాహ్య ప్రపంచంలో ఉంటే దానిని చూసి చేసేద్దురు కదా. బయట ఏం లేదు జ్ఞానం, అంతా మౌనంలో ఉంది. అది నేర్పండి పిల్లలకు. ఈ పనికి రాని చదువుల మీద పెట్టి, వాళ్ళని ఆత్మహత్య కు గురి చేస్తున్న ప్రబుద్ధులం మనం. వారిని నిరసించ చేస్తున్నటువంటి ప్రబుద్ధులం మనం. వద్దు, ఈ విద్య పనికి రాదు. పోతే పోయింది పో, వదులుకో పో అని చేప్పే ధైర్యం మీకుండాలి.



ఇంట్లో కూర్చోని చేస్తే ఇది మీకన్నా తొందరగా వస్తుంది, వాళ్ళ అదృష్టం వాళ్ళది. ఈ సమయంలో వున్నారు. విద్యార్థి దశలో వున్నారు, నేర్పండి వాళ్ళకు. ఈ విద్యనంతా నేర్పితే ఏమవుతుంది. నే చెప్పాను కదా? రేపు ఖచ్చితంగా ఇదే విద్య బోధపరచడానికి మనుష్యులు కావలసివచ్చినప్పుడు ఉపయోగపడుతుంది. అప్పుడు నేర్పుతామంటే మాష్టారు అప్పుడు చాలా ఆలస్యం అయిపోతుంది. అప్పుడు చాలా మంది మీతో పోటీకి వస్తారు, ఇప్పుడేమిటంటే ఇంకా చాలా మందికి తెలియడం లేదు, ఇంకా గందర గోళంలో వున్నారు. నా సందేహం ఏమిటంటే అది చాలా మందికి అర్థమైపోయిందేమోనని. కాని, నా ధైర్యమేమిటంటే బద్ధకం గదా, రేపు అంటాం కదా, ఆ రేపు అనడంలో ఆ అవకాశం మనం కొట్టేద్దామని. కాని మీరు కూడా ఇవాళ, రేపు అంటే మీకొస్తుంది ప్రమాదం, మీరు రేపు కాదు ఇవాళ నేర్చుకోండి. చాలా స్పష్టంగా " తత్ర నిరతి శయం సార్వజ్ఞ బీజం" అందరు మీ ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్ ఏమిటి, మీరు ఏమి చదువుకొని వచ్చారా ఏమీ అక్కరలేదు. మీకు వచ్చి వుంటే చాలు, వింటే వచ్చేస్తుంది అందరికి. కాని కష్టపడాలి, విన్నాక పుస్తకం చదవలేవు, చదవలేకపోతే ఇంకోళ్ళచే చదివించుకో. ఏదో ఒక పుస్తకం ముందు నేర్చుకో. ఏ పుస్తకం చెబుతున్నానో ఆ పుస్తకంలో ఫాలో అవ్వండి. కాని ఆ పుస్తకం మాత్రమే కాదు. దానికి సంబంధించినటువంటి అనేక పుస్తకాలు చదవండి. జ్యోతిష్యానికి సంబంధించినవి కొన్ని నారాయణరావు గారి వద్ద వున్నాయి. అవి ఉపయోగించుకోండి, లేని వాటి గురించి కాదు, కాని ఒక పుస్తకము అయిన తరువాత ఇంకో పుస్తకము, అన్ని పుస్తకములు కాదు. ఒక పుస్తకము పట్టుకున్నారు తెలుగులో ఉంది. ఒక రీడింగ్ ఇచ్చేయ్యండి. నవల పట్టుకున్నారు, ఒక్కరోజులోనే చదవడంలా రెండు, మూడు నవలలు, కొంచెం ఆ మానసిక స్థితి తెచ్చుకోండి. ఇంట్లోవద్దు, ఇక్కడ చదవండి. అర్థము చేసుకోండి, చెప్పాను కదా వచ్చి ఉపయోగించుకొండని కామన్ సెన్స్ ఉపయోగించుకోండి. వీలు లేనప్పుడు రమ్మనడం లేదు, బాధ్యతలు, కుటుంబ సభ్యులకు అవసరమున్నప్పుడు, బంధువులు వచ్చినప్పుడు పంచేస్తాం. తర్వాత ఖాళీ సమయం అంతా ఇక్కడ గడపండి. చదువుతూ గడపండి, మౌనంలో గడపండి. ఇక్కడ కాదు యజ్ఞశాలలో ఎక్కడ ఆసక్తి ఉంటే అక్కడ

గడపండి. మళ్లీ నేను చెబుతున్నాను. మీకు అన్నీ వచ్చేయాలని నేను అనుకోవడంలేదు, నేర్చుకోగలిగితే మంచిదే . యజ్ఞం నేర్చుకోండి. మొదట యజ్ఞ విధానం, దాని చుట్టూరా తిరగండి. సంస్కారాలు ఆసక్తి వుంటే అది నేర్చుకోండి. . కాని ఈ 3 నెలల 14 రోజులు ఇది తప్ప ఇంకో వ్యాపకం పెట్టుకోకండి. అంతా మర్చిపోండి. బాధ్యతగా చెయ్యగలిగింది చెయ్యండి. మీకు అర్థం కావడం లేదు, మౌనంగా కూర్చున్నారంటే మీకు ఏమీ అర్థం కాదు, " తత్ర నిరతి శయం సార్వజ్ఞ బీజం" జ్ఞానాని అంతటికి కేంద్ర బిందువుఅది. అక్కడికి మీరు ఎదగవచ్చు, దానిదే మంది. ఖచ్చితంగా ఎదగచ్చు.

<u>5 రోజులలోనే అద్భుత వైద్యము నేర్చుకొనే విధానము</u> :- నేను హోమియోపతిని మందు వారం, పది రోజుల్లో బలపతిరావు గారి దగ్గిర నేర్చుకున్నాను, విజయదశమి నవరాత్రులలో వెళ్ళాను ఆయన దగ్గిరకు. విజయదశమి అయిన మర్నాడు క్లినిక్ ఓపెన్ చేయాల్సివచ్చింది. అంటే ఎన్నాళ్ళయింది ఆయన దగ్గిర నేను నేర్చుకొని ఖచ్చితంగా పది రోజులు కాలేదు, నాకు గుర్తులేదు కాని వారం రోజుల్లో, 5 రోజుల్లో అయ్యింది. ఈ ఆర్,ఎస్, ఎస్ వింగ్ ఒకటుంది, గుర్తుకు రావటం లేదది భారతీయ వికాస యోజనా సమితి ,అనంతపురం వచ్చి ఆ ఏరియా లో క్లినిక్ పెడదామనుకున్నాను. మీరు ఎవరినైనా పంపిస్తారా అని అడిగారు చాలా మంది 5,6 ఏళ్ళుగా నేర్చుకుంటున్నారు, 5,6 రోజులుగా ఆయన నాకు నేర్పించారు. రామకృష్ణ వస్తాడని ఆయన అన్నారు.నాకు భయం, ఎందుకు భయం, ఏ పుస్తకం చదివినా, ఏ మందు చూసినా అది నాకే వర్తిస్తుందనిపించేది, ఆ లక్షణాలన్ని నాకున్నట్లనిపించేది. మొదట రోజు,రెండో రోజు, ఇంకా ఆయనేమి చెప్పాడు, రోజూ నా దగ్గిరకు వస్తున్న పేషెంట్ల మందులన్నీ నోటు చేసుకొంటున్నావు కదా ? ఆ మందు ఎన్నిసార్లు వస్తే అన్ని సార్లు చదవమనేవారు. ఆయనకి గంటలో 200 మంది వచ్చేవారు, దాన్ని బట్టి 200 రకాల మందులు ఇచ్చేవాడు. 200 మందులు రిపీట్ అయ్యేవి. అది పది మార్లు ఇచ్చామనుకోండి, ఆ పేర్లు చదువుకోండి. ఆయనకు లైబ్రరీ వుంది. నాకు పి. హెచ్.డి. అయిపోయింది. ఉద్యోగం లేదు ఏం చేస్తాను. ఆయన దగ్గిర లైబ్రరీలో పుస్తకాలలో చదివాను. క్లినిక్ పెట్టాడు. పడితే 106 డిగ్రీల జ్వరంలో



అన్‌కాన్షియస్‌నెస్ లో ఉన్నాడు రోగి వాడిని తీసుకువచ్చారు. నా హోమియోపతి నాలెడ్జి ఎంత. ఐదు రోజులు, సీనియర్స్ ఉన్నారు కొంతమంది. ఎప్పుడూ జరిగే గొడవలే కదా. వాళ్ళకి ఒళ్ళుమంట. నేను ఆయనకు కబురుపెట్టా. ఓ మోటారు సైకలిచ్చి పంపాను. ఓ కేసు వచ్చింది. ఏమి చేయాలి అని -దానికి రామకృష్ణను మందు వేయమను వెయ్యకపోతే నేను వచ్చివేస్తా. కాని రామకృష్ణమటుకు హోమియోపతి మందు ముట్టుకోకూడదు మీ ఇష్టమన్నాడు. ఇది ఆయన చెప్పిన కబురు. ఆయనకి ఎంత ధైర్యమో. సరే అని మందు ప్రతి 5 ని॥లకు వేశా. తమాషా ఏమిటంటే ఒక్కొక్క డోస్‌కి 10ని॥లు, 5 ని॥కి వేస్తుంటే ఒక్కొక్క డిగ్రీ తగ్గుతోంది టెంపరేచరు. ప్రక్కనే పడుకోబెట్టాము, చూస్తున్నాము. మిగతా వాళ్ళకి మందులిస్తున్నాము. కాని ఒక్కొక్క డిగ్రీ తగ్గుతూ వుంటే ఆందోళన తగ్గింది. 101డిగ్రీ కి వచ్చాక "బ్రయోనియా" ఇచ్చి పంపాను. అందుచేత హోమియోపతిని కూడ 5 రోజులలో నేర్చుకోవచ్చును. అసంభవమేమి కాదు. కాని ఈ టెక్నిక్ మీకు తెలియాలి. ఆ మౌనంలో మీరు ఉండగలిగితే నేర్చుకోవచ్చు. ఎంత మందికి ఎన్ని మ్యాజిక్‌లు జరిగాయో అవన్నీ రికార్డు చేయాలి. ఇదంతా ఎక్కడ నుంచి వస్తోంది,ఈ జ్ఞానము అంతా- ఓం మరి అందరికీ తగ్గుతుందా ? మళ్ళీ కర్మ కర్మే. ఎవరి కర్మ వారిదే. 60 వేల రూ॥ల పుస్తకాలను అలా నేను ఒకటిన్నర సం॥లు మథించాను. కనుక ఈ నాటికి చదవను పుస్తకాలు. చదివి ఎన్నాళ్లయింది. 1979 లో వదిలేశాను. గుంటూరు వచ్చిన తర్వాత పుస్తకాలు లేవు కదా! చదవడం లేదు. ఇప్పుడు 1999. ఇన్నేళ్ళ బట్టి నేను చదవకపోయినా జ్ఞానం అలాగ వుంది. ఈ జ్ఞానం ఎక్కడనుంచి వచ్చింది. ఓం అంత జ్ఞానమును ఈ మూడు నెలల 15 రోజులలో అంతా నేర్చుకోవచ్చు.

## <u>రోజుకొక విద్య నేర్చుకోవచ్చు మీరు నేర్చుకొని పిల్లలకు నేర్పండి</u>

శ్రీకృష్ణుడు 64 రోజులలో 64 విద్యలు నేర్చుకున్నాడు. మరి మీ పిల్లలకు ఎందుకు నేర్పటము లేదు. మీరు పిల్లలని కొడుతున్నారు గదా, తిడుతున్నారు కదా, బలవంతంగా చాలా పనులు చేయిస్తున్నారు కదా!. ఎవరు చేయించడము లేదు. మీ పిల్లలచేత బలవంతముగా పనులు చేయించకండి. 20

నెలు పాటు ప్రతి రోజు అలవాటు చేయించండి వాళ్ళకి. ఇది మాత్రం చేయించరు. అంటే మీరు ఊహించుకోండి మీ పిల్లలకు మీరు ఇచ్చేటటువంటి భవిష్యత్ ఏమిటో? ఇది రాబోయే యుగము ఖచ్చితంగా ఈ యుగం వస్తుంది. వస్తున్నదానికి నిదర్శనాలు మనము చెప్తున్నదే చేస్తున్నాము కదా ఇక్కడ.10 సం॥రాల క్రిందట ఎందుకు చేయలేదు. 5 సం॥రాల క్రిందట ఎందుకు చేయలేదు? ఇప్పుడు కాలము వచ్చింది కనుక చేస్తున్నాము. మరి కాలము వచ్చినపుడు మీ పిల్లల్ని కూడా మీరు ఇందులోకి చొప్పించగలిగితేగలిగితే వాళ్ళ జీవితాలు ఎంత అందంగా మౌల్డ్ అవుతాయి. ఇంతా చేస్తే మీరు చేసేదేమిటి సూర్యోదయ కాలంలో వాళ్ళ నిద్రలేపాలి. ధ్యానానికి కూర్చోవాలి. లేవకపోతే లాక్కురండి ఇక్కడికి వీలయితే. దానికి అర్థం తెలియటంలే- వీలయేదేమిటి లాక్కురండి కరెక్ట్. ఎందుకు చేయలేరు మిగతా వాటన్నిటికి చావగొట్టి పడిపిస్తారు కదా వాళ్ళకి మార్కులు రాలేదు. అది రాలేదని. నీకు చేతకాదని, నీవు ఎందుకూ పనికి రావు అని ప్రక్కవాళ్ళ పిల్లవాడిని చూడు అని. కాని మీరు వాళ్ళని ఏమీ ఏడింపించక్కర్లేదు. కేవలం ప్రొద్దునా, సాయంత్రం ఆ సూర్యోదయము, సూర్యాస్తయమ కాలంలో మీరు అంతా మౌనంగా కూర్చుని కుటుంబం మౌనంగా అయిపోగలిగితే ఎంత అద్భుతమైన శక్తి అవతరిస్తుంది. ఎంచేత? ఆ మౌనంలోనే ఉంది సర్వజ్ఞత్వమంతా. అది రామరాజ్యంలో జరిగేది. సూర్యోదయ, సూర్యాస్తమ కాలంలో అందరు కూడా మౌనంగా ఉండేవారు. 10, 15 నెలు జరిగిపోయేంత వరకు కూడా మళ్ళీ ఆ రోజులు తీసుకురావాలి. అంటే మీరు ఇక్కడ ప్రయత్నించాలి. ఇంట్లో ప్రయత్నిస్తామంటే ఎట్లా ? అంచేత ఓం అనగా మీరు వెళ్ళిపోవాలి మౌనంలోకి . మీరు ఆ మౌనంలోకి అంత ఈజీగా మీరు వెళ్ళటం, రావడం చెయ్యగలగాలి. నేను మీతో మాట్లాడుతూ ఉన్న కెమిస్ట్రీలో ఏదన్నా ప్రాబ్లమ్ తీసుకొని ఒక స్టూడెంట్ వచ్చాడనుకోండి. ఎంత టైం పడుతుంది నేను కెమిస్ట్రీ టీచర్‌గా మారటానికి . తక్షణమే కదా! ఎంచేత ఆ జ్ఞానముంది కనుక. ఆ జ్ఞానము ఎక్కడ నుండి వస్తుంది. ఓం అనుకోండి.

<u>యోగి కులమేవ మనది</u> పూర్వజన్మ జీవం అనే విధాన్నాన్ని



అనేకమంది మహాత్ములు చెవుతున్నారు. అలా చేస్తే వస్తుందా? అలా చేస్తే నా జీవితంలో వచ్చిందని ఉదాహరణలలో చెబుతున్నాను కదా! ఎంత జ్ఞానాన్ని నేర్చుకొన్నానో .5 రోజులంటే రోజులే మరి 5 రోజులలో మొత్తం నేర్చుకోటగలిగినప్పుడు శ్రీకృష్ణుడు ఒక్క రోజులో మొత్తం నేర్చుకొన్నాడంటే ఆశ్చర్యమేమున్నది. అక్కడ మీ పిల్లలు కూడా నేర్చుకోవచ్చుగదా మీరు నేర్పించేస్తే. మిగతాదంతా నేర్పించుటకు బదులు దీని మీద వాళ్ళు కాన్సన్‌ట్రేషన్ చేసి పిల్లల్ని సూర్యోదయ, సూర్యాస్తయ సమయములలో కూర్చోబెట్టగలిగితే మౌనంగా

**అథవా యోగినా మేవ కులే భవతి ధీమతామ్** (గీత 6 వ అ॥ శ్లో॥42 ) వాళ్ళ పూర్వ జన్మ సుకృతం, మీ కుటుంబాలలో పుట్టటం యోగుల యొక్క కులం పతంజలి యోగశాస్త్రాలేగా మనం చదువుకొంటున్నది. అంచేత మీరంతా యోగులే. అంచేత వాళ్ళు ఆ కులంలో పుట్టారు. ఈ జ్ఞానం మీ కుందా. మీ కర్థమయింది ఇది చాలా గొప్పదని. మీకు అర్థమపటంలేదు. మాకు ఆ ప్రాబ్లమ్స్ ఉన్నాయి, ఈ ప్రాబమ్స్ ఉన్నాయి. ఎందుకు ఇవన్నీ గొడవలు, వాళ్ళ చేత కూర్చోబెట్టి చేయించండి. వాళ్ళు మనకన్నా బాగా చేస్తారు ఖచ్చితంగా మనకంటే బాగా చేస్తారు. అందుచేత ఆ అద్భుతమైనటువంటి సమర్థసద్గురున్వర్శ ఎవ్వరైతే నిరంతరము సాధించగలుగుతామో మన భారతీయుల ధర్మజ్ఞులు, శాస్త్రజ్ఞులు, ఋషులు రాసిన ప్రతి లైను కూడ దీని గురించి వ్రాసిందే. భగవద్గీత చదివిన మీకు ఇదే కనిపిస్తుంది ఇక్కడ రాసింది కూడ అదే కదా "**యోగఃచిత్త వృత్తి నిరోధకః**"అని పతంజలి చెప్పింది

**త్రైగుణ్య విషయా వేదా, నిస్త్రైగుణ్యో భవార్జున.**-అని శ్రీకృష్ణుడు చెప్పింది రెండూ ఒక్కటే . చిత్తము యొక్క విషయాలను క్లోజ్ చేసేయని పతంజలి **చిత్తవృత్తి నిరోధకః** అని "**అనన్యాశ్చింత యన్తోమాం యే జనాః పర్యుపాసతే ...... యోగక్షేమం వహామ్యహం**" (గీత 9 అ॥ 22 శ్లో) అని మీయొక్క యోగ క్షేమము కూడ నేనే చూస్తాను అన్న గ్యారంటీ జగద్గురువు ఇస్తాడు. కాని ఎప్పుడు? మీరు మిగతా వాటిని గూర్చి ఆలోచించకూడదు. అదే ఆయన అడిగేది. ఇక్కడ ఏమి చెబుతున్నాడు. ఋగ్వేదంలో

**యతీనాం బ్రహ్మ భవతి సారథిః**

**సర్వధర్మాన్ పరిత్యజ్యమామేకం శరణం వ్రజ...**

(గీత 18 వ అ॥ 66 శ్లో॥) ,

**తేషా మహం సముద్ధర్తా**

**మృత్యు సంసారసాగరాత్......**

(గీత 12వ అ॥ 7 శ్లో॥)

<u>సార్వజ్ఞ బీజం మృత్యువుని దాటించాలంటే మీ సంవేగం తీవ్రంగా ఉండాలి</u> ఈ మృత్యువునే దాటిస్తానని డైరక్టుగానే చెబుతున్నాడక్కడ. అమరత్వము యొక్క లక్షణం 12 వ అధ్యాయంలో భగవద్గీతలో ఉంది. మృత్యుసంసార సాగరః ఆ మృత్యుసాగరాన్ని దాటించేవాడు. రోగాలను నయంచేయలేడా? జ్ఞానం ఇవ్వలేడా? ఎప్పుడు ఇవ్వగలడు- ఖచ్చితంగా మీరు సూర్యోదయ, సూర్యాస్తమయ సమయములను పట్టుకోవలసిందే మరి. ఇప్పుడు ఇదంతా ఏమిటి? ఆ ట్రైముకి ఈ మానసిక స్థితి రావాలంటే అప్పుడు డిస్కస్ చేస్తే ఎట్లా? అప్పుడు మీరు ఓం మీకు ఆ తేడా తెలుస్తుంది. మౌనంలో నేను అనంతమైన ఆ శక్తి యొక్క సముఖంలో ఉన్నాను అని, మరి మనకెందుకు తెలియటంలేదు. ఆ శక్తియొక్కగొప్పతనమేమిటంటే ఎవరికి ఎంత ఇవ్వాలో అంతే ఇస్తుంది. ఎక్కువ పోసేసి షార్టుకట్‌చేయదు. సర్వజ్ఞ బీజం ఎవరికి ఎంత పరిమాణంలో ఆశక్తినివదలాలో అంతే వదులుతుంది. మీ ప్రయత్నం ఎక్కువగా ఉంటే "తీవ్ర సంవేగానామ్" మీకు బాగా సంవేగముంటే నేర్చుకోవాలనుకుంటే తక్షణమే వచ్చేయవచ్చు. రెండు ఎక్స్‌ట్రీమ్స్ దగ్గర నుంచి కొన్ని వేల వేల జన్మల మధ్యలో ఎక్కడ మీరు ఆ స్థితిలోకి వెళతారో అన్నది నిర్ణయించుకునేదెవరు. మీరే. అక్కడ మాత్రం ఆ గురువు ఏమి చేయలేడు. గురువు చెప్పేది ఏమిటి "యదేచ్ఛసి తథా కురు" మీఇష్టం ఇది అనంతమైన జ్ఞానం. అనంతమైన శాంతి, మృత్యువును దాటగలరు రోగాలు ఏమి ఉండవు. ఆనందముగా ఉండగలరు, శాంతిగా ఉండగలరు, సుఖంగా ఉండగలరు. ఇంత సమర్థతతో సామర్థ్యంతో కూడినటువంటి జీవితం మీరు జీవించగలరా? ఇప్పుడే చేరాడు ఇంజనీరింగ్ కాలేజిలో ఒక్క 5 సం॥ములు కళ్ళు మూసుకోగలిగితే- అంటే ఏం కళ్ళు



మూసుకుంటారు. ధ్యానం చేయడానికి కాదు, అప్పులు తేవడానికి, ఇళ్ళు తాకట్టు పెట్టి పిల్లవాడిని చదివించుకోవడానికి అప్పులు పాలవటానికి కాని ఇదంతా దేనికి చేస్తున్నారు మీరు? కాని మీ వాడు సర్వసమర్థుడవుతాడని . ప్రొద్దున సాయంత్రం 20 ని॥లు మౌనంగా వుంటే మీరు ఏమీ తాకట్టు పెట్టక్కరలేదు. మీరేమి ఇవ్వక్కరలేదు. ఇంకా మీ వాడే మహాకాలచక్రవర్తి సామ్రాజ్యంలో పౌరుడిగా మారతాడు. అంటేఅది చెయ్యము. దీనికి కళ్ళు మూసుకోలేరు., ఇంజనీర్ అవటానికి ఇక్కడ మూడు నెలలు కళ్ళు మూసుకోలేరు. చూసుకోండి ఆ అజ్ఞాన అంధకారం మన యొక్క తమోగుణము ఎంతగా మనల్ని పీడిస్తుందో, బయటపడండి.

<u>ముందు మిమ్మల్ని మీరు ఉద్ధరించుకోండి</u> మీ అంతట మీరు పడాల్సిందే. ఎవరు కూడా మిమ్మల్ని ఉద్ధరే దాత్మ నాత్మానం ఆత్మన మవసాదయేత్ ఎవడు మిమ్మల్ని ఉద్ధరించలేడు. ఆ జగద్గురువు కూడా ఉద్ధరించలేడు. ఆ సంభవమది. మనము ఎవరికి వారు ఉద్ధరించుకోవాలి.

**మనయేవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః** మనస్సుకి నచ్చచెప్పుకుంటే వాడు వస్తాడు. ఖచ్చితంగా వస్తాడు. "వ్యర్థమవ్యస్య ధర్మస్య.................. " అప్పుడు దిగుతాడు రంగంలోకి నీవు ముందు ఒప్పుకోవాలి వాడి సారథ్యానికి. నీవు చెయ్యి, నాకు చేత కావటం లేదు అనే మానసికస్థితి రావాలి. అక్కడ "ఓం " యోగః ఇక్కడ మానసికస్థితిలో 24గంటలు ఉండాలి. ప్రాక్టీస పల్ల వచ్చేస్తుంది. దానికి ముందు. నడవటం ముందు మనం ఎంత ప్రాక్టీస్ చేస్తుంటామో గుర్తు లేదు. పిల్లలకు నడక నేర్పుతున్నప్పుడు తెలుస్తుందది ఎంత కష్టమో కాని ఏం చేస్తాం? మెల్లమెల్లగా నడక మొదలుపెడతాడు. తరువాత స్థిరంగా కూర్చోరా బాబు అంటే లేచి నడిచేస్తారు. గొడవది. అందుచేత ఇది కూడా అంత తేలిక "యోగస్థః కురు కర్మాణి" ఆ పరమ శాంతి స్థితిని అర్థం చేసుకోండి. ఏమి ఊహించుకోవద్దు చాలా రాంగ్ ట్రాక్‌లో పడిపోయింది. సాధనలో కూడా ఏమి ఊహించుకోవద్దు, ఏమి చూడకండి.

<u>**ఏమీ కనిపించదు -- " అవాఙ్మానసగోచరము " అది**</u> అక్కడ నాకు వెలుతురు కనిపించింది మాస్టారు. వెలుతురు కనిపించినా తప్పే అది. ఏ

ఇంద్రియం పనిచేయకూడదు అక్కడ. జ్ఞానేంద్రియం పనిచేయకూడదు, కర్మేంద్రియం పనిచేయకూడదు. ఏమి కనిపించదక్కడ అనుభూతి ఉంటుందంతే. ఆ అనుభూతికి కూడా పేరు ఇవ్వలేరు మీరు. " **అవాంగ్మానసగోచరము** " మీరు మాట చెప్పగలిగారు బాగుంది అన్నారనుకోండి అక్కడ కొంప ముంచారే. అదేంటో తెలియదది. దాన్ని గురించి చెప్పలేరు కాని మీ జీవితాలు మారిపోతాయి. అది ఆస్థితి ఓం.....

**యతో యతో నిశ్చరతి మనశ్చంచలమస్థిరమ్**..............." (గీత 6 అ॥ 26 శ్లో॥) ఎక్కడెక్కడ చంచలమైనటు వంటి అస్థిరమైనటువంటి మనసు వెళుతుందో దాన్ని మళ్ళీ వెనక్కిపిలవండి. తల్లీ వెళ్ళవద్దు నువ్వు. ఇది అలవాటు చేశామనుకో మళ్ళీ వెళ్ళ మన్నా వెళ్ళదు. ఏ అభ్యాసము చేయిస్తే అది అలవాటు పడుతుంది.ఆలా జాగ్రత్తగా ఆ మానసిక స్థితిని జ్ఞప్తికి తెచ్చుకోండి. ఇప్పటి నుండి కలసి చాలా సీరియస్‌గా చేద్దాం.

**సర్వజ్ఞాని ట్యూషన్ లో చేరండి**

**తీవ్ర సంవేగానామ్** ఆసన్నః ఎందుకు రాదో చూద్దాం. ఆ తీవ్రత తెచ్చుకుందాం. కలిసి చేస్తున్నప్పుడు ఏంటి. ఏమీ చేయకుండా ఉండేటటు వంటి తీవ్రత. విచిత్రత అది. ఏమీ చేయ్యం అక్కడ . ఆలోచనలు వస్తుంటాయి. మనస్సులో రానివ్వకండి వస్తున్నాయి మాస్టారు ఆపుకోలేవు నువ్వు. దానికి ఒప్పచెప్పేస్తే ఆపేయగలదు. మనలో ఉన్నటువంటి ఆ గురువు

**సః పూర్వేషామపి గురుః** : ఖచ్చితంగా అనేక లక్షల, లక్షల,కోట్ల, కోట్ల మనుష్యుల యొక్క జీవితాలలో ఇది సాధించాడు. వాడే మనల్ని మారుస్తాడు. ఎందుకు మార్చలేడు? అది ఆలోచించి అర్థం చేసుకోండి. ఓం ఏమీ ఆలోచించవద్దు. శాంతి, ఓంశాంతి, శాంతి, శాంతి. ఆ అనంతమైన శాంతా స్థితి ప్రొద్దునా, సాయంత్రం ప్రాక్టీసు చేసుకొని మిగతా సమయములో అనంతమైన క్రియాశీలత, చాలా ఉత్సాహంగా ఒక పుస్తకము తరువాత ఒక పుస్తకము ఒక సబ్జెక్ట్ తరువాత ఒక సబ్జెక్ట్ నంజుకొని పారేయాలి మనం. ఆ శక్తి అది ఇస్తుంది. అందుచేత నాకు ఇది వరకు లేదే, అది అనవసరం. మీరు ఈ క్షణం నుంచి "**సః పూర్వేషామపి గురుః**



**కాలేనానవచ్ఛేదాత్** " అంటే ఆ సర్వజ్ఞుడి యొక్క ట్యూషన్‌లో ఉంటున్నారు. ఆ సర్వజ్ఞుడు మిమ్మల్ని ఎలాగైనా మార్చేయగలడు. అందుచేత ఆ ధ్యానములో ఆ సమయములో ప్రొద్దు నుంచి టైమ్ కరెక్ట్‌గా చూసుకోండి. నన్ను పిలిచేయండి. ఆ టైమ్‌లో నేను కూడా వచ్చేస్తాను. ఆ టైమ్‌లో అప్పుడు లెక్చరు కాదు. అక్కడక్కడ ఒక మాట,రెండు మాటలు అప్పుడున్న మీ మానసికస్థితిని బట్టి చెబుతుంటాను. 20 నిఃలు పాటు **తీవ్ర సంవేగానామ్** ఎందుకు రాదో అన్న తీవ్రతతో చేద్దాము. ప్రొద్దునా పతంజలి,యోగసూత్రాలు,వేదాలు, సాయంత్రం సౌందర్యలహరి, ఇంకొక పుస్తకం. మరి "**తీవ్ర సంవేగానామ్**" కదా. మరి టకటకా సిలబస్ పూర్తిచేసుకోవాలి. అందుకు ఈ సిలబస్‌ను మీరు జనవరి నుంచి సప్తర్షి వేద విద్యాలయంలో టేకప్ చేయాలి.

**పాండిత్యం కాదు అర్హత ఈ యాంగిల్‌లో అర్థం చేసుకోవడం ముఖ్యం**

నోట్స్ ప్రిపేర్ చేసుకోండి. నీట్‌గా వ్రాసుకోండి. గ్యారంటీగా మీరే టీచర్స్. ఇంకొకళ్ళకి టైమ్ లేదు. అందుకని ఇంకొకళ్ళు చెప్పగలరనుకోకండి. వాళ్ళు ఎంత పండితులైనా మీరు చెప్పినట్లు వాళ్ళు చెప్పలేరు. పండితుడు కావచ్చు గాక అతడు. ఈ యాంగిల్‌లో చెప్పలేరు వాళ్ళు. ఈ యాంగిల్‌లో చెప్పాలి ఇప్పుడు. ఈ యాంగిల్ ఇప్పుడు భారతదేశంలో ఇక్కడ మాత్రమే చెప్పబడుతున్నది. మిగతా చోట్ల ఏమవుతుందో నాకు తెలీదు. అందుచేత మీలో ఎవరు దానికి సన్నద్ధత వహిస్తున్నారో వాళ్ళు నోట్స్ రాసుకోండి, చెప్పండి. నేను చెప్పవద్దా , చెప్పకూడదా, నాకు అర్హత ఉందా ఏమీ ప్రశ్న లేదు. అక్కడ రాసుకుంటే మీకు అర్హత ఉంది. రాసుకోకపోతే అర్హత లేదక్కడ, మీరు ఎంత పండితులైనా సరే. మీరే చూస్తున్నారు కదా! చాలా సామర్థ్యము వున్నవాళ్ళు, చాలా సహాయపడతారు అనుకున్న వాళ్ళు దూరమైపోతున్నారు. ఎవరైతే పనికి రారు, చేతకాని వాళ్ళు అనుకున్న వాళ్ళు దగ్గర అవుతున్నారు. ఇదంతా కూడా ఆ జగన్నాటక సూత్రధారి మ్యాజిక్కు ఎందుకు కలుపుతాడో, ఎందుకు దూరం చేస్తాడో. కాని ఇక్కడ మీ మానసిక స్థితి జాగ్రత్తగా ఉంచుకోండి. ఎందుచేతనంటే మీరు చాలా కష్టపడాల్సి వస్తుంది. వినటానికి అయితే చాలా బాగుంది. కాని ఈ సబ్జెక్ట్ మేము నేర్చుకుంటాము అంటే

నోట్సు రాసుకోండి.. ప్రొద్దున, సాయంత్రం ధ్యానానికి మిస్ కాకుండా ఎక్కువ సంఖ్యలో కూర్చుంటే దిగుతుందది. సింపుల్ లాజిక్ ఇప్పుడు 1.5 ఓల్టు బ్యాటరీ వుందనుకోండి. 150 ఓల్టుల బల్బు కావాలంటే ఎక్కువ బ్యాటరీస్ సిరీస్‌లో కూర్చోపెట్టటమేగా లాజిక్. అంటే ఒక్కొక్కళ్ళని ఆ వ్యక్తిత్వములో ఆ జగద్గురువు సామర్థ్యము ఉండకపోవచ్చు కాని మనమందరము కలిసామనుకోండి. **సహస్ర శీర్షః పురుషః** అన్నీ దిగుతాయి. కానీ మనస్సులో గుర్తుంచుకోండి. సప్తర్షి వేద విద్యాలయంలోని ప్రొఫెసర్స్ మీరు ఇప్పుడు నేను ఇస్తున్న సబ్జెక్ట్, ఫైనల్ సబ్జెక్ట్. హోలి చేసుకోండి. అర్థం చేసుకోండి. ఏ ఒక్కటి తెలిస్తే అన్నీ తెలుస్తాయో అదే ఇప్పుడు చెబుతున్నది. ఉపనిషత్తులు రేపు చెప్పాల్సి వస్తుంది. చెబుతాము. ఇదంతా ఈ మూడు నెలలలో మీకు తెలియకుండా చాలా సులభంగా లాగేస్తా. కాని కష్టపడటం మాత్రం తప్పదు. కాని చెప్పాగా నేను ఎన్నిసార్లు చదవాల్సి వచ్చిందో నోట్స్ చదువుకోండి. రిపీట్, రిపీట్ , రిపీట్ ఇక్కడ సంస్కారశాలలో కూర్చోండి, యజ్ఞశాలలో కూర్చోండి. దేవాలయాలలో కూర్చోండి ఇంటి దగ్గర కూర్చోమంటామని అనకండి. మీరు స్కూలులో ఉన్నామనుకోండి. మూడు నెలలలో స్పెషల్ కోర్సు. స్కూలులో, కాలేజిలో లాగా టైమ్ వేసుకోండి. 10 టు 4 ఎలాగో నాకు వీలున్నప్పుడల్లా మధ్యలో దూరి చెప్పేస్తుంటాను.

**<u>ప్రజ్ఞాన ఘనస్థితి పొందటానికి ఇది చాలా మంచి తరుణం</u>** ప్రొద్దునా, సాయంత్రం ఎలాగో చెబుతాను. యోగసూత్రాలు రోజుకి రెండో, మూడోగా చెప్పింది. అది కూడా మీరు రాసుకోండి, మళ్ళీ రాసుకోండి ,మీ వాళ్ళకి చెప్పండి, మీ బంధువులకి చెప్పండి, మీ స్నేహితులకి చెప్పండి. ఇంకా ఎక్కువ రండి. ఎందుచేతనంటే నేను పర్సనల్‌గా తీసుకునే చివరి క్లాసెన్ అవవచ్చు, టైమ్ ఉండదు నాకు. తర్వాత చెప్పాలని ఉన్నా ఎంత నా దగ్గరి నుంచి లాక్కోగలరో అందుకు ఉదాహరణ ఇచ్చింది. మీరు ఆ యోగస్థితిలో ఉండుంటే మొత్తం జ్ఞానం అక్కడ ఘనీభవించి ఉంటుంది. జ్ఞానానికి అంతు లేదు. నేను మీకు చెప్పటం వలన నా జ్ఞానమేమి తగ్గదుగా, పదిమంది తీసుకోండది. జ్ఞానం పదిమందికి వెళ్తుంది. అందుచేత ఆ ప్రజ్ఞాన ఘన స్థితికి ఇంత అద్భుతమైన కాలం మీకు మరలా రాదు.



**<u>ఋషులు తలుపులు వేయకముందే ఈ జ్ఞానం అందుకోండి</u>** ఏదో కారణం వలన ఆ ఋషులు ఈ జ్ఞానం చెప్పటానికి ఒప్పుకున్నారు. కాని ఎప్పుడో బ్రేక్ వేస్తారు. ఆ ఋషులు ఛాదస్తులు. మనకు తెలీదు. ఎప్పుడో వాళ్ళు ఇంకా చాల్లే అంటారు. వాళ్ళు చాల్లే అన్నాక చెబుదామన్నా చెప్పలేము. వాళ్ళు చాల్లే అనకముందే నేర్చుకోండి. అందుచేత డోర్స్ క్లోజ్ అవుతాయని బ్లావట్స్కీ చెప్పింది కదా. ఈ లోపల దూరిపోండి. మీ వాళ్ళని దూర్చండి. తరువాత మేము దూరుస్తాము అంటే ఋషుల దగ్గర రికమండేషన్స్ పనికిరావు. చాలాసార్లు మీకు డైరక్టుగా కూడా చెప్పాను. చివరికి అంతా జరిగి నేను ఇక్కడ కూర్చుండిపోవచ్చు. మీరందరూ వెళ్ళపోవచ్చు, వెళ్ళిపోండి నాకేమి అభ్యంతరం లేదు. కాని మీరు తీవ్రమైన ప్రయత్నం చెయ్యండి. నేను కోరుకునేదే అది. " **ఓం శ్రీ మాత శ్రీమహారాజ్ఞి శ్రీమత్సింహాసనేశ్వరి చిదగ్ని కుండ సంభూత దేవ కార్య సముద్యత శ్రీశివా శివ శక్త్యైక రూపిణి లలితాంబికా ఓం** " అందుచేత రేపటి నుంచి ధ్యానం అయిపోగానే క్లాసు ధ్యానానికి రాని వాళ్ళను క్లాసుకు రానివ్వకండి. ధ్యానం చేస్తేనే క్లాసు అది కూడా రూల్ ఎప్పుడు పడితే అప్పుడు వచ్చేయటం అది కుదరదు . అందుచేత మీరు క్లాసుకి రావాలనుకుంటే, క్లాసులో చెప్పింది వినదలుచుకుంటే ధ్యానానికి రావాలి. త్రికాల సంధ్యావందనము, యజ్ఞోపవీత దీక్ష తీసుకున్న వాళ్ళు ఎలాగూ కూర్చుంటారు. అందుచేత క్లాసుకి రాదలుచుకున్న వాళ్ళు సూర్యోదయ, సూర్యస్తమయ ధ్యానానికి టైమ్‌కి వాళ్ళు రాసి పెడుతున్నారు. వాళ్ళు క్లాసుకు రాదలుచుకున్నవాళ్ళు మీరు మౌనం అలా అలవాటు అవుతుందని ఇంత మీలో మీరు ఎవరూ మాట్లాడకండి . ప్రశ్న అడగకుండా నేనే జవాబు చెబుతా ఏమి పరవాలేదు. ఆ సూర్యోదయ, సూర్యాస్తమయ సమయంలో ఆహుతుల టైమ్‌లో రావాలి. రెండు ఆహుతులు వేసిన తరువాత వచ్చిన వారికి ప్రవేశముండదు. తరువాత క్లాసు నోట్సు అదీ అడిగి తీసుకోవచ్చు అది వేరే విషయం. చెప్పాగా వాలెడ్జి ఆపసుగాని ఇక్కడ ప్రవేశముండదు. బయట ఎక్కడైనా వుండి వినండి .

## మానవజాతి యొక్క ఉజ్వల భవితవ్యత 2000 నాటికి వస్తుంది

భువి మీద స్వర్గావతరణ వేద సంస్కృతి పునర్జాగరణ శాంతి, సుఖం, సమృద్ధి ప్రతి ఒక్కరికి అది రాబోయేటటువంటి యుగం. ఇది మానవ జాతి యొక్క భవితవ్యత. ఈ భవితవ్యత కోసం మీరు చేయవలసినటువంటిది అతి సింపుల్ టెక్నిక్. మొత్తం స్టేట్‌కి కరెంట్ రావాలంటే శ్రీశైలం దగ్గర ఒక స్విచ్ ఉంటుంది. ఆ స్విచ్ ఆన్ చేస్తే మొత్తం స్టేట్‌కి కరెంటు వస్తుంది. 1.32 వేల కిలో ఓల్టేజ్ లెవెల్‌లో అక్కడ ఉంటుంది. సంథింగ్ మోర్ నాకు కరెక్టుగా వాల్యూవ్ తెలియదు. అంచేత టెక్నిక్ చాలా సింపుల్. ఏమిటా టెక్నిక్? ఖచ్చితంగా 21 సార్లు "ఓంకారం" అని తీరాలి. మన షట్చక్రాలలో వున్నటువంటి మాలిన్యాలు పోతే తప్ప కరెంట్ రాదు, అక్కడ నుంచి అయితే కరెంట్ వచ్చేసింది. ఏమి లాభం స్విచ్ నొక్కుతారు కాబట్టి ఖచ్చితంగా మీరు 21 సార్లు ఓంకారం చేసుకోవాల్సిందే. అపుడు మూలాధారం నుంచి ఆజ్ఞకి, ఆజ్ఞ నుంచి మూలాధారం, మూలాధారం నుండి ఆజ్ఞ, ఆజ్ఞ నుంచి సహస్రారం, సహస్రారం నుండి మరల ఆజ్ఞకి ముందు ఆపేస్తాం. ఖచ్చితంగా మీకు ఆ పాయింట్స్ మీద అవేర్‌నెస్ ఉండాలి చేస్తున్నప్పుడు. సరే, 21 వ ఓంకారం, ఓం ఇది మనం ఇందాక చెప్పుకున్నటువంటి 3 పరిస్థితులు కూడా ఏర్పడటానికి కారణమవుతుంది. ఏమిటవి?

**మొట్టమొదటిది భువి మీద స్వర్గావతరణ** భువి మీద స్వర్గావతరణ అనే పదము మళ్ళీ మళ్ళీ మీరు అర్థం తెలుసుకోండి. మీరు అమరులుగా మారాలి. సి.వి.వి. కోరిక అదే. గురుదేవుల యొక్క కోరిక అదే. చచ్చిపోయిన నేను 3 సార్లు ఓం కారం చేయడం వల్ల బ్రతికించబడ్డాను. ఇది నా స్వానుభవము అని బ్లావెట్స్కీ చెబుతుంది. "ఐ నో ది పుట్ హెవ్స్ ఆఫ్ ది ఓం". ఎందువలన అంటే నేను 3 సార్లు చనిపోయినపుడు ఆ పరమ గురుదేవులు నన్ను బ్రతికించారు. మిమ్మల్ని కూడా వాళ్ళు బ్రతికించగలరు. మీ శరీరము ఓంకారానికి అనుగుణ్యంగా మారితే తప్ప ఇంకో దారి లేదు. భువి మీద స్వర్గావతరణ అంటే మనమందరము కూడా చిరంజీవులమై మృత్యువు యొక్క వాతపడకుండా అమరులవలె జీవించాలంటే ఇది తప్పదు.

**అమరత్వం మీకు వద్దా?** ఇంత అద్భుతమైనటువంటి విద్య మాకు అక్కర్లేదు. మీ ఇష్టం కాని రిపీటెడ్‌గా మీకు చాలాసార్లు చెబుతూనే వచ్చాను. మళ్ళీ ఇపుడు చెబుతున్నాను. ఈ తరుణం మిస్ అయితే చాలా దూరం నుంచి చూడటానికి



కూడా మీరు అక్రోశిస్తారు. దగ్గరకు రాలేరు. రష్ అలా ఉంటుంది. మృత్యువునుంచి మిమ్మల్ని దాటించేస్తాము అనేటటువంటి విద్య ఒకడు నేర్పిస్తాడంటే అందరూ మనలాగా స్పందిస్తారనా ఏంటి, మీ ఉద్దేశ్యం ఏమిటి. దీని వెనకాతల ఒక విలక్షణమైనటువంటి ఆధ్యాత్మిక రహస్యం వున్నదని ఎవుడయితే మనుష్యులకి బోధపడుతుందో మీ ఉద్దేశ్యం ఇలా ఉంటుందా ఏమిటి ? అపుడు నేనక్కడ వుంటానో, వుండనో మీరేమి కంగారు పడనక్కర్లేదండి. నేను వుండక పోవచ్చు అక్కడ. ఎంచేత అంటే క్వాలిటీ . ఆముద వృక్షం మహా వృక్షం ఎక్కడ ఎడారిలో. నందనవనంలోకి వెళితే ఆముదం వృక్షం దేనికీ పనికిరాదు. అంచేత ఆముదం వృక్షం ఆముదం వృక్షమే. అంచేత అదేమిటంటే చాలా గొప్పదాన్ని అనుకుంటే ఎలా?

**అవకాశం వదులుకుంటే ఇంకొకళ్ళు ఆక్రమిస్తారు జాగ్రత్త** ఈ తరుణం మనం వుపయోగించుకోలేకపోతే, వుపయోగించుకునే వ్యక్తులు వస్తారు. రామకృష్ణ పరమహంస దగ్గరికి అనేకమంది వ్యక్తులు వచ్చారు. అయినా ప్రతిరోజూ కూడా అమ్మ దగ్గరికి వెళ్ళిమొత్తుకునేవాడు ఎవరూ రాలేదే, ఇంకా రాలేదే, ఇంకా రాలేదే చివరికి ఆయన అవసాన దశలో ఇంక రామకృష్ణ పరమహంస అవతారం పరిసమాప్తి కాబోతున్నప్పుడు వచ్చాడు వివేకానంద. వచ్చి ఏం చేసాడు. వచ్చి రామకృష్ణ పరమహంసని అమరుడ్ని చేసాడు. వివేకానందే లేకపోతే రామకృష్ణ పరమహంస యొక్క శక్తి ఏమీ తగ్గదు. రామకృష్ణ పరమహంస శక్తి రామకృష్ణ పరమహంసదే. కానీ రామకృష్ణ పరమహంస యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పినటువంటి క్రెడిట్ మాత్రం వివేకానందుకి వెళుతుంది. అదే విధంగా రమణ మహర్షిని ప్రపంచయుద్ధం జరుగుతుంటే నువ్వు నోరుమూసుకుని కూర్చున్నావేమిటి అని అడిగాడు ఒక యూరోపియన్ పాల్ బ్రంటన్-అనే పత్రికా విలేఖరి వచ్చాడు. యోగులున్నారా, భారతదేశంలో లేరు అని తీర్మానించుకున్నాడు. చాలా విచిత్రకరమైన పరిస్థితులలో లండన్ తిరిగి వెళ్ళిపోదామనుకొంటునువంటి వ్యక్తి బొంబే నుంచి మళ్ళీ మద్రాస్ వచ్చాడు. మద్రాస్ నుంచి తిరువన్నామలై వెళ్ళాడు. "గుప్త భారత్‌కి ఖోజ్" హిందీలో ట్రాన్స్‌లేషన్, " ఎ సెర్చ్ ఇన్ సీక్రెట్ ఇండియా" అని ఇంగ్లీషు బుక్కు తెలుగులో కూడా ఉందని విన్నాను. మరి నేనెపుడూ చూడలేదు ఆ పుస్తకాన్ని. గుప్త భారతదేశంలో ఇది వుంది. అలాంటి పేరుందని విన్నాను నేను, పాల్ బ్రంటన్ వ్రాసింది. అందులో వెళితే ఈయన రమణ మహర్షి దగ్గరికి సరే అతను పెద్ద ధ్యాని. మహాధ్యానంలో కూర్చుని వుంటాడు ఎపుడూ కూడా. ఒళ్ళు మండుతుంది పాల్ బ్రంటన్ కి కొంపలు అంటుకుపోయి యుద్ధాలు జరుగుతుంటే నీవు కళ్ళు మూసుకొని కూర్చుంటావేమిటి అన్నాడు. ఇంతకీ ప్రపంచం నీవు సృష్టించావా అని అడిగాడు ఆయన. లేదు అన్నాడు

పాల్ బ్రంటన్. సృష్టించిన వాడికి లేని బాధ నీకు ఎందుకు అన్నాడు. భావం అర్థమయిందా! కానీ రమణ మహర్షి చేసినటువంటి బ్యాక్ గ్రౌండ్ బిల్డింగ్ అరవిందో కి రమణ మహర్షి ఇచ్చినటువంటి సాధనాబలం చాలామందికి తెలియదు. అది ఇపుడు మీరు నేర్చుకొంటున్నది." నేను ఎవరిని?" అని అనుకోని మౌనంగా ఉండిపొమ్మన్నాడు. ఓం అనుకొని మౌనంగా వుండిపొమ్మంటున్నాము. చివరికి ఫలితం ఏమిటంటే మౌనంగా ఉండటం. చదవండి ఒకసారి మంత్రం ఋచో **అక్షరే పరమే వ్యోమన్**............... మౌనంలో వుంది ఆ మంత్ర శక్తి. భారతీయ సంస్కృతి యొక్క శక్తి ఋషులు యొక్క శక్తి మృత్యువును దాటగలిగేటటువంటి శక్తి అంధకారాన్ని వెలుతురుగా మార్చగలిగేటటువంటి శక్తి అసత్యములో వున్నటువంటి సత్యాన్ని దర్శించగలిగేటటువంటి శక్తి.

**అసతోమా సద్గమయ**
**తమసోమా జ్యోతిర్గమయ**
**మృత్యోర్మా అమృతంగ మయ**

అనేటటువంటి శక్తి అది.

<u>**ఇంద్రియాల నియంత్రణ**</u> అంచేత మౌనంగా వున్నాం. కర్మేంద్రియాలన్నీ మూసేసాము. ఏయే కర్మేంద్రియాలన్నీ మూసేసాము మొట్టమొదట ఆకాశతత్వానికి సంబంధినటువంటి కర్మేంద్రియము. వాక్ ని నోరు మూసుకో అన్నాము. వాక్ ఆలోచన కూడా వాక్‌యే. అంచేత ఆలోచనల్ని కూడా ఆలోచించము. వాయు తత్వానికి సంబంధించినటువంటి కర్మేంద్రియమును చేతుల్ని కట్టేసుకొందాం. ఎడమచేయి క్రింద పెట్టుకున్నాం. కుడిచేయి పైన పెట్టుకున్నాం. అగ్నితత్వానికి సంబంధించినటువం టి కర్మేంద్రియము అయినటువంటి కాళ్ళను బంధించేసాము. జలతత్వానికి సంబంధించినటువంటి నాలుక రసం దానికి కావలసినటువంటి యూరినరీ పాసేజ అన్నీ బంధించాము. దానిని తర్వాత మీకుచెబుతాను. ఏమి చేయాలి కొన్ని బంధాలున్నాయి వాటిని సవరించుకోవటానికి. అది ప్రస్తుతం మనం చేయవల్సిన పనిలేదు. వాసనలకి మూలమైనటువంటి పృధ్వీతత్వానికి మూలమైనటువంటి గుదా ద్వారానికి కర్మేంద్రియమైనటువంటి ఆ పృధ్వీతత్వానికి కావలసినటువంటి బంధం. కానీ, మనము కూర్చున్నటువంటి విధానమే ఆ రెండింటినీ ఆటోమ్యాటిక్‌గా కంట్రోల్ చేస్తుంది. అందుచేత మొత్తం గుదాద్వారము,



మూత్రేంద్రియాలు, కాళ్ళు , చేతులు, వాక్కు ఈ అన్నింటినీ మూసేశాము. మూసేశాక ఏమి చేస్తున్నాము ? జ్ఞానేంద్రియాలను మూసేయాలి. జ్ఞానేంద్రియాలు మూసివేయటానికి మీ మొత్తం ఏకాగ్రత 21 వ ఓంకారం ఏ బిందువు వద్ద వుచ్ఛరించారో అక్కడికి తీసుకొపోయి అక్కడ వుండి పోండి. మరలా ఎప్పుడో కాదు. చెబుతున్నది ఆచరణ పెట్టుకోండి :˝ ఓం బాహ్యం నుంచి ఏ శబ్దము మీకు వినిపించకూడదు. అది ఏకాగ్రత అంటే, స్పీచ్ వినిపిస్తుంది చూస్తారూ, అది వినిపిస్తుంది మాస్టార్ తప్పు, ట్రై చెయ్యి. కేవలం నేను చెప్పే సజెషన్స్ తప్ప మిగతావాటి మీద మీ దృష్టి వెళ్లనివ్వకండి. ఎలా సంభవం? రైల్వే ట్రాక్ దగ్గర ఇల్లు ఉన్నవారికి ఈ అనుభవం తెలుస్తుంది. కొత్తగా వాళ్ళ ఇంటికి బంధువులెవరో వస్తారు. వాళ్ళకి ఆ రైల్వే ట్రాక్ అలవాటు లేదు. రైల్ వెళ్ళినప్పుడల్లా వాళ్ళకు మెలుకువ వస్తుంది. కానీ, రైల్వే ట్రాక్ దగ్గర ఉన్నవారికి రైల్ వెళితే మెలుకువ రాదు. దానికి వాళ్ళు అతీతులైపోతారు. దాన్ని వాళ్ళు పట్టించుకోరు. అలాగే అతీతులయిపోండి ఈ క్షణంలో. దాన్ని పట్టించుకోకండి మీరు. ఏమి జరిగినా బాహ్య జగత్తులో ఈ క్షణంలో .........అలా వుండిపోయి కళ్ళు మూసుకొని చెప్పింది జాగ్రత్తగా వింటూఉండండి.

<u>**మౌనం యొక్క విలక్షణత**</u> ఈ మౌనము ఈ శాంతస్థితి, ఏకాగ్రత ఇక బయటవేమీ వినిపించకూడదు మీకు. బిగుసుకు పోకుండా చాలా సహజంగా రిలాక్స్‌డ్‌గా ఓం..... ఆ **ఋచో అక్షరే పరమే వ్యోమన్** ఆ ఆకాశంలో ఒక గుణం ఉంది. ఆ మౌనం చాలా ఏకాగ్రతగా వినండి. కళ్ళు మూసుకొని చూస్తున్నారే ఆ మౌనం సర్వత్రా వ్యాపించి వున్నటువంటి ఆ ఆకాశం, కణం నుండి బ్రహ్మాండం వరకు సచరాచర జగత్తులో వ్యాపించి వున్నటువంటి ఆ మౌనంకి ఒక లక్షణం ఉంది. ఆకాశ తత్వం యొక్క స్వభావం శబ్దం. ఉప్పు ఉప్పగా ఉన్నట్లే నీళ్ళకి క్రింది వైపుకి ప్రవహించే గుణమున్నట్లే, అగ్నికి ఊర్ధ్వముఖంగా వెళ్ళేటటువంటి లక్షణంవున్నట్లే, ఆ **పరమే వ్యోమన్** ఓం దానికి శబ్దం అనేటటువంటిది గుణం, శబ్దోత్పత్తి అనేటటువంటి లక్షణం వుంది. ఆకాశమే లేకపోతే శబ్దాలు ఉండవు. అక్కడ ఉచ్ఛరింపబడినటువంటి శబ్దమే పదార్థముగా మారుచున్నదన్నది ఋషులు కనిపెట్టినటువంటి అద్భుతమైనటువంటి రహస్యం. మళ్ళీ మనసును అక్కడే వుంచుకోండి. ఓం.......... అంతా శూన్యము అంతా

**వరమే వ్యోమవ్ అబ్సల్యూట్ స్పేస్** నిన్న మీకు బొమ్మ చూపించి చెప్పాను కదా. ఎదురెదురుగా ముఖాలు కనిపిస్తుంటాయి. ఓ సిరా బుడ్డిలా కనిపిస్తుంటుందది. శరీరం గురించి మర్చిపోండి. చుట్టుపక్కల వున్నటువంటి వ్యక్తులు గురించి మరచిపోండి . ఈ నిముషంలో చెబుతున్నది మాత్రమే వినండి. మీ కామెంట్స్ కూడా వద్దు. ముందు వినండి ఆ శూన్యస్థితిలో ఉన్నారు మీరు. ప్రతిక్షణం ఆ శూన్యస్థితిలోనే వుంది. **అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరం యత్పదం దర్శితం యేనా తస్మై శ్రీ గురువేనమః.** మళ్ళీ గుర్తు చేసుకోండి. ఇది ఎందుకు చేస్తున్నామో మృత్యువుని దాటటానికి ఇది అర్థమైనటువంటి విద్య . మళ్ళీ మళ్ళీ నేర్చుకోవాలి మీరు. మళ్ళీ మళ్ళీ నేర్చుకోవాలి. మళ్ళీ మళ్ళీ వినాలి. ఒకసారి వింటే అర్థమయ్యేది కాదు ఇది. అందుకే ఇన్ని సార్లు వినాలి మీరు. ఇక్కడే వినాలి మీరు.

"**<u>య ఇతద్విదు: న ఇమే సమానతే</u>** **:** ఇది ఎవడికి అయితే అర్థమవుతుందో! సంపూర్ణ శక్తులు అందులో సమానతే అన్ని శక్తులు వచ్చేస్తాయి మీకు. సూర్యుడు యొక్క గమనాన్ని ఆపగలరు మీరు. చంద్రుడు, అగ్ని , వరుణుడు, యముడు, మిత్రుడు.......... , రకరకాలైనటువంటి దేవతా శక్తులున్నాయి. వీటి అన్నింటిని మీరు శాసించగలరు. ఎప్పుడు? మీరు ఆ స్థితిని అనుభూతి చెందితే. ఎక్కడికి వెళ్ళక్కర్లా. మీరు ఏమీ ఆలోచించకండి, ఏమీ కష్టపడకండి, ఏమీ ప్రయత్నించకండి అలా వుండి పోండి. ఆ మహాశూన్యంలో పరిపూర్ణత వుంది. -" **పూర్ణమదః , పూర్ణమిదమ్,** ........ " పరిపూర్ణత ఆ స్థితిలో ఉంది. అ పరిపూర్ణ స్థితిలో " **హేయం దుఃఖ మనాగతం** ఇది ప్రాక్టీస్ చేస్తే దుఃఖం చాలాసార్లు ఉదాహరణ ఇస్తుంటాను కదా మీకు . స్కూటర్ నడపడం మీకు వస్తే ఎంత దూరమయినా వెళ్ళిపోవచ్చు. రాదు. స్కూటర్ వుంటుంది. అక్కడికి వెళ్ళలేరు. స్కూటర్ నడపడం వస్తే కూర్చొనే వుంటారు. కుర్చీ మీద కూర్చున్నట్లు. అది మిమ్మల్ని తీసుకుపోతుంది. ఆ శక్తి ఒక స్కూటర్ కే వుంటే " **ఋచో అక్షరే పరమే వ్యోమవ్ ఓం** ". ఓం............. శబ్దము ఆ పరమ శూన్యంలో ఆ పరమ వ్యోమంలో ఆ పరమ పరిపూర్ణతలో సర్వత్రా వ్యాపించి వున్నటువంటి ఆ శాంత స్థితిలో ఓ. శబ్దము వుచ్చరించబడుతుంది. ఒక అక్షరం ఉచ్చరించబడుతుంది. "**ఋచో అక్షరే పరమే వ్యోమవ్**" ఏమవుతుంది. అర్థం చేసుకొంటే ఋషుల యొక్క



మన భారతీయ సంస్కృతి యొక్క అద్భుతం మీకు ఈ క్షణంలోనే బోధపడుతుంది. చెదరకండి. "**వరమే వ్యోమవ్, వరమే వ్యోమవ్ ఓం ఓం ఓం**..............." ఇంక ఏమీ వినద్దు.

**<u>ఆ మహాశాంత స్థితిలో వుండిపోండి</u>** **:** శబ్దోచ్చారణ జరిగినపుడు రెండు పనులు ఒకేసారి జరుగుతాయి. ఒకటి ఆ శాంతి భంగమవుతుంది. ఆ అనంతమైనటువంటి శాంతి పోతుంది. నిశ్శబ్దంలోంచి శబ్దము ఏర్పడుతుంది. మనము ఏ శబ్దము ఉచ్చారణ చేసినా వువ్వు, ఆవు, దేవుడు, విష్ణువు, రాముడు, కృష్ణుడు........ వరమే వ్యోమన్. ఇది ఎందుకు మీరు ఉచ్ఛారణ చేయగలుగుతున్నారు? ఎందుకు మీరు వినగలుగుతున్నారు. మీ మనస్సులలో, మీ మెదడులలో, మీ శిరస్సులో ఏదో పేరు పెట్టుకోండి మీరే. అక్కడ వరమే వ్యోమన్. ఆ అనంతమైనటువంటి శాంత స్థితి ఉన్నది. ఉంది కనుకే మీరు ఈ శబ్దాలు వినగలుగుతున్నారు. ఈ శబ్దాలు మీరు ఉచ్ఛారణ చేయగలుగుతున్నారు. అందుచేత ఆకాశతత్వమే లేకుంటే శబ్దాల ఉచ్ఛారణ జరుగదు. వినికిడి జరగదు. అందుచేత ఈ జ్ఞాన కర్మేంద్రియాలు ఆకాశతత్వానికి సంబంధించినవి. చెవులు శబ్దమును గ్రహించేటటువంటివి. ఆకాశతత్వం యొక్క కర్మేంద్రియం. వరమే వ్యోమన్ అక్కడ మీరు ఈ రెండే ఉపయోగించుకునేది నాలుక, చెవులు. నాలుకను ఉపయోగించుకుని స్మృతి. ఇదివరకు ఉచ్ఛారణ చేసినవి గుర్తుచేసుకుంటాము. స్మృతి. చెవుల ద్వారా శృతి. శృతి, స్మృతి వేదాలకు ఇంకొక పేరు ఇది.

**<u>శబ్దము - నిశ్శబ్దముల సంధి</u>** **:** జ్ఞానేంద్రియానికి సంబంధించినది శృతి , కర్మేంద్రియానికి సంబంధించినది స్మృతి, మన మనస్సులలో కొన్ని పదముల యొక్క స్మృతి లేకుంటే మీరు మాట్లాడలేరు. నేను అంటే దాని అర్థం ఇది. దేవుడు అంటే దాని అర్థం ఇది. కర్ర అంటే అర్థం ఇది, అని ఆ శబ్దముల యొక్క స్మృతి మీకు లేకపోతే వాక్కు లేదు. కానీ వాక్కు ఏమిటి " **ఋచే అక్షరే వరమే వ్యోమన్** అక్కడ నుంచి మనస్సుని దాటి పోనివ్వకండి ఆ శాంతమైన స్థితి. ప్రశాంతమైనటువంటి స్థితి అక్కడ ఈ శబ్దము, నిశ్శబ్దము. శబ్దము, నిశ్శబ్దము యొక్క సంధి. నిరంతరం జరుగుతూ ఉంటుంది. అది జరుగుతూ ఉన్నంత వరకు మీ శరీరం ఉంటుంది. అది ఎప్పుడు ఆగుతుందో అప్పుడు మీ శరీరం పడిపోతుంది. మృత్యువు వచ్చింది అంటాము. ఆ టెక్నిక్ తెలిసినప్పుడు ఆ శబ్దము ఆగదు. అందుచేత ఆ శబ్దం దాని యొక్క లక్షణం ఆపాల్సిన పనిలే అసలు అది. మీరు అక్కడ నుంచి చేతలు ఆపుతున్నారు. కనుక అది ఆగిపోతుంది. పూర్తి ఏకాగ్రతతో "ఓం" అక్కడ ఉండండి ఇక్కడికి రాకండి. నేను, నా

కుటుంబం నా శరీరం, నా బాధలు ఇవి పట్టించుకోకండి. మరి సినిమా హాలులోదోమలు కుడితేగీక్కుంటాం. కాని దోమ కుట్టిందని మీకు గుర్తుండదని నా నమ్మకం. ఎక్కడ వుంటుంది మనస్సు సినిమాలో ఉంటుంది. అలాగా ఇక్కడ కూడా మీ చేతనత్వము. మీ ఆకాంక్ష, మీ కోరిక, మీ గమ్యం, మీ లక్ష్యం ఓం.......... మిగతావి పట్టించుకోకండి. శరీరము ఆ అనుకూల పరిస్థితులకి ఎలా మారదలచుకుంటే అలా మారుతుంది. కానీ ఎక్కడ వుండాలి మీరు?

**<u>యోగస్థ: కురు కర్మాణి ", ఏమీ కోరకండి</u>** ఆ టెక్నిక్ అర్థం చేసుకోండి. అంత కంటే ఇంకేమి లేదు అమరత్వానికి. ఈ ట్రిక్ అంతే ఇక్కడ నేర్చుకొని ఈ ట్రిక్ మీరు నిత్య జీవితంలో ఉపయోగించుకోవాలి. ఎప్పుడు మీరు జీవించినా " **అనన్యా: శ్చింతయంతోమాం, యోజినా: పర్యుపాసతే తేషాం నిత్యాభియుక్తానాం యోగ క్షేమం వహామ్యహామ్** " నీవు ఏమి ప్రయత్నం చేయక్కర్లేదు నీ భాద్యతల కొరకు కానీ, నీ రోగ నివారణకు కానీ, నీకున్న బాధలు పోగొట్టుకోవటానికి కానీ నీవు ఏమి చేయనక్కర్లేదు. సహజముగా "**ఋచో అక్షరే పరమే వ్యోమన్**" అందులో వున్నటువంటి ఆ శబ్దప్రకంపనలు ఆ వేదం యొక్క ప్రకంపనలు. నిరంతరం కూడా అనంతమైనటువంటి ఆనందాన్ని యిచ్చేటటువంటి ప్రయత్నంలోనే వుంటాం మనం. దాన్ని వినము, ధ్యానం చేస్తున్నప్పుడే కాదు, తర్వాత కూడా మీరు ఆ స్థితిలో వుండాలి. చూస్తున్నా కూడా మీరు ఆ స్థితిలో ఉండాలి. వింటున్నా కూడా మీరు ఆ స్థితిలో ఉండాలి. ఒకరి మీద ఒకరు జోక్‌లు వేసుకొన్నప్పుడు కూడా మీరు ఆ స్థితిలో ఉండాలి. వుండవచ్చు. సైకిల్ నడపడం మొదట్లో చాలా కష్టం. తర్వాత జోక్‌లు వేసుకొంటూ వెళ్ళిపోమా! అలాగే అన్ని పనులు చేసుకొంటూ కూడా ఓం. చాలా జాగ్రత్తగా ఆ ఆలోచనా నరళిని మీ శరీరం నుంచి మీ బుర్రల్లోకి ప్రవేశించనివ్వండి. ఏమి చెబుతున్నాను.

**<u>నిశ్శబ్దము యొక్క లక్షణం శబ్దము.</u>** శబ్దము లయమయిపోయి నిశ్శబ్దము, నిశ్శబ్దము అయిపోయి శబ్దం కా-ల-ము. మూడు అక్షరాలు అన్నా "కా" అనేటటువంటి శబ్దోత్పత్తి అయింది, పడిపోయింది. పడిపోయాకే రెండో అక్షరం వస్తుంది. "**ఋచో అక్షరే పరమే వ్యోమన్**" "కా" అవ్వాక "ల" ఎప్పుడు వస్తుంది. "ల" అవే సౌండు "కా" సౌండు పడిపోతేనే. లేకపోతే ఒకదానికి ఒకటి ఢీ కొట్టుకొని ఫాస్ట్‌గా క్యాసెట్ తిప్పేసామనుకోండి ఏమవుతుంది, గజి బిజి అయిపోతుంది. అంచేత స్పష్టమైనటువంటి వినికిడి శృతి. శృతి మీకు ఉంటే అర్థమేమిటంటే శబ్దము, నిశ్శబ్దము. శబ్దము, నిశ్శబ్దము, శబ్దము, నిశ్శబ్దమూ ఇంతే భాష అంటే. ఇంగ్లీష్‌లో మాట్లాడుకోండి



మీరు, తెలుగులో మాట్లాడుకోండి మీరు, సంస్కృతంలో మాట్లాడుకోండి మీరు, ఏ భాషలోనైనా మాట్లాడుకోండి ఏమిటది ఒక శబ్దము, ఒక నిశ్శబ్దము, శబ్దము, నిశ్శబ్దము. శబ్దము విలక్షణ దాత కల్గివుంటే నిశ్శబ్దముగా శాంతముగా అన్ని శబ్దాలను తనలో ఇముడ్చుకుపోతుంది. 'కా' అనే అల శబ్దాలలోంచి లేస్తుంది. అల సముద్రంకంటే భిన్నంగా కన్పిస్తుంది. మళ్ళీ అది ఎందులో పడిపోతుంది? సముద్రంలో పడిపోతుంది. అలాగే శబ్దము, నిశ్శబ్దము, శబ్దము, నిశ్శబ్దము, శబ్దము, నిశ్శబ్దము ఇదే భాష. ఇది ఎవుడయితే మీకు అర్థమవుతుందో భాష అంతా కూడా నిశ్శబ్దంలో నుంచి వచ్చినటువంటి శబ్దం. ఇంగ్లీష్‌లో దాన్ని ఏమంటాము "**వాయిస్ ఆఫ్ సైలెన్స్**" నిశ్శబ్దం యొక్క భాష. అంచేత వున్నది ఒకే భాష. రాబోయేటటువంటి ఒకే భాష ఏమిటంటే ఇది మీకు అర్థమయితే దీనికి టెక్నికల్ పేరు పెట్టారు. శబ్దానికి మంత్రము అని నిశ్శబ్దానికి బ్రాహ్మణము అని మన ఋషులు నిర్వచించారు. వారు ఆ పేరు పెట్టారు దానికి, అంచేత

**<u>వేదము అంటే ఏమిటి?</u>** ఓం, మౌనంలో వున్నారా మీరు. బ్రాహ్మణము అందులోంచి రకరకాలయినటువంటి వాక్కులు పుట్టుకు వస్తున్నాయి. ఏ భాషలోనైనా వాక్కుకు రావచ్చు అది. శబ్దము గురించి మాట్లాడుతున్నాము తప్ప, భాష గురించి మాట్లాడడం లేదు. అంచేత ఇది ఎవడికి అయితే అర్థమవుతుందో రామకృష్ణ పరమహంస చెప్తాడు, నాకు జంతువుల భాష కూడా అర్థమవటము మొదలెట్టిందని అంచేత ఆ నిశ్శబ్దంలోంచే ఆ వాక్కులు కూడా వస్తున్నాయి. ఆ మంత్రాలు కూడా వస్తున్నాయి. అంచేత సర్వజ్ఞత్వము రావటానికి మీరు కాస్త జాగ్రత్తగా అర్థంచేసుకొంటే ఇదే టెక్నిక్ మీకు రాలేదు. అంటే తప్పు మీదే. టెక్నిక్ ఇదే. ఇంకో టెక్నిక్ లేదు. సర్వజగత్తుకి "తత్ర నిరతిశయం ......." ఈ మాటలు విన్న తర్వాత కూడా మీరు ప్రాక్టీస్ చేయండి. అక్కడ వుండి పోవటానికి కొత్త కదా విచిత్రంగా వుంటుంది. తమాషాగా వుంటుంది. అలవాటయిపోతే ఏమవుతుంది అలవాటయిపోతే " **సర్వ ధర్మాన్ పరి........**" (గీత 18 అ 66 శ్లో) నేను గ్యారంటీ ఇస్తున్నాను. సర్వ ధర్మాన్ పరిత్యజ్య ఎక్కడ ? ఆస్థితిలో వున్నపుడు. ఆస్థితిలో లేకుండానే వదిలేస్తే మరి తప్పే అది. మీరు ఆ స్థితిలో వుండటానికి ప్రయత్నంచేయండ

**<u>. దాంట్లో మీరు భాద్యత వదిలి వేసినా ఆయన చూసుకొంటాడు.</u>** వుండి పోగలిగితే. అసలు ఈ గొడవే లేదుగా అంచేత వుండిపోలేక పోతున్నామని బాధపడకండి, అది అయిపోతే అసలు అయిపోయిందంతా. "**సర్వ ధర్మాన్ పరి.........**" మీ ప్రాక్టీస్ ఈ విధావాన్ని గురించి " **సు దురాచారో**" జీవితమంతా తప్పులే చేసాడు. దూరాచారో లో ' సు ' ఏంటి.

సుదురాచారో బ్రహ్మాండంగా తప్పులు చేసాడు. " **అపిచేత్సు దురాచారో ........ సాధురేవస........వః** " వాడు సాధువే నేను యిస్తున్నాను గ్యారెంటీ అంటాడు. ఆ జగద్గురువు ఆ మహాశూన్యం అంచేత నా దగ్గరకు వస్తున్నాడు వాడు ఇంత అద్భుతమైనటువంటి సాధన విధానాన్ని అమరత్వాన్ని పొందేటటువంటి సాధనాన్ని నేర్చుకోవటానికి కనుక సాధువే అంటాడు. అలవాటు చేసుకోండి, అవగాహన చేసుకోండి, శబ్దం, నిశ్శబ్దం ఏ ఆలోచనా లేనటువంటి స్థితి, బ్రహ్మణం ఆస్థితిలో వున్నవాడు బ్రాహ్మడు. టెక్నికల్ వర్డ్ ఎందుకు ఆ మాట పెట్టవలసి వచ్చింది. ఆ మాటలో వున్నటువంటి డీపర్ మీనింగ్ మెల్లమెల్లగా తెలుసుకొందాం. మంత్రము, శబ్దము. శబ్దము, నిశ్శబ్దము, ఆలోచనలు. ఆలోచించలేని స్థితి. ఆలోచనలన్నీ శబ్దమే. వుండి పోండి అక్కడ. గుర్తుంచుకోండి. ఎవడికి ఇది అర్థమవుతుందో "**సమృత్యుం తరతి**" వాడు మొత్తుకొనేది ఉపనిషత్తులో . ఋషులు, ఎన్ని సార్లు చెబుతారు? ఇదే, బాబు "**మేవం వేద**" ఇది ఎవరికి అర్థమయినదో "**సమృత్యుంతరతి**" తరించి పోతాం.

**<u>మీరు ఎందుకు పూర్తిగా ప్రయత్నించరు ?</u>** ఇంత అద్భుతమైనటువంటి లక్ష్యము మనకు వున్నప్పుడు ఇంత అద్భుతమైనటువంటి మనమే అమరులుగా మారిపోగలము అన్నప్పుడు ఎందుకు మీరు అసలు పూర్తిగా ప్రయత్నించరు? ఈ ప్రయత్నం సాధన తర్వాత కూడా ప్రయత్నించాలి, ప్రార్థన, సాయంత్రం చాలా అనుకూలమైననటువంటి కాలము, తర్వాత కూడా "**యోగస్థః కురు కర్మాణి**" మంత్ర బ్రాహ్మణయోః వేద నామధేయం శబ్దం, నిశ్శబ్దం అంతే మీరు ఏమీ పట్టుకోనక్కర్లేదు, మౌన వ్యాఖ్య ప్రకటిత పరబ్రహ్మ తత్వం. పరబ్రహ్మ తత్వం అంతా మౌనం యొక్క "వ్యాఖ్య" లాగించండి ఈ కాలంవున్నదే ముఖ్యంగా ఈ ఎలక్షన్స్ పీరియడ్. వోటింగ్ చాన్స్ లాగించండి. ఈటైం అవుదు ఈ 5,6 రోజాలు ఎంత అవస్థపడగలిగితే అంత అవస్థపడండి, ప్రయత్నించండి లాగించండి దాన్ని కాని ఆ వేదము ఆ శబ్దము, ఆ శబ్దానికి ఒక విశేషమైనటువంటి శక్తి వుంది ఆర్గనైజింగ్ ఎబిలిటీ. ఆర్గనైజ్ చేస్తుంది మీ యొక్క ఆలోచనలను కుక్క అన్నామనుకోండి ఖచ్చితంగా మీ మనసులో ఆవు రాదు. ఆవు అన్నామనుకోండి ఆవు యొక్క బొమ్మ వస్తుంది తప్ప కుక్క యొక్క బొమ్మ రాదు, అంటే ఏమి జరిగింది శబ్దమెప్పుడైతే మీరు ఉచ్చారణ చేసారో, ఆ శబ్దం యొక్క స్వరూపము మూర్తీభవించుచున్నది. ఆ శక్తి అర్థం చేసుకోండి. ఎంత శక్తి మీకు రాబోతున్నదో అర్థంచేసుకొంటే మీరు ఏ వాక్కును అర్థము చేస్తుంటారో ఆ వాక్కు యొక్క స్వరూపము "**తదా ద్రష్టుః స్వరూపే అవస్థానం**" అంటే ఏంటవుతుంది. ఆ అనంతమైనటువంటి శాంతమైనటువంటి ఆ చేతనత్వపు యొక్క పరమ శూన్యస్థితిలో నిశ్శబ్దస్థితిలో మీరు ఏ వాక్కును ఉచ్చారణ చేస్తారో ఆ వాక్కు తక్షణమే రూపుదాలుస్తుంది. సైన్స్ అది మీరు తప్పించుకోలేరు దాన్ని. అది పవర్.



**<u>కల్పవృక్షం, కామధేనువు, పరుశువేది</u>**. కాని అది మీరు శాంత స్థితిలో ధ్యానం చేయాలి. ఏ ఆలోచనా లేని స్థితి ఆ ఆలోచనా రహితస్థితినే ఆలోచన వచ్చినవుడు ప్రకృతి, ఆలోచన రహిత స్థితి వున్నప్పుడు దానిని శివం, శాంతం, అద్వైతం, చతుర్థం, మన్యతే, స ఆత్మ, అద్వైతంస్థితి ఇంకొకటి ఏమీలేనటువంటి స్థితి. శివస్థితి అలాంటి శివస్థితి . శాంతస్థితి, మౌన స్థితి, నిశ్శబ్దస్థితి శక్తిగా ఎప్పుడు మారుతుంది? శబ్దము వస్తే ఆ శబ్దము 3 రకాలుగా పనిచేయవచ్చు, 4 వ రకంగా పనిచేయదు, సృజనాత్మకంగా పనిచేయవచ్చు, పరిపాలనా శక్తిగా పని చేయచ్చు, లేకపోతే లయం చేయవచ్చు, అది నిన్న సౌందర్యలహరిలో మనం చదువుకున్నాం దీని గురించి,"**శివ శక్త్యా యుక్తో**........" అంచేత ఎంతో పూర్వజన్మ విశేషం వల్ల ఈ అద్భుతమైనటువంటి సత్యాన్ని మనం పట్టుకోగలం. మౌనం మహాశూన్యం. ఓం **తస్యవాచకః ప్రణవః** ఈ శక్తి అనంతమైనటువంటి శక్తి కొంచెం మీకు లాభించిన ఏమవుతుంది?

"స్వల్ప మప్యస్య ............' మొత్తం ఈ శక్తి రాదు అంత తొందరగా. మరి రాకపోతే ప్రతిరోజూ ఒక కణము,ఒక కణము,ఒక కణము మీకు లభించిన ఏమి జరగబోతుందో చెబుతున్నాడు. తర్వాత "**తపీయాంసుంపాంసుం తపచరణ** ..............." అశాంతి స్థితిలో శబ్దాలు పుత్పత్తి అవుతాయి.

**<u>బ్రహ్మ విష్ణు మహేశ్వరః</u>** మనము కూడా మాట్లాడదలచుకొంటే మనము మ-న- ము "మ"అనే అక్షరం ఉత్పత్తి అవాలి, లయ అయిపోవాలి. "న" అనే అక్షరం సృజించబడాలి, పైకి లేస్తుంది - పరిపాలన - మరల ఏమవాలి అది లయం అవుతుంది. బ్రహ్మ, విష్ణు, శివ తప్పదది. దానికి పేర్లు వాళ్ళు ఎందుకని పెట్టారు? ఆ పేర్ల వెనకాతల ఎంత అద్భుతమైనటువంటి జ్ఞానవిజ్ఞానం వుంది తర్వాత మరలా అర్థం చేసుకొందాం. అంచేత ముందు వాళ్ళ భాష నేర్చేసుకొందాం. కెమిస్ట్రీలో కెమికల్ లాంగ్వేజ్ ఎలా నేర్చుకొంటామో, ఫిజిక్స్‌లో ఫిజిక్స్ లాంగ్వేజ్ ఎలా నేర్చుకొంటామో ఆ మౌనం యొక్క భాష వేదము. వేదాలు ఆ మౌనం యొక్క భాష కనుక వేదాలు అపౌరుషేయాలు. మౌనం ఎవరు ఉచ్చారణ చేస్తారు. ఎవరు ఉచ్చారణ చేయదు. ఉచ్చారణ చేస్తే ఎవడో చేస్తాడు. మౌనానికి చేసేవాడు వుండక్కరలేదు కదా. ఆకాశం వుంటే చాలు, ఆకాశంలో "**ఋచో అక్షరే పరమే వ్యోమన్** ................" ఈ దేవతా శక్తులన్నీ కూడా బ్రహ్మ, విష్ణు, శివుడే కాదు అన్ని దేవతా శక్తులు కూడా. "**అధి విశ్వే నిషేదుః**" ఈ విశ్వంలో వున్నాకూడా అక్కడ నివసిస్తున్నాయి. ఆ "**పరమే వ్యోమన్**"లో "**యస్తన్న వేదా** ........................ **కరిష్యసి**" నన్ను ఏమి చేయమంటావు, వుందది ఇక్కడ, చెబుతున్నాను వినటం లేదు. నన్ను ఏమి చేయమంటావు ." **కిం ఋచా కరిష్యసి**..........." కానీ, ఆ పవర్‌లో "త్రైగుణ్య విషయావేదా నిస్త్రైగుణ్యో భవార్జునా"

మూడు రకాలుగా మీరు ఆ పవర్‌ని విశదీకరించవచ్చు. బ్రహ్మ, విష్ణువు, శివుడు. మొట్టమొదట ఏమిటి ఈ పుస్తకం తీసి ఇక్కడ పెట్టాలి అని ఇక్కడ తీసాను ఇది తీసేముందు ఏమి వచ్చేవుంటుంది నా మనస్సులో ఈ ఆలోచన వచ్చేవుంటుంది. అది బ్రహ్మస్థితి ఆలోచన వచ్చాక పుస్తకం ఎత్తా. ఇక్కడ పెట్టాలి. ఇక్కడ పెట్టాక నేను ఎంతసేపు పట్టుకోవచ్చు ఇది. మీ ఇష్టం, నా ఇష్టం. పరిపాలనా శక్తి. ఇక్కడ నుంచి ఇక్కడికి వెళ్ళేలోపల అది ఎంతసేపు ఆ స్థితిలో వుంటుంది. స్థితి కారకుడు అంటారు. అందుకే దానిని, విష్ణువు ఆ స్థితిలో వుంచుతాడు. పెట్టేసావు. చెయ్యి తీసేసావు లయం అయిపోయింది. ఇంక క్రియ అయిపోయింది కదా అంచేత ప్రతిచోట కూడా ఆ 3 ఉంటాయి. బ్రహ్మ, విష్ణువు, శివుడు. త్రైగుణ్య విషయావేదా. ఈ 3 గుణాలుంటాయి. బ్రహ్మ గుణంవుండచ్చు. దాన్నే బ్రాహ్మణ గుణం అంటారు. లేకుంటే విష్ణువు గుణం వుండచ్చు. దాన్నే సత్వ గుణం అంటాము. లేకపోతే లయం అయిపోయే గుణం వుండచ్చు. దాన్నే తమోగుణం అంటాము. పేర్లు మారాయి. కాని అన్నీ కూడా తిరిగి తిరిగి ఆ మూడింటి దగ్గరకే వస్తాయి. ఆ నిశ్శబ్దంలోని ఈ గుణాల యొక్క శబ్దాలు కూడా మనం పట్టుకున్నాం. **"హ్రీం"** బ్రాహ్మీ శక్తి **"శ్రీం"** వైష్ణవ శక్తి **"క్లీం"** శాంభవి శక్తి. మొత్తం ఏదో ఒకటి తెలిస్తే అన్నీ తెలుస్తాయో చూడండి. ఆ మౌనంలోకి మీరు వెళ్ళగలిగితే **"తదీయాంసుంపాంసుం ............."** ఆ మౌనం లోంచి ఒక కణం వచ్చిందట. ఒక కణం బయటికి వచ్చింది. కణం బయటికి వస్తే ఏమయిందట **" విరంచిన్ సంచిన్వన్ విరచయతి "**

**త్రిమూర్తులు ఏం చేసారు?** బ్రహ్మ ఏమి చేసాడుట ఈ 14 లోకాలును కూడా ఏ విధమైనటువంటి కంటిన్యుటీలో బ్రేక్ లేకుండా సృష్టించేసాడు. సంపూర్ణ మౌనం లేదు ఇక్కడ. ఇది ఒక పార్టు మాత్రమే. పురుష సూక్తంలో మనం చదువుకుంటుంటాం. " **త్రిపాదాస్యామృతం దివి"** అమృతత్వం పైన 3 పదాలలో వున్నది. ఇక్కడ వున్నది ఈ మృత్యువు పొందేటటువంటిది మాత్రం ఒక పార్టే. దీన్ని క్రియేట్ చేసాడుట బ్రహ్మ ఎంత? కొంచెం తీసుకొని దాన్ని **"విరంచి సంచిన్వన్"** తీసుకొని సంచయనం చేసి సృష్టించాడు. ఎంత? ఒక కణాన్ని, విష్ణువు యొక్క అవతారమూర్తి అయినటువంటి అనంతుడు వెయ్యిపడగలతో ఈ భూమిని భరిస్తూవుంటాడు. అతికష్టం మీద, కానీ ఈ భూమి దేనివల్ల తయారైంది? ఆ మౌనంలోనే ఒక కణం వల్ల. ఈ లోపల శివుడు ఏం చేస్తుంటాడు. ఇదంతా నాశనం చేసేసి ఆ భస్మం అంతా ఒళ్ళంతా రాస్తాడు. " **భవతే భవేశ్మ ధూళవ విధిం"** ఇది కూడా దేనివలనట? ఒక కణం వల్ల. ఆ మౌనం యొక్క శక్తి చెబుతున్నాడు ఇక్కడ కూడా. అంత అద్భుతమైనటువంటి శక్తి వదులుకొని మళ్లా మనము బయటికి వచ్చేసియిలాంటి కోరికలలోనే తిరుగుతూ ఉంటే ఏమంటాము. త్యాగగుణం అనం అది మూర్ఖత్వం అంటాము.



**ఇంత అద్భుతమైనది ఉన్నది. ఇదే రహస్యం.** ఇంతకంటే మీకు తెలియాల్సింది ఏమీ లేదు. అందుకే ఇదంతా కూడా ఏమని చెబుతావు. **"పేక్రెట్ డాక్టిన్"** రాజ విద్య, రాజగుహ్యం. అందుచేత అంత ఇది సింపుల్ అని చెప్పినా ఏది చెయ్యి చూద్దాం. ఈత కొట్టటం కష్టమా, సులభమా. నీళ్ళల్లో తోస్తే తెలుస్తుంది. ఈత వచ్చిన వాడికి చాలా సులభం. అరే ఇంతేనా అంటాడు. ఈత రానివాడికి చచ్చాడే వాడు. అంచేత కష్టమా, సులభమా కాదు అక్కడ **"తత్ర స్థితే యత్నః అభ్యాసః"** ప్రయత్నిస్తే చాలా సులభంగా వస్తుంది. ప్రయత్నించక పోతే ఎప్పటికీ రాదు. ఇది మన మనస్సులో గుర్తు ఉంచుకొని **ఓం**.......... లాగండి, సాధించండి, మనస్సుని లొంగదీయండి దాన్ని రేపు చేస్తాను, ఎల్లుండి చేస్తాను నువ్వు అమరత్వం పొందుతాను అంటే ఎల్లుండి అమరత్వము పొందుతాను అనేవాడు దొరుకుతాడు, మనము దొరికాము గురువులకి.

**కార్యక్రమాలు - అవగాహన** ఆ మౌన స్థితిలో వుంటూ మనము చేసేటటువంటి కార్యక్రమాలను మళ్ళీ ఒక అవగాహన కొద్దాం. మొట్టమొదటిది మనం ఈ విజ్ఞానాన్ని శాస్త్రీయంగా " **వేదిక్‌యూనివర్శిటీ** " రూపంలో అంద చేయటానికి ప్రయత్నిస్తున్నాం. ఈ ఆదివారం, పై ఆదివారం లోపల దీని యొక్క పరిపూర్ణమైనటువంటి రూపకల్పన జరిగిపోవాలి. ఎన్ని సంస్థలు రెడీ అవుతాయో అన్ని సంస్థలలోనే మనం పరీక్షలు పెట్టేస్తాం. దీనికి ప్రతి ఒక్కళ్ళు ఆలోచించండి. ఏం చేయగలమో ఏం జరుగుతున్నాయో అని మీకు తెలియాలి. దానికి పేరు ఏమి పెట్టుకున్నాం మనం " **సప్తఋషి వేద విశ్వ విద్యాలయం**". దానికి అనుబంధ సంస్థలుగా మనము అనుగ్రహ పీఠాలన్నింటిని కూడా ఏదో పేరు పెట్టాను. **"బ్రాహ్మీ అనుగ్రహ వేద పీఠం", "వైష్ణవ అనుగ్రహ వేద పీఠము", "శాంభవి అనుగ్రహ పీఠము"** ఇలా మనం పెట్టుకున్న పేర్లన్నీ అనుగ్రహం ప్రక్కన వేదపీఠం అని చేర్చేస్తాం. ఈ ఆదివారం కాకుండా వచ్చే ఆదివారం ఎగ్జామినర్స్‌గా ఇద్దరు వెళ్ళాల్సి వస్తుంది. పరీక్షలు కండక్ట్ చేశాక అక్కడ నుంచి సీల్డ్ కవర్సులో ఆన్సర్స్, పేపర్స్ అవి తీసుకురావల్సి వస్తుంది. సీల్డ్ కవర్స్‌లోనే మీరు క్వొశ్చన్ పేపర్స్ అవి తీసుకెళ్తారు. అక్కడ ఏ విధంగా అయితే యూనివర్శిటీ ఎగ్జామినేషన్స్ జరుగుతాయో వాళ్ళు సంతకం పెట్టించటము సీల్డ్ బ్రేక్ చేయటము అవంతా జరుగుతాయి.

**వైదిక విభాగాలు - పని** రెండవది " **వేదిక్ ఇండస్ట్రీస్**" దీని గురించి సహజమైనటువంటి రూపకల్పన మనకు రావటము లేదు. ధ్యానస్థితిలో కూర్చుని మనము చేసేటటువంటి దానిలో " **విజయార్ వేదిక్ ట్రస్ట్ ఇంటర్నేషనల్ ఒక ఛారిటబుల్ ట్రస్ట్**" లాభానికి సంబంధించినటువంటిది ఏమీ చేయదు. ఏమీ

చేయకూడదు, చేయవలసిన అవసరం లేదు. అంచేత మీలో ఈ వేదిక్ బిజినెస్ యాంగిల్‌లో డెవలప్ చేసుకొంటున్న వాళ్ళకండి మీరు, **"విజ్ఞయార్ వేదిక్ ట్రస్ట్"** కి దానికి ఏ విధమైనటువంటి సంబంధము ఉండదు. కాని **"విజ్ఞయార్ వేదిక్ ట్రస్ట్"** లాభాలలో మాత్రం పాలుపంచుకొంటుంది, ఎందువలన ఐడియాస్ దానివి కనుక. వేంకటేశ్వర స్వామిని చాలా మంది బిజినెస్ పార్ట్‌నర్‌గా పెట్టుకొంటారు. పాపం వేంకటేశ్వర స్వామి ఏమి చేస్తాడో కాని నాకు తెలియదు. నోరు మూసుకొని యిచ్చేస్తారు కదా. అలాగే **" విజ్ఞయార్ వేదిక్ ట్రస్ట్"** ఏమి చేస్తుందో మీకు తెలియదు కాని నోరు మూసుకొని ఇచ్చేస్తారు మీరు. ఎంత, నాకు ఐడియా లేదు. కాని నాకోరిక ఏమిటి? నేను చెప్పాను గదా నాకు వేటితోనూ సంబంధం లేదని కేవలం ఈ 4 నెలల కోసమే నేను చేస్తున్నాను. తర్వాత నా పని ఏదో నేను చూసుకొంటాను. అంచేత మీ గురించి నేను చాలా సీరియస్‌గా ఆలోచిస్తున్నది ఏమిటంటే వాణిజ్యం విభాగాన్ని వాణిజ్య విభాగంగానే ఉంచండి. ఎదగండి కోటీశ్వరులు కండి, కాలేక పోయారో మేము చేయగలిగేది ఏమీ లేదు. **"కింబుచా కరిష్యతి"** నన్ను ఏమి చేయమంటావు? అనంతమైనటువంటి ఆ శక్తి ఉన్నది. ఆ శక్తే అన్ని సంపదలకి కారణం. ఆ శక్తితో స్పర్శవున్నటువంటి వాడు మట్టి తీసి ఇచ్చినా కూడా రోగనివారణ అయిపోతుంది. అనుభవమే కదా మీకు. మీరు వ్యక్తిగతంగా అంత శక్తి సంపాదించుకోలేక పోతే సామూహికంగా అక్కడ అంత శక్తి సంపాదించుకోండి. ఆ చోటులో ఎక్కడయితే ఈ ఇండస్ట్రీస్ మనం పెడదామనుకొంటున్నామో, అక్కడ ఈ కార్యక్రమాలు జరుగకపోతే అది వృథా. ఏ కార్యక్రమం? మౌనంగా ఉండేటటువంటి కార్యక్రమం **"మౌనో అక్షర వరమే"** నేనేమి చేసేది **"కింబుచా కరిష్యతి"** అన్నా నేను మాత్రం ఏమి చేస్తాను. మీరు ఉపయోగించుకోండి దాన్ని. ఉపయోగించుకుంటున్నారా లేదా ? శ్రావణ పౌర్ణమి నాడు 108 ప్రాడక్ట్స్ రావాలి అని నేను ఒక చిన్న కోరిక కోరితే అమావాస్య వచ్చేసింది ఏమీ కదలలా. నక్రియత్వమా లేదు అడగండి వాడినే. లోపల వున్నటువంటి ఆ రథసారథిని **" యతీనాం బ్రహ్మా భవతి సారథిః"**అడగండి వాడిని ఎందుకు రావటం లేదు, ఎందుకు చేయలేకపోతున్నాం అని. ఎందుకు చేయలేకపోతున్నాం ? లక్ష్యం లేదు, నియమం లేదు, పెట్టుకోవాలి మీరు. అంచేత రేపు సాయంత్రం లోపల ఏ ప్రాడక్ట్స్ రాస్తున్నామో, ఆ ప్రాడక్ట్స్ యొక్క పేర్లు నాకు లిస్టు రావాలి. కాని నేను చెబుతున్నాను కదా **"విజ్ఞయార్ వేదిక్ ట్రస్ట్ ఇంటర్నేషనల్"** కి వాణిజ్య విభాగంలో వచ్చేటటువంటి వాటికి ఎటువంటి సంబంధము లేదు. ప్రాడక్టు సజెస్ట్ చేసాము. ఏమి చేయాలో చేసాము. దాన్ని మార్కెటింగ్ చేసుకోండి. పదిమందికి చెప్పండి. మహాకాల చక్రవర్తికి అది ఇంట్రస్ట్ అయిన విషయం కనుక ఖచ్చితంగా మీరు ఎదుగుతారు.



ఎదగలేకపోతున్నారా. **"కింబుచా కరిష్యతి "** నన్ను ఏమి చేయమంటారు, ఎదగలేక పోతున్నారు మీరు. ఎదగ గలిగారో చివరి లైన్ ఉంది కదా **" య ఇత్తద్వి దుస్త ఇమే సమానతే"** మీ యిష్టం అది. కానీ చాలా ఆలస్యం చేసుకొంటున్నారు మీరు. ఏమి చేయాలో నేను చెప్పలేను. కాని ఏమి చేయాలో ప్రాడక్ట్స్ తెలుసు మీకు. మార్కెటింగ్ చేయాలి. ఎడ్వర్టైజ్‌మెంట్ చేయాలి. దాని వలన వచ్చేటటువటి లాభాలు మీరనుభవించండి. " విజ్ఞయార్ వేదిక్ ట్రస్ట్"కి ఆ ప్రాడక్ట్స్ సజెస్ట్ చేసింది కనుక ఈ విధి విధానము. ఈ ఐశ్వర్యాలుమీకు రావటానికి కావలసినటువంటి టెక్నిక్ చెప్పింది కనుక దానికి మీరు ఏమి ఇస్తారు అన్నది గ్రూప్ నిర్ణయించుకోండి. ఎలాగో నాకు తెలియదు. దీని తర్వాత మరలా మాస్టారు ఏమి చేయమంటారు, ఎలా చేయాలి అని మాత్రం నన్ను అడగకండి భలే టైం వేస్ట్ అవుతుంది నాకు ఇది నా ప్రాడక్ట్స్ కాదు నాకసలది రుచించేటటువంటి విషయం కాదు కానీ ఎందుకు చెప్పాను? కోటీశ్వరులు అవటానికి ఒక ఛాన్స్ ఉంది చూసుకోండి. మాకు అఖ్ఖర్లేదు శుభం. కావాలి మరీ మరీ శుభం. మొదలుపెట్టి వదిలేస్తాము చాలా సంతోషము. మొదలుపెట్టము ఇంకా సంతోషము. నిద్రపోతాము హాయిగా పడుకోండి మీ ఇష్టం అది.

## మూడవది పొలిటికల్ వింగ్ :-

మహాకాల చక్రవర్తి యొక్క సామ్రాజ్య స్థాపనకి బొమ్మలు తయారు చేయించాను. అవి ఏమయినాయి అని మరలా నేను అడిగితే కాని రావటం లేదు. చెప్పా ఏం చేయాలో. దాన్ని ఫోటో తీయించండి. ఫోటో తీయించాక అడ్రస్‌లు కావాలన్నా ప్రతిరోజూ 5 ఉత్తరాలు వెళ్ళాలని చెప్పా, వెళ్ళుండవు. మరలా నేను అడగాలి. అసలా నిర్లక్ష్యం ఉందే "కింబుచా కరిష్యతి" ఏం చేస్తున్నారు మీరు. మీ ఆలోచన ఏమిటంటే ఏమి చేయకుండా అన్నీ వచ్చేయాలి మీకు. కాని శ్రీకృష్ణుడు ఏమంటాడు - **" మయాధ్యక్షేణ ప్రకృతి సూయతే స చరాచరం "** - నా యొక్క అధ్యక్షతన ఈ స చరాచర ప్రకృతి నిర్మించబడుతుంది. అయినా కూడా నేను నా పనిని మానను అంటాడు. త్రికాల సంధ్యావందనం ఆయన చేసేవాడు. ఎప్పుడు మానలా ఆయన. అందుచేత చెప్పింది గుర్తుంచుకోవటమే మీరు. పొలిటికల్ వింగ్ చాలా డీలే చేస్తున్నారు. ఈపాటికి అవి ప్రింట్ పోవాలి సెకండ్ వాల్యూమ్. అదేనయ్యా, 108 డివిజన్లు, పేర్లు, లిస్టులు, ఊర్లు ఈ పనికి ఎవర్ని పెడుతున్నారు. ఆ టైం జోన్స్ యొక్క బొమ్మలేవీ, అధ్యక్షులెవరు? నిన్నటి వరకు బొమ్మ ఉంది. ఇవాళ బొమ్మ కూడా మాయమైపోయింది. శుభం. అంచేత దానికి చెప్పా నేను. పెద్ద బొమ్మ తీసుకురండి. పెద్దది తయారుచేయించి ఫోటో తీయించండి, గీతలు గీయండి. అంతా నేనే చేసుకోవాలా అనుకోకండి. మీరు ఇంకొకరికి అప్పచెప్పండి. పని అప్ప చెప్పడం నేర్చుకోండి. మీకు టైం లేదు కనుక . టైం ఉందని నాకు తెలుసు మీరు ఏమీ

సదుపయోగం చేయటం లేదు. అనవసరంగా ఫోజులు కొట్టకండి. కాని మీరు ఫోజు కొట్టినా ఇంకొకళ్ళ చేత చేయించండి.

పొలిటికల్ వింగ్ చాలా తొందరగా చేయాలి మీరు. దాని తర్వాత ప్రతి అమావాస్యకి, పౌర్ణమికి, ఈ అమావాస్య నుంచే మొదలుపెట్టి " శతదీప యజ్ఞము" మినిమమ్, "సహస్ర దీపయజ్ఞం " అనే టార్గెట్ పెట్టుకొని, ప్రతి ఊళ్ళోను యజ్ఞం చేయండి. ఈ మహాకాల చక్రవర్తి యొక్క " బ్యానర్", "ఫ్లాగ్" తయారు చేయండి. సింపుల్‌గా మాకు ఏవిధమైనటువంటి రాజనీతి అక్కర్లేదు. మంచి వాళ్ళు ఎవరైతే వాళ్ళకు ఓటు వేసుకోండి. వాడు ఏ పార్టీకి చెందినా ఫర్వాలేదు. మేము మాత్రం ఎవరి యొక్క పౌరులం ? -మహాకాల చక్రవర్తియొక్క పౌరులం- దానికి తగినట్టు మా జీవిత విధానాలను, వేద సంస్కారాల పరంగా మార్చుకొంటాము అనేటటువంటి నినాదాలు ఇచ్చుకొంటూనే సైలెంట్ ప్రొసిషన్‌గా ఇచ్చుకొంటూనే ఖచ్చితంగా ప్రతి అమావాస్య, పౌర్ణమికి ప్రొసెషన్స్ జరగాల్సిందే. ప్రొసెషన్స్ జరిగాక కనీసం శతదీప యజ్ఞం అయినా సరే, మాగ్జిమం సహస్ర దీప యజ్ఞం అయినా చేయండి. కాని నా కోరిక ఏమిటంటే ప్రతిది " సహస్ర దీప యజ్ఞంగా" మార్చుకోవచ్చు. మీరు మనుష్యులను ఇన్వైట్ చేస్తే వస్తారు. ఎక్కడెక్కడ జరగాలి ? మన అనుగ్రహ పీఠాలలోనే ఎక్కడో అక్కడ. ఒకచోట అంటే చేరలేరు. ఉదాహరణకి గుంటూరులో అనుకోండి ఒకచోట అంతా చేరలేరు. కనుక, ఒక్కొక్క ఏరియాను సెంటర్ చేయండి. ఒక 20 సెంటర్స్ చేయండి అలాగ. ఒక్కొక్క దాంట్లో 20 లేదా 30 మందిని పెట్టండి. ఒకేసారి ఆ దీపయజ్ఞం చేయండి. కాని ప్రొసెషన్స్ వెళ్ళాలి. మహాకాల చక్రవర్తి సామ్రాజ్యం స్థాపించబడింది అని ప్రపంచానికి తెలియాలి. పృథ్వి మీద స్వర్గావతరణ జరగటానికి కావల్సిన బీజాలు పడుతున్నాయి. పడటంలా ఇక్కడ? అదే మాట్లాడుకొంటున్నాం కదా. ఇది పదిమందికి తెలియాలి. వేద సంస్కారాల యొక్క వేదమయ వాఙ్మయము యొక్క పునర్జాగరణ జరగాలి. కానీ ఇవన్నీ ఎందుకు జరగాలి. ఆ మహాకాల చక్రవర్తి యొక్క పరిణామ క్రమాన్ని ఋషులు అర్థం చేసుకున్నారు. ఆ మార్పులకు అనుగుణంగా దేశ కాల పరిస్థితులలో



రావలసినటువంటి మార్పులను, గురువులను సమయానుకూలంగా కిందకి దించి ప్రణాళికాబద్ధంగా వాటిని ప్రజలకు అందిస్తూ వచ్చారు. అయితే మనిషి మాత్రం అంత ఎదగలేకపోతున్నాడు. దీనికి కారణం మనిషికి కర్తవ్యం తెలకపోవటమే లక్ష్యం తెలియకపోవటమే.

**ఈ భూమిపై మానవుడు సాధించాల్సినది**

**ఏదైనా ఉన్నదా? మానవజాతికి**

**ఒక లక్ష్యం అనేది ఏదైనా ఉన్నదా?**

**ఈ విషయాన్ని తెలుసుకుంటే మానవుడి**

**కర్తవ్యం ఏ మిటో తెలుస్తుంది.**